
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
29-3-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 57, పేజీలు : 10+6 వెల : 6.50

18 ఔషధ కంపెనీల లైసెన్స్‌లు సస్పెన్షన్

వడదెబ్బకు విద్యార్థి మృతి: రూ.115 కోట్ల పరిహారం

13లో



## ఆకాశంలో అద్భుతం

### భూమికి చేరువగా 5గ్రహాలు

### ఒకే కక్ష్యలోకి వచ్చిన బుధుడు, శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, యురేనస్

**న్యూఢిల్లీ, మార్చి 28:** ఆకాశంలో అద్భుతం గోచరించింది. మంగళవారం సాయంత్రం ఐదు గ్రహాలు ఒకే కక్షలో కనువిందుచేసాయి. సూర్యాస్తమయం తర్వాత చంద్రడికి చేరువగా ఈ గ్రహాలను వీక్షించేవిధంగా కనిపించాయి. గురుడు, బుధుడు,శుక్రుడు, అంగారకుడు, వరుణగ్రహాలు దర్శనమిచ్చినట్లు ఖగోళ నిపుణులు వెల్లడించారు. ఈ గ్రహాలు రాత్రిపూట ఆకాశంలో కనిపించినప్పటికీ ఇవి ఒకే సరళరేఖపై కనిపించలేదు. బూమికి చేరువగా ఉండే గ్రహమైన శుక్రుడు, సౌరవ్యవస్థలో పెద్దగ్రహమైన గురుడు మరోసారి ఆకాశంలో కనువిందుచేసారు. గతంతో పోలిస్తే ఈసారి ఒకదానికొకటి దూరంగా ఈ రెండు గ్రహాలు కనిపించినట్లు ఖగోళ శాస్త్రజ్ఞులు అంచనా వేసారు. రాత్రిపూట తక్కువ వెలుతురు ఉండే గ్రామీణ ప్రాంతాల్లో వీటిని ≫2

# నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

### రాష్ట్ర స్థాయిలో వర్సిటీ, జిల్లా స్థాయిలో సంస్థలు

### 175 నియోజకవర్గాల్లో 192 కళాశాలలు

### స్కిల్ డెవలప్‌మెంట్‌కు బడ్జెట్‌లో రూ.1167 కోట్లు: సిఎం జగన్



**విజయవాడ. మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి విద్యకు ఏపీ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుంది. తాజా బడ్జెట్‌లో స్కిల్ డెవలప్‌మెంట్‌కు రూ.1167కోట్లును రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.రాష్ట్రంలో మానవవనరులను సద్వినియోగం చేసే దిశలో ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు సీఎం వైఎస్ జగన్ స్థిర నిర్ణయంతో ఉన్నారు.యువతరం విద్య పూర్తయిన తరువాత ఉపాధి,ఉద్యోగ అవకాశాలు లేని వ్యవస్థను రాష్ట్రంలో తీసుకుని వస్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డిస్పష్టం చేసారు. ఆ దిశలో అధికారులకు సీఎం జగన్ ఎప్పటికి ఆదేశాలు జారీ చేస్తున్నారు.ఈ సందర్భంలో ఆయన యువతకు చదువులు పూర్తయిన వెంటనే ఉపాధి,ఉద్యోగ అవకాశాలు లభించేరీతిల చర్యలు చేపట్టాల్సివుందన్నారు.ఇందులో భాగంగా జిల్లా (పార్లమెంటు నియో జక వర్గం) ఒక నైపుణ్యాభివృద్ధి,కళాశాల ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయదలిచిన 33కి పైగా కళాశాలల నిర్మాణం సత్వరం జరగాలన్నారు.రాష్ట్ర స్థాయిలో నైపుణ్య విశ్వవిద్యాలయం,జిల్లా స్థాయిలో నైపుణ్యాభివృద్ధి సంస్థలు, 175 నియోజకవర్గాల్లో 192 నైపుణ్య కళాశాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఇందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను రూపకల్పనను పూర్తి చేయాలన్నారు.కళాశాల విద్యను పూర్తి చేసుకుని వచ్చే ప్రతి విద్యార్థికి ఆ వెనువెంటనే ఉద్యోగమో, ఉపాధి అవకాశమో కల్పించాలన్నది ప్రభుత్వ కీలక ఉద్దేశమన్నారు. ఇందుకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కళాశాలల నిర్మాణం కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.వీటన్నింటి ద్వారా వివిధ రకాల కోర్సులకు సంబంధించిన పాఠ్యప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు.ఫినిషింగ్ స్కిల్ కోర్సులు, ప్రత్యామ్నాయ ఉపాధి కోర్సులు ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. మొత్తంగా 162 కోర్సులకిపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్,35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు. పరిశ్రమల అవ ≫2



## అమరావతిపై విచారణ జులై 11కు వాయిదా

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి విషయంలో విచారణను త్వరగా చేపట్టాలన్న ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తి విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం స్పందించలేదు. ఈ కేసు విచారణను జూలై11న తొలికేసుగా విచారణకు తీసుకుంటామని జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్న ధర్మాసనం స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి రాజధానిని నిర్ణయించే అధికారం లేదన్న హైకోర్టు తీర్పును ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలని ఏపీ ప్రభుత్వ న్యాయవాదులు మంగళవారం ఈ కేసు విచారణ సందర్భంలో ధర్మాసనాన్ని అభ్యర్థించారు. అందుకు ధర్మాసనం నిరాకరించింది.ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో రద్దు చేసిన చట్టాలపై తీర్పు ఇవ్వడం సహేతుకం కాదని,రాజ్యాంగం ప్రకారం మూడు వ్యవస్థలు తమ అధికార పరిధుల్లో పనిచేయాలన్నారు. శాసన, పాలన వ్యవస్థ అధికారాల్లోకి ≫2

## వైద్యం వికటించి ఒకరు మృత్యువాత

### నెల్లూరు జిల్లాలో దారుణం

**సైదాపురం(నెల్లూరు), మార్చి 28 ప్రభాతవార్త:** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సైదా పురంలో ఆర్ఎంపి వైద్యుడు ఇచ్చిన ఇంజక్షన్ వికటించి ఓ వ్యక్తి మృతి చెందాడు.పోలీసుల కథనం మేరకు మండల పరిధిలోని లింగసముద్రం గ్రామ అరుంధతీయవాడకు చెందిన తాడి శ్రీనివాసులు(56) కాలుకు పాతగాయం ఉండటంతో చికిత్స కోసం సైదాపురంలోని ప్రజావైద్యశాల నిర్వాహకుడు ఆర్ఎంపి ప్రసాద్‌ను ఆశ్రయించాడు.అయితే ఇంజక్షన్ అంటే భయం ఉందని గాయం తగ్గేందుకు మందులు రాసివ్వాలని అడిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే గాయం మానాలంటే ఇంజక్షన్ తప్పదని ≫2

## గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష వాయిదా

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీగ్రూప్-1మెయిన్స్ పరీక్ష వాయిదా పడింది. ఏప్రిల్23 నుంచి 29వ వరకు జరగాల్సిన గ్రూప్-1 మెయిన్స్‌ను జూన్ మొదటివారానికి ఏపీపీఎస్సీ వాయిదా వేసింది. జూన్ 3 నుంచి 9 వరకు ఈ పరీక్షలు జరుగుతాయని వెల్లడించింది.2022 సివిల్స్ ఫేజ్-3 ఇంటర్వ్యూలు ఏప్రిల్ 24 నుంచి మే 18 వరకు ప్రకటించడంత గ్రూప్-1 మెయిన్ వాయిదా వేయాల్సి వచ్చిందని ఏపీపీఎస్సీ తెలి పింది.ఈ ఇంటర్వ్యూల షెడ్యూల్‌ను యూపీఎస్సీ విడుదల చేసినట్లు ≫2

# జోరుగా 'అసాంఘికం'

### విచ్చలవిడిగా గుట్కా, గంజాయి, అక్రమ మద్యం అమ్మకాలు

### రాత్రి పగలూ తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా



### నెలనెలా వసూళ్లు చేస్తుండడం వల్లనే నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నట్టు ఆరోపణలు

**తుళ్లూరు, మార్చి28, ప్రభాతవార్త:** కృష్ణమ్మ పరవళ్ల మధ్య..ఇసుక తెన్నెల్లో..జూదంజోరుగాసాగు తుంది. పేక ముక్క కోతలు..గ్లాసుల గలగల మధ్య.. ఇసుక అక్రమ రవాణా..కోడి పందేలు కూడా పెట్రేగిపోతున్నాయి.అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తుండడంతో అడిగేవారె వరూ.. అడ్డుకునేదవరూ.. అన్నట్టు సాగుతుంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఎటువంటి జంకు గొంకు లేకుండా ఇసుక దిబ్బల్లో విందుసౌకర్యాల మధ్య సేద తీరుతూ పందేలకు సై అంటున్నారు. ఈ వ్యవహారాల్లో స్థానిక అధికారులకు వాటాలు కూడా ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల ఉదాసీన వైఖరితో అధికార పార్టీ నేతల సహకారంతో ఇష్టానుసారంగా ఉద్దండరాయునిపాలెం,వెంకటపాలెం, లింగాయపాలెం, బోరుపాలెం, అబ్బరాజుపాలెం, వడ్డమాను, విట్ యూనివర్శిటీ సమీప గ్రామాల్లో భారీఎత్తున కోతముక్క, కోడిపందేలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం మాద్యాన్ని మాఫీ చేస్తాం, జూదాన్ని అణిచివేస్తాం, అసాంఘిక కార్యకలాపాలను అరికడతామని కట్టుదిట్టమైన చట్టాలు తీసుకురావడమే కాక ప్రత్యేకబృందాలను సైతం తీసుకొచ్చారు. కానీ సీఎం జగన్ నివాసానికి కూతవేటు దూరంలో ఉన్న తుళ్లూరు మండలంలో పలువురి అండతో పేకాట, లోన బయట,కోతముక్క, కోడిపందేలు జరగు తుండడంతో ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.

**అర్జన కోసం అడ్డదారులు:** అక్రమార్జన కోసం అధికారులు అడ్డదారులు తొక్కుతున్నారన్న విమర్శలు వెల్లువత్తుతున్నాయి. గుట్కా, గ్యాంబ్లింగ్, చౌకబియ్యం, ఇసుక అక్రమరవాణా తదితర వాటిని ఆదాయ వనరులుగా మలుచుకున్నారు. పేదల బియ్యాన్నిఅక్రమంగా తరలించే క్రమంలో ఆ బియ్యాన్ని పట్టుకున్న సందర్భంలో లోతైన విచారణ చేయకుండా పట్టుబడిన వారిని అరెస్టు చూపి, ఆ బియ్యాన్ని సంబంధిత అధికారులకు అప్పజెప్పడంతోనే సరిపెట్టుకుంటున్నారు. ఇక్కడే భారీ ఎత్తున కాసులు మారుతున్నాయన్న విమర్శలున్నాయి.

పగలూ,రాత్రి తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా రాజధాని ప్రాంతంలోని పలు గ్రామాల నుంచి అక్రమ ఇసుక రవాణా 24 గంటలు జరుగుతుంది. పట్టపగలు ప్రధాన రహదారులపై భారీ ఎత్తున లారీలు వెళుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.రాత్రుళ్లు రాజధాని గ్రామూల్లో నల్లమట్టి తవ్వకాలు చేస్తూ అక్రమంగా అమ్మేస్తున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా అక్రమ మద్యం రవాణా సాగుతుంది. ఇతర రాష్ట్రాలనుంచి అక్రమంగా దిగుమతి చేసుకున్న మద్యం రాజధాని గ్రామాల్లో అధిక ధరలకు విక్రయిస్తూ పెద్ద మొత్తంలో సొమ్ముకుంటున్నారు. దీనికి తోడు గ్రామాల్లో బెల్టు షాపులు కూడా అందుబాటులో ఉంటున్నాయి. అక్రమ మద్యం, బెల్టుషాపు నిర్వాహకులు నెలనెలా స్థానిక అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవే కాకుండా గుట్కా, గంజాయి వ్యాపారాలు బహిరంగంగానే జరుగుతున్నాయి.

పక్కా సమాచారం వస్తే దాడులు చేస్తున్న ఎస్ఈబీ స్థానిక యంత్రాంగం చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నందువలనో..నెలనెలా వసూళ్లు చేయడం వలనో.అసాంఘిక కార్యాకలాపాలపై ఎస్ఈబీ అధికారులకు పక్కా సమాచారం వెళ్లినప్పుడల్లా వారు ఆకస్మిక దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారు. స్థానిక పోలీసులకు తెలియకుండా ఎస్ఈబీ అధికారులు వచ్చి పేకాట శిబిరాలు, కోతముక్కలు, అక్రమ ఇసుకరవాణాపై కేసులు నమోదు చేస్తున్నారంటేపరిస్థితి ఎలాఉందో అర్థం చేసుకోవచ్చు. స్థానిక పోలీసులు అరకొర కేసులు నమోదు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలుతీసుకుని.. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తారని స్థానికులు ఆశిస్తున్నారు.

**పూర్తి వివరాలు తెలుసుకుని వివరణ తెలియజేస్తా: పోతురాజు, తుళ్లూరు డీఎస్పీ:** రాజధాని పరిధిలో ఇసుక అక్రమ రవాణా, కోతముక్క, కోడిపందేలు తదితర అంశాలపై పూర్తి వివరాలు తెలుసుకుని వివరణ తెలియజేస్తాను. ప్రస్తుతం కార్యాలయంలో అందుబాటులో లేను.



మంగళవారం సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ అన్బురాజన్

# పులివెందులలో కాల్పుల కలకలం

### ఒకరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు

### నిందితుడు వివేకా హత్యకేసులో ప్రధాన ముద్దాయికి దగ్గరి బంధువు

### రూ.70వేల అప్పుకోసం నిండు ప్రాణం బలి





మృతిచెందిన దిలీప్‌కుమార్, కాల్పులు జరిపిన భరత్‌కుమార్ యాదవ్

**పులివెందుల, మార్చి 28, ప్రభాతవార్త :** పులివెందుల పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం తుపాకీ కాల్పుల సంఘటన కలకలంరేపింది. ఈ సంఘటనలో దిలీప్ కుమార్ (26)అనే యువకుడు మృతిచెందగా మహ బూబ్‌బాషా అనే మరో వ్యక్తి తీవ్రగాయాల పాలయ్యాడు.ఈ సంఘటన కేవలం రూ.70వేలఅప్పు కోసం నిండుప్రాణంబలైపోయింది. వివరాల్లోకి వెళ్తే పులివెందుల పట్టణంలో నివసిస్తున్న భర ≫2



మంగళవారం విశాఖలో జరిగిన జి-20 వర్కింగ్ గ్రూప్ సమావేశంలో పాల్గొన్న సిఎం జగన్

# విశాఖలో జి-20 వర్కింగ్ గ్రూప్ భేటీలు

### 57మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరు

**విశాఖపట్నం, మార్చి 28,ప్రభాతవార్త :** జి20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్‌గ్రూప్‌మీటింగ్ విశాఖ నగరంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి 14 సభ్యదేశాలు, 8 అతిధిదేశాలు, 10 అంతర్జాతీయ సంస్థల నుండి 57 మంది ప్రతినిధులు హాజరయ్యారు. జి20ఐడబ్ల్యుజి సమావేశాలు భారత జి20 ప్రెసిడెన్సీలో 2023 ఇన్‌ఫ్రాస్టక్చర్ ఎజెండాపై చర్చలను మరింత ముందుకు తీసుకెళ్ళే లక్ష్యంతో ఉన్నాయి. ఐడబ్ల్యుజి సమావేశం యొక్క మొదటిరోజున 2023 ఇన్‌స్ట్రాస్ట్రక్చర్ ఎజెండాలో వివరించిన ఇతరప్రాధాన్యతలతో పాటు, రేపటి ఆర్థిక నగరాలు,కలుపుకొని, స్థితిస్థాపకంగా, స్థిరమైన అనేప్రధాన ప్రాధాన్యతమై చర్చలు జరిగాయి. ఫైనాన్సింగ్ సిఈస్ఆఫ్ రేపటి కలుపుకొని, స్థితిస్థాపకంగా, స్థిరమైన యొక్కప్రధానమైన నగరాలను ఆర్థిక వృద్ధికి ఆర్థిక కేంద్రాలుగా చేయడం,పట్టణ మౌలిక సదుపాయాలకు ఆర్థికసహాయం చేయడం, భవిష్యత్‌సిద్ధమైన పట్టణ మౌలిక సదుపాయాలను నిర్మించడం మొదలైన వివిధ అంశాలను చర్చించింది భవిష్యత్ నగరాలను రూపొందించడానికి మౌలిక సదుపాయాల పెట్టుబడి (క్యూఐఐ) సూచికల సంభావ్య అప్లికేషన్ గురించి చర్చించడం వంటి ఇతర ముఖ్యమైన అంశాలను కూడా సమావేశంలో చర్చించారు. మైలిక సదుపాయాల ప్రాజెక్టుల అంతటా. మరోవైపు, మౌళిక సదుపాయాల వర్గీకరణలను చరి ్చంచడానికి అంతర్జాతీయ సంస్థల రౌండ్‌టేబుల్‌తో సమావేశం కూడా జరిగింది. 13 మంది అంతర్జాతీయ నిపుణులు మెరుగైన డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడంలో మౌలిక సదుపాయాల వర్గీకరణలను చర్చించడానికి ఇది ఉపకరిస్తుంది. కీలక అంతర్జాతీయ సంస్థల నుండి నిపుణుల భాగస్వామ్యానికి సాక్షిగా నిలిచింది. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్టాటస్టిక్స అండ్ జియోగ్రఫీ, మెక్సికో, ఆఫీస్ ఫర్ అణస్త్రనల్ స్టాటస్టిక్స్, యునై టెడ్ కింగ్‌డమ్ ప్రతినిధులు జాతీయ మౌలిక సదు పాయాల వ్యయాన్ని మెరుగుపరచడంపై కేస్ స్టడీస్‌ను సమర్పించారు.సాయంత్రం, ఆంధ్రప్రదేశ్ ≫2

# 40మంది వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు టిడిపిలోకి?

### టచ్‌లో ఉన్నారంటున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

### హైదరాబాద్‌లో టిడిపి పొలిట్ బ్యూరో సమావేశం

### ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా 100 సభలు

### తెలంగాణలో 119 స్థానాల్లో పోటీ: కాసాని

### మే 27, 28 తేదీల్లో రాజమహేంద్రవరంలో మహానాడు



మంగళవారం చంద్రబాబు అధ్యక్షతన హైదరాబాద్‌లో టిడిపి పొలిట్ బ్యూరో సమావేశ దృశ్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి28:** ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా వైస్సార్సీపీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినట్లు వచ్చిన ఆరోపణలను టిడిపి పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. మంగళవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 32 మంది సభ్యులు పాల్గొన్నారు. రెండు రాష్ట్రాల్లో కలిపి మొత్తం 17 అంశాలపై సమావేశంలో దాదాపు రెండు గంటలపాటు చర్చించి పలు తీర్మానాలు చేశారు. మూడు ప్రధాన కమిటీలను సైతం ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. పొలిట్‌బ్యూరో తీసుకున్న నిర్ణయాలను టిడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు మీడియాకు వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగనే మర్చిపోయి టిడిపికి ఓటేశారేమో ఎవరికి తెలుసు? అని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీక్రెట్ ఓటింగ్ జరుగుతుందని,మరి సీక్రెట్ ఓటింగ్ వివరాలు ఎలా ఎల్లడయ్యాయో సజ్జల చెప్పాలని అన్నారు. వైసీపీ పిచ్చి ప్రేలాపనలు ఆపాలని హితవు పలికారు. టిడిపి నుంచి గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలను ఎంతకు కొన్నారో జగనే చెప్పాలని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ నుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్యేలు తమను సంప్రదించలేదని అన్నారు. కాగా, 40 మంది వెస్సార్సీపీ ఎమ్మెల్యేలు టిడిపితో టచ్‌లో ఉన్నారని, వారు టిడిపిలోకి వస్తామని కోరుతున్నారని ఆయన వెల్లడించారు. అన్ని అంశాలు సరిచూసుకున్న తర్వాతే ఎవరిని చేర్చుకోవాలో ఎవరిని చేర్చుకోకూడదో నిర్ణయించుకుంటామని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మేనిఫెస్టో రూపకల్పనపై తెలుగుదేశం పార్టీ కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల మేనిఫెస్టో కమిటీని ఏర్పాటు చేయాలని పొలిట్‌బ్యూరో సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. లో మేనిఫెస్టో రూపకల్పనపై పార్టీ నేతలతో చంద్రబాబు చర్చించారు. ప్రతి పేదవాడి జీవితం మారేలా మేనిఫెస్టో రూపొందించాలని పార్టీ నేతలకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమానికి నాంది పలికింది తెలుగుదేశం పార్టీయేనని,పేదలకు ఇప్పుడు అందుతున్న దాని కంటే రెట్టింపు సంక్షేమం అందించేలా మేనిఫెస్టో ఉండాలని సూచనలు చేశారు. ఈసారి ఎన్నికల మేనిఫెస్టో భిన్నంగా రూపొందించేందుకు కసరత్తు చేస్తోంది. ఆర్థిక తారతమ్యం లేకుండా ఆదాయాన్ని అందరికీ పంచే విధంగా మేనిఫెస్టో రూపకల్పన చేయాలని టిడిపి అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ≫2

29-03Pg2exHMNWJQE:Layout 1 3/29/23 12:45 AM Page 1





మంగళవారం విశాఖలో జరిగిన జి-20 వర్కింగ్ గ్రూప్ సమావేశానికి హాజరవుతున్న సిఎం జగన్

# విశాఖలో జి-20 వర్కింగ్ గ్రూప్ భేటీలు

≫ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ఆస్వాదించడానికి, స్థానిక వంటకాలను ఆస్వాదించడానికి ఇక అవకాశాన్ని అందించడానికి రాత్రి భోజ్‌ఫర్ సవాదవాద్ (విందుపై సంభాషన) కోసం కూడా ప్రతినిధులకు ఆతిథ్యం ఇవ్వబడింది. మొత్తం మీద ప్రతినిధులు ఉత్పాదక సమావేశాఅలనుకల్గి ఉన్నారు. విశాఖపట ్నం అందించే సాంస్కృతిక అనుభవాలను ఆస్వాదించారు. రెండోరోజు ప్రెసిడెన్సీ బీచ్‌ఫ్రంట్‌లో ప్రతినిధులకోసం ఆరోగ్య తిరోగమనం, కూడా ప్లాన్‌చేసింది. తిరోగమన సమయంలో, ప్రతినిధులకు యోగా, ధ్యానం, సాత్రిక ఆహారాన్ని పరిచయం చేస్తారు. ఆ తర్వాత, ఐడబ్ల్యుజి మిగిలిన ఎజెండాను చర్చిస్తూనే ఉంటుంది.

# అమరావతిపై విచారణ జులై 11కు వాయిదా

≫ న్యాయవ్యవస్థ చొరబ డటం రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు విరుద్ధమని వాదించింది. తమ రాజధానిని రాష్ట్రాలే నిర్ణయించుకోవడం సమాఖ్య వ్యవస్థకు నిదర్శనమని తెలిపింది,

తమ రాజధానిని రాష్ట్రాలే నిర్ణయించకోవడం సమాఖ్య వ్యవస్థకు నిదర్శనం అని ఏపీ ప్రభుత్వ దేశ సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. ఈ కేసును త్వరగా విచారించాలని ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును అభ్యర్ధ ించింది. అయితే సుప్రీం కోర్టు విచారణను నేడు జూలై11కు వాయిదా వేసింది. పిటిషన్ దాఖలు చేసిన వారిలో కొంత మంది రైతులు చనిపోయారని వారి తరపున ప్రతివాదులుగా ఉండేందుకు అనుమతినివ్వాలని న్యాయవాదులు కోరగా అందుకు సుప్రీం కోర్టు ధర్మాసనం అంగీకరించింది. వారికి నోటీసులు పంపాలని ప్రభుత్వం తరపు న్యాయవాదులను ఆదేశించింది.

# వైద్యం వికటించి ఒకరు మృత్యువాత

≫ ఆర్‌ఎంపి ప్రసాద్ ఇంక్షన్ చేయడంతో తాడి శ్రీనివాసులు అప స్మారకస్థితి వెళ్లాడు. నోట్లో నురుగవచ్చి మృత్యువాతకు గురయ్యాడు. శ్రీనివాసులు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు ఆర్‌ఎంపి ప్రసాద్‌ను నిలదీయడంతో సైదాపురంలో ఘర్ ్షణ వాతావరణం నెలకొంది.

మృతుని కుటుంబ సభ్యులు ఆందోళన చేయడంతో సైదాపురం ఎస్ఐ నాగబాబు సంఘటన స్థలికి చేరుకుని పోలీసుసిబ్బంది సహాకారంతో ఆర్‌ఎంపి ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు. మృతదేహాన్ని శవపంచనామ నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా కేసును దర్యాప్తు సాగుతుందన్నారు.

# 40మంది వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు టిడిపిలోకి?

≫ దీని కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా 100 సభలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మే 28లోపు రెండు నెలల్లోలోపు రెండు రాష్ట్రాలు కలిపి 42 పార్లమెంట్ నియోజకవర్గాల్లో 42 సభలు, మిగతా సభలు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విదేశాల్లోనూ ఎన్టీఆర్ శతజయింతి వేడుకల సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభల్లో 41 ఏళ్లగా టిడిపి సాధించిన విజయాలను, పరిపాలనా తీరులను, ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించిన సందర్భాన్ని ఈ సభల్లో తెలియజేస్తామని పేర్కొన్నారు. కొత్త తరానికి తెలుగుదేశం ఆవశ్యకతను తెలుపుతామని పేర్కొన్నారు. ఈసారి మహానాడు రెండు రోజుల పాటు నిర్వహించనున్నామని, మే 27,28 తేదీల్లో రాజమహేంద్రవరం వేదికగా మహానాడు ఘనంగా నిర్వహించాలని పొలిట్ బ్యూరో నిర్ణయించిందని అచ్చెనాయుడు తెలిపారు. మహానాడు కోసం మరో కమిటీని ఏర్పాటు చేశామన్నారు.

**5వేల రూపాయాలతో శాశ్వత సభ్యత్వం:** ఆంధ్రప్రదేశ్‌లో బాదుడే బాదుడు కార్యక్రమానికి కొనసాగింపుగా... ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యాక్రమాన్ని ఏప్రిల్ ఆఖరి వరకూ నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో నారా లోకేశ్ ఆధ్వర్యంలో యువగళం కార్యక్రమం విజయంవంతంగా సాగుతోందని, ఏపీలో తెచ్చిన జీవో నెంబర్ 1పై పోరాటం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. నవంబర్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని పొలిట్‌బ్యూరో భావించింది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సంసిద్ధంగా ఉండాలని పార్టీ కేడర్, లీడర్‌లకు దిశానిర్దేశం చేసింది. తెలంగాణలో పార్టీ ఆవిర్భావ సభ నిర్వహణ సహా... అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు అండగా ఉండాలని పొలిట్‌బ్యూరో సమావేశంలో చర్చించినట్లు పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం వేగవంతం చేయాలని అంశంపై చర్చించినట్లు పేర్కొన్నారు. వీటితో పాటు పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం, జీవతకాల(లైఫ్‌టైమ్) మెంబర్‌షిప్‌ను చేర్చాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు రూ.5వేల రుసుముగా పొలిట్‌బ్యూరో నిర్ణయించిందని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాల్లో పోటీ చేస్తామని, ఎవరితోనూ పొత్తు ఆలోచన లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి రెండు రాష్ట్రాల ప్రజల సమస్యలు, విభజన హామీలు నిలబెట్టుకునే అంశాలకు సంబంధించి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించామన్నారు. నేతల నుంచి కార్యకర్త వరకు ఇక క్షేత్రస్థాయిలో పనిచేసే విధంగా పొలిట్‌బ్యూరో కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందని తెలిపారు.

# ఆకాశంలో అద్భుతం

≫సులువుగా వీక్షించవచ్చని చెపుతున్నారు. ఆకాశంలో పశ్చిమంవైపు చూస్తే ఇవి కనిపిస్తాయని, చంద్రడితోపాటు శుక్రగ్రహం ఎక్కువ ప్రకాశవంతంగా కనిపిస్తుందని, అంగారక గ్రహం చంద్రుడికి చేరువగా ఉంటుందని, భూమినుంచి దూరంగా ఉండటం వాటిప్రస్తుత కక్షను బట్టి అంగారకుడు గురుగ్రహాలు కాస్త మసక చీకటిలో ఉన్నట్లు కనిపించినట్లు గ్రహపరిశోధకులు చెపుతున్నారు. గురు, శుక్ర, అంగారకగ్రహాలు ప్రకాశిస్తాయని అందువల్ల వాటిని సాధారణ కంటితోనే చూడవచ్చని వరుణగ్రహం భూమినుంచి 3.05 వందలకోట్ల కిలోమీటర్లదూరంలో ఉంటుందని, ఆ గ్రహాన్ని గుర్తించడానికి టెలిస్కోపులు అవసరమనం ఖగోళ నిపుణులు చెపుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పలుదేశాల్లో ఈగ్రహాలను వీక్షించినట్లు కూడా భారత ఖగోళ శాస్త్రజ్ఞులు చెపుతున్నారు.

# గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష వాయిదా

≫ ఏపీపీఎస్సీ వివరించింది. యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వూలకు ఏపీ నుంచి దాదాపు 25 మంది గ్రూప్-1 అభ్యర్థులు హాజరవుతున్నారు. దీంతో ఈ ఇంటర్వూల కారణంగా గ్రూప్-1 మెయిన్స్‌ని జూన్‌లో నిర్వహించాలని ఏపీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. సివిల్స్ ఇంటర్వూలకి ఎంపికైన అభ్యర్థుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకున మెయిన్స్‌ను వాయిదా వేసినట్లు ఏపీపీఎస్సీ సభ్యులు సలాం బాబు తెలిపారు, యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వూలకు హాజరయ్యే అభ్యర్థులకు ఈ వాయిదా వెసులుబాటును కలి ్పస్తోందన్నారు. మెయిన్స్‌కు హాజరయ్యే అభ్యర్థులకు గ్రూప్-1 మెయిన్స్‌కు మరింతగా సంసిద్ధమయ్యేందుకు అవకాశం చిక్కుతుందన్నారు.



మంగళవారం పార్లమెంటులో నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ ఎంపీలు కేశరావు, సంతోష్ తదితరులు

# పాన్-ఆధార్ గడువు 3 నెలలు పొడిగింపు

**న్యూఢిల్లీ, మార్చి 28:** పాన్-ఆధార్ అనుసంధానికి గడువును కేంద్రం పొడిగించింది. మార్చి 31తో గడువు ముగియాల్సి ఉండగా, మరో మూడు నెలలు పెంచుతూ జూన్ 30 వరకు అనుసంధానికి అవకాశం ఇచ్చింది. పన్ను చెల్లింపుదారులకు మరింత సమయం ఇచ్చే ఉద్దేశంతో గడువు పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు తెలియచేసింది. నిర్దేశిత గడువులోగా పాన్-ఆధార్ అనుసంధానం పూర్తి చేయకుంటే జులై 1 నుంచి పాన్ నిరూపయోగంగా మారనుంది. పాన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తీ ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం ఆధార్‌తో అనుసంధానం చేయాలి. ఇప్పటికే దీనికి సంబంధించిన గడువు ముగిసింది. రూ.1000 అపరాధ రుసుముతో మార్చి 31లోపు అనుసంధానానికి చివరి అవకాశం ఇచ్చింది. తాజాగా ఆ గడువును మరో మూడు నెలలు పొడిగించింది. చెల్లుబాటులో లేని పాన్‌తో బ్యాంకు ఖాతా, డీమ్యాట్ ఖాతాల్లాంటివి తెరవలేదు. మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేసేందుకూ నిబంధనలు అడ్డువస్తాయి. ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం చట్టపరమైన చర్యలు బాధులు అవుతారు. ఇప్పటికే 51 కోట్ల పాన్‌లు ఆధార్‌తో అనుసంధానం అయ్యాయని సిబిడిటి పేర్కొంది.

# అమలాపురం ఘటనలో కేసుల ఉపసంహారణకు ఎపి ప్రభుత్వం నిర్ణయం

తాడేపల్లి, మార్చి 28: అమలాపురం ఘటనలతో ఏర్పడ్డ సామాజిక విభేదాల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆయా సామాజిక వర్గాల మధ్య శాంతి నెలకొలిపే దిశగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అమలాపురం ఘటనలో నమోదైన కేసులను ఉపసంహారించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మంగళవారం సిఎం క్యాంపు కార్యాలయంలో కోనసీమ నేతలు, సామాజిక వర్గాల నాయకులతో జగన్ సమావేశం నిర్వహించారు. సిఎం జగన్ నిర్ణయంపై కోనసీమ నేతలు హర్షం ప్రకటించారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.


# నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

≫ సరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సులను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధి కారులు తెలిపారు. పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు. సింగపూర్ పాలిటెక్నిక్, జీఐజెడ్, వాన్ హల్ లారెన్‌స్టెన్ యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సెన్సెస్, డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు. మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం వారితో ఎంఓయూలకు సిద్ధమయ్యామన్నారు. మరో 35 సంస్థలతో చర్చలు నడుస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సవివరంగా తెలిపారు. ల్యాబ్ ఏర్పాట్లు, పాఠ్యప్రణాళికలో వీరి సహకారం తీసుకుంటున్నామన్నారు. ఎంఓయూలకు సిద్ధమైన వాటిలో డెల్, హెచ్‌పీ, టీసీఎస్, ఐబీఎం, బియోకాన్, టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు. వ్యవసాయంలో ఉపయోగించే యంత్రాల వినియోగం, వాటి మరమ్మత్తులపైన శిక్షణ ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్ సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఆర్థికశాఖ అధికారులతో కూర్చుని నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేసుకుని పనులు సత్వరం జరిపించాలన్నారు. హైఎండ్ స్కిల్స్‌తో పాటు ప్రతి కాలేజీలో కుడా ఏసీలు, ప ్లంబింగ్, భవన నిర్మాణం తదితర పనులపైన యువతకు శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం ప్రత్యేక హోదా కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. తద్వారా భారీగా ఉదో ్యగవకాశాలు వస్తున్నాయన్నారు. ఆ ప్రక్రియను కొనసాగిస్తునే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామనా ్నరు. భవనాల నిర్మాణం అత్యంత నాణ్యంగా ఉండాలన్నారు. ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒక నైపుణ్యాభివృద్ధి కళాశాల ఉండే విధంగా రాష్ట్రంలో 25 కళాశాలల నిర్మాణం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కళాశాలకు తోడుగా మరో అయిదింటిని కలిపి మొత్ ్తం 30 నైపుణ్యాభివృద్ధి కళాశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.. నైపుణ్యాభివృద్ధి కళాశాలల ఏర్పాటు, వాటిని నిర్మాణానికి అవసరమైన స్థలసేకరణ తదితరంశాల ప్రగతిపెముఖ్యమంత్రి జగన్ సంబంధింత అధికార యంత్రాంగం నుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసే పరిశ్రమల్లో 75శాతం ఉదో ్యగాలకు స్థానికులకే ఇచ్చేలా చట్టం తీసుకుని వచ్చామన్నారు.. ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. మౌలిక సదుపాయాలు, నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు, పరిశ్రమల స్థాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం, అందు కోసం మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం., వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర ్యలను చేపట్టే విధంగా పలు అంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా ఉన్నట్లు అధికారులు సీఎం జగన్‌కు చెప్పారుఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ మానవ వనరులను, పరిశ్రమలకు అందించడంలోను, పారిశ్రామికాభివృద్ధి దిశలో ఈ కాలేజీలు కీలక పాత్ర వహిస్తాయన్నారు. స్కిల్‌డెవలప్‌మెంటు కళాశాల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీ విషయంలో ఒక నిర్దిష్ట కార్యచరణ ఉండాలన్నారు. రాష్ట్రంలో క్రమంగా నిరుద్యోగ సమస్యను పూర్తి స్థాయిలో నియంత్రిస్తామన్నారు.



# పులివెందులలో కాల్పుల కలకలం

≫ త్‌కుమార్ యాదవ్ ఒక దినపత్రిక నందు పాత్రికేయునిగా పనిచేస్తున్నాడు. పట్టణంలోని నగరిగుట్టలో నివసిస్తున్న దిలీప్ కుమార్‌తో చాలా రోజులుగా స్నేహబంధం ఉంది. అయితే భరత్‌కుమార్‌కు దిలీప్ రూ.70వేలు అప్పు ఉన్నాడు. ఏడాదిగా ఆర్థిక లావాదేవీల విషయంలో పలుమార్లు గొడవపడినట్లు సమా చారం. మంగళవారం పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో అప్పు విషయమై దిలీప్‌కుమార్‌ను భరత్‌కుమార్ యాదవ్ అడగగా ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇదే సమయంలో దిలీప్ కుమార్‌తో పాటు పక్కనే ఉన్న అతని మేనమామ మహబూబ్‌బాషా ఘర్షణను సద్దుమనిచి పంపాడు. ఇదే ఘర్షణ పడిన ప్రదేశంలో నుండి భరత్‌కుమార్ యాదవ్ ఇంటికి వెళ్లి తన వెంట లైసెన్సు తుపాకీని తీసుకువచ్చి అక్కడే ఉన్న దిలీప్‌కుమార్‌పై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో దిలీప్‌కుమార్ ఉదర భాగంలో బులెట్ పోవడంతో అక్కడికక్కడే కిందపడ్డాడు.



గాయపడ్డ మహబూబ్ బాషా

అడ్డుకోబోయిన మహబూబ్‌బాష మీద కూడా కాల్పులు జరపడంతో అతనికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. భరత్ అక్కడే మూడుసార్లు కాల్పులు జరపడంతో చుట్టుపక్కల ఉన్న వాళ్లు కూడా భయభ్రాంతులకు లోనై పక్కకు తరలివెళ్లారు. సంఘటనా స్థలం నుండి భరత్‌కుమార్ యాదవ్ తాను కాల్చిన బుల్లెట్ కప్స్ కూడా తీసుకుని సంఘటనా స్థలం నుండి వెళ్లిపోయి పోలీసుస్టేషన్‌లో లొంగిపోయాడు. సంఘటనా స్థలంలో గాయాలతో పడిపోయిన దిలీప్‌కుమార్‌ను మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలిస్తుండగా వేంపల్లె సమీపంలో మృతిచెందాడు. దీంతో మృతదేహాన్ని వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలపాలైన మరో వ్యక్తి మహబూబ్‌బాషా చేతికి బుల్లెట్ తగలడంతో మెరుగైన వైద్య చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. ఈ సంఘటన జరిగిన విషయం తెలుసుకున్న జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ అన్బురాజన్ సంఘటనా స్థలానికి వచ్చి ఆరా తీశారు. అనంతరం క్లూస్ టీం వచ్చి పరిసరాలన్నింటినీ పరిశీలించారు. రెండేళ్ల కిందట దిలీప్ కుమార్‌కు భాను అనే యువతితో వివాహమైంది. మూడు నెలల క్రితం వీరికి పాప కూడా పుట్టింది. దిలీప్ మృతితో ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. నాకు, నా పాపకు దిక్కెవరంటూ దిలీప్‌కుమార్ భార్య రోధించిన తీరు అందరినీ కలచివేసింది. **ఆర్థిక లావాదేవీలే ఘర్షణకు కారణం:** దిలీప్‌కుమార్‌ను భరత్‌కుమార్ యాదవ్ ఆర్థిక లావాదేవీల కారణంతో తుపాకీతో కాల్చినట్లు ప్రాథమిక సమాచారం అందిందని, గతంలో భరత్‌కుమార్ యాదవ్ తనకు ప్రాణహాని ఉందని ప్రెస్‌మీట్ ఇవ్వడం, అలాగే వైఎస్ వివేకా హత్య కేసులో సీబీఐకి లేఖ రాయడం వలన లైసెన్సు తుపాకీ ఇవ్వడం జరిగిందని ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

**గతంలో కూడా తుపాకీతో బెదిరించిన వైనం:** భరత్‌కుమార్ యాదవ్ గతంలో కూడా తుపాకీతో పలువురిని బెదిరించినట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. గత రెండు వారాల క్రితం ఆర్.తుమ్మలపల్లె గ్రామానికి చెందిన వారితో పట్టణంలోని నూతన బస్టాండు ఎదురుగా ఉన్న స్థల వివాదంలో ఘర్షణ పడినప్పుడు వారిని కూడా తుపాకీతో కాలుస్తానంటూ భరత్‌కుమార్ యాదవ్ బెదిరించినట్లు సమాచారం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో లైసెన్సు తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకోకుండా వదిలేశారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పోలీసు అధికారులు స్వాధీనం చేసుకుని ఉంటే నేడు నిండు ప్రాణం బలి అయి ఉండేది కాదని ఇది కేవలం పోలీసుల నిర్లక్ష్యమేనన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

**ఆవేదన వ్యక్తం చేసిన దిలీప్ భార్య:** భరత్‌కుమార్ యాదవ్ జరిపిన కాల్పుల్లో మృతిచెందిన దిలీప్ భార్య భాను వేంపల్లెలో విలేకర్ల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.

## వారం - వర్జ్యం

29-3-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర
అష్టమి రా.09-52; ఆరుద్ర రా.08-59
వర్జ్యం లేదు
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. వ్యాపారులకు లాభం.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు శుభ యోగం.

**కర్కాటకం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** సంతోషంగా గడుస్తుంది. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకం.

**తుల:** రుణాలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పనులు పూర్తవుతాయి.

**ధనస్సు:** బంధువులను కలుసుకుంటారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** కుటుంబ సౌఖ్యం. ఉద్యోగులు సంయమనం పాటించడం అవసరం.

**కుంభం:** సామాన్య ధన లాభం. ఊహించని వార్తలు వింటారు.

**మీనం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. విద్యార్థులకు విజయం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:28/03/23

DAY - SINGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 944141
2nd Prize Rs.7000/- 90225
3rd Prize Rs.3500/-
09040 18385 28888 35169 37232
39250 49585 50350 82492 92343
4th Prize Rs.200/-
0328 1468 2583 2915 2938 3862 4200
6901 7525 9499
5th Prize Rs.100/-
1172 2179 2280 2803 5040 5270 5994
7318 7798 9791
6th Prize Rs.50/-
0079 1272 3090 4538 5661 6864 9101
0138 1669 3091 4591 5677 7054 9383
0169 1710 3143 4796 5687 7063 9405
0188 1711 3197 4901 5823 7124 9534
0212 1808 3251 4909 5846 7540 9551
0214 2026 3387 4981 5954 7617 9558
0393 2184 3580 5018 6090 7728 9686
0628 2336 3604 5174 6160 7748 9740
0674 2382 3783 5271 6282 7788 9804
0816 2397 3793 5350 6301 7818 9920
0893 2461 3934 5381 6460 7904
0990 2472 4218 5480 6506 8487
1157 2523 4335 5493 6543 8777
1166 2641 4470 5553 6584 8950
1167 2872 4485 5577 6721 9013

DAY - KUIL SERIES Dr No:180
1st Prize Rs.100000/- 736238
2nd Prize Rs.7000/- 21210
3rd Prize Rs.3500/-
05993 14539 32404 52450 56145
64131 72462 83615 86957 97065
4th Prize Rs.200/-
0539 0641 0762 1497 2662 3727 3838
6056 7330 9650
5th Prize Rs.100/-
0288 1470 1819 2239 2687 3314 4028
5682 6876 9313
6th Prize Rs.50/-
0155 1868 2852 4081 5690 7714 9015
0234 1998 2878 4106 5756 7788 9209
0274 2008 2895 4216 5919 7982 9216
0478 2036 2901 4511 5997 8021 9341
0510 2139 3013 4562 6015 8030 9553
0565 2162 3049 4668 6062 8075 9554
0569 2231 3188 4993 6123 8300 9774
0609 2348 3451 5175 6269 8336 9853
1124 2421 3596 5180 6545 8369 9926
1194 2590 3603 5372 6753 8577 9938
1355 2634 3748 5397 7017 8603
1369 2665 3760 5496 7075 8723
1383 2753 3849 5547 7113 8745
1675 2811 3886 5578 7270 8905
1863 2848 4076 5597 7708 8918

## ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:28/03/23

DAY - ROSA SERIES Dr No:180
1st Prize Rs.100000/- 582483
2nd Prize Rs.7000/- 28792
3rd Prize Rs.3500/-
00394 03896 09571 15449 24757
25123 40279 48576 48662 92399
4th Prize Rs.200/-
0289 1605 1750 2974 5478 7371 7490
7627 8073 8201
5th Prize Rs.100/-
0630 1651 3568 3609 5327 8045 8616
9415 9454 9807
6th Prize Rs.50/-
0163 1113 3054 5060 6135 7203 8941
0180 1141 3278 5071 6167 7209 9204
0215 1163 3471 5111 6183 7289 9348
0230 1278 3477 5263 6224 7302 9368
0423 1291 3576 5352 6284 7368 9404
0482 1610 3637 5419 6390 7794 9442
0507 1724 3734 5554 6427 7875 9494
0616 1997 3750 5598 6533 7896 9670
0658 2028 3865 5628 6536 8207 9697
0673 2110 4659 5675 6547 8219 9889
0800 2227 4679 5743 6754 8240
0812 2551 4867 5893 6793 8376
0829 2609 4955 5924 6824 8753
0837 2891 5009 5948 6874 8799
1003 2994 5023 6057 7171 8902

DAY - DEAR SERIES Dr No:180
1st Prize Rs.100000/- 487329
2nd Prize Rs.7000/- 70164
3rd Prize Rs.3500/-
02387 11765 26461 37490 40571
65116 65879 69954 82759 94895
4th Prize Rs.200/-
0129 2789 3808 4621 4772 5766 6348
7558 9257 9829
5th Prize Rs.100/-
0820 1184 1320 2345 2919 3955 4305
4884 5799 7391
6th Prize Rs.50/-
0059 2139 3704 5427 6693 7489 8971
0218 2262 3830 5527 6742 7539 9061
0295 2304 4147 5542 6759 7557 9062
0316 2738 4236 5671 6820 7882 9356
0333 2756 4372 5684 6921 7942 9404
0604 3112 4460 5823 6925 7947 9623
0615 3242 4495 5903 6942 8007 9681
0998 3286 4550 6109 7007 8133 9770
1080 3299 4673 6111 7054 8210 9771
1113 3371 4847 6334 7069 8502 9775
1317 3452 4858 6391 7126 8652
1360 3485 4897 6395 7136 8849
1499 3542 5240 6492 7139 8863
1757 3587 5274 6582 7150 8885
2098 3697 5331 6620 7337 8960

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:28/03/23

DAY - THANGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 641397
2nd Prize Rs.7000/- 87929
3rd Prize Rs.3500/-
12530 20300 25972 31952 36784
84381 86170 89157 94224 97796
4th Prize Rs.200/-
0074 0337 0475 3338 4032 5355 6958
7327 9658 9879
5th Prize Rs.100/-
0387 1179 1487 1728 4979 6893 7285
7925 7945 9173
6th Prize Rs.50/-
0080 1441 2208 3903 5474 7494 8703
0191 1522 2781 4023 5681 7564 8927
0212 1523 2878 4050 5999 7582 8960
0265 1541 2892 4149 6107 7631 8983
0283 1641 2944 4304 6243 7635 9135
0293 1680 2979 4561 6343 7728 9159
0336 1740 3139 4682 6857 7852 9183
0502 1744 3356 4786 6944 7933 9276
0624 1817 3601 4797 6954 7977 9631
0630 1851 3675 4884 6983 8258 9766
0821 1878 3683 4918 7107 8342
0844 2011 3736 4923 7279 8404
1323 2184 3755 5136 7299 8538
1334 2190 3871 5173 7343 8620
1346 2194 3879 5273 7367 8689

DAY - VAIRAM SERIES Dr No:39
1st Prize Rs.50000/- 865452
2nd Prize Rs.7000/- 92003
3rd Prize Rs.3500/-
03545 15086 15551 36647 38480
44215 78379 99380 99838 99998
4th Prize Rs.200/-
1312 2725 2965 3422 4219 4340 5456
6781 8052 9731
5th Prize Rs.100/-
0586 2662 3565 3934 4759 6089 6242
6258 6510 9288
6th Prize Rs.50/-
0046 1233 3096 5614 6972 8025 9162
0061 1321 3216 5704 7131 8095 9293
0149 1362 3275 5725 7170 8104 9495
0217 1491 3296 5755 7173 8116 9511
0263 1772 3311 5826 7422 8141 9699
0419 1789 3532 5838 7521 8276 9727
0513 2148 3717 5863 7659 8394 9813
0595 2162 3998 5880 7734 8512 9870
0637 2278 4007 6440 7759 8763 9884
0800 2289 4153 6467 7763 8797 9916
0809 2441 4377 6766 7791 8892
0889 2473 5018 6806 7844 8909
0938 2673 5060 6826 7986 8933
1119 2702 5121 6834 8012 9155
1132 2956 5575 6862 8022 9161

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:28/03/23

DAY - NALLANERAM SERIES Dr No:180
1st Prize Rs.50000/- 326371
2nd Prize Rs.7000/- 53226
3rd Prize Rs.3500/-
13051 32486 35358 38033 39668
40435 49279 63348 68579 98670
4th Prize Rs.200/-
0424 1985 2623 3268 4365 4540 6090
7052 7600 8111
5th Prize Rs.100/-
0406 1275 1461 2394 2731 5113 5473
7592 9261 9283
6th Prize Rs.50/-
0135 1331 2782 4310 5340 6957 8442
0144 1543 3331 4366 5549 7040 8516
0225 1609 3435 4441 5691 7205 8596
0230 1656 3542 4480 5782 7339 8608
0235 1975 3568 4490 5854 7387 8849
0305 2137 3711 4498 5884 7455 9057
0395 2139 3871 4720 6143 7499 9610
0600 2216 3922 4796 6187 7570 9674
0692 2246 4055 4797 6590 7613 9795
0796 2315 4084 4801 6611 8147 9978
0809 2332 4178 4877 6702 8267
0881 2361 4258 4993 6715 8283
0919 2488 4288 5033 6766 8299
1126 2495 4289 5283 6810 8372
1196 2697 4298 5330 6944 8392

DAY - MANI SERIES Dr No:39
1st Prize Rs.50000/- 193458
2nd Prize Rs.7000/- 80072
3rd Prize Rs.3500/-
01626 16100 32864 42082 50552
52257 63698 66887 68392 73278
4th Prize Rs.200/-
0593 2255 3396 3582 4480 4570 4748
6366 6823 7711
5th Prize Rs.100/-
0333 2332 3258 3969 5501 5561 6378
6985 8166 9699
6th Prize Rs.50/-
0045 1953 3541 4505 5976 7490 8888
0080 2058 3583 4676 6013 7655 8916
0089 2070 3591 4694 6451 7670 9248
0269 2186 3603 4770 6470 7778 9344
0432 2427 3620 5449 6494 7827 9403
0830 2455 3727 5494 6584 7842 9416
0939 2926 3806 5581 6608 7886 9492
0974 3024 3817 5622 6636 8278 9858
1412 3106 3882 5710 6638 8318 9896
1723 3121 3974 5757 6689 8402 9999
1787 3138 4024 5795 6756 8489
1808 3190 4177 5837 6774 8581
1827 3194 4371 5896 6950 8691
1914 3351 4466 5910 7191 8817
1934 3459 4481 5975 7205 8849

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:28/03/23

DAY - KUMARAN SERIES Dr No:180
1st Prize Rs.50000/- 965652
2nd Prize Rs.7000/- 67934
3rd Prize Rs.3500/-
07818 08612 10124 25606 38762
50583 60529 70378 71986 75065
4th Prize Rs.200/-
0688 0924 1785 1933 2322 4183 5350
5784 8410 8819
5th Prize Rs.100/-
1074 4010 5108 5437 5943 6340 6427
6835 7641 8550
6th Prize Rs.50/-
0169 1316 3322 4468 6355 7693 8850
0242 1383 3344 4494 6425 7816 8993
0245 1503 3524 4557 6437 8008 9163
0334 1533 3580 4581 6502 8015 9444
0372 1708 3682 4703 6818 8025 9477
0442 1983 3704 4894 6829 8032 9600
0574 2100 3840 5021 6845 8108 9605
0628 2195 3946 5376 6870 8143 9618
0648 2337 3998 5411 7027 8166 9825
0704 2439 4160 5416 7039 8374 9938
0908 2648 4169 5441 7282 8378
0926 2823 4198 5663 7309 8420
1098 2953 4227 5742 7357 8459
1146 3050 4247 6112 7570 8506
1307 3224 4401 6150 7665 8679

DAY - VISHNU SERIES Dr No:180
1st Prize Rs.50000/- 763424
2nd Prize Rs.7000/- 52996
3rd Prize Rs.3500/-
04003 15283 26899 41715 45478
49108 57656 63616 66300 83468
4th Prize Rs.200/-
0108 0885 1417 2054 2375 2439 4246
5210 8399 9524
5th Prize Rs.100/-
1585 2665 2741 4174 4811 5148 5867
8219 8589 9209
6th Prize Rs.50/-
0301 2158 3849 4872 6523 7878 9142
0310 2292 3867 4897 6628 8108 9208
0329 2315 3900 5130 6685 8129 9267
0356 2382 3909 5267 6942 8135 9292
0424 2400 3981 5271 6982 8152 9332
0450 2726 3982 5342 7062 8217 9450
0723 2795 4055 5388 7240 8230 9564
0808 2921 4120 5521 7478 8394 9600
1033 3098 4124 5650 7529 8419 9659
1130 3267 4135 5690 7578 8479 9692
1369 3429 4297 5803 7589 8553
1599 3530 4342 6290 7613 8677
1616 3577 4347 6314 7764 8941
1808 3789 4550 6371 7815 8980
2107 3840 4551 6452 7843 9129

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:28/03/23

SWARNALAXMI SERIES Dr No:180
1st Prize Rs.50000/- 638327
2nd Prize Rs.7000/- 49675
3rd Prize Rs.3500/-
19476 24578 45678 46882 52835
63424 78052 78561 86760 93463
4th Prize Rs.200/-
2798 2962 3401 4976 4986 7225 7732
7810 7943 8190
5th Prize Rs.100/-
0356 0710 2183 2185 2849 3367 4151
6583 8583 8587
6th Prize Rs.50/-
0234 1322 2992 4464 5794 7615 9254
0355 1546 3064 4726 5813 7688 9284
0424 1561 3071 4753 6002 7738 9356
0460 1612 3154 4759 6050 7827 9400
0462 1909 3191 4785 6188 7837 9428
0466 1983 3200 4836 6387 8064 9517
0533 2027 3219 4924 6432 8264 9560
0580 2035 3222 4998 6465 8316 9597
0617 2084 3386 5136 6553 8318 9764
0620 2276 3642 5535 6794 8391 9997
0685 2285 3650 5632 6934 8461
0724 2289 4046 5652 7209 8603
0957 2605 4200 5687 7300 8796
1051 2633 4251 5729 7316 9112
1057 2767 4317 5756 7531 9136

DAY - LION SERIES Dr No:39
1st Prize Rs.50000/- 237189
2nd Prize Rs.7000/- 19356
3rd Prize Rs.3500/-
13253 25854 35723 43875 46962
59678 63789 73136 85654 92505
4th Prize Rs.200/-
1684 1713 1935 3239 4567 6612 6794
8016 9391 9540
5th Prize Rs.100/-
0445 1307 1435 2295 3622 5695 5826
6123 8775 9335
6th Prize Rs.50/-
0147 1348 2856 4249 6700 7664 8893
0160 1502 2924 4728 6747 7666 8955
0428 1512 3027 5007 6857 7798 9159
0611 1568 3247 5227 6886 7821 9311
0661 1768 3337 5238 6907 7961 9410
0682 1866 3412 5467 6937 8022 9527
0772 1907 3437 5564 6945 8027 9845
0894 1967 3441 5704 7092 8072 9859
0918 2042 3497 5713 7192 8074 9920
0928 2147 3632 5726 7336 8108 9932
0950 2313 3906 5823 7441 8342
1128 2378 3996 6208 7491 8364
1150 2513 4046 6307 7554 8518
1300 2586 4185 6374 7645 8526
1329 2844 4200 6596 7646 8820

29-03Pg3exHMNWJQER:Layout 1 3/29/23 12:10 AM Page 1



# వైఎస్సార్సీని వీడను..జగన్‌తోనే నా పయనం

**కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి**



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

**నెల్లూరు (కోవూరు), మార్చి28ప్రభాతవార్త:** నా తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరు నెల్లూరు బ్యారేజీకి పెట్టడమే కాకుండా నా కుటుంబానికి ఎంతో మేలు చేసి తనను ఒకసోదరుని వలె భావించే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వెంటే నా పయనమని, ఇందులో ఎటు వంటి మార్పులేదని, చివరి రక్తపు బొట్టు వరకు జగన్ తోనే నా ప్రయాణం అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి కరాఖండిగా పేర్కొన్నారు. కోవూరు నియో జకవర్గంలోని విడవలూరులో ఏర్పాటు చేసిన సమా వేశంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇదంతా చంద్రబాబు ఆడుతున్న మైండ్ గేమ్ అని, కొన్ని సోషల్ మీడియాలను ఆయన గుప్పెట్లో పెట్టుకుని తన ఇష్టాను సారంగా ఆడిస్తున్నారన్నారు. కేవలం తనను ఇబ్బం దులు పాలు చేసేందుకే పార్టీ మారుతున్నానే వార్త లను తమ ఇష్టానుసారంగా ఏ విధంగా పెడతా ర న్నారు. ఆరు సార్లు శాసనసభ్యునిగా ఒకసారి మంత్రిగా పనిచేసిన సీనియర్‌గా అనుభవమున్న తనను సంప్రదించకుండా ఇటువంటి తప్పుడు వార్తలను ఏ విధంగా వైరల్ చేస్తారన్నారు. చంద్రబాబు ఇచ్చే డబ్బులకు కక్కుర్తిపడి కొన్ని సోషల్ మీడియాలు ఈ విధమైన అబద్ధపు వార్తలను ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనను పిలిచి రానున్న ఎన్నికల్లో వేరే అభ్యర్థిని పెడతా నని చెప్పినా ఆ వ్యక్తిని గెలిపించే బాధ్యత తీసుకుం టానే తప్ప ఎట్టి పరిస్థితిలో పార్టీని వీడనని కరాఖం డిగా పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి తనపై ఉన్న నమ్మకంతో కోవూరు నియోజ కవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులను విడుదల చేస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ చివరిరోజు కూడా తాను ముఖ్యమంత్రిని కలిసి కోవూరు నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా దానికి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం ముఖ్యమంత్రి మంచిత నానికి నిదర్శనమన్నారు. ఒకవేళ తాను చనిపోయినా తన కుమారుడు రజిత్‌కుమార్‌రెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి తోనే వైసీపీలో కొనసాగుతాడే తప్ప ఎట్టి పరిస్థితిలో కూడా పార్టీ మారేపరిస్థితి లేదన్నారు. నెల్లూరు జిల్లాలో చాలా మంది మంత్రులు చేశారు. ముఖ్యమంత్రులు చేశారు. ఎమ్మెల్యేలుగా చేశారు. ఎవరు కూడా నల్ల పరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరు గుర్తు పెట్టుకోలేదన్నారు. నా తమ్ముడు అనిల్‌కుమార్ యాదవ్ మంత్రిగా ఉన్న సమయంలో నెల్లూరు బ్యారేజీకి శ్రీనివాసులురెడ్డి పేరు పెడతామని నా దగ్గరకు వచ్చి ముఖ్యమంత్రిని కలిసి పేరు ప్రకటించారన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వం లోనే తాను గానీ, మా నాయకులు గానీ కార్యకర్తలుగాని ఉంటామే తప్ప ఎట్టి పరిస్థితిలో కూడా వేరే పార్టీలైన టీడీపీ, జనసేన, బీఆర్ఎస్, బీజేపీలో చేరే పరిస్థితి లేదన్నారు. ఇకపటికైనా అటువంటి సోషల్ మీడియా చానెళ్లు చంద్రబాబు మాయలో పడి అబద్ధాలు కొని తెచ్చుకోవద్దని మాటలూ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఆప్కాబ్ చైర్మన్ కె. అనిల్‌బాబు, రాష్ట్ర వ్యవ సాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీర చలపతిరావు, నల్లపరెడ్డి రజత్ కుమార్‌రెడ్డి, వైసీపీ నాయకులు పి.అచ్యుత్ కుమార్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, తదితరులు ఉన్నారు.

## అల్లూరిజిల్లాలో రూ.40 కోట్లు స్త్రీనిధి రుణాలు : ఏజిఎం కామరాజు



టి.కామరాజు

**రాజవొమ్మంగి, మార్చి 28, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 22మండలాల్లో గల మహిళా స్వయంశక్తి సభ్యు లకు ఈఏడాది రూ.40 కోట్లు స్త్రీ నిధి రుణాలను ఇవ్వనున్నట్లు స్త్రీనిధి సహకార పరపతి సమాఖ్య జిల్లా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ టి.కామరాజు అన్నారు. మం గళవారం రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య కార్యాలయానికి ఆయన వచ్చారు. అనంతరం విఓఏలతో సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన వారికి స్త్రీనిధి రుణ అర్జీ చేసుకున్న 48గంటలలోపు ఇవ్వడం జరుగుతుందన్నారు. రుణపరిమితి లక్ష్యం 91 శాతం ఉందన్నారు. రెండు సంవత్సరాల్లో స్త్రీనిధి రుణాన్ని చెల్లించేవారికి ఇవ్వా న్నారు. మూడునెలలు వాయిదాలను కట్టకపోతే ఎన్పీఏ లోకి వెళ్తుందన్నారు. చిరువ్యాపారాలతో ఆర్థిక ప్రగతికి స్త్రీనిధి రుణం తోడ్పాటు నందిస్తుందని, బ్యాంక్ కంటే తక్కువ వడ్డీ అని అన్నారు. లక్ష్యం లోపు రుణాన్ని చెల్లిస్తే తిరిగి లబ్ధిదారుని వడ్డీ సొమ్ములు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పాత్రికేయులతో మాట్లాడుతూ మండలానికి రూ.2కోట్లు వంతున స్త్రీనిధి రుణాలను 22 మం డలాల్లో సంఘానికి ఐదుగురువంతున ఒక్కొక్కరికి రూ.50వేలు ఇస్తామన్నారు. స్త్రీనిధి రుణవసూలును సకాలంలో చేసే విఓ ఏలకు ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందన్నారు. అడ్డతీగల, గంగవరం, వై. రామవరం మండలాల్లో స్త్రీ నిధి రుణవసూలు లక్ష్యంలో బాగా వెనకబడి ఉం దన్నారు. ఈకార్యక్రమంలో స్త్రీనిధి డివిజన్‌మేనేజర్ ప్రవీణ్‌కుమార్, రాజవొమ్మంగి ఏపిఎం ఆదినా రాయణ, సిసిలు గౌరమ్మ, నిర్మల, పూర్ణిమ, సింహాచలం, సూర్యనారాయణ, నానిబాబు, సిబ్బంది అనూష, రాజశేఖర్ విఓఏలు పాల్గొన్నారు.

# 30న సీతారాముల కల్యాణోత్సవం: ఏర్పాట్లను పరిశీలించిన చైర్మన్

**శ్రీకాళహస్తి,మార్చి 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాల యానికి అనుబంధంగా ఉన్న సీతారాముల కళ్యా ణాన్నిఈ నెల 30ననిర్వహించుటకు అర్చకులు నిర్ణ యించినట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. ఇక్కడ ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు.గత రెండేళ్లుగా కోవిడ్ నిబంధనలలో ఏకాంతంగా జరిపిన కళ్యాణో త్సవాన్ని ఈ సారి భక్తుల భాగస్వామ్యంతో నిర్వహిం చుటకు చర్యలు తీసుకున్నారు. దాంతో గత ఏడాది అనుభవాలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అం జూరు తారక శ్రీనివాసులు ఏర్పాట్లు చేపట్టామన్నారు. నెహ్రూవీధిలో నిర్మించిన ఆలయంలో మొదటి సారి భక్తులందరి కోసం కళ్యాణ వేదికను సర్వాంగ సుం దరంగా తీర్చి దిద్దనున్నట్లు చైర్మెన్ వివరించారు. పట్టా భిరామస్వామి ఆలయంలో నిర్వహించే నవమి ఏర్పా ట్లను శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. నవమి రోజు దేవస్థానం తరఫున సీతా రాముల కళ్యాణం నిర్వహించాల్సి ఉండటంతో కళ్యాణ నిర్వహణపై సమాలోచనలు జరిపినట్లు వివరించారు. గతంలో ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో కళ్యా ణోత్సవం నిర్వహించే వారని అయితే నెహ్రూవీధిలో పట్టాభిరామస్వామి ఆలయం నిర్మాణం జరిగిన తరు వాత మొదటి సారి ఇక్కడ నిర్వహిస్తున్నట్లు వివరిం చారు. మంగళవారం శ్రీనివాసులు పోలీసు అధికా రులతో చర్చించారు. నెహ్రూరోడ్డులో భక్తులందరు సీతారాముల కళ్యాణాన్ని వీక్షించే విధంగా కళ్యాణ వేదికను ఏర్పాటు చేస్తున్నామని ఆరోజు ట్రాఫిక్‌కు సంబంధించి చర్చించారు. దేవస్థానం బహి రంగంగా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, ఇఇ మురళీధర్‌రెడ్డిలు పోలీసులతో చర్చించామన్నారు. చివరకు పోలీసులు అంగీకరించారని తెలిపారు. ఇక్కడ తూర్పువైపు కళ్యాణ వేదికను ఏర్పా టు చేసి పెండ్లి మండపం వరకు భక్తులు కూర్చొనేం దుకు వీలుగాజర్మని షెడ్లను ఏర్పాట్లు చేయాలని ఎలాం టిఇబ్బంది లేకకుండా ఇంజనీరింగ్ విభాగం చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

**30న రాకపోకలు నిషేధం:** నెహ్రూవీధిలోని రామ మందిరంలో శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 30న రాకపోకలను నిషేధించినట్లు ప్రకటించారు. పోలీసు అధికారులుఈ మేరకు ట్రాఫిక్‌ను మళ్ళించాలని సూచించారు.ఈ నెల 29న సాయంత్రం ఆలయానికి శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారె అందించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. కళ్యాణోత్సవం 30న ఉదయం 10గంటలకు ప్రారంభం అయి 12గంటలు అభిజిత్ లగ్నమందు మాంగల్య ధారణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ, ఇంజ నీరింగ్ విభాగానికి చెందినఎఇఇ కిషోర్‌కుమార్, రాజా, పవన్ కళ్యాణ్, స్థపతి కుమార్, సూర్యప్రసాద్,బాలాజి తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం సీతారాముల కల్యాణోత్సవం ఏర్పాట్లను పరిశీలిస్తున్న చైర్మెన్ అంజూరి శ్రీనివాసులు

## తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్ల సర్వీసుల గడువు పెంపు

### బెల్గాం ఎక్స్‌ప్రెస్, పిమోగా బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు జూన్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మార్చి 28 ప్రభాతవార్త:** తెలుగురాష్ట్రాల ప్రజల విజ్ఞప్తి, ప్రయాణికుల డిమాండ్ మేరకు దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం నడుపుతున్న పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల సర్వీసులను జూన్ ఆఖరు వరకు పొడిగించినట్లురైల్వే వర్గాలు తెలిపాయి. బెల్గాంనుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07335 రోజువారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 30 వరకు పొడిగించారు. అలాగే సికింద్రా బాద్ నుంచి బెల్గాంవెళ్లే నెంబర్ 07336 రోజు వారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రుఐలును జులై ఒకటో తేది వరకు పొడిగించారు. పిమోగా నుంచి చెన్నై వెళ్లే నెంబర్06223 బై వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 27 వరకు, చెన్నై నుంచి పిమోగా వెళ్లే నెంబర్ 06224 బై వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీ సును జూన్ 28 వరకు పొడిగించారు. **మచిలీపట్నం-కర్నూలు ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ కూడా పొడిగింపు:** మచిలీపట్నం-కర్నూలు-మచిలీపట్నంల మధ్య తిరిగే నెంబర్ 07067/68 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ఏప్రిల్ 30 వరకు పొడిగించారు. మచిలీపట్నం నుంచి కర్నూలు వెళ్లే నెంబర్ 07067 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఏప్రిల్ 1నుంచి 29 వరకు ప్రతి శని, మంగళ, గురువారాల్లో మచిలీప్నటం నుంచి కర్నూలుకు బయల్దేరు తుండగా, తిరుగుప్రయాణంలో కర్నూలు నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్07068 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు ఏప్రిల్2 నుంచి 30 వరకు ప్రతి ఆది, బుధ, శుక్ర వారాల్లో నిర్ణీత వేళల్లో బయల్దేరి నిర్ణీత వేళల్లో గమ్య స్థానాలకు చేరుకుంటాయి. ఈ రైళ్లు మార్గంమధ్యలో గుడివాడ,విజయవాడ, గుంటూరు,నర్సరావుపేట, దొనకొండ, మార్కాపురం,కంభం, గిద్దలూరు, నంద్యాల, డోన్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

## వెంకన్నకు ఆర్‌బిఐ జరిమానా అన్యాయం

### భక్తుల నుంచి తీవ్రవిమర్శలు

**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వెంకటేశ్వరస్వామికి దేశవిదేశాల్లోని భక్తులు మొక్కుబడుల్లో భాగంగా ముడుపు కట్టి హుండీకి చెల్లించే కానుకల నగదు, ఆన్‌లైన్‌లో ఈ హుండీ ద్వారా విదేశాల్లోని భక్తులు విరాళాలందిస్తే వాటికి ఆధారాలు లేవని ఆర్‌బిఐ జరిమానా విధించడం అన్యాయమని పలువురు శ్రీవారి భక్తులు విమర్శలు గుప్పిస్తున్నారు. భక్తులు స్వామివారికి కానుకలుగా సమర్పించే విరాళాలకు టిటిడి స్వీకరించేందుకు కేంద్రహోంశాఖ నుంచి ఎఫ్‌సిఆర్ఏ గడువు ముగిసి రెన్యువల్ అనుమతులు కేంద్రం నుంచి రాకపోవడంతో ఆర్‌బిఐ జరిమానా విధించడం భక్తుల్లో ఆవేదన కలిగిస్తోంది. భక్తులు కానుకలుగా ఇచ్చే మొక్కుబడులకు జరిమానా విధించడం మంచిదికాదని శ్రీవారిభక్తుడు ,రాయలసీమ పోరాట సమితి కన్వీ నర్ పి.నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రతిరోజూ ఇద్దరు ముగ్గురు కేంద్రమం త్రులు తిరుమలకు వస్తుంటారని, వారంతా వెంకన్న భక్తులుగానే స్వామివారి దర్శనంచేసుకుంటూన్నారన్నారు.అయితే ఎఫ్‌సిఆర్ఏ అనుమతులకు ప్రయ త్నించకపోవడంశోచనీయమన్నారు. రాష్ట్రప్రభుత్వం, టిటిడి పాలక మం డలి,ఉన్నతాధికారులు, ఢిల్లీలోని స్థానిక సలహామండలి సభ్యులు, కేంద్ర హోం, ఆర్థికశాఖల మంత్రులతో కలసి ఆర్‌బిఐ ఉన్నతాధికారులను నేరుగా కలసి జరిమానా ఉపసంహరించుకొకునేలా చూడాలన్నారు.

## తిరుమల పవిత్రతను కాపాడు స్వామి

### అలిపిరి వద్ద టిడిపి శ్రేణుల నిరసన

**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం.. శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలకొండ పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత స్వామివారిదేనని తెలుగుదేశం పార్టీ శ్రేణులు



నిరసన తెలిపాయి. తిరుమలకొండపై గంజాయి,మద్యం దొరుకుతుండటంపై తిరుపతి అలిపిరి గరుడ విగ్రహం వద్ద తిరుపతి ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ, పార్లమెంట్ ఇన్‌ఛార్జి నాయకుడు నరసింహయాదవ్, జాతీయ,రాష్ట్ర కమిటీ నాయకులు మబ్బుదేవ నారాయణరెడ్డి, సూరాసుధాకర్‌రెడ్డి, పుష్పావతి యాదవ్, శ్రీధర్‌వర్మ, ఆర్‌సి మునికృష్ణ, సింగంశెట్టి సుబ్బరామయ్య, మన్నెం శ్రీనివాసులు, శ్రీధర్, వట్టికుంట శంకరనారాయణ, కంకణాల రజినీకాంత్ నాయుడు, కుమారమ్మ, తులసీరామ్, సింధుజ, మునిశేఖర్‌రాయల్ తది తరులు గంజాయి,మద్యంకు వ్యతిరేకంగా ప్లకార్డులు చేతబట్టి గోవింద నామాలతో నిరసన తెలిపారు. వైసిపి ప్రభుత్వం తిరుమల పుణ్యక్షేత్రాన్ని వదలిపెట్టడం లేదని, పవిత్రతను దెబ్బతీసేవిధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వెంకటేశ్వరస్వామి చెంత నిస్సిగ్గుగా గంజాయి తీసుకువచ్చి విక్రయాలు జరుగుతున్నాయంటే ఈ ప్రభుత్వం ,పాలకమండలి తీరు ఏ పాటిదోనని ఆందోళన చెందారు. వెంకన్న కొండ పవిత్రతను స్వామివారే కాపాడుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు.

### బైరెడ్డిపల్లెలో విషాదం

## నీటికుంటలో పడి ముగ్గురు బాలికలు మృతి

**బైరెడ్డిపల్లె,మార్చి 28,ప్రభాతవార్త:** నీటికుంటలో పడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు బాలికలు మృతి చెందిన సంఘటన చిత్తూరు జిల్లా పల మనేరు నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లె మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. బైరెడ్డిపల్లె మండలంలోని దేవదొడ్డి గ్రామానికి చెందిన కదిరెప్ప వారి కుటుంబసభ్యులతో కలసి మండలంలోని కోట్రపల్లె గ్రామ సమీపంలోని ఓ దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కదిరెప్ప కుటుంబ సభ్యులతో పాటు తమిళనాడు రాష్ట్ర అరట్లకు చెందిన బంధువులు హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ఈ క్రమంలో దేవాలయ సమీపంలో ఓనీటికుంటలో కదిరెప్పకుమార్తె గౌతమి (13),తమిళనాడురాష్ట్రం, అరట్లకు చెం దిన సుబ్రమణ్యంకుమార్తె భవ్య (17), లేట్ వెంకటరామప్ప కుమార్తె మౌనిక (13)లుఈతకు వెళ్లారు.అయితే ఎంతసే పటికి వారు రాకపోవడంతో తోటిపిల్లలు కుటుంబసభ్యులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని ముగ్గురు బాలికలను నీటికుంటనుండి వెలికి తీసి 108 ద్వారా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ముగ్గురు బాలికలు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.



మృతి చెందిన బాలికల (ఫైల్)

# రూ.450కోట్లతో 10,960 డిజిటల్ లైబ్రరీలు

### వర్సిటీలలో ఏప్రిల్ 5 నుండి విజనరీ జగన్ పేరుతో సెమినార్లు

### ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు

**సచివాలయం, మార్చి 28, ప్రభాతవార్త:** దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధం గా ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ గ్రంధాలయాలను ఏర్పాటు చేశామని ఆంధ్ర ప్రదేశ్ గ్రంధాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు అన్నారు. విజ యవాడ ఠాగూర్ గ్రంధాలయంలో రాష్ట్రంలోని గ్రంధాలయ అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పుస్తకాల కొనుగోలు, డిజిటల్ గ్రంధాలయాల ఏర్పాటు బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఛైర్మన్ శేషగిరిరావు మాట్లాడుతూ ప్రతి పేద వానికి విద్యతో పాటు విజ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో విద్యా శాఖలో పలు సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అన్ని గ్రామాల్లో డిజిటల్ గ్రంధాలయాలు ఏర్పాటు చేయాలనే సీఎం జగన్ ఆలోచనలకు అనుగుణంగా రూ.450 కోట్లతో 10,960 డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కడపలో మొదటి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేశామన్నారు. పల్లె పల్లెకు విజ్ఞాన వీచికలు అందాలనే లక్ష్యంతో గ్రంధాల యాలను బలోపేతం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అన్ని యూనివర్సీ టీలలో ఏప్రిల్ 5 నుండి విజనరీజగన్ పేరుతో సెమీనార్‌లు నిర్వహి స్తున్నామన్నారు. గత సంవత్సరం బడ్జెట్లో రాష్ట్రంలో గ్రంధాలయాల్లో పుస్తకాల కొనుగోలు చేయుటకు రూ.15.75 కోట్లు కేటాయించామన్నారు. ఇప్పటి వరకు రూ.10 కోట్లతో పుస్తకాలు కొనుగోలు చేసి గ్రంధాలయాలకు అందించామన్నారు. గత ప్రభుత్వాలు రాష్ట్రంలోని గ్రంధాలయాలను నిర్వీ ర్యం చేశాయన్నారు. సామాజిక, విజ్ఞాన విషయాలకు సంబంధించి కొత్తగా ప్రచురింపబడిన (2021, 2022, 2023 సంవత్సరాల) పుస్తకాల నమూ నా ప్రతులను రచయితలు, ప్రచురణ కర్తల నుండి కోరుచున్నామన్నారు. ఈ నెల 27 నుండి ఏప్రిల్ 26 వరకు రచయితలు, ప్రచురణ కర్తల నుండి పుస్తకాలు నమూన ప్రతుల రిజిస్ట్రేషన్ కొరకు పుస్తకాల శాఖా గ్రంధాలయ భవనం, మొదటి అంతస్తు, శివాలయం ప్రక్కన, మెట్ల బజారు, పౌర గ్రంధాలయ సంచాలకుల వారి కార్యాలయ ం, మంగళగిరి నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల్లో (పని దినాలు) ఉ.11 గంటల నుండి సా.4 గంటల వరకు నమూన ప్రతులు, పోస్ట్ ద్వారా గాని స్వయంగా గాని అం దజేయవచ్చునన్నారు. ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బుక్స్ చట్టంలోని నిబం ధనల ప్రకారం ముద్రించిన పుస్తకాలు మూడు ప్రతులను అందజేయవలసి ఉందన్నారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ, సంస్కృతం, కన్నడ, తమిళం మరియు ఒరియా సంబంధించి ప్రచురించబడిన పుస్తకాలు ఈ ఏంపికకు అవసరమైవున్నవని ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ పరిషత్ ఛైర్మన్ ఎం.మందపాటి శేషగిరిరావు తెలపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ పరిషత్ సభ్యులు జి.మహేష్, శ్రీమతి రెడ్డి పద్మావతి, వై.నర సింహారావు, అమిరుద్దీన్, పౌర గ్రంధాలయ సంస్థ ఉప సంచాలకులు సి.శ్రీనివాసరెడ్డి, 13 ఉమ్మడి జిల్లాల కార్యదర్శులు తదితర అధికారలు పాల్గొన్నారు.

# టిటిడి వెబ్‌సైట్‌కు వేసవి 'సెగ'!

### వర్చువల్‌సేవ టిక్కెట్లకు సాంకేతిక సమస్య 20నిమిషాల్లో పునరుద్ధరణ

**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవుల రద్దీకి ముందే ఏప్రిల్ నెల వర్చువల్ విధానంలో సేవా టిక్కెట్లు కోటా విడుదలైన కొద్దిసేపటికే తిరుమల తిరుపతి దేవస్థానం వెబ్‌సైట్‌కు తాకిడి ఎక్కువైంది. ఒక్కసారిగా భారీగా భక్తులు వెబ్‌సైట్‌ను తెరవడంతో ఈ కారణంగా హెవీహిట్స్ తాకిడికి వెబ్‌సైట్ సేవలు నిలిచిపోయాయి. టిటిడి ఐటి విభాగం సిబ్బంది 20 నిమిషాల తరువాత సాంకేతిక సమస్యను పునరుద్దరించడంతో యధావి ధిగా భక్తులు సేవా టిక్కెట్లను బుక్‌చేసుకున్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశవిదేశాల్లో ఉన్న గోవిందుని భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ప్రతినెలా ఆన్‌లైన్‌లో 22వతేదీ నుంచి 28వతేదీ లోపు రానున్న మరుసటి నెలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు, ఉచిత అంగప్రదక్షణ టోకెన్లు, వర్చువల్ సేవల టిక్కెట్లు, ప్రత్యేక దర్శనాల కోటా టోకెన్లను విడుదల చేస్తుంది. ఆయా తేదీల్లో భక్తులు భారీగా తమ తమ దర్శన టిక్కెట్లకోసం టిటిడి అధికారిక వెబ్‌సైట్‌పై ఆధారప డుతారు. ఇలా రానున్న ఏప్రిల్‌నెలకు సంబంధించి వర్చువల్ సేవల టిక్కెట్లను మంగళవారం ఉదయం టిటిడి ఐటి విభాగం విడుదల చేసింది. అయితే వేసవి సెలవులు మొదలుకానుండటంతో భారీగా భక్తులు తమ దర్శన టిక్కెట్లు, వర్చువల్ సేవల టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు ముందస్తుగా వెబ్‌సైట్‌ను తెరచి అందులో టిక్కెట్లు అందుకునేలా చూస్తారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం వర్చువల్ సేవల టిక్కెట్లుకోసం భక్తులు భారీగా వెబ్‌సైట్‌ను తెరవడంతో ఒక్కసారిగా మొరాయించింది. వెంటనే ఐటి విభాగం సిబ్బంది సమస్యను పరిష్కరించారు. రోజుకు 5వేల టిక్కెట్లు లెక్కన కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలం కారసేవల టిక్కెట్లు నెలరోజులకు 1.5లక్షలు టిక్కెట్లను టిటిడి మంగళ వారం విడుదల చేసింది. అయితే రానున్న వేసవిసెలవులతో ఈ టిక్కెట్ల కోసం భారీ స్థాయిలో భక్తులు టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు ప్రయత్నిం చారు. వెబ్‌సైట్ 20నిమిషాలు మొరాయించింది.

## టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి రక్షణచట్టం: లోకేష్

**అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో :** పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం నల్గొండ్రాయనిపల్లిలో యాదవ సామాజికవర్గం ప్రతి నిధులతో మంగళవారం సాయంత్రం ముఖాముఖి సమావేశంలో టిడిపి యువనేత నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాలోకేష్ మాట్లాడుతూ యాదవులకు జగన్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసింది అని ఆరోపించారు. ముఖ్యమైన పదవులు అన్ని ఒకే సామాజిక వర్గానికి ఇచ్చుకున్నారు. యాదవ సామాజిక వర్గానికి ఆర్థికంగానూ, రాజకీయంగా నూ న్యాయం చేసింది టిడిపి. టిడిపి హయాంలో కేవలం యాదవుల కోసం రూ.250 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఆర్థిక శాఖ, టిడిపి చైర్మన్, తుడా చైర్మన్, ఏపి ఐఐసి చైర్మన్ పదవులు యాదవులకు ఇచ్చింది టిడిపి. ఇప్పుడు ఆ పదవుల్లో ఎవరు ఉన్నారో యావ సోదరులు ఒక్కసారి ఆలోచించాలి. బిసిలపై వైసీపీ అక్రమ కేసులు పెట్టి వేదిస్తుంది. అందుకే టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బిసిరక్షణ చట్టం తీసుకొస్తాం అన్నారు. టీడీపీ హయాంలో 80 శాతం విసి పదవులు బిసిలకు ఇచ్చారు. జగన్‌పాలనలో జరిగింది సామాజిక అన్యాయంమాత్రమే. యాదవ కార్పోరే షన్‌ని జగన్ నిర్వీర్యంచేశారు. ఒక్క గొర్రె కొనడానికి రుణం ఇవ్వలేదు. పాడిపరిశ్రమ, గోపాల మిత్ర వ్యవస్థను జగన్ చంపేశారన్నారు.



లోకేష్ పాదయాత్రలో టిడిపి నేతలు

## ఆ ముగ్గురిలో ఒక్కరు గెలిచినా నెల్లూరులోనే అడుగుపెట్టను

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే అనిల్ సవాల్

**నెల్లూరు సిటీ,మార్చి28, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలో ఇటీవల పార్టీమారిన ముగ్గురు ఎమ్మె ల్యేలలో ఏ ఒక్కరైనా రానున్న ఎన్నిక ల్లో గెలిచి అసెంబ్లీకి వస్తే తాను నెల్లూ రు జిల్లాలోనే అడుగు పెట్టనని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్‌యాదవ్ సవాల్ విసిరారు. 44వడివిజన్ బార్కాస్ సెంటర్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా స్థానిక నేతలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే అనిల్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీలో సీటు లేదని తెలిసి పార్టీ మారిన ఎమ్మెల్యేలు ముగ్గురూ ఇంటికే పరిమితం అవుతారని ఎద్దేవా చేశారు. తనది రాజకీయ కుటుంబం కాదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనకు రెండుసార్లుసీటు ఇస్తే ఎమ్మెల్యేగా గెలిచానని తెలిపారు. 2024లో తనకు సీటుఇచ్చినా ఇవ్వకపోయినా సీఎం జగన్ ఆదేశాలతో పని చేస్తాన న్నారు.పార్టీ గుర్తు లేకుండా ఎన్నికల్లో గెలవడం అసాధ్యమన్నారు. టిడిపిలో సీటు ఖాయం చేసుకొని మాట్లాడాలని రూరల్ ఎమ్మెల్యేకి హితవు పలికారు.



## జంట నగరాల నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా అరిసికెరకు వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మార్చి 28 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికులు డిమాండ్ మేరకు దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనరాల నుంచి కర్ణాటకలోని అరసికెరకు వేసవి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు. సికింద్రాబాద్ నుంచి అరిసికెర వెళ్లే నెంబర్ 07233 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 30 నుంచి జూన్ 29 వరకు ప్రతి గురువారం రాత్రి 8:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, శుక్రవారం మధ్యాహ్నం 1:00 గంటలకు అరిసికెర చేరుకుటుంది. తిరుగు ప్రయాణంలో అరిసికెర నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07234 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 32 నుంచి జూన్ 30 వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 2:00 గంటలకు అరిసికెర నుంచి బయలుదేరి శనివారం ఉదయం 7:34 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్డు, గద్వాల, రాయచూరు, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, యలహంక, చిక్‌బన్వారా, తుమకూరు రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**హైదరాబాద్-అరిసికెర-హైదరాబాద్ ప్రత్యేక రైళ్లు :** హైదరాబాద్ నుంచి అరిసికెర వెళ్లే నెంబర్ 07265 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఏప్రిల్ 4 నుంచి జూన్ 27 వరకు ప్రతి మంగళవారం రాత్రి 7:10 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి బుధవారం మధ్యాహ్నం 1:00 అరిసికెర చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో అరిసికెర నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07266 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఏప్రిల్ 5 నుంచి జూన్ 28 వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 2:00 గంటలకు అరిసికెర నుంచి బయల్దేరి గురువారం ఉదయం 8:30 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లుమార్గ మధ్యంలో సికింద్రాబాద్, కాచి గూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, డోన్; అనంతపురం, ధర్మవరం, యలహంక చిక్‌బన్వారా, తుమకూరు, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

## వెంకన్న ఆలయంలో రేపు శ్రీరామనవమి ఆస్థానం

### ఎల్లుండి పట్టాభిషేకం



**తిరుమల,మార్చి 28ప్రభాతవార్త ప్రతినిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవిం చారనే పురాణ గ్రంధాల ఆధారంగా తిరుమల లో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపిం చడం ఆనవాయితీగా వస్తోంది. ఈనెల 30వతేదీ (రేపు)వెంకన్న ఆలయంలో శ్రీరామన వమి ఆస్థానం, 31న శ్రీరామపట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహిం చనున్నారు. 30వతేదీ గురువారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం జరిపిస్తారు. ఇందులో పాలు,పెరుగు,తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 6.30గంటల నుంచి 8వరకు హనుమం తవాహ నసేవ తిరుమలలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత 30వతేదీ రాత్రి 9గంటల నుంచి 10గంటల వరకు బంగారువాకిలిలో శ్రీరామన వమి ఆస్థానం జరుగు తుంది.ఈ సందర్భంగా గురువారం సాయం త్రం సహస్రదీపాలంకారసేవ రద్ద య్యింది.31వతేదీ శుక్రవారం రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారు వాకిలిలో ఆలయ అర్చ కులు శ్రీరామపట్టాభిషేక మహో త్సవం నిర్వహిస్తారు.

IDBI బ్యాంక్
CIN65190MH2004GOI148838
IDBI బ్యాంక్ లిమిటెడ్
జోనల్ కార్యాలయం: డోర్ నెం.5-9-89/1&2, చాపెల్ రోడ్, P.B. No.370, హైదరాబాద్-500001, తెలంగాణ
హైదరాబాద్ జోన్‌లో ఆర్కిటెక్టులు, ఇంటీరియర్ ఫర్నీషింగ్ కాంట్రాక్టర్లు, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు, మాడ్యులార్ ఫర్నీచర్ అమ్మకందారులు & సైనేజ్ కన్వర్టర్ల ఎంప్యానెల్‌మెంట్ కోసం ప్రీ-క్వాలిఫికేషను
IDBI బ్యాంకు వారు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వారి కొత్త బ్రాంచీలు, ప్రస్తుతమున్న బ్రాంచీలు/కార్యాలయాలకు ప్రతిపాదిత ఆధునీకరణ/ఇతర ప్రదేశాల్లో ఏర్పాట్లు/ మరమ్మతుల కోసం ఆర్కిటెక్టులు, ఇంటీరియర్ ఫర్నీషింగ్ పనుల కాంట్రాక్టర్లు, విద్యుదీకరణ పనులు, మాడ్యులార్ ఫర్నీచర్ అమ్మకందారులు & సైనేజ్ కన్వర్టర్ల ఎంప్యానెల్‌మెంట్ కోసం ప్రతిపాదించుచున్నది. దరఖాస్తుల సమర్పణకు చివరి తేది ఏప్రిల్ 10, 2023. వివరములకు దయచేసి బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ www.idbibank.in ను దర్శించండి.
హైదరాబాద్ సం/-
మార్చి 29, 2023 డిప్యూటీ జోనల్ మేనేజరు

29-3Pg4 :Layout 1 3/29/23 12:11 AM Page 1



వార్త

నీవు దృఢంగా నిలబడే విషయాలపై నీ ప్రవర్తన, జారిపోయే అంశాలపై నీ ఖ్యాతి నిలబడతాయి.

-రాబర్ట్ క్విలన్

## ఎన్నాళ్లీ కష్టాల సాగు?

భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికి చెడిపోరనేది పాతకాలం నమ్మకంగా మారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమిపై ఆధారపడుతూ వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమిస్తున్న దురదృష్టపు రోజులు దాపురించాయి. రైతుల సంక్షేమమే ధ్యేయమని, వారి అభ్యున్నతికి ఏమి చేయడానికి అయినా వెనుకాడమని రాజకీయపార్టీల నేతలు, పాలకులు ఎంతగా చెప్తున్నా, మరిన్ని కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం మారడం లేదు. ఒకపక్క ప్రకృతి సహాయ నిరాకరణ, మరొకపక్క తోటిమానవుడు చేస్తున్న దోపిడీ, దగాలతో రైతులు రోజురోజుకు కృంగికృశించిపోతున్నారు. ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. పంటల సాగులోపడుతున్న కష్టాల మాట అటుంచి పండిన పంటలు కూడా అమ్ముకోవడం రైతులకు గగనమైపోతున్నది. గతంలో ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని పొలాల నుంచి ఉత్పత్తులు ఇంటికి చేరితే ఊపిరి పీల్చుకునే రైతులు నేడు అది అమ్ముకోవడమే కాదు చివరకు డబ్బులు చేతికి వచ్చేవరకు ఎన్నెన్నో మోసాలకు గురవుతున్నారు. అలా ఎందరో మోసపోయిన రైతులు కోకొల్లలుగా ఉన్నారు. మొన్న పొగాకు రైతులు, నిన్నపత్తిరైతులు, మిర్చి రైతులు, వరి రైతులు, ఉల్లిరైతులు, ఇలా ఒక్కరేమిటి అన్నిరకాల రైతుల పరిస్థితి దేశవ్యాప్తంగా అలానే ఉంది. వాణిజ్యపంటల సాగు ఒక జూదంలా మారిపోయింది.ప్రభుత్వాల్లో పెరిగిన అవినీతి, అసమర్థత, ఆశ్రిత పక్షపాతాలతో రైతుల జీవితాలతో ఆటలాడుకునే దళారుల సంఖ్య నానాటికీ పెరిగిపోతున్నది. ఇప్పుడు ప్రకృతి కూడా రైతుపై కన్నెర్ర చేస్తున్నదేమోననిపిస్తున్నది. సాధారణంగా వర్షాకాలంలోనే వాయుగుండాలు, తుఫాన్లు లాంటివి దాడి చేసి వ్యవసాయ రంగానికి నష్టం కలిగిస్తుంటాయి. మారిన కాలమానపరిస్థితుల్లో రుతువులు కూడా గతులు తప్పుతున్నాయేమోననిపిస్తున్నది. దాదాపు దశాబ్దకాలంగా యాసంగి పంటల కాలంలో కూడా ఈవర్షాలు రైతులకు భారీ నష్టాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో యాసంగిలో సంభవిస్తున్న అకాల వర్షాలతో పాటు గాలిదుమారాలు, వడగండ్ల వానలు అన్నదాతల శాపాలుగా తయారవుతున్నాయి.ఈయేడాది ఈ సీజన్‌లో కూడా కురిసిన అకాల వర్షాలతో లక్షలాది రూపాయల విలువైన పంటలకు నష్టం వాటిల్లింది. వడగండ్ల వాన పడిన ప్రాంతాల్లో రైతులకు కోలుకోలేని దెబ్బతగిలింది. ముఖ్యంగా వరి, మొక్కజొన్న, మిర్చి లాంటి పంటలతో పాటు మామిడి, బొప్పాయి లాంటి పండ్ల తోటలకు కూడా భారీ నష్టం జరిగింది. దాదాపు రెండున్నర లక్షల ఎకరాల్లోని పంటలకు భారీ నష్టం వాటిల్లినట్లు అధికార అంచనాలే వెలువడుతున్నాయి. రైతులను ఆదుకునేందుకు రాష్ట్రప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు సహాయం ప్రకటించింది. కానీ కేంద్రప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అలాంటి స్పందన లేదు. గతంలో కూడా ఇలాంటి నష్టాలు జరిగినప్పుడు కేంద్రప్రభుత్వం అంతంత మాత్రంగానే స్పందిస్తున్నది. వాస్తవంగా దేశవ్యాప్తంగా కరోనా సృష్టించిన బీభత్సం ప్రభావం వ్యవసాయరంగంపై కూడా కొంత పడింది. కేంద్రప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలు వ్యవసాయరంగంపై మోయలేనిభారం మోపాయి. పెట్టుబడులు పెరిగిపోయాయి. ఎన్ని వ్యయప్రయాసాలకు లోనై పండించిన పంటలకు గిట్టుబాటు ధర అనేది కాగితా లకే పరిమితమయింది. పెరిగిన పెట్టుబడుల ప్రకారం క్వింటాలు వరిధాన్యం ఉత్పత్తికి ప్రస్తుతం ఉన్న లెక్కలను పరిగణనలోకి తీసుకుంటే ఎంత తక్కువలో తక్కువ వేసుకున్నా రైతుల శ్రమకాకుండా రెండువేలఐదువందలరూపాయల వరకు ఖర్చుఅవుతున్నది.కానీ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతుధర ప్రకారం ఏడెనిమిది వందల రూపాయలు రైతులు నష్టపోవాల్సి వస్తుంది. ఏదిఏమైనా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితులు రైతుల జీవనాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. మరొకపక్క దళారులకు ఇష్టారాజ్యంగా మారిపోయింది. ఇంకొకపక్క ప్రకృతి పెట్టే ఇక్కట్లు రైతులను కుదేలు చేస్తున్నాయి. మార్చిలో కురుస్తున్న ఈ అకాల వర్షాలు రైతులోకాన్ని అతలాకుతలం చేస్తున్నది. యేడాదికి ఒకసారి వచ్చే మామిడి పంటపై తీవ్ర ప్రభావం చూపాయి.ఇలా అన్నివైపుల నుంచి బాధలు ఎక్కువ కావడంతో తమలో తాము కుమిలిపోతున్నారు. చివరకు ఓదార్పుమాటలు వారికి ఉపశమనం కలిగించలేకపోతున్నాయి. అటు ఆర్థికంగానూ, ఇటు మానసికంగానూ కృంగిపోతున్నారు. విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అప జయాలు ఎదురైనా, మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెదరడు. తప్పటడుగులు వేయడు. ముందుకుసాగిపోతూనే ఉంటాడు. అదే సన్న గిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బతగిలినా తట్టుకోలేడు. తనకు తానుగా సమిధైపోతాడు.అందుకే విశ్వాసం అనేదిమానవ జీవన పోరాటంలో అత్యంత ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే దేశవ్యాప్తంగా రైతులు నిరాశా నిస్పృహలతో తమలో తాము కృంగికృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరికొందరు ఈ పరిస్థితుల్లో వ్యవసాయం చేసి నష్టపోయేకంటే 'కాడి కింద పెట్టాలనే ఆలోచనలోకి వెళ్తున్నారు. రైతులు ఆ నిర్ణయానికి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహకే అందదు. సాంకేతికంగా ఎంత అభివృద్ధి సాధించినా, ఇతర రంగాల్లో ముందుకు దూసుకువెళ్తున్నా మానవుడు జీవించడానికి ఆహారం కావాలి. ఇంతపెద్ద జనాభాకు ఆహారం వారి 'చెమట' పుణ్యమేననే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి.

భగవంతునికి నీవు ఎంత దూరంలో ఉన్నావో, భగవంతుడు నీకూ అంతే దూరంలో ఉంటాడు.



రమణ మహర్షి

దేవుడు నైపుణ్యం ఇస్తాడు కానీ దానిని మానవుడు తన చేతుల ద్వారానే ఉపయోగించుకోవాలి.



జార్జి ఇలియట్

## ప్రజావాక్కు



### దివ్యదర్శనం టోకెన్లు

తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వెళ్లే భక్తులకు ఏప్రిల్ 1 నుంచి దివ్యదర్శనం టోకెన్లు మంజూరు చేయాలని తితిదే నిర్ణయించింది. ఈ నిర్ణయం సామాన్య భక్తులకు ఆనందం కలిగిస్తుంది. కరోనాకు ముందు దివ్యదర్శనం టోకెన్లు మంజూరు చేస్తున్న దేవస్థానం కరోనా సమయంలో వీటిని నిలిపివేసింది. అనంతరం ఇప్పుడు ఏప్రిల్ 1నుంచి ప్రయోగాత్మకంగా అలిపిరి మార్గంలో 10వేలు, శ్రీవారి మెట్టు మార్గంలో 5వేల టోకెన్లు మంజూరు చేయనున్నారు. దివ్యదర్శనం టోకెన్లు మంజూరు చేయాలని గతయేడాది నుంచి సామాన్య భక్తులుతితిదేను కోరుతున్నారు. వేసవిసెలవుల్లో శ్రీవారిదర్శనం కోసం కొండమీదకు వచ్చే భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది. సర్వదర్శనం కొరకు రెండు నుంచి మూడు రోజుల పాటు కంపార్ట్మెంట్‌లలో ఎదురుచూడాల్సి ఉంటుంది. దివ్యదర్శనం టోకెన్ల మంజూరుతో సామాన్య భక్తులకు దర్శన కష్టాలు తీరనున్నాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పోలీసులకే తలవంపులు

రాష్ట్రంలో పోలీసు సిబ్బంది కొరతతో నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతున్నాయి. గత నాలుగు సంవత్సరాలుగా సిబ్బంది నియామకాల్లేవు. ఈ నేపథ్యంలో ప్రజలకు రక్షణగా ఉండవల్సిన రక్షకభటులు నెల్లూరునగరంలో ఓ ప్రజాప్రతినిధి ఫ్లెక్సీకి రక్షణగా విధులు నిర్వహించడం సిగ్గుచేటు. అసలు ఫ్లెక్సీలను నిషేధించామని ప్రచారం చేసుకుంటున్న పాలకులు ఓ.సి.ఐ,స్థాయి అధికారి పర్యవేక్షణలో ఫ్లెక్సీకి రక్షణగా విధులు నిర్వహించడం రాష్ట్ర పాలనకు అద్దంపడుతున్నది మరి ఇది రివర్స్ పాలనగా భావించాలి.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### విలువల్ని పెంపొందించాలి

దేశంలో ప్రతిసారి ఏదోఒక పెద్దహత్యలేక మానభంగం జరిగిన ప్రతిసారి నూతన చట్టాలు తీసుకురావడం సాంప్రదా యమైపోయింది. నిజంగా ఆ చట్టాలవల్ల జరగాల్సిన ఆకృత్యాలు ఏమైనా ఆగాయా అని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉంది. అసలు ఇలాంటి దారుణాలు జరగకూడదు. అంటే మారాల్సింది చట్టాలులేక మానవప్రవర్తనలో మార్పా? చట్టాలను మార్చినంత మాత్రానా మానవుని ప్రవర్తనలో మార్పు వస్తుందనుకోలేం.ముందుగా మానవుని ప్రవర్తనలో మార్పు రావాలి. ఈ క్రమంలో మానవ విలువల గురించి అవగాహనను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేట జిల్లా

### టిఎస్‌పిఎస్‌సి ప్రక్షాళన చేయాలి

ఏ వ్యవస్థలోనైనా సరైన పర్యవేక్షణ లేకుంటే ఆవ్యవస్థ లోపభూయిష్టంగా మారుతుంది. పరీక్షా పత్రాల లీకేజీల వ్యవహారంలో కూడా అదే జరిగింది. తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌లో ప్రశ్నపత్రాల లీకేజీ రాష్ట్రాన్ని కుదిపేసింది. అసలు అక్కడ ఏం జరిగింది? అక్కడసిబ్బంది పనితీరు ఎలాఉంది? అని తెలుసుకునే నాథుడేలేకపోవడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా మారి, ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. వారి నిర్లక్ష్యానికి ఎంతో భవిష్యత్తు ఉన్న నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోతున్నారు. అధికారుల తప్పిదాల వల్ల పొరపాట్లు జరిగాయని చెప్పడం సహించరాని నేరం. ప్రస్తుతం టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న నేటికాలంలో లక్షలాదిమంది నిరుద్యోగులు రాసే పరీక్షా పత్రాలను గోప్యంగా ఉంచాలన్న కనీస బాధ్యత అధికారులపైన ఉంది. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా అధికారులదే.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### అతివేగం అనర్థం

రాహుల్‌గాంధీపై పార్లమెంట్ అనర్హతవేటు వేయడం అనుచితం.పరువునష్టం కేసులో సూరత్‌కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది.అయితే వెంటనే ఆతీర్పుని, శిక్షని ఒకనెలపాటు అమలు కాకుండా సస్పెండ్ చేసింది. ఆ తీర్పుపై అప్పీల్ చేసుకునే అవకాశం ఇవ్వాలని కోర్టుఉద్దేశ్యం.ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం సుప్రీం మార్గదర్శకాల ప్రకారం ఎవరైనా చట్టసభల్లోని సభ్యుడు ఏదైనా కేసులో రెండేళ్ల, అంతకు మించి జైలు శిక్షకు గురైతే వెనువెంటనే ఆ సభ్యత్వానికిఅనర్హుడు అయ్యేవీలుంది. ఇంతకుముందు మూడు మాసాల వరకూ గడువు ఉండేది. ఇప్పుడా అవకాశం లేదు. కేసుకి సంబంధించి ఆయన రెండేళ్ల గరిష్ట శిక్షకు పాత్రుడయ్యే విషయంలో కోర్టు పరిశీలించడానికి ఎక్కువ అవకాశంఉంది. ఈ విషయాలన్నీ బేరీజు వేసుకుని పార్లమెంట్ తొందరపడకుండా ఉండాల్సింది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### స్టడీ టూర్‌లు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమపథకాలు అమలు చేయడానికి చాలా కృషి చేస్తుంది. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలో వివిధ అంశాలను పరిశీలన చేయడానికి పరిశీలన బృందంలో ఎమ్మెల్యేలతోపాటుగా రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డిపట్టాపొందిన వివిధఅంశాలలో సమగ్రమైన పరిశోధన అనుభవం కలిగిన వారికి కూడా అవకాశాలు ఇవ్వాలి. ప్రత్యేకంగా పిహెచ్‌డిపట్టా పొందిన వారి చేత ప్రత్యేకమైన పరిశోధన స్టడీ టూర్లు నిర్వహించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'రాజకీయ పాళి'లో నలుగుతున్న పోలవరం

**14వ ఆర్థిక సంఘం సిఫార్సులతో ప్రత్యేకహోదా ముగిసిన అధ్యాయమని కేంద్రం ప్రకటించడం ఇది కొత్తకాదు. ఈ అంశంఎప్పుడో బహిర్గతమైంది. 2017లో ప్రత్యేకహోదా పొందిన రాష్ట్రాలకు పారిశ్రామిక రాయితీల కోసం కేంద్రమంత్రి వర్గ ఆమోదంతో ప్రత్యేకంగా నిధులు కేటాయించిన అంశమైనా దృష్టిలో పెట్టుకొని రాజ్యసభలో వైసిపి సభ్యులతో గట్టెక్కుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఆ తరహాలోనే తమ రాష్ట్రానికి పారిశ్రామిక రాయితీలు ఇవ్వమని ఎందుకు అడగలేకున్నారు? ప్రత్యేకహోదా కేవలం హామీ మాత్రమైనా, చట్టబద్ధతగల పోలవరం ప్రాజెక్టు రెండవ డిపిఆర్ ఆమోదం గురించి కేంద్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిలదీయడంలేదు. ఏతావాతా జరిగిందేమంటే ముఖ్యమంత్రి తన బలహీనతలతో అటు పోలవరం, ఇటు ప్రత్యేకహోదా గాలికి వదిలేశారని భావించాలి.**



వి.శంకరయ్య

కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయమని ప్రకటించిన మరు రోజునే పోలవరం రిజర్వాయర్ కాకుండా ఒక బ్యారేజీగా మిగులుస్తూ చట్టసభసాక్షిగా కేంద్రమంత్రి ప్రకటించారు. గమనార్హమైన అంశమేమంటే ఆ రోజునే పోలవరం గురించి శాసనసభలో ముఖ్యమంత్రి అదే విధంగా ప్రకటన చేశారు. ఇద్దరూ కూడబలుకుకొని ఈ ప్రకటనలు చేసినట్లుంది. పోలవరం అంశంలో ఒక మెలికపెట్టి రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి భ్రమల్లో ఉంచేందుకు పూనుకున్నారు. తొలిదశలో కేంద్ర జలసంఘం నియమావళి మేరకు ప్రస్తుతం 41.15 మీటర్ల వరకే నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మాణం చేయబడుతుందని ఆ మేరకు 15వేల కోట్ల రూపాయలు ప్రధాన మంత్రిని కోరినట్లు ముఖ్యమంత్రి శాసనసభలో వెల్లడించారు. ఏ ప్రాజెక్టుగాని ఎన్ని దశల్లో నిర్మించినా ప్రాజెక్టు మొత్తం డిపిఆర్ ముందుగా ఆమోదించి తీరాలి. కర్ణాటకకు చెందిన జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం బడ్జెట్లో నిధులు కేటాయించిన అప్పర్ భద్రకు రెండవ డిపిఆర్ ఆమోదించారు. కాగా నదుల అనుసంధానంపేర చేపట్టిన కెన్ బెత్వా ప్రాజెక్టుకు తుది డిపిఆర్‌ను ఆమోదించి రెండు పథకాలకు బడ్జెట్‌లో కేంద్రం నిధులు కేటాయించింది. పోలవరం అంశంలో రెండవ డిపిఆర్ ఇంతవరకు తేలలేదు. ఏనాడు కేంద్రబడ్జెట్లో నిధులు కేటాయించలేదు. 2010-11 షెడ్యూల్ రేట్ల ప్రకారం 16,010.45 కోట్ల రూపాయల వ్యయంతో అప్పట్లో ప్లానింగ్ కమిషన్ పోలవరం ప్రాజెక్టు తొలి డిపిఆర్ ఆమోదించిన తర్వాత సవరించిన రెండవ డిపిఆర్ తదనుగుణంగా పెట్టుబడి అనుమతి జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించినా కేంద్రం ఆమోదించలేదు. కేంద్ర జలవనరుల శాఖమంత్రి శాసనసభలో ముఖ్యమంత్రిగాని రెండవ డిపిఆర్ గురించి ప్రస్తావించలేదు. ఇది రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టడం కాదా? రెండవ డిపిఆర్ ఆమోదానికి సమయం పడుతుందని మాత్రం ముఖ్యమంత్రి చెప్పారు. రెండవ డిపిఆర్ ఆమోదం పెట్టుబడి అనుమతి పొంది దశలవారీగా పోలవరం నిర్మాణం చేస్తామని ముఖ్యమంత్రి చెప్పివుంటే సందేహించవలసి ఉండేది కాదు. 2010-11 షెడ్యూల్ రేట్ల ప్రకారం సాగునీటి వ్యయం 9,307.34 కాగా 2020లో తోక కోసి సున్నం పెట్టిన రివైజ్డ్ కాస్ట్ అంచనాల కమిటీ ప్రాజెక్టు పూర్తికావాలంటే 2017-18 షెడ్యూల్ రేట్ల ప్రకారం కేవలం సాగునీటి వ్యయం 35,950.16 కోట్లు అవసరమని చెబుతూ అదే సమయంలో కేంద్రమంత్రి వర్గం ఆమోదం మేరకు 2013-14 షెడ్యూల్ రేట్ల మేరకు 20,398.81 కోట్లుగా కేవలం సాగునీటి వ్యయంగా తేల్చి కేంద్ర ఆర్థికశాఖకు సమర్పించింది. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పంపుతున్న బిల్లులను కేంద్ర ఆర్థికశాఖ 2013-14 రేట్ల ప్రకారం ఆమోదించి మిగిలిన మొత్తాన్ని తగ్గించి బిల్లులు చెల్లించుతోంది. అంటే ఈ పాటికే దాదాపు 12వేల కోట్లు కేంద్రం ఇచ్చినందున మరొక పదివేల కోట్లతో సరిపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోంది.గతంలో పదివేల కోట్లు కావాలని రాష్ట్రప్రభుత్వం కోరింది. తాజాగా కర్ణాటకలో కొత్తగా జాతీయ ప్రాజెక్టుగా చేపట్టిన అప్పర్ భద్రకు ఈ బడ్జెట్‌లో 5,300 కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం విభజన చట్టం మేరకు చట్టబద్ధత గల పోలవరం ఊసేఎత్తలేదు. వాస్తవంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒక అభిప్రాయానికి వచ్చి నీటి నిల్వ



సామర్థ్యం తగ్గించేందుకు సిద్ధమైనట్లుంది. పోలవరం నీటి నిల్వ సామర్థ్యం 41.15 (135 అడుగులు) మీటర్లకు పరిమితం చేస్తే 119.40 టియంసిలు నీరు అంటే డెడ్‌స్టోరేజ్ మాత్రం నిల్వ ఉంటాయి. 75.20 టియంసిలు లైవ్ స్టోరేజ్ గురించి మరచిపోవలసినదే. ఇవన్నీ ముందుగా తెలిసి కాబోలు ముఖ్యమంత్రి గతంలో విశాఖ తాగునీటికి పైపులైన్ ప్రతిపాదనతోపాటు పోలవరం నుండి ఎత్తిపోతలు పథకం ప్రతిపాదించారు. అంటే పోలవరం కుడి ఎడమ కాలువల్లో వరదరోజుల్లో తప్ప గ్రావిటీ ద్వారా నీళ్లు పారించడం మరచిపోవలసిందే. గమనార్హమైన అంశమేమంటే ఈ పాటికే స్పిల్‌వే 150 అడుగుల సామర్థ్యంతో నిర్మించినందున ప్రస్తుతం నీటి నిల్వ సామర్థ్యం తగ్గించగలరే గాని ప్రాజెక్టు ఎత్తు మాత్రం సాంకేతికంగా తగ్గించలేరు. గోదావరి ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినప్పటి నుండే కృష్ణ నదిలో సాగర్ ఎగువ భాగంలో 80టియంసిల కృష్ణ నికరజలాలు ఎగువ రాష్ట్రాలు వాడుకోవచ్చు. ఈ వెసులుబాటు చూసుకొని కర్ణాటక అప్పర్ భద్రకు ఇందులో నుండి తమ వాటా అని కొంత నీరు చూపెట్టి కేంద్ర జలసంఘం వద్ద ఆమోదం పొందినది.సాగర్ ఎగువ భాగంలో తమ రాష్ట్రం ఉందని కర్ణాటక మహారాష్ట్రాల వాటా పోగా మిగిలిన 45 టియంసిలు తమకు చెందుతాయని తెలంగాణ వాదిస్తోంది. గోడ దెబ్బ చెంపదెబ్బ అంటే ఇదే. పోలవరం నీళ్లురావు. కృష్ణనదిలో ఎగువ రాష్ట్రాలు నికర జలాలు వాడుకోబోతున్నాయి. కాగా ప్రత్యేక హోదా అంశంలోనూ కేంద్ర ప్రభుత్వం తొలి నుండి దొంగాట సాగించింది. అంతక్రితం ప్రత్యేక హోదా ఇచ్చిన రాష్ట్రాలకు ప్లానింగ్ కమిషన్ ప్రతి పాదనలు చేస్తే జాతీయాభివృద్ధి మండలి ఆమోదంతో మంజూరు చేయగా ఆంధ్రప్రదేశ్ వచ్చేసరికి విభజన చట్టంలో లేదని కొన్నాళ్లు కాలయాపన చేసింది. ఈ లోపు 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు చూపెట్టి మొత్తంగా సున్నా చుట్టింది. 2015-16 ఆర్థిక సంవత్సరం కేంద్ర బడ్జెట్ సమయంలో 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమలులోనికి వచ్చాయి.14వ ఆర్థికసంఘం ప్రత్యేకహోదా గల రాష్ట్రాలకు సాధారణ రాష్ట్రాలకు మధ్య తేడా లేకుండా సిఫార్సు చేసింది. అంతక్రితం కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలను రద్దు చేసింది. కేంద్ర సాధారణ మద్దతు, ఇతర అదనపు కేంద్ర మద్దతు, ప్రత్యేక కేంద్ర మద్దతు, ప్రత్యేక ప్రణాళిక మద్దతులను రద్దు చేసి కేంద్ర పన్నుల వాటా లభించిన తర్వాత కూడా లోటు రాష్ట్రాలకు నిధులు కేటాయించింది. ఫలితంగా 2016లో ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ప్యాకేజీ కేంద్రం ప్రకటించింది. ఇవన్నీ తెలిసి కూడా జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉండి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను అప్పట్లో నిలదీశారు. ఇదిలావుండగా అప్పటివరకు ప్రత్యేకహోదా పొందుతున్న రాష్ట్రాలకు 2017నుండి 2027వరకు పది సంవత్సరాలకు పారిశ్రామిక రాయితీల కింద 27,144 కోట్లు కేంద్రమంత్రి వర్గం ఆమోదం పొంది ఆ రాష్ట్రాలకు వెసులుబాటు కల్పించింది. ఇన్ని వాస్తవాలు కళ్లముందు ఉండగా 2019 ఎన్నికల్లో తనకు 25 మంది పార్లమెంటు సభ్యులను గెలిపించి ఇచ్చితే ప్రత్యేకహోదా తీసుకువస్తానని జగన్మోహన్ రెడ్డిఎలాచెప్పగలిగారు? 14వ ఆర్థిక సంఘం సిఫార్సులతో ప్రత్యేకహోదా ముగిసిన అధ్యాయమని కేంద్రం ప్రకటించడం ఇది కొత్తకాదు. ఈ అంశంఎప్పుడో బహిర్గతమైంది. 2017లో ప్రత్యేకహోదా పొందిన రాష్ట్రాలకు పారిశ్రామిక రాయితీలు కోసం కేంద్రమంత్రి వర్గ ఆమోదంతో ప్రత్యేకంగా నిధులు కేటాయించిన అంశమైనా దృష్టిలో పెట్టుకొని రాజ్యసభలో వైసిపి సభ్యులతో గట్టెక్కుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఆ తరహాలోనే తమ రాష్ట్రానికి పారిశ్రామిక రాయితీలు ఇవ్వమని ఎందుకు అడగలేకున్నారు? ప్రత్యేకహోదా కేవలం హామీ మాత్రమైనా చట్టబద్ధతగల పోలవరం ప్రాజెక్టు రెండవ డిపిఆర్ ఆమోదం గురించి కేంద్రాన్నిముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిలదీయడంలేదు. ఏతావాతా జరిగిందేమంటే ముఖ్యమంత్రి తన బలహీనతలతోఅటు పోలవరం,ఇటు ప్రత్యేకహోదా గాలికి వదిలేశారని భావించాలి. ●

# ఆర్థిక సుడిగుండంలో చిక్కిన పాకిస్థాన్



పతకమూరు దామోదర్‌ప్రసాద్


మన దాయాది దేశం ఇస్లామిక్ మతరాజ్యం పాకిస్థాన్ ప్రస్తుతం తీవ్ర రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయి దివాలా దిశలో ఉంది. భారత స్వాతంత్ర్య పోరాటం ఉధృతం కాగా బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వలసపాలనను వదులుకోక తప్పలేదు. స్వాతంత్ర్యం ప్రకటన చేసినా మతప్రాతిపదికగా దేశాన్ని ముస్లిం పాకిస్థాన్, హిందుస్తాన్‌లుగా చీల్చి రెండు దేశాల మధ్య ఆరని వైషమ్యజ్వాలను రగిలించారు. స్వాతంత్ర్యానంతరం భారత ప్రజాస్వామ్యవ్యవస్థ ఎన్ని లొసుగులున్నా చట్టబద్ధపాలన సాగిస్తూ రాజకీయ, ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో గణనీయమైన ప్రగతి సాధించి పురోగమిస్తుండగా పాకిస్థాన్ తీవ్ర మతవిద్వేషభావనలు, ఇస్లామిక్ ఉగ్రవాదశక్తుల హింసాకాండ, అంతఃకలహాలతో కొట్టుమిట్టాడుతూ కునారిల్లుతోంది. భారత వ్యతిరేకతే ప్రధానంగా సైన్యం నీడలో ప్రజాస్వామ్యపునాదులు బలహీనపడి ప్రస్తుతం కుప్పకూలేస్థితికి చేరుకొంది. ఒకవైపు బెలూచిస్తాన్‌ను ప్రత్యేక దేశంగా చేయాలని బెలూచీల ఆందోళనలు, మరోవైపు సరిహద్దు రాష్ట్రం ఇస్లామిక్ మత తీవ్రవాద శక్తులకు నెలవై షియా, సున్నీ తెగల వైషమ్యాలకు ఆజ్యం పోసింది. తరచూ తీవ్రవాదశక్తులు బాంబు దాడులు, హింసాకాండలో వందలాది మంది హతువుతూనే ఉన్నారు. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అమెరికా పాక్‌ను చేరదీసి ఆయుధ, ఆర్థిక సాయం అందించి భారత వ్యతిరేకతను పెంచిపోషించింది. అనేక యుద్ధాలకు కారణమైంది. సౌదీ అరేబియా, యూఏఇ తదితర ముస్లిం దేశాలు పాక్‌కు అవసరమైనప్పుడల్లా ఆర్థిక సాయం అందించి 'ఇస్లామిక్ అణుబాంబుతయారీకి తోడ్పడ్డాయి. తాజాగా చైనా బెల్ట్‌రోడ్, ఆర్థిక కారిడార్‌ల పేరుతో పాకిస్థాన్‌ను మచ్చిక చేసుకొని తన ఆర్థిక ప్రయోజనాలను నెరవేర్చుకుంటూ అరేబియా సముద్రం ద్వారా ఆఫ్రికా తదితర దేశాలకు దగ్గరి మార్గాలను ఏర్పరచుకుంటోంది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్‌ను ఎగదోస్తోంది. విఫల మతరాజ్యం పాకిస్థాన్ అడలేక మద్దెల ఓడు అన్నట్లు ప్రజాస్వామ్య వ్యవస్థల నిర్వహణ లో విఫలమై అనేక అంతర్జాతీయ వేదికలలో కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తూ భారత వ్యతిరేక విషాన్ని విరజిమ్ముతూ సొంత ప్రజలనే పక్కదోవ పట్టిస్తోంది. అనేక చిన్న దేశాలు సైతం ఆధునిక ప్రజాస్వామ్యవ్యవస్థలో పురోగమిస్తుండగా పాకిస్థాన్ మాత్రం ఇస్లామిక్ మతరాజ్యాంగ భారత వ్యతిరేకతే ధ్యేయంగా తన సైనిక, రక్షణ, వ్యయాన్ని పెంచి, ప్రజల సమస్యలను పరిష్కరిం చడంలో విఫలమై ఆర్థిక పతనావస్థకు చేరడం విచారకరం. పాక్ సైనిక నాయకత్వం గత పార్లమెంట్ ఎన్ని కలలో ప్రధాని నవాజ్ షరీఫ్ ముస్లింలీగ్‌ను కట్టడి చేయడానికి, ఎన్నికలలో రిగ్గింగ్‌కు తోడ్పడి ఇమ్రాన్‌ఖాన్ పార్టీ తెహ్రిక్ ఇ పాకిస్థాన్ పార్టీకి కృత్రిమ మెజారిటీ వచ్చేలా కుతంత్రాలు పన్ని, ఖాన్‌కు పాక్ ప్రధాని పదవి కట్టబెట్టింది.కొన్నాళ్లు సైనిక నాయకత్వం,ఇమ్రాన్ ఖాన్‌ల మధ్య సయోధ్య కొనసాగింది. సైనిక నేతలు పరిపాలనలో తలదూర్చి ఆజ్ఞలు జారీ చేస్తుండడం, గిట్టని ఇమ్రాన్‌ఖాన్ స్వతంత్ర వైఖరి నవలంబించడంతో పాక్ సైనిక నాయకత్వం ఈసారి పీపుల్స్ పార్టీ కూటమికి మద్దతిచ్చి నవాజ్‌షరీఫ్ సోద రుడు షాబాజ్ షరీఫ్‌ను ప్రధానిగా చేసింది. అయితే ఇమ్రాన్ ఖాన్‌కు పరిపాలనపై,ఆర్థికపరిస్థితి మెరుగుపరచడంపై తగినబాధ్యత వహించకపోవడంతో గత నాలుగేళ్లుగా పాక్ ఆర్థికపరిస్థితి క్షీణిస్తూ వస్తుందని అయితే ఈ పాపం తాజాగా ప్రధాని బాధ్యతలు చేపట్టిన షాబాజ్ షరీఫ్ ప్రభుత్వంపైపడి ప్రజల్లో ఆగ్రహం రగులుకొంది. ద్రవ్యోల్బణం, అధిక ధరలు, నిరుద్యోగం ఆర్థిక అసమానతలు పెచ్చుపెరగడం, జీవన ప్రమాణాలు క్షీణించడంతో పాక్ ప్రజల్లో దారిద్ర్యం పెరిగి బతుకు దుర్భరమవుతోంది. ఇందుకు ఇమ్రాన్ ఖాన్ అసమర్థ పాలనే ప్రధాన కారణం. కొన్ని విషయాలలో ఇమ్రాన్ స్వతంత్రించడం నచ్చక ఆయనను గద్దె దించి షాబాజ్ షరీఫ్‌ను ప్రధానిగా చేశారు. ఎవరైనా పాక్ ప్రధానులు కీలుబొమ్మలుగా ఉండాల్సిందేతప్ప స్వతంత్రంగా విధాన నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛలేదు. పార్టీల నేతలు మాట వినకపోతే జియావుల్‌హక్ ముషారఫ్ వంటి సైనిక మంత్రులు స్వయంగా తామే దేశాధ్యక్షులై నిర్ణయాలు తీసుకోవడం చూశాం. అమెరికా అండతో పలుమార్లు ఈనియంతలు పరిపాలన చేయడం, యుద్ధాలకు దిగడం తెలిసిందే. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# ఉద్యమకారులకు ఏది న్యాయం?

మోటె చిరంజీవి


కొత్త ఒకవింత, పాత ఒక రోత అనే సామెత చందంగా మారింది ఉద్యమకారుల పరిస్థితి. పార్టీలో అనేక పదవులు అనుభవిస్తున్న వారుకూడా ఉద్యమంలో చురుకుగా పాల్గొనలేకపోగా వ్యతిరేకించేవారే నేడు ఆయా పదవులలో వెలిగిపోతున్నారు. సీనియర్ల అనుభవాన్ని, పరిచయాలను పూర్తిస్థాయిలో పార్టీ వినియోగించుకోవడం వల్లనే అనేకమార్లు పార్టీఓటమిపాలు అవ్వడం అన్నది సత్యం. ఉద్యమంలో పోరాడిన వారికి ఎటువంటి పార్టీ పదవులు లేవు. పైరవికారులకు పదవులు,అధికారం, కాంట్రాక్టులు ఇలా అనేకరకాలుగా లాభపడుతున్నారు. ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులను సైతం వీరే చేజిక్కించుకుంటూ, వీరు చెప్పినవారికి మాత్రమే అనేక సొసైటీలకు డైరెక్టర్లుగా, చైర్మన్లుగా,మండల,జిల్లా, రాష్ట్రస్థాయి చైర్మన్ పదవులు వచ్చేలా చూసుకుంటున్నారు. అసలుసిసలు ఉద్యమనాయకుల ఊసేక్కడని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇకనైనా ఉద్యమకారులను చేరదీసి వాళ్లకి సముచితస్థానం కల్పిస్తేనే బిఆర్‌ఎస్ పార్టీకి మళ్లీవచ్చే ఎన్నికలలో మనుగడ ఉంటుంది. ఉద్యమనాయకుల నుండి ఎప్పుడు పిలుపు వచ్చినా యుద్ధానికి సిద్ధమమైన సైనికులవలె ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలతో రాష్ట్రాన్ని స్తంభింపచేశారు.ఏ కార్యక్రమం ఇచ్చిన విజయవంతం చేశారు. మా తెలంగాణ మాకు కావాలంటూ నినాదాలతో హోరెత్తించారు. నీళ్లు, మా నిధులు, నియామకాలు అనే నినాదాలతో, ప్రత్యేక ఎజెండాతో తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేకమంది విద్యార్థులు, ఉద్యోగస్తులు, మేధావులు, కవులు, రచయితలు కళాకారులు, తెలంగాణ ఉద్యమానికి ఊపిరిఊది అనేక మంది ఉద్యమకారులు అసువులు బాసారు.వందలాది మంది ప్రజల బలిదానాల తర్వాత జూన్ 2వ తేదీన 2014న సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అనేక పోరాటల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది నాయకులు, కార్యకర్తలు తప్ప మెజారిటీ ఉద్యమ నాయకులు,కార్యకర్తలు ప్రజలకు మొండిచెయ్యి ఎదురైంది.లాఠీలు, తూటాలకు ఎదురొడ్డి నిలిచి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేసిన ఉద్యమ నాయకులు తెలంగాణ రాష్ట్రంలో బతుకుదెరువు పోరాటం చేస్తున్నారు. నిజమైన ఉద్యమకారులు కంటికి కనిపించడం లేదు. రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి నెలకొంది. ఉద్యమాన్ని అవహేళన చేసినవారు,ఉద్యమానికి వెన్నుపోటు పొడిచినవారు, అసలు స్వరాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్నవాళ్ల ఈరోజు పదవులను,అధికారాన్ని అనుభవించడం సిగ్గుచేటు. ఉద్యమకారులు ఎవరికి వారే ప్రత్యామ్నాయ మార్గాలను వెతికే పనిలోపడ్డారు. అందుకోసం ప్రధాన రాజకీయ పార్టీలవైపు మొగ్గుచూపెందుకు సిద్ధమవుతున్నారు.వీరితోపాటు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన నాయకులు సైతం నామినేటెడ్ పదవులు రాక అసంతృప్తిలో ఉన్నారు. ఉద్యమ పార్టీ అయిన టిఆర్‌ఎస్‌లో సుమారు 9ఏళ్లుగా చిన్నచిన్న స్థాయిలలో, పార్టీ హోదాలలో పనిచేసినప్పటికీ కీలకమైన నామినేటెడ్ పోస్టుల కోసంఎదురు చూస్తున్నారు కొందరు.మరి కొందరికి ఎటువంటి పదవులు



రాక ఇబ్బందిపడుతున్నారు. కానీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చి, కాలం ముగిసే సమయం దగ్గర పడుతుంది. ఇప్పటికే రెండో దఫా అధికారంలోకి వచ్చిన టిఆర్‌ఎస్ నాలుగు వసంతాలు పూర్తి చేసుకొని ఐదవ వసంతంలోకి అడుగు పెట్టింది. భారత రాష్ట్రసమితిగా జాతీయ రాజకీయాల్లోకి చేరింది. మరికొన్ని నెలల్లో ఎన్నికలు రాను న్నాయి. పార్టీలో బలమైన నాయకులు పదవులు రాక వేరే పార్టీలవైపు చూస్తున్నారు. దీంతో తెలంగాణ ఉద్యమకారులు, పార్టీలోని అసంతృప్తివాదులు పదవులపై ఆశ పెట్టుకుని వచ్చిన వారు సైతం అసంతృప్తి సెగతో ఉన్నారు.వీరంతా ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలవైపు చూస్తున్నారు.ఎవరికి వారే యమున తీరే అన్నట్టుగా మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రవర్తిస్తున్నారు. విద్యార్థి ఉద్యమనాయకులు, ఆర్థికంగా, మానసికంగా, సామాజికంగా ఇబ్బందిపడుతున్నారు. అంతేకాక ఉద్యమకారులపైన కేసులుపెట్టి వారిని హింసిస్తున్నారు కూడా. ఒక్క ఉస్మానియా విశ్వవిద్యాలయానికి తప్ప ఏ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన విద్యార్థి నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వలేదు.కనీసం ఎమ్మెల్యేల పరిధిలో ఉన్న దేవాలయాలు,మార్కెట్‌లు, గ్రంథాలయాలు, ఇతర వాటికి సంబం ధించిన పదవులను కూడా భర్తీచేయడంలేదు. కొంతమంది ప్రజా ప్రతినిధులు పైసలకోసం పదవులను అమ్ముకుంటున్నారన్న అపవాదు ఉంది. పక్కరాష్ట్రంలో సుమారుగా 140 రాష్ట్రస్థాయిచైర్మన్‌లు, 1200పైగా డైరెక్టర్‌లను నియమిస్తే మన రాష్ట్రంలో అందులో సగం కూడా భర్తీ చేయలేదు. ఉద్యమకారులంతా నిరాశ,నిస్పృహలో ఉన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడు తమ సత్తాచాటాలని చూస్తున్నారు. ఇప్పుడుఅధికారంలో ఉందికదా అని ఎదురుచూస్తున్నారు. కేడర్‌ను కాపాడుకోలేని లీడర్ అవసరమా అని ఆలోచిస్తున్నారు.ఉద్యమ భావజాలం నుంచి ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోనే ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుందని రోధిస్తున్నారు. రాష్ట్రంలోనే న్యాయం చేయలేనివారు, దేశంలో ఏంన్యాయం చేస్తారని కెసిఆర్‌ను నిలదీస్తున్నారు. ప్రగతి భవన్‌లో ఉండే కెసిఆర్‌కు ఎమ్మెల్యేలుగానీ, మంత్రులు గాని ఉద్యమకారుల బయోడేటా పంపరు. వారు నామినేటెడ్ పోస్టు ఇవ్వరు అని, యుద్ధానికి సిద్ధం కావాలని ప్రణాళికతో సిద్ధమవుతున్నారు. నికాసైన ఉద్యమకారుల బయోడేటాను కూడా ఇంటెలిజెన్స్ ఇస్తుందా లేదా అనేది ఆలోచించాలి. ఉద్యమపార్టీ పోయి ఉద్యమద్రోహుల పార్టీగా అవతరించిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా కూడా ఉద్యమకారుల ఊసే లేకుండా ప్రగతి భవన్‌లోని కొంతమంది నాయకులు చెప్పినవారికి మాత్రమే నామినేటెడ్ పదవులు ఇస్తున్నారు. 20ఏళ్లుగా పార్టీకి పనిచేసినటువంటి వారికి ఉత్తచేతులు మిగిలాయని, అవసరానికి ఆదుకునే నాధుడే కరవయ్యాడని, ఇచ్చినవారికి మళ్లీమళ్లీ పదవులు ఇస్తూ వారికే పెద్దపీట వేస్తున్నారు తప్ప మిగతావారి గురించి ఆలోచించడం లేదు కెసిఆర్. ఉద్యమ సమయంలో నిజమైన ఉద్యమకారులు ఉన్నచోట నుండి ఒక్క రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ కూడా రాలేదంటే ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉద్యమకారుల ఓట్లు అవసరం లేదా? ఉద్యమకారులతో పనిలేదా?అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు కొంతమంది. పదవులు వచ్చిన వారుమాత్రమే ఓటేస్తేనే ప్రభుత్వం ఏర్పడుతుందా అని ప్రభుత్వానికి కొంతమంది హెచ్చరికలు సైతంచేస్తున్నారు. ఇప్పటికీ పార్టీని నమ్ముకొని పనిచేసినటువంటి వారికి సముచిత స్థానం కల్పించి నామినేటెడ్ పదవులు ఇవ్వాలి. లేకపోతే రాబోయే కాలంలో పార్టీ పతనానికి కారణమవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ●



విశాఖ విమానాశ్రయంలో మంగళవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తదితరులు ఘన స్వాగతం పలికారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)



# జీ-20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ సమావేశాలు





విశాఖపట్నం, మార్చి 28,ప్రభాతవార్త

జి20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్‌గ్రూప్ మీటింగ్ 28, 29 తేదీల్లో నగరంలో జి20 ఇండియా ప్రెసిడెన్సీలో రెండో జి.20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్‌గ్రూప్ సమావేశం మొదటిరోజు సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి 14 సభ్యదేశాలు, 8 అతిథిదేశాలు, 10 అంతర్జాతీయ సంస్థల నుండి 57 మంది ప్రతినిధులు హాజరయ్యారు. జి20 ఐడబ్ల్యుజి సమావేశాలు భారత జి20 ప్రెసిడెన్సీలో 2023 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎజెండాపై మిగతా 7లో











## ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించాలన్నది మా ఉద్దేశ్యం

### సీఎం జగన్మోహన్‌రెడ్డి



జగదాంబ, మార్చి 28, ప్రభాతవార్త

జి-20 రెండో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన సిఎం విశాఖలో మీరు గడిపిన సమయం మీకు మధురానుభూతిని మిగులుస్తుందని భావిస్తున్నానని అతిథులనుద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఇల్లుకల్పించాలన్నది మా ఉద్దేశ్యం. మేం అధికారంలోకి వచ్చాక...30 లక్షల మందికి ఇళ్ళపట్టాలు ఇచ్చామన్నారు. 22 లక్షల ఇల్లు కడుతున్నామని, ఈ ఇళ్ళకు కనీసం మౌళిక సదుపాయాలను కల్పించడానికి ప్రభుత్వం ముమ్మరంగా చర్యలు చేపడుతుందని, దీనిపై సరైన చర్చలు జరిపి సస్టయినబుల్ పద్ధతులను సూచించాలని కోరారు. దీనిపైసరైన మార్గనిరేదశకత్వం అవసరంని, దీనివల్ల మంచి ఇళ్లు పేదలకు సమకూరుతాయన్నారు. దీనిపై మీ నుంచి మంచి ఆలోచనలు కావాలని, సమస్యలకు మంచి పరిషా ్కరలు చూపగలిగాలన్నారు. ఈ అంశంపై మీరు చక్కటి చర్చలు చేయాలని మీరు ఇక్కడ గడిపే సమయం చెరిగిపోలేని జ్ఞాపకంగా ఉంటుందని ఆశిస్తున్నానని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు.



## మహిళా సాధికారత జగనన్నతోనే సాధ్యం అంటున్న అవంతి





వార్త 7 లో

# మేం వెళ్తున్నాం...!!

- కలకలం రేపిన భార్యా భర్తల సెల్ఫీ వీడియో
- ఆర్థిక ఇబ్బందులు తాళలేక తనువులు చాలిస్తామంటూ వెల్లడి
- కొడుకు, కూతర్లను చూసుకోవాలంటూ బంధువులను కన్నీటితో బంధువులకు వినతి
- దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు.. మిస్సింగ్ కేసు నమోదు
- ఏలేరు కాలువ వద్ద బ్యాగు, దుస్తులు, చెప్పులు లభ్యం - గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

వార్త 7లో



నా కూతురు, కొడుకును జాగ్రత్తగా చూసుకోండి.. మా అత్తను, కొడుకును మీ దగ్గర ఉంచుకోండి. నవీను ఏమున్నా ఏం పట్టించుకోకు... మా కూతురిని జాగ్రత్తగా చూసుకో.. చిన్నాన్నా, పిన్ని.. నా కూతురిని జాగ్రత్తగా చూసుకోండి.. మీకు ఇవ్వాల్సింది ఇవ్వలేదని తనను ఏమి అనకండి.. నా కూతురు అమాయకురాలు. లక్ష్మీ, తమ్ముడు జాగ్రత్త.. మామయ్యూ వాళ్ళందరూ ఉన్నారు కదా మిమ్మల్ని చూసుకొంటారు. ఎవరూ ఏమన్నా పట్టించుకోకండి.. ఇక మేము వెళ్తున్నాం అంటూ గాజువాక వడ్లపూడి తిరుమల నగర్‌కు చెందిన భార్యభర్తలు సెల్ఫీ వీడియో తీసి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి కనిపించకుండా పోయారు. దీంతో విశాఖలో భార్యాభర్తలు సూసైడ్ సెల్ఫీ వీడియో కలకలం రేపింది.

## భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం సుస్థిరత నుంచి సుస్థిరతకు!

### -17 ఎన్నికల్లో ఏడుసార్లు త్రిశంకు లోక్‌సభ పదిసార్లు ఏదో ఒక పార్టీకి మెజారిటీ-ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త

లోక్‌సభకు 18వ ఎన్నికలు ఏడాది దూరంలో ఉండడంతో భారత పార్లమెంటు దిగువసభకు ఇప్పటి వరకూ జరిగిన ఎన్నికలను జనం గుర్తుచేసుకుంటున్నారు. 1952 నుంచి జరిగిన 17ఎన్నికల్లో మొదటి మూడు సందర్భాల్లో కాంగ్రెస్ పార్టీకి మూడింట రెండు వంతులకు పైగా మెజారిటీ వచ్చింది. భారత తొలి ప్రధాని పండిత జవహర్లాల్ నెహ్రూ పాలనలో జరిగిన ఈ ఎలక్షన్లలో కాంగ్రెస్ ఆధిపత్యానికి ఎదురులేని పరిస్థితి నెలకొంది. 1964 మేలో నెహ్రూ జీ మరణానంతరం ముగ్గురు కాంగ్రెస్ ప్రధానులు (జీఎల్ నందా, లాల్ మిగతా7లో

# 30న భద్రాద్రి వలె ఘనంగా సీతారాముల కళ్యాణం

## ఆలయ చైర్మన్ కొల్లి సింహాచలం

విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త

భద్రాది లోని సీతారాముల కళ్యాణ మహోత ్సవం తరహాలో మహారాణి పేటలోని అంబికా బాగ్‌లో వెలసిన సీతారామాచంద్రస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం ఈనెల 30న ఘనంగా నిర్వహిస్తున్నేట్లు ఆలయ చైర్మన్ కొల్లి సింహాచలం తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలను వెల్లడించారు. గత ఏడాది జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో సుమారు పదివేల మంది భక్తులు పాల్గొన్నారని తెలిపారు. ఈ ఏడాది కూడా అదే తరహాలో భక్తులు పాల్గొనున్నట్లు, మహోత్సవం రోజున అన్నదానం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి కార్యనిర్వహణాధికారిని కె శిరిష మాట్లాడుతూ మిగతా7లో







## పేదల పాలిట సంజీవిని 104 అంటున్న అవంతి

వార్త 12లో

## విద్యాసంస్థల అభివృద్ధికి సహకరిస్తాం : కుల్లయ్యరెడ్డి, సుబ్బారెడ్డి

### బాలికోన్నత పాఠశాలకు వంట పాత్రలు పంపిణీ

### - యాజమాన్యాన్ని అభినందించిన తల్లిదండ్రుల కమిటీ



12లో

# విశాఖలో సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం











విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖలో జి-20 సదస్సుకు ఆయన మంగళవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకున్నారు. విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న నగర మిగతా7లో



# శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారిని దర్శించుకున్న టూరిజం శాఖ మంత్రి ఆర్‌కె రోజా

## రాజగోపురం వద్ద ఘనస్వాగతం పలికిన ఈఓ వేండ్ర త్రినాథ్‌రావు

(సింహాచలం ప్రభాతవార్త)



సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని టూరిజంశాఖ మంత్రి శ్రీమతి ఆర్‌కె రోజా తదితరులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాధ్‌రావు ట్రస్టీలు వారణాసి దినేష్‌రాజ్, సంపంగి శ్రీనివాసరావు అధికారలు. ఆలయ మర్యాదలతో పూలమాలలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవ స్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంజూరు అయిన వివిధ అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ఇచ్చిన ఏపి టూరిజం అధికారలు అనంతరం కేంద్రం ప్రసాద్ స్కీమ్ ద్వారా అనుమతులు ఇచ్చిన అంశాలపై మీడియాకు వెల్లడించారు. మంత్రి శ్రీమతి ఆర్.కె.రోజా నెలలో టెండర్ నోటిఫికేషన్ జారీ చేస్తామని ప్రసాద్ స్కీమ్ రెండు సంవత్సరాలు లోపు పూర్తి చేయాలని ఉన్న కేవలం ఒక సంవత్సరంలో లోపు పూర్తి చేయాలని ఉన్న కేవలం ఒక సంవత్సరం లోపు పూర్తి చేసి భక్తులకు అందిస్తామని తెలియచేశారు. మొత్తం యాభై నాలుగు కోట్ల నాలుగు లక్షల రూపాయలతో త్వరలో ప్రసాద్ స్కీమ్ టెండర్ల పిలిచి శంకుస్థాపన చేయడానికి టూరిజం శాఖ ప్రణాళిక రూపోందించారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యురాలు శ్రీమతి వరదు కల్యాణి ఈఈ శ్రీనివాసరాజు, రాంబాబు, ఆలయ అధికారలు నరసింహరాజు, పిఆర్ఓ నాయుడు తదితరలు పాల్గోన్నారు.



# సింహాద్రినాథుని హుండీ ఆదాయం రూ. రెండు కోట్ల ఆరు లక్షలు

(సింహాచలం ప్రభాతవార్త)

సింహాద్రిపై కొలువైన ఉన్న శ్రీవరహాలక్ష్మి నృసింహ స్వామివారి హుండీ ఆదాయం రూ. 2,06,11,210 లు, భక్తులు స్వామివారిపై ఉన్న భక్తి కొలది ముడుపులు, కానుకలు, మొక్కుబడుల రూపంలో 40 రోజులు గాను హుండీలో బంగారం 0.100.600 గ్రాముల, వెండి 12.495.000 గ్రాములు, యూఎస్‌ఏ 437 డాలర్లు, యుఎఇ డాలర్లు 60, స్వామివారికి భక్తులు సమర్పించారని కార్యనిర్వహణాధికారి ఇఓ వి.త్రినాధ్‌రావు తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బందితోపాటు శ్రీహరి, శ్రీహరి సేవా సంస్థలు పాల్గొన్నాయని ఇన్‌చార్జ్ కార్యనిర్వహణధికారి తెలిపారు.

# అల్లూరి జిల్లాలో రూ.40 కోట్లు స్త్రీనిధి రుణాలు : ఏజిఎం టి.కామరాజు

రాజవొమ్మంగి, మార్చి 28, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 22 మండలాల్లో గల మహిళా సమైఖ్య సభ్యులకు ఈఏడాది రూ.40 కోట్లు స్త్రీ నిధి రుణాలను ఇవ్వనున్నట్లు స్త్రీ నిధి సహకార పరపతి సమైఖ్య జిల్లా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ టి.కామరాజు అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య కార్యాలయానికి ఆయన వచ్చారు. అనంతరం విఓఏలతో సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన వారికి స్త్రీనిధి రుణ అర్జీ చేసుకున్న 48 గంటలలోపు ఇవ్వడం జరుగుతుందన్నారు. రుణవసూలు లక్ష్యం 91 శాతం ఉందన్నారు. రెండు సంవత్సరాలోపు స్త్రీనిధి రుణాన్ని చెల్లించేవారికి ఇవ్వాలన్నారు. మూడునెలలు వాయిదాలను కట్టకపోతే ఎన్‌పిఏ లోకి వెళ్తుందన్నారు. చిరువ్యాపారాలతో ఆర్థిక ప్రగతికి స్త్రీనిధి రుణం తోడ్పాటు నందిస్తుందని, బ్యాంక్ కంటే తక్కువ వడ్డీ అని అన్నారు. లక్ష్యం లోపు రుణాన్ని చెల్లిస్తే తిరిగి లబ్ధిదారుని వడ్డీ సొమ్ములు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పాత్రికేయులుతో మాట్లాడుతూ మండలానికి రూ.2కోట్లు వంతున స్త్రీనిధి రుణాలను 22 మండలాల్లో సంఘానికి ఐదుగురు వంతున ఒకొక్కరికి రూ.50 వేలు ఇస్తామన్నారు. స్త్రీనిధి రుణ వసూలను సకాలంలో చేసే వివోలకు ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందన్నారు. అడ్డతీగల, గంగవరం, వై.రామవరం మండలాల్లో స్త్రీ నిధి రుణవసూలు లక్ష్యంలో వెనకబడి ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి డివిజన్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, రాజ వొమ్మంగి ఏపియంఈశ్వరరావు, సిసిలు గౌరమ్మ, నిర్మల, పూర్ణిమ, సింహాచలం, సూర్యనారాయణ, నానిబాబు, సిబ్బంది అనూష, రాజశేఖర్ వివోఏలు పాల్గొన్నారు.



# జగనన్న పాలనలో మహిళలకు ఆర్థికాభివృద్ధి : ఎమ్మెల్యే గణేష్



మాకవరపాలెం మార్చి 28 ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి దశలవారీగా రుణమాఫీ అమలు చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఈమేరకు మంగళవారం స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్లో ఆసరా 3వ విడత రుణమాఫీ సొమ్ము ద్వారా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ .నర్సీపట్నం నియోజకవర్గంలో మూడవ విడత ఆసరా పథకం క్రింద రూ.31కోట్ల 90 లక్షలు మంజూరు కాగా మాకవరపాలెం మండలానికి రూ.9కోట్ల 26లక్షలు మంజూరయినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ద్వారా మహిళలకు రుణాలు మాఫీ చేస్తామని నమ్మబలికి మోసంచేసిన విషయం ప్రతి అక్కచెల్లెలకు తెలిసిందే కదా.. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ దశల వారీగా రుణమాఫీ సొమ్ము నేరుగా వారి ఖాతాలోకే జమచేస్తున్న ఘనత అన్న జగన్మోహన్‌రెడ్డికే చెల్లిందన్నారు. వైయస్ఆర్‌సిపి మండల పార్టీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిపి రుత్తల సర్వేశ్వరరావు మాట్లాడుతూ ద్వారా సంఘాల సభ్యులకు ముఖ్యమంత్రి అందిస్తున్న ఆర్థిక సహాయంతో వారి కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. గత తెలుగుదేశం పార్టీ పాలనలో ద్వారా సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేసిన నాయకులు ఇప్పుడు వారి ముఖ్యమంత్రి అందిస్తున్న సహాయం చూసి ఓర్వలేని స్థితిలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రుత్తల లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతిగా ఆదుకుంటున్న అసామాన్యమైన అన్నయ్యగా అందరి హృదయాల్లో నిలచిపోయారని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా వెలుగు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషకాహార స్టాల్స్‌ను ఎమ్మెల్యే సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గొంతిన హరిబాబు తాతారావు సర్పంచ్ గొంతిన చెల్లారావు బుజ్జలబాబు బొద్ద గోవిందరావు జెడ్పీటిసి పెట్ల సత్యవేణి ఉమెన్ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్లె బాలవరలక్ష్మి వెలుగు ఎపిఎం చినబాబు వెలుగు సిబ్బంది అంగనవాడి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు తొమ్మిది మంది గైర్హాజరు : చీఫ్ సూపరింటెండెంట్ ఈశ్వరి ఈశ్వర్‌ప్రసాద్

రాజవొమ్మంగి, మార్చి 28, ప్రభాతవార్త

మంగళవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ పరీక్షాకేంద్రంలో జరిగిన పరీక్షల్లో తొమ్మిది మంది విద్యార్థులు గైర్హాజర్యారని చీఫ్ సూపరింటెండెంట్ ఈశ్వరి ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు. 11 మంది ఇన్విజిలేటర్లు కొత్తవారినన్నారు. జనరల్ 243 మందికి 236 మంది, ఒకేషనల్ 15 మందికి 13 మంది హాజరయ్యారని తెలిపారు. రాజమహేంద్రవరం నుండి ఫ్లయింగ్ స్క్వాడ్ వచ్చిందని, జిల్లాల స్క్వాడ్ విధులను డిప్యూటీ తహశీల్దారు అల్లు సత్యనారాయణ, ఎండిఒ కె.తాతబ్బాయిదొర పర్యవేక్షణ విధులను నిర్వహించారు.

# రామలింగేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకం

రాజవొమ్మంగి, మార్చి 28, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలకేంద్రంలో గల శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉన్న రామలింగేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకం, శాంతి కళ్యాణ పూజలు భక్త జనసందోహంతో ఘనంగా జరిగాయి. శివనామస్మరణతో ఆలయం మారుమోగి పోయింది. ఆలయ ధర్మకర్తలు అల్లూరి వీరవెంకట సత్యనారాయణ రాజు(సత్యంరాజు), సీతాదేవి దంపతులు ఆధ్వర్యంలో పూజ నిర్వాహకులు కలిదిండి సీతారామరాజు, సుజాత దంపతులు, సాగి వెంకటనారాయణ, శ్రీవిద్య దంపతులతో వేదపండితులు ధనుంజయశర్మ, ఆలయ పండితులు జనకోరద సాయిరవితేజ ఆలయ ప్రదక్షిణ, గణపతిపూజ, మహాన్యాస మంత్ర పఠనం, విశేష ద్రవ్యాలతో ఏకాదశ రుద్రాభిషేకం, శాంతి కళ్యాణ పూజలను చేయించారు. ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లూరి వీర వెంకట సత్యనారాయణరాజు, సుజాత, దాట్ల వెంకటేశ్వరాజు, గుప్త, భక్తులు పాల్గొన్నారు.

# పోషణ, సంరక్షణ చట్టం-2007పై అవగాహన

## ఐటిడిఎలో పోస్టర్ ఆవిష్కరణ




పాడేరు, మార్చి 28,ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఎ కార్యాలయం సమావేశ మందిరంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్ విభిన్న ప్రతిభా వంతులు,హిజ్రాలు మరియు వయో వృద్ధుల సంక్షేమశాఖ జె.మాధవి అధ్యక్షతన తల్లిదండ్రుల పోషణ మరియు సంరక్షణ చట్టం-2007పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ వృద్ధుల హెల్త్‌లైన్-14567 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో గలవివిధ శాఖల అధికారులు, వమోవృద్ధుల సంఘం అభ్యర్థులు పాల్గొన్నారు.

# పివిటిజిల అభివృద్ధికి సంపూర్ణ డేటా సేకరణపై ప్రత్యేక దృష్టి

## ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ

పాడేరు, మార్చి 28,ప్రభాతవార్త



ఆదివాసీలు(పివిజిటి) సామాజిక స్థితి గతులపై సమగ్రమైన డేటా సేకరించాలని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకి పేర్కొన్నారు. మంగళవారం పాడేరు ఐటిడిఎ సమావేశ మందిరంలో 11 మండలాల ఎంపిడిఒలు, తహశీల్దార్లు, ఇంజనీరింగ్ అధికారులతో మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఒ గోపాలకృష్ణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఆదిమ జాతి గిరిజనులు పివిటిజిలు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని ఆయన తెలిపారు.పాడేరు ఐటిడిఎ పరిధిలో నివసిస్తున్న పోర్జ, గదబ, కోదు సామాజిక వర్గాల పూర్తి వివరాలు సేకరించాలని అధికారులను పిఒ ఆదేశించారు. పివిటిజి గ్రామాల్లో విద్యుత్,రహదారుల నిర్మాణాలు, తాగునీటి సదుపాయాల వంటి సామాజిక అభివృద్ధి, గృహ నిర్మాణాలు,స్వయం ఉపాధి పథకాలు వంటి వ్యక్తిగత లబ్ది చేకూరుతోందన్నారు.ఎంపిడిఒలు, తహశీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సచివాలయ సిబ్బంది సహకారంతో పివిటిజిల జనాభా,డేటా సేకరణ ప్క్కాగా ఉండాలన్నారు. గతంలో సేకరించిన వివరాలలో తప్పులు ఉన్నాయని వాటిని అధికారుల సమన్వయంతో పని చేసి ఖచ్చితమైన డేటా సేకరించాలన్నారు. వారం రోజులలో డేటా సమర్పించాలని పిఒ ఆదేశించారు. పివిటిజిల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. తాగునీటి సదుపాయాలు, రహదారి సదుపాయాలు,వైద్య సదుపాయాలు, గృహ నిర్మాణాలు, అంగన్‌వాడీ కేంద్రాలు,విద్యుత్ సౌకర్యాలు, డిఆర్‌డిపోలు సంక్షేమ పథకాల వివరాలు సేకరించాలన్నారు.గతంలో సేకరించిన డేటా తప్పులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పిఒ వివరించారు. తప్పులు లేకుండా డేటా సేకరించి వారం రోజుల్లో ఐటిడిఎకు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్స వ,ఐటిడిఎ ఎపిఒలు ఎం.వెంకటేశ్వరరావు, విఎస్ ప్రభాకర్‌రావు, డిఎల్‌పిఒ పిఎస్ కుమార్, గిరిజన సంక్షేమశాఖ ఈఈ డివిఆర్‌ఎంరాజు, కె.వేణుగోపాల్, పిఐయూఈఈ లావణ్యకుమార్,పిఆర్ ఈఈ కొండయ్యపడాల్, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ లీలాకృష్ణ, జిసిసిడిఎం కె.పార్వతమ్మ, పాడేరు ఎంపిడిఒ నవీన్‌సాయి,11 మండలాల ఎంపిడిఒలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమంపై అవగాహన సదస్సు



పాడేరు, మార్చి 28,ప్రభాతవార్త

వయోవృద్ధుల సంక్షేమంపై అవగాహన సదస్సు పాడేరు ఎంపిడిఒ కార్యాలయం సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు సంక్షేమశాఖ అల్లూరి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ జె.మాధవి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సులో 60 సంవత్సరాలు పైబడిన వారు వయోవృద్ధులుగా పరిగణించబడతారని ఆమె తెలిపారు.వారి యొక్క పోషణ,వైద్య ఖర్చులు నిమిత్తం వారి వారసులకు మెయింటెన్స్ అడిగే హక్కు కలిగి ఉంటారని సబ్‌కలెక్టర్ ఎదుట ఫిటీషన్ వేసే అధికారం వారికి ఉంటుందని ఎడి మాధవి పేర్కొన్నారు. ఇరు పక్షాలను పిలిచి కేసు విచారించి 10వేల వరకూ మెయింటెన్స్ విధించవచ్చన్నారు. సబ్‌కలెక్టర్ ఇచ్చిన తీర్పుపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న యెడలా వయోవృద్ధులుఎ అపీల్‌చేసుకోవచ్చని ఆమె తెలిపారు. వృద్ధులకు అవసరబైన హియరింగ్ మెషిన్లు,అలాగే వికలాంగులకు అవసరమైన వీల్ చైర్స్, తదితరవాటి గురించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని ఎడి మాధవి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సాయి నవీన్,ఎఒ,ఈఒపిఆర్‌డి,సీనియర్ సిటీజన్ అసోషియేషన్ ప్రెసిడెంట్ రొబ్బా నాగభూషణంరాజు,టి.అప్పారావు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కాదు.. తమపాలిట 'వర'లక్ష్మి

## జగన్ నిజంగా దేవుడు-చంద్రశేఖర్ తల్లి కనిగిరి సరస్వతి భావోద్వేగం



కొయ్యూరు, మార్చి 28, ప్రభాతవార్త

అప్పుల్లో కూరుకుపోయి దిక్కుతోచని స్థితిలోఉన్న తమ కుటుంబానికి సిఎం రిలీఫ్‌ఫండ్ మంజూరుచేసిన సిఎంజగన్ దేవుడని, సహకరించిన ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఎంపిపి బడుగు రమేష్‌లకు తాము జీవితాంతం రుణపడిఉంటామని మృతుడు చంద్రశేఖర్ తల్లి కనిగిరి సరస్వతి భావోద్వేగంతో తెలిపారు. మండలంలోని మర్రివాడ పంచాయితీ, దొడ్డవరం గ్రామానికిచెందిన గ్రామ సచివాలయ ఉద్యోగి కనిగిరి చంద్రశేఖర్ తీవ్ర అనారోగ్యానికి గురై, ఎట్టకేలకు మృతిచెందిన విషయం విధితమే. చంద్రశేఖర్ అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో తమకు సిఎంరిలీఫ్ ఫండ్ నుంచి సాయం చేయాలని ఆ కుటుంబీకులు అభ్యర్ధన పెట్టుకున్నారు. ఈలోగా చంద్రశేఖర్ మృతిచెందాడు. ఇటీవల ఈ కుటుంబానికి సిఎంఆర్‌ఎఫ్ నుండి రూ.4.5 లక్షలు మంజూరయ్యాయి. ఈ విషయమై చంద్రశేఖర్ తల్లి సరస్వతి మాట్లాడుతూ అనారోగ్యంపాలైన తమ కుమారుడ్ని కాపాడుకోవడానికి ఇల్లునుగుల్లచేసుకుని అప్పులపాలయ్యామని, అయినా ఫలితంలేక తమ కుమారుడు మృతిచెందాడని ఆవేదన వ్యక్తంచేసారు. కుమారుడి చికిత్సకోసం రూ.లక్షల్లో అప్పులు చేసామని, ఆ అప్పులు తీర్చలేక ప్రస్తుతం మల్లగుల్లాలు పడుతున్ననేపథ్యంలో సిఎంఆర్‌ఎఫ్ తమను ఆదుకుందన్నారు. వరదలో కొట్టుకుపోతున్న తమను ఒడ్డుకు చేర్చినట్టయిందని, తాము సిఎంజగన్, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపిపి బడుగురమేష్‌ల మేలు మరవలేమని ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదివాసీ జెఎసిని దెబ్బతీయడమే గిరిజన సంఘం ఉద్దేశ్యమా?

## 'హైజాక్' పోరాటాలు సబబుకాదు- ఆదివాసీ జెఎసి నేత శ్యామల వరలక్ష్మి



కొయ్యూరు, మార్చి 28, ప్రభాతవార్త

ఆదివాసీజెఎసిని దెబ్బతీయడమే గిరిజనసంఘం ఉద్దేశ్యంగా కనిపిస్తోందని ఆదివాసీజెఎసి జిల్లామహిళానేత శ్యామలవరలక్ష్మి ధ్వజమెత్తారు. స్థానిక విలేకరులకు ఇచ్చిన ఒకప్రకటనలో ఆమె ఇలా ఆరోపించారు. హైజాక్‌చేస్తూ గిరిజనసంఘం సమాంతర పోరాటాలు చేయడం సబబుకాదన్నారు. బోయవాల్మీకిలను ఎస్టీజాబితాలో కలపాలని అసెంబ్లీలో తీర్మానంచేయడాన్ని నిరశిస్తూ ఈనెల 31న రాష్ట్ర మన్యం బంద్‌కు ఆదివాసీజెఎసి పిలుపునిస్తే అదేరోజు ఒక రాజకీయ పార్టీ అనుబంధమైన గిరిజన సంఘం బంద్‌కు పిలుపునివ్వడం వెనక ఆంతర్యమేమిటని ఆమె ప్రశ్నించారు. ఇలాంటి పరిణామాలు గిరిజనుల్లో ఐక్యతలేదనడానికి నిదర్శనంగా కనిపిస్తాయన్నారు. గతంలో కూడా ఆదివాసీజెఎసి పోరాటాలకు పిలుపునిచ్చినరోజునే గిరిజనసంఘం కూడా పిలుపునిచ్చిన సంధర్భాలున్నాయన్నారు. ఇలా వారి పార్టీ అధిష్టానంచెబుతోందా?లేక ఈపేరుతో వారు సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని చూస్తున్నారా?అని ఆమె సూటిగా ప్రశ్నించారు. జెఎసిని గిరిజనసంఘనేతలు దెబ్బకొట్టాలని చూస్తున్నట్టుందని ఆమె దుయ్యబట్టారు. 2020 జనవరి 5,6 తేదీల్లో మన్యంబంద్ ప్రకటిస్తే 7న దేశవ్యాప్త కార్మికులసమ్మె ఉండగా అదేరోజున బంద్ ఉన్నట్టు గిరిజనసంఘం ప్రకటించిందన్నారు. ప్రభుత్వవెబ్‌సైట్లలో వాల్మీకి,భగత,గౌడు ఉపజాతులను తొలగిస్తే దీనిపై నిరశనలుచేయాలని జెఎసి ప్రకటించగా, కొంతమంది ఉద్యోగులు ర్యాలీకోసం ప్రచారం చేస్తున్నారంటూ ఉద్యోగులపై ఫిర్యాదులుచేసి మెమోలు ఇప్పించిన ఘనత గిరిజనసంఘం నేతలదేనన్నారు. 2022 డిసెంబర్ 30 పాడేరులో ఆదివాసీగర్జనకు జెఎసిపిలుపునిస్తే అదేరోజు హైడ్రోపవర్‌ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఛలోఎర్రవరం పేరుతో గిరిజనసంఘం పిలుపునివ్వడం వెనక కారణం ఏమైఉంటుందని ఆమె ప్రశ్నించారు. తాజాగా ఈనెల 31న మన్యంబంద్‌కు ఆదివాసీజెఎసి పిలుపునిస్తే దీనిని కూడా హైజాక్‌చేయాలని అదేరోజు గిరిజనసంఘం బంద్‌కు పిలుపునివ్వడం శోచనీయమన్నారు.

# అనాధ పిల్లలకు కేంద్రప్రభుత్వం ఆర్థికచేయూత

## అర్హులైన వివరాలను అంగనవాడీ కేంద్రాల్లో ఇవ్వండి-సిడిపిఓ

కొయ్యూరు, మార్చి 28, ప్రభాతవార్త



18 సం.లలోపు అనాధ పిల్లలకు కేంద్రప్రభుత్వం ప్రతీనెలా రూ.4000 చొప్పున ఆర్థికచేయూతనిచ్చే మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, దీనికై తల్లిదండ్రులు లేని అనాధపిల్లల వివరాలను దగ్గరలోని అంగనవాడి కేంద్రాల్లో నమోదు చేయించాలని కొయ్యూరు సిడిపిఓ విజయకుమారి ఒకప్రకటనలో కోరారు. తలిదండ్రులులేని, లేదా తల్లిలేక, తండ్రిలేని పిల్లల వివరాలను అందించాలన్నారు. అర్హులైన పిల్లల వివరాలతోపాటు తల్లిలేదా తండ్రి మృతి చెందిన మరణధృవపత్రాలను ఇవ్వాలన్నారు. ఒకవేళ తల్లిదండ్రులు విడిపోతే సంభంధిత విఆర్వో ధృవీకరణ పత్రం, తల్లి, తండ్రి, బిడ్డ ఆధార్‌కార్డులు, బిడ్డ పుట్టినతేదీ సర్టిఫికెట్, బిడ్డకు గార్డియన్ ఉన్నా, లేక తల్లిదండ్రుల్లో ఎవరోఒకరు ఉంటే వారితో బిడ్డకు జాయింట్ బ్యాంకుఅకౌంట్ లేదా, బిడ్డపేరిట బ్యాంకుఅకౌంటు, ఇద్దరు పిల్లలైతే రెండు బ్యాంకు అకౌంట్లు మొదలగువాటితో అంగనవాడికేంద్రం కార్యకర్తవద్ద దరఖాస్తు తీసుకుని నింపి, వీటిని జతచేసి అందచేయాలని సిడిపిఓ విజయకుమారి కోరారు.

# సీజ్‌చేసిన మూడు వాహనాలకు వేలం



పాయకరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త

నాటుసారా దాడుల్లో సీజ్‌చేసిన 3 వాహనాలకు సంభందించి అనకాపల్లి ఎఇఎస్‌వారి ఆదేశాలమేరకు వేలంపాట నిర్వహించనున్నట్టు ఎస్‌హెచ్‌ఓ ఎస్ఇబి ఎన్‌ఫోర్సు మెంట్ సిఐ తేజోవెంకటకుమార్ తెలియజేశారు. 31వ తేదీ శుక్రవారం పాయకరావుపేట ఎస్‌హెచ్‌ఓ ఎస్ఇబి వద్ద నిభందనల ప్రకారం వేలంపాట ప్రక్రియ జరగనున్నట్టు తేజోవెంకటకుమార్ తెలియజేశారు.

# పాయకరావుపేటకు 104 ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌క్లినిక్ ద్వారా వైద్యసేవలు




పాయకరావుపేట రూరల్, మార్చి 28 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రంనకు 104 వాహనం మంజూరైంది. పేట నియోజకవర్గంలో ఎస్‌రాయవరం, కోటఉరట్ల, పాయకరావుపేట ఈ మూడు మండలాలకు సంభందించి మంజూరైన 104 (ఎప్‌పిసి) వాహనాలను గతరోజు నియోజకవర్గం అడ్డురోడ్డులో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు చేతులమీదుగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంజూరైన 104 వాహనాల ద్వారా గ్రామాలలో వైద్యసేవలను వైద్యాధికారులు వైద్యసిబ్బంది విస్తృతంగా అందించనున్నారు. గతంలో నెలకు ఒకమారు గ్రామాలలో వైద్యసేవలు ఉండేవి. నెలలో రెండు మార్లు వైద్యాధికారులు ప్రతిమారు మూల గ్రామీణ ప్రాంతాలకు 104 వాహనాలలో వెళ్ళి ఫ్యామిలీ డాక్టర్ కాన్సె ప్టుక్లినిక్ ప్రక్రియ ద్వారా అందుబాటులో ఉంటారు. వైద్యపరీక్షలలో భాగంగా దీర్ఘకాలికవ్యాదులు బిపి, షుగర్, థైరాయిడ్, పక్షవాతం, గుండెజబ్బులు, ఫిట్సు, జ్వరాలు, స్త్రీల వ్యాధులు, పిల్లలకు సంబందించిన వ్యాదులు పట్ల ఆందోళన చెందకుండా ఈ క్లినిక్‌లో అవసరమైన పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులను కూడా పొందవచ్చునని డాక్టర్ సలహాలు సూచనలు పాటిస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలన్న మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సె ప్టుక్లినిక్‌ను అవసరార్దులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు తెలియచేస్తున్నారు.

# విద్యార్థుల పరీక్షలకు అవసరమయ్యే సామగ్రి పంపిణీ

పాయకరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త



సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహాల్లో గల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల నిమిత్తం అవసరమయ్యే జామెంటరీ బాక్సులు, అట్టలు, పెన్నులు తదితర సామగ్రిని శ్రీపాండురంగ దేవస్థానం మాజీచైర్మన్ యాళ్ళవరహాలబాబు తన సొంత నిధులతో విద్యార్థులకు మంగళవారం పంపిణీచేశారు. పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎటువంటి ఒత్తిళ్ళకు లోనుకాకుండా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణతా ఫలితాలు సాధించాలంటూ వరహాలబాబు ఈ సంధర్బంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ బాబూరావు, శ్రీనివాసరావు, పి.హరికృష్ణ, రమణరాజు, పిఇటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# షార్టు సర్క్యూట్‌తో ట్రాక్టర్‌లోని గడ్డి దగ్ధం : రూ. 30వేల ఆస్తి నష్టం



పాయకరావుపేట రూరల్, మార్చి 28 ప్రభాతవార్త

మండలంలో నామవరం గ్రామంలో విద్యుత్‌షార్టు సర్క్యూట్‌తో టాక్టర్‌లో ఉన్న గడ్డిదగ్ధం అయ్యింది. ఆ గ్రామానికి చెందిన జిశివ అనేవ్యక్తి ట్రాక్టర్‌పై గడ్డి తీసుకువెళుతుండగా నామవరం గ్రామంలోని విద్యుత్ తీగలు తగిలి షార్టు సర్క్యూట్ అయ్యింది. దీంతో ట్రాక్టర్‌లో ఉన్న గడ్డిదగ్ధం అవుతుండగా వెంటనే సమీపంలో ఉన్న ప్రోక్లెయిన్ టాక్టర్‌లో ఉన్న గడ్డిని బైటకు లాగేసింది. ఇంతలో తునికి చెందిన అగ్నిమాపక సిబ్బంది వచ్చి దగ్ధం అవుతున్న గడ్డిమంటలు ఆర్పివేసి ప్రమాదం సంభవించకుండా చర్యలు తీసుకున్నారు. దగ్గమైన గడ్డిని ప్రోక్లెయిన్‌లతో కిందకు లాగేయడం వలన ట్రాక్టర్ కాలిపోకుండా ఫైర్ ఇంజన్ సిబ్బంది మంటలను అదుపుచేశారు.

# తాండవా ఫుట్‌పాత్‌పై ఆగని మినీ చేపల వ్యాపారం

## - పట్టించుకోని పంచాయితీ అధికారులు - ఇబ్బందిపడుతున్న ప్రయాణికులు

పాయకరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త



ఇటు అనకాపల్లి అటు కాకినాడ జిల్లాల సరిహద్దు ప్రాంతమైన తాండవానది బ్రిడ్జి ఫుట్‌పాత్‌పై చేపల అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి. బ్రిడ్జిఫుట్‌పాత్ ప్రాంతం అంతా మినీచేపల మార్కెట్ మాదిరిగా తయారైంది. ఇటు పంచాయితీ అటు మున్సిపాలిటీ సిబ్బంది ఈ చేపల అమ్మకాలపై పట్టించు కోవడంలేదు. రెండు జిల్లాలకు చెందిన పోలీసులు ఈ చేపల అమ్మకందారులపై చర్యలు తీసుకోకపోవడం వల్ల చేపల అమ్మకాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. గతంలో ఒక పర్యాయం ప్రభాతవార్త తాండవానది ఫుట్‌పాత్‌పై మినీచేపల మార్కెట్ అనే వార్తకథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. దీనిపై చర్యలు తీసుకోవాలని పంచాయితీ అధికారికి డిపిఓ అర్జెంట్ మెమో కూడా జారీచేశారు. అయినా పంచాయితీ అధికారులలో మార్పు రాలేదు. ఒకప్రక్క ప్రజల సమస్యలు పట్టించుకోరు. మరోపక్క అధికారులు చెప్పిన మాట కూడా పంచాయితీ ఖాతరు చేయకపోవడం ప్రాంతప్రజలు చేసుకున్న దురదృష్టం. స్థానిక పంచాయితీ అధికారి స్పందించి చర్యతీసుకోవాల్సిఉండగా ఆ పని స్థానిక అధికారులు చేయడంలేదు. చర్య తీసుకోవాల్సి న ఉన్నతాధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదో ఎవరికీ అర్థం కావడంలేదు. తాండవాబ్రిడ్జి ఫుట్‌పాత్‌పై సగానికి పైగా ఆక్రమించుకుని చేపలవ్యాపారులు తమ వ్యాపారాలు చేసుకుంటున్నారు. దీనివల్ల ఫుట్‌పాత్‌ల మీదనుంచి నడిచివెళ్ళే పాదచారులు నానాఅవస్థలు పడుతున్నారు. తాండవా బ్రిడ్జి మీద ఎప్పుడూ ట్రాపిక్‌ఎక్కువగా ఉంటుంది. దీంతో పాదచారులు ఎక్కువగా ఫుట్‌పాత్‌ల మీదనుండి నడిచి వెళ్ళేందుకు ప్రయత్నిస్తుంటారు. ఫుట్‌పాత్ అంతా చేపల అమ్మకాలతో నిండిపోవడంతో ప్రయాణికులు నానాఅవస్థలు పడుతున్నారు. ఈ చేపల వాసనతో బ్రిడ్జి ప్రాంగణంలో నడిచేవారంతా నానా ఇబ్బందులు పడుతున్నారు. దయఉంచి పంచాయితీఅధికారులు స్పందించి ఫుట్‌పాత్‌లపై ఉండే చేపల అమ్మకాలు నిషేదించి దగ్గరలో ఉన్న చేపలమార్కెట్లో చేపలను అమ్ముకునేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# షరతులతో కాంట్రాక్టు పద్ధతిపై పూర్తయిన టెండరు ప్రక్రియ

పాయకరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ మేజర్ పంచాయితీ కార్యాలయంనకు షరతులతో కాంట్రాక్టు పద్ధతిపై సంబందించిన టెండర్ ప్రక్రియ మంగళవారం పూర్తయ్యింది. పంచాయితీ సర్పంచ్ గారా ఉషశ్రీ ఆదేశాలతో ఇవో చంద్రశేఖర్ ఈ టెండర్‌లను నిబందనలను అనుసరించి ఈతరహా కార్యక్రమం చేపట్టారు. కాంట్రాక్టుపద్ధతిపై పారిశుద్ధ్య పనులకు అవసరమయ్యే లేబర్‌ను సరఫరా చేసేందుకు ప్రజారోగ్య పారిశుద్ధ్య కార్మికులు వేసిన టెండర్‌లో నాగరాజు రూ13వేల 500లకు, సోమరాజు రూ16వేల 500లకు టెండర్ ఖాయమైంది. అలాగే సులభా కాంప్లెక్సుల పారిశుద్ధ్యపనుల నిమిత్తం వేసిన టెండర్‌లో అప్పారావు రూ13వేల 500లకు చంద్రరావు రూ16వేల 500లకు టెండర్ వీరికి ఇచ్చారు. నీటిసరఫరా పనులు రిపేరులు నిర్వహణ తదితర పనులకు లేబరును సరఫరా చేసేందుకు జిచంద్రరావుకు రూ14వేలు, ఎంఅప్పారావు రూ 16వేల 500లకు టెండర్ ఖాయం చేశారు. కంప్యూటర్‌నందు డేటా ఎంట్రీఅలాగే కార్యాలయ పనులకు చేసేందుకు వేసిన టెండర్‌లో ఆర్‌శివ రూ14వేలకు, ఎస్‌ఎస్ సౌమ్య రూ15వేలకు వేసిన టెండర్ వీరికి ఖాయపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పంచాయితీ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ ప్రతాప్‌కుమార్‌సాహు తదితరులు ఉన్నారు.

# పదోతరగతి విద్యార్థులకు పోలీసుశాఖ 'ప్రేరణ'

## వివిధ పాఠశాలల్లో పాలిసెట్ మోడల్ టెస్ట్ నిర్వహణ

కొయ్యూరు, మార్చి 28, ప్రభాతవార్త



పదోతరగతి విద్యార్థులు జరగనున్న పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలన్న సదుద్దేశ్యంతో పోలీసుశాఖ తమవంతు ప్రయత్నం చేస్తోంది. చింతపల్లి జిల్లాఅడిషనల్ ఎస్పీ ఆదేశాలమేరకు ప్రేరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో గల పదో తరగతి విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశం నిమిత్తం పోలీసులు అచ్చుతాపురం ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల వారి సహకారంతో పాలిసెట్ మోడల్ పరీక్ష నిర్వహించారు. మండలంలోని 14 పాఠశాలల నుంచి సుమారు 493 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ఈ మోడల్‌టెస్ట్‌లో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు ఉచిత సౌకర్యాలు కల్పించి శిక్షణనివ్వడం జరుగుతుందని ఒక ప్రకటనలో కొయ్యూరు ఎస్ఐ రాజారావు తెలిపారు.

## నాడు.. నేడు పనుల్లో తాగునీరు.. పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి : డిఇ గౌతమి

రాజవొమ్మంగి, మార్చి 28, ప్రభాతవార్త



నాడు.నేడు పనుల్లో త్రాగునీరు, శానిటేషన్‌పై ప్రధానంగా దృష్టి సారించాలని ప్రధానోపాధ్యాయులకు రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ డిఇ గౌతమి తెలిపారు. మంగళవారం రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో నాడు.నేడు పనుల ప్రగతిపై ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లతో మండల విద్యాశాఖ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈసందర్భంగా యంపిడిఓ బాపన్నదొర మాట్లాడుతూ నాడు.నేడు పనులను సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు తనిఖీలను చేసి సిఆర్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. పాఠశాల భవనాల స్లాబ్ దశ పనులు పూర్తి చేయాలని యంపిడిఓ సూచించారు. ఈకార్యక్రమంలో డిఇ గౌతమి, యంపిడిఓ కోసు బాపన్నదొర, యంఇఒ కె.తాతబ్బాయిదొర, ఏఇ యశ్వ వీరభద్రరావు, సిఆర్పీలు డి.శ్రీనివాస్, చవల సతీష్, కొప్పిలి ఆదినారాయణరెడ్డి, మంగరాజు, విష్ణు, 32 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## 3న అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు : సిడిపిఓ ఎల్.దేవామణి

రాజవొమ్మంగి, మార్చి 28, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయ పరిధిలో శరభవరం అంగన్‌వాడీ కేంద్రం హెల్పరు, సింగంపల్లి (గాంధీనగర్) మినీ అంగన్‌వాడీ కేంద్రం వర్కరు పోస్టులకు అర్హులు చేసుకున్న వారికి వచ్చేనెల 3 తేదీన రంపచోడవరం ఐటిడిఏలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ ఎల్ దేవామణి తెలిపారు. శరభవరం పోస్టుకు ఒక అర్హీ, సింగంపల్లి పోస్టుకు నలుగురు అర్హీలు రాగా ఒకటి తిరస్కరించడం జరిగిందన్నారు. నలుగురు అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయం పనివేళ వేళల్లో సంప్రదించాలన్నారు.

## ఘనంగా 'బిందులిమ్మా' ఉగాది ఉత్సవాలు-2023

జగదాంబ, మార్చి 28,ప్రభాతవార్త



కీర్తి ఆర్ట్స్ అకాడమి డైరెక్టర్ 'బిందులిమ్మా' ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు–2023 అవార్డులు స్థానిక ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటలవరకు జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 36 మంది చిన్నారులచే సాంప్రదాయక నృత్యప్రదర్శనలు జరిగాయి. ఈ కార్యక్రమానికి చిన్నారులను ఆశీర్వదించడానికి గురువులకు సత్కారాలు, నిర్వహించడానికి అతిధులు ఎ.వి.రామకృష్ణారావు ఆంధ్రాబ్యాంకు మాజీ జనరల్ మేనేజర్,దాసరి సాంబశివరావు (ఐపిహెచ్ఆర్‌సి) మానవ హక్కుల సంఘం ఎపి స్టేట్‌బోర్డు, స్టేట్‌ప్రెసిడెంట్ ఎస్.నాగేశ్వరరావు రచయిత, వ్యాఖ్యాత,జర్నలిస్టు, యం.వి.సుబ్రహ్మణ్యం నటుడు, వ్యవస్థాపక అధ్యక్షుడు "రోషిండ్స్ కామెడీక్లబ్ విశాఖ, హైదరాబాద్, ఉపేంద్రనేడ సిఙ పాల్గొని కలువా, మెమెంటోలతో సత్కరించారు. బొడ్డేపల్లి రామకృష్ణారావు,జెల్లాగణపతి, కొల్లాఙయశ్రీ, యస్.జీవితారావు,అనిల్‌కిరెడ్డి,గణేష్ హరినారన్, బి.సుధాపూర్ణిమ, డా.బియస్‌ఎస్. ఎ.జగదీష్‌లు,అతిధులు మాట్లాడుతూ కూచిపూడి, భరతనాట్యం, కథాకళి తదితర నృత్యాలలో నిష్ణాతులైన వారికి ఎంపికచేసి వారికి సత్కారాలు చేయడమే బిందులిమ్మా ప్రత్యేకత.పిల్లలు ఎంతో శ్రమపడి చేసిన నృత్యాలను తీర్చిదిద్దిన గురువుల యొక్క ప్రయత్నం అభినందనీయమన్నారు.నృత్యాలతోపాటు విద్యలోను ప్రత్యేక శ్రద్ధవహించి ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా తల్లిదండ్రుల పట్ల బాధ్యతలు పెంచుతుంది.ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాతగా యం.వి.సుబ్రహ్మణ్యం, నిర్వహణబాధ్యత తీసుకుని, అమృత,అభిషేక్ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సీతంరాజు సుధాకర్ ఏబైవేల ఆర్థిక సహాయం

జగదాంబ, మార్చి 28,ప్రభాతవార్త



29వార్డురామజోగిపేట బిల్డింగ్ కూలిపోయి చనిపోయిన ముగ్గురు కుటుంబాలకు, ఆదేవిధంగా గాయపడిన వారికి ఐదుగురికి రూ.50వేల రూపాయలను ఆర్థిక సహాయంను దక్షిణ నియోజకవర్గ వైఎస్సార్సీపి సీనియర్ నాయకులు సీతంరాజు సుధాకర్ తన సొంత నిధుల నుండి అందజేసారు. మంగళవారం ఆయన భవనకూలి కెజిహెచ్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కూడా పరామర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మల్లికార్జునతో మాట్లాడి త్వరితగతిన నష్టపరిహారం చెల్లించాలని, గాయాలపాలైన వారికి మెరుగైన వైద్యంతోపాటు ఆర్థిక సహాయం, చనిపోయిన వారికి వైఎస్సార్‌బీమా కల్పించాలని కోరారు.వారికోసం ఎటువంటి సహాయం కావాలన్నా నేను అన్నివిధాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డుకార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు,37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్,వైఎస్సార్సీపి నాయకులు కండిపల్లిసతీష్, కోరుకొండ సూర్యప్రకాష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న సినీ సంగీత విభావరి

జగదాంబ, మార్చి 28,ప్రభాతవార్త

శ్రీదేవి (మహనటి) సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న 'నా జీవన బృందావనిలో' అమని ఉదయంలో శీర్షికన స్థానిక పౌరగ్రంధాలయంలో ఏప్రిల్ 2 సాయంత్రం 5.45 నిమిషాలకు దాబాగార్డెన్స్‌లో గల అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు, నటుడు జిఎంఆర్ నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంగీతాభిమానులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం పండుగకు తరలిరండి

### -గ్రామ గ్రామాన, వాడవాడలా ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించండి

### -పిలుపునిచ్చిన మాజీ మంత్రి పీలా గోవిందసత్యనారాయణ

అనకాపల్లి, మార్చి 28,ప్రభాతవార్త



హైదరాబాద్ నాంపల్లి గ్రౌండ్స్‌లో ఈనెల 29న జరగనున్న తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అనకాపల్లి నుండి పెద్ద ఎత్తున పార్టీశ్రేణులు తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పీలా గోవిందసత్యనారాయణ పిలుపునిచ్చారు. పార్టీ జెండా పండుగను గ్రామ.గ్రామాన , వాడవాడలా ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులను కోరారు. -స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆలోచనలకు పసుపుజెండా అని అన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.మంగళవారం అనకాపల్లి పట్టణం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అనకాపల్లి నియోజకవర్గం అంతటా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లుతెలిపారు. 40 ఏళ్ళుగా పేదల పక్షాన టిడిపి జెండా నిలిచిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో పసుపుజెండా ఎగరడం ఖాయం అని అన్నారు. ఈ కార్య క్రమంలో రా ష్ట్ర బీసి సాధికార కన్వీనర్ మళ్లనురేంద్ర, రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధానకార్యదర్శి సబ్బవరపు గణేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పోలారపు త్రినాధ్, కొణతాల శ్రీనివాసరావు, పచ్చికూరా రాము, పల్లెల నాగేశ్వరరావు, రొంగలి సూరిబాబు,పోలిన జగ్గారావు, ఆడారి నానాజీ, మళ్లశ్రీను, కరణం పవన్‌కుమార్, కరణం కోటి,భానుచంద్ర అఖిల్, కప్పల సతీబాబు, ఆళ్లజగన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి భర్తకు వైఎస్సార్ బీమా పథకంలో ఆర్థిక సహాయం అందజేత

అనకాపల్లి, మార్చి 28,ప్రభాతవార్త



జీవిఎంసి 80వ వార్డు అంబేద్కర్ నగర్ 23వ సచివాలయంలో సోమవారం గవరపాలెం వాస్తవ్యులు సూరిశెట్టి అప్పలనర్సమ్మ మృతిచెందడంతో ఆమె భర్త సూరిశెట్టి శివకు వైఎస్సార్ బీమా పథకం ద్వారా దహన సంస్కారాల నిమిత్తం పదివేల రూపాయలు నగదు 80వ వార్డుఇన్‌చార్జి కొణతాల భాస్కరరావు అందజేశారు. ఈ సదర్భముగా మృతిచెందిన కుటుంబానికి లక్ష రూపాయలు బీమా తోలుత దహన సంస్కారాల నిమిత్తం పదివేల రూపాయలు అందజేసారు. మిగిలిన మొత్తాన్ని త్వరలోనే అందిస్తామని ఆయన తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ సెక్రెటరీ జి.సతీష్, వెల్ఫేర్ సెక్రెటరీ బి.ఈశ్వరరావు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కోరమండల్ బస్టాప్ వద్ద వైఎస్ఆర్‌టీయూసీ 12వ వ్యవస్థాపక దినోత్సవం

గాజువాక, మార్చి28, ప్రభాతవార్త.



వైఎస్ఆర్‌టీయూసీ 12వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పారిశ్రామికవాడ పరిశ్రమకు ప్రాంతం 60వ వార్డులో కోరమండల్ బస్టాప్ వద్ద పతాకావిష్కరణ చేసింది. అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్‌టీయూసీ జోనల్ ఇంచార్జి, మాజీ కార్పొరేటర్ కలిదిండి బద్రీనాథ్, 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో నావి అనిల్, బిల్లర్ సంతోష్, కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## జి-20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ సమావేశాలు

5వ పేజీ తరువాయి

చర్చలను మరింత ముందుకు తీసుకెళ్ళే లక్ష్యంతో ఉన్నాయి. ఐడబ్ల్యుజి సమావేశం యొక్క మొదటిరోజున 2023 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎజెండాలో వివరించిన ఇతరప్రాధాన్యతలతో పాటు, రేపటి ఆర్థిక నగరాలు,కలుపుకొని, స్థితిస్థాపకంగా, స్థిరమైన అనేప్రధాన ప్రాధాన్యతమై చర్చలుజరిగాయి. ఫైనాన్సింగ్ సిఈస్ఆఫ్ రేపటి కలుపుకొని, స్థితిస్థాపకంగా, స్థిరమైన యొక్కప్రధానమైన నగరాలను ఆర్థిక వృద్ధికి ఆర్థిక కేంద్రాలుగా చేయడం,పట్టణ మౌళిక సదుపాయాలకు ఆర్థికసహాయం చేయడం, భవిష్యత్‌సిద్ధమైన పట్టణ మౌలిక సదుపాయాలను నిర్మించడం మొదలైన వివిధ అంశాలను చర్చించింది భవిష్యత్ నగరాలను రూపిదించడానికి మౌలిక సదుపాయాల పెట్టుబడి (క్యూఐఐ) సూచికల సంభావ్య అప్లికేషన్ గురించి చర్చించడం వంటి ఇతర ముఖ్యమైన అంశాలను కూడా సమావేశంలో చర్చించారు. మైలిక సదుపాయాల ప్రాజెక్టుల అంతటా.మరోవైపు, మౌళిక సదుపాయాల వర్గీకరణలను చర్చించడానికి అంతర్జాతీయ సంస్థల రౌండ్‌టేబుల్‌తో సమావేశం కూడా జరిగింది. 13 మంది అంతర్జాతీయ నిపుణులు మెరుగైన డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడంలో మౌలిక సదుపాయాల వర్గీకరణలను చర్చించడానికి ఇది ఉపకరిస్తుంది. కీలక అంతర్జాతీయ సంస్థల నుండి నిపుణుల భాగస్వామ్యానికి సాక్షిగా నిలిచింది. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్టాటస్టిక్స అండ్ జియోగ్రఫీ, మెక్సికో, ఆఫీస్ ఫర్ ఐన్త్రనల్‌స్టాటస్టిక్స, యునైటెడ్‌కింగ్‌డమ్ ప్రతినిధులు జాతీయ మౌలిక సదుపాయాల వ్యయాన్ని మెరుగుపరచడంపై కేస్‌స్టడీస్‌ను సమర్పించారు. సాయంత్రం, ఆంధ్రప్రదేవశ్ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ఆస్వాదించడానికి, స్థానిక వంటకాలను ఆస్వాదించడానికి ఇక అవకాశాన్ని అందించడానికి రాత్రి భోజ్‌ఫర్ సవాదవాద్ (విందుపై సంభాషన) కోసం కూడా ప్రతినిధులకు ఆతిథ్యం ఇవ్వబడింది. మొత్తం మీద ప్రతినిధులు ఉత్పాదక సమావేశాలనుకల్గి ఉన్నారు. విశాఖపట్నం అందించే సాంస్కృతిక అనుభవాలను ఆస్వాదించారు.రెండోరోజు ప్రెసిడెన్సీ బీచ్‌ఫ్రంట్‌లో త్రపినిధులకోసం ఆరోగ్య తిరోగమనం, కూడా ప్లాన్‌చేసింది. తిరోగమన సమయంలో,ప్రతినిధులకు యోగా, ధ్యానం, సాత్తిక ఆహారాన్ని పరిచయం చేస్తారు. ఆ తరావ్త, ఐడబ్ల్యుజి మిగిలిన ఎజెండాను చర్చిస్తూనే ఉంటుంది.

## విశాఖలో సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం

5వపేజీ తరువాయి

మేయర్ గొలగాని హరివెంకటకుమారి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ఇన్‌చార్జి మంత్రి విడుదల రజిని, మంత్రి గుడివాడ అమర్నాథ్, ఆదిమూలపు సురేష్, రోజా పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్‌కుమార్, తిప్పల నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, పిఎంఆర్డిఏ ఛైర్‌పర్సన్ అక్రమాని విజయనిర్మల తదితరులు పుష్ప గుచ్చాలు అందజేసి ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.

## భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం సుస్థిరత నుంచి సుస్థిరతకు!

5వపేజీ తరువాయి

బహుదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ) మూడేళ్లు రాజ్యమేలారు ఇందిరమ్మ పాలనలో 1967లో జరిగిన నాలుగో లోక్‌సభ ఎన్నికల్లో భారత ఓటర్లు ఆశ్చర్య కర తీర్పు ఇచ్చారు. మొదటి మూడు ఎన్నికల్లో తిరుగులేని ఆధిక్యం పొందిన కాంగ్రెస్ ఈ సారి సాధారణమెజారిటీ సాధించింది. మొత్తం 523సీట్లలో కనీస మెజారిటీకి అవసరమైన 262 సీట్లకు గాను కాంగ్రెస్ 283 స్థానాలు సంపాదించి 1962 ఎన్నికలతో పోల్చితే కాంగ్రెస్ 78 సీట్లు కోల్పోయిందని ఎన్నికల తర్వాత ఇందిరాగాంధీ రెండోసారి ప్రధాని అయ్యారు 1969 నవంబర్‌లో కాంగ్రెస్ చీలికతో ఆమె మైనారిటీ ప్రభుత్వాన్ని నడుపుతూ ఏడాది ముందే 1971లో మధ్యంతర ఎన్నికలు జరిపించారు ఆమె హయాంలో మొదటిసారి కాంగ్రెస్ కు మూడింట రెండొంతిలు మెజారిటీ (352సీట్లు ) లభించింది. ఇలా కాంగ్రెస్ పార్టీకి వరుసగా ఐదుసార్లు మోజారిటీకి అవసరమైన స్థానాలు లభించాయి. ఎమర్జెన్సీ కారణంగా ఐదో లోక్ సభ ఆరేళ్ళ కొనసాగింది. ఆరో పార్లమెంట్ ఎన్నికల్లో (1977) కాంగ్రెస్ తొలిసారి ఓడిపోయింది. నాలుగైదు పార్టీల విలీనంతో ఏర్పడిన జనతాపార్టీ సంపూర్ణ మెజారిటీ (295) సాధించింది. జనతా చీలిక అనంతరం మొరార్జీ దేశాయి. చరణ్ సింగ్ ప్రభుత్వాలు కూలిపోవడంతో ఆరో లోక్‌సభ మూడేళ్లలోపే రద్దయింది. 1980 జనవరిలో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ఇందిరమ్మ నేతృత్వంలోని కాంగ్రెస్ మూడింట రెండోంతుల మెజారిటీతో (353 సీట్లు) అధికారంలోకి వచ్చింది. 1984చివర్లో ఇందిర హత్యానంతరం ఆమె కుమార్డు రాజీవ్ గాంధీ హయాంలో 533సీట్లకు జరిగిన 8వ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 414 సీట్లతో ఐదింట నాలుగొంతుల మోజారిటీ సంపాధించి రికార్డు సృష్టించింది. 1989 నుంచి 2009 వరకూ జరిగిన 7 ఎన్నికల్లో హంగ్ పార్లమెంటు! 1989నుంచి 2009 వరకూ జరిగిన 7ఎన్నికల్లో హంగ్ పార్లమెంటు పార్లమెంటు 1989లో జరిగిన 9వ లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. అయితే, ఏ పార్టీకి మెజారిటీ రాకపోవడంతో హంగ్ లోక సభతోనే రెండు మైనారిటీ ప్రభుత్వాలు (వీపీ సింగ్, చంద్రశేఖర్ ప్రధానులుగా) నడిచాయి. ఏడాదిన్నర లోపే సభ రద్దువడంతో 1991 మేలో జరిగిన పదో లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఏ పార్టీకి సాధారణ మెజారిటీ రాలేదు పీవీ నరసింహారావు నాయకత్వంలో ని కాంగ్రెస్ మెజారిటీ సాధించలేకపోయినా 244 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. బయట నుంచి కొన్ని మిత్రపక్షాల మద్దతుతో పీవీ ప్రధాని పదవి చేపట్టి ఐదేళ్లు అధికారంలో ఉన్నారు. ఆ తర్వాత పూర్తి పదవీకాలం కొనసాగలేకపోయిన 11, 12, 13 వ లోక్‌సభలు (1996, 98, 99 లో) ఏ పార్టీకి మెజారిటీ లేని త్రిశంకు సభలు 1999లో ఏర్పాటైన 13వ లోక్‌సభ ఐదేళ్లు పూర్తికావడానికి 8నెలల ముందు రద్దయింది. వరుసగా 2004, 2009లో జరగిన ఎన్నికల్లో ఏర్పడిన 14, 15 వ లోకసభలు కూడా ఏ పార్టీకి మెజారిటీలేని త్రిశంకు సభలేకాని కేంద్ర ప్రభుత్వాలు పూర్తి పదవీకాలం నడిచాయి. 1984తర్వాత అంటే 30ఏళ్లకు 2014లో 16వ లోకసభకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ తొలిసారి మెజారిటీ సీట్లు (282) సాధించింది. మళ్లీ ఐదేళ్లకు 2019లో జరిగిన 17వ లోకసభ ఎన్నికల్లో కూడా పాలకపక్షం 303 సీట్లుతో బలం పెంచుకుంది పైన వివరించినట్టు 1989 నుంచి 2014 వరకూ లోకసభ ఎన్నికల్లో ఏ పార్టీకి మెజారిటీ రాలేదు వరుసగా ఏడు త్రిశంకు సభల తర్వాత గత రెండు పార్లమెంటు ఎన్నికల్లో పాలకపక్షానికి సాధారణ మెజారిటీ వచ్చింది. 2024 ఎన్నికల్లో కూడా రాజకీయ సుస్థిరతకు దారితీసే ఫలితాలు ఉంటాయిన ఎన్నికల విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## 30న భద్రాది వలె ఘనంగా సీతారాముల కళ్యాణం

5వపేజీ తరువాయి

30న సీతారాముల కళ్యాణ మహెత్సవాన్ని పురష్కరించుకొని 22న రాట, 23నుంచి 29వరకు స్వామి వారికి విశేష ఆరాధన విశేష పూజలు హారతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కళ్యాణంలో పాల్గొనదలుచుకున్న భక్తులు వారి వారి గోత్ర నామాలతో పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈసారి కళ్యాణ మహొత్సానికి ఎనిమిది నుంచి పదివేల మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కళ్యాణ మహొత్సం ,చేయించుకునే వారు 1.116/-రూపాయలు చెల్లించి రసీదు తీసుకోవాలని చెప్పారు. కళ్యాణం మహొత్సవంతో పాటు శ్రీ రామస్వామివారికి 31న పట్టాభిషేకం ఉంటుందని తెలిపారు. సమావేశంలో శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు బి స్వరూపరాణి ఎం ధనలత, ఎం అశోక్‌కుమార్, బి వెంకటరత్నం, బీ అనురాధ, ఎస్ సతీష్, వి మారుతిప్రసాద్, ఎన్ గురమ్మ, ఎస్ ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం, సానబోయిన సురేష్, డీఈ సిహెచ్చ్ రమణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మేం వెళ్తున్నాం...!!

(విశాఖ క్రైమ్/గాజువాక (ప్రభాతవార్త)

ఆర్థిక ఇబ్బందులు భరించలేక భార్యాభర్తలు సెల్ఫీవీడియో తీసుకొని గుండెలదిరేలా ఏడ్చారు.. బంధువులను తమ పిల్లల బాగోగును అప్పగిస్తూ కన్నీటి సంద్రంలో మునిగారు. భార్యాభర్తలిద్దరూ ఆత్మహత్యకై సిద్దమౌతు మేం వెళ్తున్నామంటూ తీసుకొన్న సెల్ఫీ వీడియో విశాఖలో కలకలం రేపింది. హృదయవిదారకమైన ఆ వీడియో చూసిన ప్రతీ ఒక్కరూ కన్నీరు పెట్టుకొన్నారు. గాజువాక వడ్లపూడి తిరుమల నగర్‌లో చిత్రాడ వరప్రసాద్(47), భార్యమీరా (41) కుమారుడు కృష్ణాసాయితేజ (19)తో నివాసం ఉంటుండగా, కూతురు లక్ష్మీకి వివాహం జరిగింది. కాగా వరప్రసాద్ స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో భార్య భర్తలిద్దరూ ఇబ్బందులు నేపథ్యంలో మానసికంగా కృంగిపోతూ వచ్చారు. ఈ నేపథ్యంలో ఉన్నటుండి చిత్రాడ వరప్రసాద్ భార్య మీరాతో కలిసి సెల్ఫీ వీడియో తీసి బంధువులకు, కుటుంబ సభ్యులకు పంపించారు. ఆర్థిక ఇబ్బందులు వల్ల ఆత్మహత్య చేసుకుంటామని సెల్ఫీ వీడియో తీసి మొబైల్ స్విచ్ ఆఫ్ చేశారు. విషయం తెలుసుకున్నారు కుమారుడు సాయితేజ దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

**ఏలేరు కాలువ వద్ద బ్యాగు, దుస్తులు, చెప్పులు లభ్యం:**

భార్యాభర్తల సూసైడ్ సెల్ఫీ వీడియో నేపథ్యంలో అటు బంధువులు, ఇటు పోలీసులు వారి ఆచూకీ కనిపెట్టడానికి అన్నిచోట్ల గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో అనకాపల్లి జిల్లాలోని ఏలేరు కాలువ వద్ద దంపతుల బ్యాగు, దుస్తులు, చెప్పులు లభ్యమయ్యాయి. దీంతో పోలీసులు భార్యాభర్తల కోసం గాలిస్తున్నారు. ఇదిలా ఉండగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్య చేసుకొంటామని సెల్ఫీ వీడియో తీసుకొన్న భార్యాభర్తలు ఎక్కడికైనా వెళ్లి ఉండవచ్చనే అభిప్రాయాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

## ఎన్టీపిసి సింహాద్రి సిఎస్ఆర్ నిధులతో గ్రామాల అభివృద్ధి

### ఎన్టీపిసి జిజిఎం సిన్హా

పరవాడ, మార్చి 28, ప్రభాతవార్త



సింహాద్రి ఎన్టీపిసి తన సమీప గ్రామాలు, పట్టణాల్లో సియస్ఆర్ నిధుల ద్వారా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని ఎన్టీపిసి గ్రూప్ జనరల్ మేనేజర్ స ంజయ్‌కుమార్ సిన్హా అన్నారు. మంగళవారం ఎన్టీపిసి సమీప గ్రామాల సర్పంచ్‌లు, పలు విభాగాల ప్రభుత్వ అధికారులు,పాఠశాల, కళాశాలల ఉపాధ్యాయులు,అధ్యాపకులతో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సియస్ఆర్ నిధులతో చేపట్టవల్సిన సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరపడానికి ఎన్టీపిసి దీపాంజలినగర్‌లో ఒక సమావేశం ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా ఎన్టీపిసి అధికారులు , మాట్లాడుతు సింహాద్రి ఎన్టీపిసి నుండి ప్రభుత్వ నిభందనలు మేరకు కాలుష్యం వస్తుందని అన్నారు. తమ ఎన్టీపిసి రావడంతోనే సమీప గ్రామాల్లో ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు.తమ సియస్ఆర్ నిధులతో అనేక కార్యక్రమాలు చేపట్టి గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించామని అన్నారు.ఎన్టీపిసి సమీప గ్రామాల ప్రజా ప్రతినిధులుకు అవసరమైన పనులు, పథకాలు తాము అందిస్తున్నామని వారి సహకారం తమకు కావాలని కోరారు.ఈసమావేశంలో ఎన్టీపిసి హెచ్ఆర్ ఎజియం రుమా డిశర్మ, ఎండిఓ హేమసుందరరావు, ఎంఇఓ సునీత, ఇఓఆర్‌డి పద్మజ,ఆర్‌డబ్ల్యుయస్ ఎఇ షణ్ముఖ,సర్పంచ్‌లు కనకారావు,చింతకాయల సుజాత,మెటూరి సన్యాసినాయుడు,పంచాయితీ కార్యదర్శులు మురళి, రమేష్, ఎన్టీపిసి సియస్ఆర్ అధికారులు, ఉద్యోగులు పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాల అధ్యాకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత జగనన్నతోనే సాధ్యం అంటున్న అవంతి

భీమునిపట్నం, మార్చి 28, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న వైఎస్సార్ ఆసరా కార్యక్రమం 1వ వార్డుకి సంబంధించిన లబ్ధిదారులతో మంగళవారం తగరపువలస బంతాట మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళల అభ్యున్నతి పాటుపడుతున్న జగనన్న చిత్రపటానికి లబ్ధిదారు మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ 3వ విడత వైఎస్సార్ ఆసరా జీవిఎంసి 1వ వార్డు పరిధిలో 285 పొదుపు సంఘాలలో ఉన్న 2668 మంది లబ్ధిదారులకు రూ.1కోటి 95 లక్షలు నేరుగా వారి ఖాతాల్లోకి వేయడం జరిగిందని భీమిలి నియోజకవర్గం లో చూసుకుంటే వైసిపి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి క్రింద 227 పనులకు రూ.35 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని సంక్షేమం పరంగా 12,247 సంఘాలకు రూ.28 కోట్లు అందించడం జరిగిందని గత ప్రభుత్వం డ్వాక్రా రుణమాఫీ చేస్తానని సున్నా వడ్డీ అందిస్తానని చెప్పి మాటలు వరుకే పరిమితం చేసి చేతల్లో చూపలేదని జగనన్న మాత్రం మాట తప్పకుండా సంక్షేమ పథకాలు ఎలాంటి అవినీతి లేకుండా గడప గడపకు వాలంటీర్లు వ్యవస్థ ద్వారా నేరుగా అందించాలని ఆయనకు పేద ప్రజల పట్ల ఒక నిబద్దత చిత్తశుద్ధి ఉందని మహిళలను గత ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకుగా చూసి గెలిచాక పల్లకి మోసేవారిలా చేస్తే జగనన్న ప్రభుత్వంలో మహిళలకు పదవులు రిజర్వేషన్‌లు కల్పించి ఉన్నత పదవుల్లో అలాగే నామినేటెడ్ పదవుల్లో కూర్చోబెట్టి పల్లకిలో ఎక్కేవారిగా చేశారని ప్రజలు బాగు కోసం నిజాయితీగా నిలబడిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని పేదల జీవన విధానం మెరుగుపడాలంటే అది ఒక్క జగనన్న తోనే సాధ్యం అని రాబోయే ఎన్నికలు పేదవారికి పెత్తందారులకి మధ్య పోరాటం కనుక పేదవారు మధ్య తరగతి వారు బడుగు బలహీన వర్గాల వారు మహిళలు అంతా జగనన్న పక్షాన నిలిచి ఆయన్ని గెలిపించాలని ఆయన మరల ముఖ్య మంత్రి అయితే మరింత సంక్షేమ పాలన అందించడం జరుగుతుందని దానికి మహిళలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. 1వ వార్డులో గల 2668 మంది 3వ విడత వైఎస్సార్ ఆసరా లబ్ధిదారుల కు 1కోటి 95 లక్షల చెక్కును ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా అందించారు. ప్రభుత్వ అధికారులు 1వ వార్డు వైసిపి శ్రేణులు నాయకులు అక్రమాని రామునాయుడు, కొప్పల రమేష్, కొప్పల ప్రభావతి, జీరు వెంకట్ రెడ్డి, ఏ.ఎం.సి.ఛైర్మెన్ యలమంచిలి సూర్యనారాయణ, జడ్పి టిసి గాడు వెంకటప్పుడు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 31న రాష్ట్ర మన్యం బంద్‌ను జయప్రదం చేయండి

### గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనంజయ్

చింతపల్లి, మార్చి 28 ప్రభాతవార్త

ఈనెల 31న గిరిజన ప్రజా సంఘాల పిలుపుతో నిర్వహించే రాష్ట్ర ఏజెన్సీ బంద్‌ను జయప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ కోరారు. మంగళవారం మండలంలోని లోతుగడ్డ జంక్షన్ వారపు సంతలో ఆ సంఘం ఆధ్వర్యంలో మన్యం బంద్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో బోయ వాల్మీకిలను గిరిజన జాబితాలో చేర్చాలని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. అది కార్యాచరణ దాల్చితే గిరిజన జాతి మనుగడకు తీవ్రమైన ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా ఈ ప్రాంత అడవి, భూములు అన్నికూడా అన్యాక్రాంతానికి గురికాబడతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి నష్టం కలిగించేటటువంటి తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం గిరిజనులు ఎవరు క్షమించరానిదన్నారు. తక్షణమే చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చెర్చవద్దని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీలో చేసిన తీర్మానానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వానికి నిరసనగా ఈనెల 31న ప్రజా సంఘాల పిలుపుతో జరుగుతున్న రాష్ట్ర ఏజెన్సీ బందును అన్ని వ్యాపార వర్గాలు సహకరించాలని, గిరిజన నిరుద్యోగ యువత, మేధావులు, విద్యావంతులు, మహిళలు అందరూ పాల్గొని గిరిజన హక్కులు కాపాడుకోవడం కోసం జరిగే బంధును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గిరిజన సంఘం మండల కార్యదర్శి సాగిన చిరంజీవి, కిల్లో సింహాచలం, ఎస్ఎఫ్ఐ నాయకులు పాంగి జీవన్‌కృష్ణ, సిహెచ్ ప్రేమ్ కుమార్, మామిడి ప్రసాద్ పాల్గొన్నారు.

## పాత పాడేరులో ఘనంగా అమ్మతల్లి పండుగ

పాడేరు, మార్చి28, ప్రభాతవార్త

పాడేరు పట్టణం పాత పాడేరు గ్రామంలో అమ్మతల్లి పండగ మంగళవారం గ్రామస్తులు ఘనంగా నిర్వించు కున్నారు. గిరిజన గ్రామాల్లో ప్రతి ఏటా మార్చి, ఏప్రిల్ నెలలో ఈ పండుగను ఆనవాయితీగా నిర్వహించుకోవడం జరుగుతుందని గ్రామం ఈ పండగ చేయడం వల్ల గ్రామానికి ఎటువంటి అరిష్టం జరగదని, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని ప్రగాఢ విశ్వాసం. అందుకే ప్రతీ యేడాది పాతపాడేరు గ్రామస్తులు ఈ అమ్మతల్లి పండగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

## మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

పాడేరు, మార్చి28, ప్రభాతవార్త

పాడేరు మండలం మినుములూరు గ్రామంలో మంగళవారం ఓఎన్జిసి రాజమండ్రి, యంగ్ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్లు ఓఎన్జిసి (రాజమండ్రి) సి.ఎస్.ఆర్ గ్రాంట్స్ ద్వారా పంపిణి చేశారు. సి.ఎస్.ఆర్ డిజిఎం డా.శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల సాధికారత కోసం, వారి స్వయం ఉపాధి కోసం ఓ.ఎన్జి.సిసి.ఎస్.ఆర్ నిధుల నుండి కొన్ని లక్షల రూపాయలు ఖర్చు చేస్తుందని దీనిలో భాగంగానే కుట్టుమిషన్లు అందిస్తున్నామని దీనిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యంగ్ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు పూడి సుశీల మాట్లాడుతూ ఓ.ఎన్.జి.సి వారు మహిళల అభివృద్ధికే కాకుండా విద్యా వైద్య రంగాలలో కూడా కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ క్రింద సహాయం అందిస్తున్నారని తెలిపారు. సర్పంచ్ చిట్టమ్మ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు మంచి మార్గమని కుట్టుమిషన్లు అందించిన ఓఎన్‌జిసి రాజమండ్రి వారికీ ధన్యవాదాలు తెలిపారు. పంచాయితీ సెక్రటరీ చిన్ని, సచివాలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## అనంతలక్ష్మిని సత్కరించిన నారా లోకేష్





గాజువాక, మార్చి 28, ప్రభాతవార్త

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విశాఖ పార్లమెంటరీ టీడీపీ మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మిని శాలువాతో సత్కరించారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీకి ధీటుగా ఒక మహిళ అయి వుండి కౌంటింగ్ సమయంలో ఉన్నందుకు ఆమెను సత్కరించారు. అనంతరం యువగళం పేరులో చేస్తున్న పాదయాత్రకు అనంతలక్ష్మి లోకేష్ వెంట గోరంట్లనుంచి పెనుగొండ వరుకు నడిచి సంఘీభావం తెలిపారు. ఇటువటంఇ నాయకుడి వెంట నడవడం తమలో నూతన ఉత్సాహాన్ని నింపిందని అనంతలక్ష్మి అన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు చేసిన తిప్పల వంశీరెడ్డి

గాజువాక, మార్చి 28, ప్రభాతవార్త.



జీవీఎంసీ 74వ వార్డు పరిధిలో ఉన్న వియ్యపువానిపాలెం అంగన్వాడీ కేంద్రాన్ని ఆ వార్డు కార్పొరేటర్, సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం వార్డు పర్యటనలో భాగంగా వియ్యపువానిపాలెంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంను తనిఖీ చేసి విద్యార్దులకు పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ప్రతీ నెల విద్యార్థులకు, బాలింతలకు అందవల్సిన గుడ్లు, పాలు ఇతర సామగ్రి సక్రమంగా అందుతున్నాయా లేవా అని టీచర్ రోజారమణిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆయా ఎల్లమ్మ, గ్రామ పెద్దలు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్‌టీయూసీ ఆవిర్భావ దినోత్సవం

గాజువాక, మార్చి 28, ప్రభాతవార్త.



పెదగంట్యాడ జంక్షన్ వద్ద వైఎస్ఆర్‌టీయూసీ కార్యదర్శి పిట్టారెడ్డి ఆధ్వర్యంలో 12వ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి హాజరయ్యారు. పతాకావిష్కరణ చేసి అనంతరం రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు గౌతమ్‌రెడ్డి జన్మదినం సదంర్భంగా కేక్ కటింగ్ చేశారు. స్టీల్‌ప్లాంట్‌లో అన్ని డిపార్టుమెంటుల్లో కూడా కమిటీ వేసి యూనియన్‌ను బలోపేతం చేయాలని కార్మికుల సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, గొందేశి రమణారెడ్డి, అండిబోయిన అప్పారావు, కూటుకుప్పల జనార్దన్, తోకాడ అప్పారావు, గొందేశి అప్పలరెడ్డి, ములకపల్లి వెంకటేష్, బోరా శశిభూషణ్, వెంపాడ వరప్రసాద్‌రెడ్డి, పిట్ట చంద్రయ్య, టేకేటి శ్రీను, పెద్దాడ కనకరాజు, ఎస్.చంద్రశేఖర్, గొందేశి రాము, ఎం.జగ్గారావు, వాసు అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీలో జీడిమామిడి తోటలు సాగుకు అర్జీలను చేసుకోండి : ఏపిఓ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, మార్చి 28, ప్రభాతవార్త

ఉపాధిహామీ పథకంలో 2023..24సం.లో భాగంగా జీడిమామిడి తోటలను నూతనంగా సాగు చేపట్టనున్న ఆశక్తి గల గిరిజన రైతులు అర్జీలను కార్యాలయానికి అందించాలని రాజవొమ్మంగి మండల ఏపిఓ సురేష్‌కుమార్ తెలిపారు. ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా నెంబరు, జాబ్‌కార్డు, భూమి రికార్డులు ఇవ్వాలన్నారు. ఇప్పటికే మండలంలో 70 ఎకరాల్లో జీడిమామిడి సాగు చేయడానికి రైతులు అర్జీలు ఇచ్చారన్నారు. సాగులో ఎకరానికి రూ.1లక్షలు ప్రభుత్వం సాగు చేసే పద్ధతులపై ప్రోత్సాహంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.

## కోడిపందెం రాయళ్ళు అరెస్ట్

నక్కపలి, మార్చి 28, ప్రభాతవార్త

మండలంలోని నెల్లిపూడి వద్ద కోడిపందాలు ఆడుతున్న శిబిరం పైన ఎస్సై జి.శిరీష ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం దాడి చేశారు. ఈ దాడుల్లో ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి నాలుగు కోళ్లు, ఎనిమిది వందలు నగదు పట్టుకుని కేసు నమోదు చేసి ఆ ఇరువురు వ్యక్తులను అరెస్ట్ చేశారు.

## చింతూరు అటవీ కలప అడితిలో వేలం

ఎటపాక, మార్చి 28, ప్రభాతవార్త

చింతూరు డివిజన్ యందు గల ప్రభుత్వ కలప అడితిలో టేకు కలప ముప్పై ఏడు వేల నూట యాభై చదరపు అడుగుల టేకు కలప వేలం పాటలకు సిద్ధంగా ఉందని డివిజన్ ఫారెస్ట్ అధికారి వి.సాయి బాబు మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇందులో బాజుల యందు 12800 చదరపు అడుగులు దూలం యందు 21600 చదరపు అడుగులు, కర్ర యందు 2400 చదరపు అడుగులు పలక యందు 350 చదరపు అడుగులు టేకు కలప వేలం పాటలకు సిద్ధంగా ఉందని అన్నారు. ఈ వేలం పాటలు ప్రతి నెల మూడవ పదిహేడవ తేదీన ఉదయం 10.30ని.లకు చింతూరు కలప అడితి యందు జరుగుతుందని అన్నారు.

## బోయ, వాల్మీకీలను ఎస్టి జాబితాలో చేర్చటాన్ని నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం

వి.ఆర్.పురం, మార్చి 28, ప్రభాతవార్త



బోయ, వాల్మీకిలను ఎస్టి జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయటాన్ని నిరసిస్తూ మంగళవారం అడవివెంకన్నగూడెం గ్రామంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో నాయకులు ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ప్రభుత్వం తన రాజకీయ స్వలాభం కోసం గిరిజనులను అన్యాయం చేస్తూ చేసిన తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఎంపిపి కారం లక్ష్మి, గిరిజన సంఘం నాయకులు పూనెం సత్యనారాయణ, సోయం చిన్నబాబు, కుంజా నాగిరెడ్డి, ఆసు లక్ష్మయ్య, సోడి మల్లయ్య, కారం సుందరామయ్య, కుంజా సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సుందర సీతారామ చంద్రస్వామి తిరుకళ్యాణానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలి : ఎంపిపి

వి.ఆర్.పురం, మార్చి 28, ప్రభాతవార్త



రామ భక్తులు రెండవ భద్రాద్రి రాముడిగా కొలిచే శ్రీ రామగిరి కొండలపై కొలువై ఉన్న శ్రీ సుందర సీతా రామ చంద్రస్వామివారి తిరు కళ్యాణం గురువారం అశేష భక్తజనుల కోలాహల నడుమ వైభవంగా జరుగనున్న విషయం తెలిసిందే. మంగళవారం ఎంపిపి కారం లక్ష్మి, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, ఆలయ కమిటి చైర్మెన్ రేవు బాలరాజు, ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి పురుషోత్తమాచార్యులు తదితరులు స్వామివారి కళ్యాణ ఏర్పాట్లపై సమావేశం అయ్యారు. ఎంపిపి అక్కడ జరుగుతున్న ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించటానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి సభ్యులు ముత్యాల రామారావు, పుర ప్రముఖులు పూనెం సత్యనారాయణ, గుండిపుడి లక్ష్మణ్‌రావు, సోయం చిన్నబాబు, సోడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పన్ను చెల్లించని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు

మాధవధార, మార్చి 28 ప్రభాతవార్త



జిల్లా వ్యాప్తంగా పన్ను చెల్లించని వాహనాలపై వచ్చే నెల 1వ తేదీ నుండి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని ఉపరవాణా కమీషనర్ జి.సి.రాజరత్నం తెలిపారు. త్రైమాసిక పన్ను చెల్లించే గడువు తేదీ 31మార్చితో ముగియ నున్నది కావున త్రైమాసిక పన్నులు చెల్లించని వారు 31వ తేదీ లోపు చెల్లించాలని అలా చెల్లించని ఎడల పెనాల్టి కూడా చెల్లించాలని వచ్చే నెల 1వ తేదీ నుండి ప్రత్యేక తనిఖీలు నిర్వహించి పన్నులు చెల్లించని వాహనాన్ని సీజు చేస్తామని, ఒకవేళ వాహనం స్క్రాప్ అయిపోయినచో అట్టి వాహనదారులు వెంటనే పన్ను చెల్లించి రిజిస్ట్రేషన్ రద్దు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పాలీసెట్ ప్రవేశ పరీక్ష

### చింతపల్లి సబ్ డివిజన్ అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్

చింతపల్లి, మార్చి 28 ప్రభాతవార్త



ప్రేరణ పేరిట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచిత పాలిసెట్ పరీక్ష నిర్వహించడం జరిగిందని చింతపల్లి సబ్ డివిజన్ అదనపు ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ అన్నారు. మంగళవారం ఆయన తనకార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ఈ ఏడాది చింతపల్లి, జికె వీధి, కొయ్యూరు మండలాలకు చెందిన పదవ తరగతి చదువుతున్న 450 మంది విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో టాలెంట్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఈ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి, అర్హత పొందిన 120 మంది విద్యార్థులకు అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం ప్రశాంతి నికేతన్ కళాశాలలో 30 రోజులు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, జేఈఈ, ఐఐటి, ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థులకు ప్రేరణ ద్వారా పాడేరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకి సహకారంతో పదవ తరగతి చదివే విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు ఏప్రిల్ నుంచి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే క్రమంలో మే 10న పాలీసెట్ పరీక్షలు రాసి ఉత్తీర్ణత పొంది ఉన్నత చదువులు చదివేందుకు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్ఐ అరుణ్ కిరణ్ పాల్గొన్నారు.

## పౌష్టికాహార లోపాన్ని పారద్రోలుదాం

### గర్భిణులు, బాలింతలకు అవగాహన -గొంది పాకల సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీటీసీ మోహన్‌రావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గౌహరున్నీషా

చింతపల్లి, మార్చి 28, ప్రభాతవార్త



పౌష్టికాహార లోపాన్ని పారద్రోలి ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని గొంది పాకల సర్పంచ్ సాగిన వరలక్ష్మి ఎంపీటీసీ సభ్యుడు తాంబేల మోహనరావు అన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ లంబసింగి సెక్టార్ పరిధిలోని చిక్కుడుబట్టి గ్రామంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీలు ఆ సెక్టార్ సూపర్‌వైజర్ షేక్ గౌహరున్నీషా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేసి పౌష్టికాహార పక్షోత్సవాలను నిర్వహించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల ఏడాదిలో భాగంగా ఐసిడిఎస్ కిటుముల సెక్టార్ సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో చిక్కుడుబట్టి గ్రామంలో మంగళవారం నిర్వహించిన పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారు సెక్టారు పరిధిలోని అంగన్వాడీలు చిరుధాన్యాల (మిల్లెట్స్)తో తయారుచేసిన పౌష్టికాహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహిస్తూ గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో తాము భాగస్వాములం కావడం సంతోషంగా ఉందన్నారు. మన్యంలో ఐసిడిఎస్ ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నప్పటికీ చాలామంది ఆ పౌష్టిక ఆహారాన్ని సరైన రీతిలో సద్వినియోగం చేసుకోకపోవడం వలన పౌష్టికాహార బాధితులు మన్యంలో అధికంగా ఉంటున్నారన్నారు. ఈ దశలో పిల్లలు, గర్భిణీలు, బాలింతలు తినే ఆహారంలో చిరుధాన్యాలను కూడా కలిపి ఆహార పదార్థాలు తయారు చేసుకుని భుజించే పద్ధతిని అలవాటు చేసేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. దీనివలన ముందుగా గర్భిణులు, బాలింతలు పౌష్టిక లేమి లేకుండా ఉండే అవకాశం ఉందన్నారు. తద్వారా పుట్టే బిడ్డ మొదలు పిల్లలు ఆరోగ్యవంతులుగా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంలో తల్లుల పాత్ర కీలకమని వారు గుర్తు చేశారు. అనంతరం గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. పంచాయితీ వార్డు సభ్యు రాలు రాజేశ్వరి, స్థానిక ఉపాధ్యాయుడు ఉల్లి బాబురావు, చిక్కుడు బట్టి అంగన్వాడీ కార్యకర్తలు కమల, గంగ, దేవి, సెక్టార్ పరిధిలోని మిగిలిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులకు బిల్లులు చెల్లించండి

### కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు, పిసిసి అధికార ప్రతినిధి సూరిబాబు

చింతపల్లి, మార్చి 28, ప్రభాతవార్త



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు బిల్లులు చెల్లించండంటూ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొర్ర సూరిబాబు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభు త్వం చెప్పేదొకటి చేసేదొకటి అన్న చందంగా తయారైందన్నారు. బటన్ నొక్కి డబ్బులు జమ చేస్తున్నామని మహిళలను మోసగిస్తున్న వైకాపా ప్రభుత్వం పనులు చేసిన వారికి డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేస్తుందన్నారు. పనులు చేసిన గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఈ ప్రభుత్వంలోనే చూసామన్నారు. ఉపాధి పనులకు వెళ్లిన సాధారణ కూలీలకు సైతం వారాలు, నెలల తరబడి డబ్బులు చెల్లించకుంటే శ్రమించిన కూలీలు ఏమి తిని బ్రతకాలని ఆయన ప్రశ్నించారు. వలసలు వెళ్లే విధానాన్ని రూపుమాపాలని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రూపొందించిందని ఆయన గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరడమే గాక గ్రామాలు సైతం బాగుపడ్డాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అటువంటి ఉపాధి హామీ పథకంలో పని చేసిన కూలీలకు సైతం నేడు సకాలంలో డబ్బులు చెల్లించలేని స్థితిలో వైకాపా ప్రభుత్వం ఉందని అన్నారు. సంబంధిత శాఖ ఉన్నత అధికారులు స్పందించి ఉపాధి కూలీలకు చెల్లించవలసిన సొమ్మును వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సమగ్ర భూ సర్వే పరిశీలించిన ఆర్డివో

గొలుగొండ, మార్చి 28 ప్రభాతవార్త



మండలంలో పల్లపు నాగన్న దొరపాలెంలో నిర్వహిస్తున్న సమగ్ర భూసర్వే పనులను నర్సీపట్నం ఆర్డీవో జయరామ్ మంగళవారం పరిశీలించారు. జగనన్న శాశ్వత భూ హక్కు చట్టంగా నిర్వహిస్తున్న సమగ్ర భూ సర్వే పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వారి చూపిన భూములను హక్కుల ఆధారంగా లెక్క చూడాలని సర్వే నిర్వహించి పూర్తిస్థాయి విచారణ అనంతరం హక్కు పత్రాలకు సిఫార్స్ చేయాలన్నారు. అలాగే వివాదాలు ఉంటే అక్కడే సర్వే నిర్వహించి సమయంలోనే పరిష్కారానికి చూడాలని ఆదేశించారు. సిబ్బంది అలక్ష్యం చేయకుండా సర్వే వేగవంతంగా పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి ఆనంద్ రావు, సర్పంచ్ పత్తి రమణ, మండల సర్వేయర్ చినబాబు, సచివాలయ సర్వేయర్లు, సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## నూకాలమ్మ ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌కు ఘనంగా సన్మానం

గొలుగొండ, మార్చి 28 ప్రభాతవార్త



మండలంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం దిగ్విజయంగా నిర్వహించేందుకు పాటుపడిన ఆలయ కమిటీ చైర్మన్ బొందల నూకరత్నం, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బంధాలు రాజును కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆలయ బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి వరుసగా రెండో ఏడాది కూడా జాతర మహోత్సవం ఎంతో వైభవంగా నిర్వహించేందుకు కృషి చేశారని కొనియాడారు. అలాగే ఏడాది లోపే నూతన ఆలయ పునర్నిర్మాణానికి సహకరించి ఈ ఏడాది ఈ ఏడాది కొత్త అమావాస్య జాతరకు ఆలయ ప్రారంభం కూడా చేయడం ఇంత కృషి చేసిన దంపతులిద్దరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎడ్ల పందాలు, ఈ సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుత్ అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా గత రెండేళ్లుగా కొనసాగుతూ వస్తుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోకల సంతోష్ కుమార్, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మంగరాజు, చేబ్రోలు మల్లేశ్వరరావు, మరిసా సత్యనారాయణ, కొరుప్రోలు దొరబాబు, స్థానిక ఆర్.ఎం.పి వైద్యులు ఈశ్వరరావు, స్థానిక యువత పెద్దలు పాల్గొన్నారు.

## రక్తహీనతపై గర్భిణులకు అవగాహన



గొలుగొండ, మార్చి 28 ప్రభాతవార్త

గర్భిణీల్లో రక్తహీనతపై అవగాహన అంగన్వాడీ కేంద్రంలో డా.హరిప్రవీణ్ నిర్వహించారు. నెలలు ప్రారంభం నుండి గర్భిణులు సరైన ఆహార నియమాలు పాటించి పౌష్టిక ఆహార మైన ఆహారం తీసుకోవాలని సూచించారు. నిత్యం శ్రద్ధ వహించి టైం ప్రకారం ఆహారం తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం స్వీకరించాలని అన్నారు. అలాగే రక్తహీనత లోపంతో పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రతి వారం స్థానిక డాక్టర్‌ను సందర్శించి సలహాలు సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మంగతాయా, ఆశా వర్కర్లు, గర్భిణులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 31న జరిగే రాష్ట్ర మన్యం బంద్ విజయవంతం కోరుతూ అఖిలపక్షం సమావేశం

అరకులోయ, మార్చి 28, ప్రభాతవార్త



బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానాన్ని ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర బంధును విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం అరకులోయ గిరిజన భవనంలో అఖిలపక్ష నాయకులు ప్రత్యేక సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర, జనసేన అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి గంగులయ్యలు మాట్లాడుతూ బోయలను ఎస్టి జాబితాలో చేర్చడానికి అసెంబ్లీలో తీర్మానం చేసినా, గిరిజన ప్రజాప్రతినిధులు మౌనం దాల్చి ఉండడం దుర్మార్గమన్నారు. గిరిజనులకు అన్యాయం జరిగితే గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపీలు గిరిజన ద్రోహులుగా మిగిలిపోతారన్నారు. గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎస్టీ కమిషన్ చైర్మన్ ఈ విషయంలో నోరు మెదపకపోతే వారి ఇల్లులను ముట్టడిస్తామని వారు హెచ్చ రించారు. ఆదివాసి ఎమ్మెల్యేలందరూ రాజీనామాలు వచ్చేసి ఉద్యమానికి రావాలని వారు కోరారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని నమ్మి ఏడు అసెంబ్లీ స్థానాలు, ఒక పార్లమెంటు స్థానం, వైసిపి ప్రభు త్వానికి కట్ట బెడితే గిరిజనులను విస్మరించి, గిరిజన హక్కులను కాలరాయడానికి ప్రభుత్వం పూనుకోవ డం తగద న్నారు. ఇప్పటికే జీవో నెం.3 రద్దు చేయడంతో గిరిజనులు నిరుద్యోగులుగా లక్షల మంది మిగిలిపోయా రని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా గిరిజన హక్కుల ను కాలరా స్తుంటే గిరిజనుల ఓట్లతో నెగ్గిన గిరిజన నాయకులు మౌనం పాటించడం వెనక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. పదవులు శాశ్వతం కాదన్న విషయం గిరిజన నాయకులు గుర్తించాలన్నా రు. అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన గిరిజనేతర బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించడం వల్ల గిరిజన సమాజమే ప్రమాదంలో పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 31వ తేదీన అఖిలపక్షం ఆధ్వర్యంలో జరగబోయే రాష్ట్ర మన్యం బంద్‌లో మేధవులు, రాజకీయ పక్షాల నాయకులు, యువత, బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు హుకుంపేట జడ్పిటిసి రేగం మత్స్యలింగం, కిలో బుద్దు, రామకృష్ణ, విజయ్, సోనాయి గంగరాజు, చట్టు మోహన్, కిల్లో రామన్న, ఎం.బాలరాజు, లొకోయి మహాదేవ్, మాదల శ్రీరాములు కిలో ఆనంద్, నన్ని జానుబాబు, లక్ష్మణ్ బట్నాయక్ రాము తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1వ తారీఖు నుండి ఇంటింటి రేషన్ బంద్

### రకరకాల సాకులతో జీతాలు నిలుపుదలతో నిరసన



గూడెంకొత్తవీధి, మార్చి 28ప్రభాతవార్త

ఇన్సూరెన్స్‌లా సాకుతో గత రెండు నెలల నుండి రాష్ట్రంలో అన్ని మండలాలలో జీతాలు వేసినట్లే వేసి తీసేస్తున్నా ప్రభుత్వ తీరుకు నిరసనగా ఏప్రిల్ ఒకటి నుంచి ఇంటింటి రేషన్ నిలిపివేస్తున్నట్లు గూడెం కొత్తవీధి మండలం ఎండియు యూని యన్ ప్రెసిడెంట్ రీమల పాల్ తెలియజేశారు. గత రెండు నెలల నుండి జీతాలు వేస్తున్నారని కానీ బరోడా బ్యాంక్ వారు ఇన్సురెన్సులు కట్టలేదని సాకుతో జీతాల్లో కోత విధిస్తున్నారని మిగిలిన డబ్బులైన తీసుకుందామంటే బ్యాంకు ఎంక్వయిరీలో మైనస్ బ్యాలెన్స్ చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్ రేట్లు పెరిగిపోవడం వల్ల గత రెండు నెలల నుండి రేషన్ సరఫరా చాలా ఇబ్బందులు పడి సర ఫరా చేస్తున్నామని కనీసం హమాలీలకు డబ్బులు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని, ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న తమ సమస్యలు తీర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతీ మండలం నుంచి ఇప్పటికే తహశీల్దార్ కార్యాలయాలకు మా సమస్యలపై మెమోరాండడం ఇవ్వడం జరిగిందని కాబట్టి మా రెండు నెలల జీతాలు మాకు పూర్తి స్థాయిలో ఇప్పించే వరకు పాఠశాలలకు అంగన్వాడీ కేంద్రాలకు ఇంటింటి రేషన్ ఏప్రిల్ ఒకటో తారీకు నుండి రాష్ట్ర ఏండియు యూనియన్ ఆదేశాల మేరకు ఆపేస్తున్నామని తెలిపారు. వెం టనే ప్రభుత్వం మా బాధలను గ్రహించి మాకు రావాల్సిన పాత బకాయిలు వెంటనే విడుదల చెయ్యా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండియు ప్రెసిడెంట్ రీమల పాల్, ఎండియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసీ జేఏసి బంద్‌కు ఏబీవీపీ సంపూర్ణ మద్దతు

### ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లంగి మహేష్‌బాబు

పాడేరు, మార్చి28, ప్రభాతవార్త

ఈ నెల 31న ఆదివాసీ జేఏసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్‌కు ఏబీవీపీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లంగి మహేష్‌బాబు తెలిపారు. ఈ బంద్‌కు అల్లూరి జిల్లాలో ఉన్న విద్యార్థులు అందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలని ఆయన కోరారు. పరీక్షలు రాస్తున్న ఇంటర్, డిగ్రీ విద్యార్థులు మినహాయించి పరీక్షలు లేని మిగతా విద్యార్థులు తప్పకుండ పాల్గొవాలన్నారు. బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఏబీవీపీ అల్లూరి జిల్లా తీవ్రంగా ఖండిస్తుందన్నారు. 50 లక్షలకు పైగా ఉన్న బోయ, బొంతు ఓరియాలను ఎస్టీ జాబితాలో చేర్చితే నష్ట పోయేది గిరిజనయువతేనని అల్లంగి మహేష్‌బాబు అన్నారు.

## సచివాలయ రిజిస్ట్రేషన్‌లపై సిబ్బందికి శిక్షణ

నక్కపల్లి, మార్చి 28 ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని పలు సచివాలయాల్లో కొద్దిరోజుల్లో ప్రారంభం కాబోతున్న గ్రామ సచివాలయాల్లో భూములు రిజిస్ట్రేషన్ విషయమై సబ రిజిస్టర్ బేగం ఆధ్వర్యంలో మంగళవారం సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. మొదటి రోజు మండలంలోని జి.జగన్నాధపురం, గుడిచర్ల, సిహెచ్‌బి అగ్రహారం, రాజయ్యపేట సచివాలయాల పరిధిలో ఉన్న పంచాయితీ కార్యదర్శిలకు డిజిటల్ అసిస్టెంట్లకు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్‌లపై సబ్ రిజిస్టర్ బేగం పలు వివరాలను వివరించారు. స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగిన శిక్షణలో కార్యదర్శులు సాయి లక్ష్మి, నరసింహా రాజు ఇల్లు ఉన్నారు.

## కొప్పిశెట్టి పరామర్శించిన పలువురు నాయకులు

నక్కపల్లి, మార్చి 28 ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గం, నక్కపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆసు పత్రి నుంచి ఇంటికి వచ్చిన విషయం తెలుసు కున్న పలు వురు ఆయన పరామర్శించేందుకు మంగళవారం వచ్చారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మీ అందరి అభిమానమే రక్షించిందని వెంకటేష్ వారితో అన్నారు. పరామర్శించిన వారిలో వేంపాడు ఎంపీటీసీ కుంచే మధు, వేంపాడు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, కృష్ణ యాదవ సంఘం నాయకులు పల్లా రాంబాబు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు యాదగిరి నూకరాజు, అనకాపల్లి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, మత్స్యకార రాష్ట్ర నాయకులు గరికిన సింహాద్రి, అల్లాడ తాతారావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు మామిడి తాతాజీ, కొత్త శ్రీను తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## అన్న సంతర్పణకు హాజరైన విద్యార్థినుల ఉదంతంపై నివేదిక సమర్పించండి

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

పాడేరు, మార్చి28, ప్రభాతవార్త

చింతపల్లి ఆర్వీ నగర్ గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థినులను ఈ నెల 23న పాఠశాలకు 1.5కిలో మీటర్ దూరంలో గల గ్రామ దేవత జాతరలో ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమానికి హాజరయ్యేలా ప్రోత్సహించినట్టు వస్తున్న వార్తలపై ఆంధ్ర రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డా.గొండు సీతారాం స్పందించారు. మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ అన్న సంతర్పణలో విద్యార్థినులు ఎందుకు పాల్గొన్నారు. దీని వెనుక ఉద్దేశ్యం ఏమిటి, దేవునిపై భక్తితో వెళ్ళారా, ఉపాధ్యాయులు బలవంతాన పంపారా లేక వంట సరుకులు మిగుల్చు కోవాలనే దురుద్దేశం ఏమైనా ఉందా, ఆరోజు పాఠశాలలో ఎంత మంది భోజనం చేశారు, సంతర్పణలో ఎంత మంది భోజనం చేశారు, వీటి వెనుక దాగి ఉన్న సమాచారాన్ని సేకరించి త్వరిత గతిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు సమర్పించాలని ఐటిడిఎ ఉన్నతాధికారులు, జిల్లా ఉన్నతాధికారులకు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు నోటీసులు పంపినట్టు సీతారాం తెలిపారు. అధికారులు సమర్పించే నివేదిక ఆధారంగా చట్ట ప్రకారం చర్యలకు సిఫారసులు చేయనున్నామని బాలల హక్కుల ఉల్లంఘనలకు పాల్పడే అధికారులను, ఉపాధ్యాయులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని సీతారాం తెలిపారు.

## జనసేన ఆధ్వర్యంలో వికలాంగుడుకి వీల్‌చైర్ అందజేత

నర్సీపట్నం(జి. కోడూరు), మార్చి 28 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం జి.కోడూరు గ్రామానికి చెందిన మామిడి గోవిందు అనే వికలాంగుడుకి జనసేన పార్టీ తంపున వీల్‌చైర్‌ను మంగళవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, దీనిలో భాగంగా వికలాంగుడు గోవిందుకు వీల్‌చైర్‌ను అందజేశారు. అనంతరం వికలాంగుడు గోవింద్ మాట్లాడుతూ తనకు వీల్‌చైర్ అందజేసిన జనసేన పార్టీ ఇన్‌చార్జ్ సూర్యచంద్రకు, జన సైనికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కర్రి సురేష్, కర్రి సంతోష్, మామిడి శ్రీను, నంబారు ప్రసాద్, భీమిరెడ్డి అమేష్, మాకిరెడ్డి వెంకటరమణ, కొండ. మంగరాజు పాల్గొన్నారు.

## మహిళా సాధికారితే సీఎం జగన్ లక్ష్యం : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకరగణేష్



నర్సీపట్నం, మార్చి 28, ప్రభాతవార్త

మహిళా సాధికారితే ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. నర్సీపట్నం మండలం, మున్సిపాలిటీకి సంబంధించి మంగళవారం ఎంపిడిఒ కార్యాలయం, ఎన్టీఆర్ స్టేడియంలో మూడో విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని డ్వాక్రా మహిళల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం మూడో విడత ఆసరా మొత్తాన్ని జమ చేయడం జరిగిందన్నారు. మహిళలను లక్షాధికారులను చేసే దిశగా పాలనలో మేలు జరుగుతోందన్నారు. ఒక్క రూపాయి కూడా లంచం తీసుకోకుండా పారదర్శకంగా పాలన అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి సుర్ల రాజేశ్వరి, ఎంపిడిఒ జయమాధవి, కమిషనర్ కనకారావు, వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం రోడ్డు మార్జిన్ ఆశీలు అధిక ఆదాయం

నర్సీపట్నం, మార్చి 28, ప్రభాతవార్త

మార్చి 28 మున్సిపల్ రోడ్డు మార్గం ప్రధాన రహదారితో పాటు 28 వార్డుల పరిధిలో ఫుట్పాత్‌కు ఇరువైపులా తోపుడుబండ్ల, చిరు వ్యాపారుల నుంచి రోజువారి ఆశీలు వసూలు చేసే వేలంపాటను మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఖరారు చేశారు. మున్సిపల్ కమిషనర్ నామా కనకారావు ఆధ్వర్యాన మున్సిపల్ రెవెన్యూ అధికారి సమక్షంలో వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటతో పాటు గొర్రెలు, మేకలు, పశువుల కమేళా వ్యాపారులు నుంచి ఆశీలు వసూలు చేసుకునే హక్కును కిల్లా దుర్గారావు 27 లక్షల 1 వెయ్యి ఆశీలు వేలం పాటను దక్కించుకున్నారు. అయితే గత ఏడాది రూ. 25 లక్షల 4 వెయ్యికి వేలం పాట ఖరారు కాగా, ఈ ఏడాది రూ.2లక్షల 39 వెయ్యి అదనంగా రావడంతో మున్సిపల్ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. రేపు కౌన్సిల్ తీర్మానం, ఏప్రిల్ 1 నుంచి ఆసీలు వసూలు చేసుకొనే హక్కు కలిగి ఉంటాడని మున్సిపల్ రెవెన్యూ అధికారి తెలిపారు. గత ఏడాది 4 సార్లు ఆశీలు వేలం పాట వాయిదాలు పడగా, ఈ ఏడాది ఒక్క రోజులోనే పాట ఖరారు కావడం విశేషం. ఆర్ఓ జి.లక్ష్మి, ఆర్ఐ టి.అమర్నాథ్, సీనియర్ అసిస్టెంట్ ఎన్‌వివిఎన్ మహేశ్వరరావు, పాటదారులు పాల్గొన్నారు.

## ఘనంగా పైడి తల్లమ్మ ఉత్సవం

మాడుగుల, మార్చి 28 ప్రభాతవార్త



కే.కోటపాడు మండలం మర్రివలస గ్రామంలో మంగళవారం నిర్వహించిన పైడి తల్లమ్మ అమ్మవారి ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని స్థానిక నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాటం తిలకించి కళాకారులను అభినందించారు. పండుగ సందర్భంగా అన్న సంతర్పణ కార్యక్రమానికి తన వంతుగా 5 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. కన్నూరు సత్యనారాయణ, కన్నూరు పోతన్న, కొచ్చెర్ల అశోక్, కన్నూరు సన్యాసి నాయుడు, పొంతపల్లి ఈశ్వరరావు, మాడిస చిన దేముళ్ళు, మాడిస సింహాద్రి, మాడిస సూర్య నారాయణ, మాడిస పెద దేముళ్ళు, సీమునురు అప్పలకొండ, నరేం తాతబాబు, సీమునురు ఈశ్వరరావు పాల్గొన్నారు.

## పిఆర్‌ఆర్ అండ్ బి రోడ్లపై సమీక్ష



మాడుగుల, మార్చి 28, ప్రభాతవార్త

చోడవరం నియోజవర్గంలో నెలకొన్న పంచాయితీ రాజ్, రోడ్లు భవనాలు శాఖ రహదారుల తీరుతెన్నుల పై మంగళవారం విశాఖ పంచాయితీరాజ్ గృహంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ విజయనగరం జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో గుంతలు పడిన రోడ్లను వెంటనే పూడ్చి వేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే రహదారుల నిర్మాణం కూడా చర్యలు చేపట్టాలని కోరారు. ఇందుకు సంబంధించి బుధవారం ఉదయం అధికారులు చోడవరం రహదారులను పరిశీలిస్తారని ధర్మశ్రీ ఇక్కడ విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ ఈఈ రమేష్, పంచాయితీరాజ్ ఈఈ శ్రీనివాస్, చోడవరం పంచాయితీరాజ్ డిఈ ప్రసాద్, పంచాయితీరాజ్ ప్రాజెక్టు డిఈ మోహన్, ఎస్సార్ కాంట్రాక్టర్ తేజ, కాంట్రాక్టర్లు సత్తిబాబు, వెంకన్న జగ్గారావు, కొలిమల్ల అచ్చం నాయుడు, డైరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ సమీక్షలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ధర్మశ్రీ

మాడుగుల, మార్చి 28, ప్రభాతవార్త



విశాఖలో మంగళవారం జరిగిన జీ-20 సదస్సుకు సాయంత్రం ప్రత్యేక విమానంలో విశాఖ వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రితో బయలుదేరి వెళ్లారు. చోడవరం సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు.

## చౌడువాడలో ఘనంగా బంగారమ్మ మరిడిమాంబ తీర్థ మహోత్సవం



మాడుగుల, మార్చి 28 ప్రభాతవార్త

కె.కోటపాడు మండలం చౌడువాడ గ్రామంలో మంగళవారం జరిగిన బంగారమ్మ మరిడిమాంబ తీర్థమహోత్సం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొనీ మరిడిమాంబ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చౌడువాడ గ్రామంలో ఉత్సవ కమిటి ఏర్పాటుచేసిన ఎడ్ల పందెం కార్యక్రమాన్ని పైలా ప్రసాదరావు ప్రారంభించి రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేశారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లెలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలకు పట్టుకొమ్మలన్నారు. సర్పంచ్ దాడి ఎరుకునాయుడు, రాజి శ్రీనివాసరావు, శిలపరశెట్టి వెంకట్రావు, పెంటకోట గణేష్, తనకాల అప్పలనాయుడు, పెంటకోట అప్పారావు, శిలపరశెట్టి ముసిలినాయుడు, భీశెట్టి వెంకట్రావు, రొంగలి మహేష్, బండారు నరసింహనాయుడు వెలగల పైడంనాయుడు, బొడ్డు అక్కు నాయుడు, రాళ్లపల్లి శ్రీరామమూర్తి, పిల్లల రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం

మాడుగుల, మార్చి 28 ప్రభాతవార్త




చోడవరం మండలం గవరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. కమిటీ చైర్మన్ ఎంపీపీ గాడి కాసులమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆసుపత్రిలో చేపట్టవలసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో డా.దమయంతి, డా.ఎస్‌బి ప్రసాద్, ఎండిఓ శ్యామ సుందర్, తహశీల్దార్ తిరుమలబాబు, సర్పంచ్ సిహెచ్ మాణిక్యం, కమిటీ సభ్యురాలు దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శంబర అమ్మవారి ముగింపు జాతర



**మక్కువ, మార్చి 28 ప్రభాతవార్త :** శంబర అమ్మవారి ముగింపు జాతర ఘనంగా జరిగింది. జాతర పది వారాలు పాటు కొనసాగింది. మంగళవారం చివరి జాతర కావడంతో దేవాదాయశాఖ వనం గుడి వద్ద మహాచండీ యాగం మహాన్న దానాన్ని దేవాదాయశాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులు జరిపారు. పార్వతీపురం పట్టణానికి చెందిన వేమకోటి మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో 13 మంది వేద పండితులతో యాగాన్ని ఈ యాగంలో 36 మంది దంపతులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవాదాయశాఖ ఈఓ వాకచర్ల రాధాకృష్ణ, ట్రస్టు బోర్డు చైర్మన్ పూడి దాలి నాయుడు, గ్రామ పెద్దలు దగ్గరుండి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. జాతర సందర్భంగా సీఐ ధనుంజయరావు ఆధ్వర్యంలో మక్కువ ఇన్‌ఛార్జి ఎస్ఐ ఎం.వెంకటరమణ పర్యవేక్షణలో 35మంది పోలీసులు, సిర్పీఎస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ ఏడాది మహాన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదాలను స్వీకరించారు.

### గడపగడపకు మన ప్రభుత్వంతో

## సమస్యలకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే బొత్స



**గజపతినగరం, మార్చి 28 ప్రభాతవార్త :** గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు గడపగడకు కార్యక్రమం చక్కని వేదికని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. మంగళవారం మండలంలోని గంగచోళ్ళ పెంట, పట్రువాడ గ్రామాల్లో ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటింటికి వెళ్ళి తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను, సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. అలాగే పథకాలు అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా గ్రామాల్లో దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ సమస్యలను తెలుసుకుని, ఆ సమస్యల పరిష్కారానికి అధికారులకు దిశా, నిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలోకి వెళ్తేనే ప్రజా సమస్యలు తెలుస్తాయనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.సుదర్శన, తహాశీల్దార్ ఎం.అరుణకుమారి, మండల ఇంజనీరు అప్పలనాయుడు, జడ్పీటీసీ గార తవుడు, ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక, మండల పార్టీ అద్యక్షులు బూడి వెంకటరావు, సర్పంచ్ బెల్లాన త్రినాథ్, ఉప సర్పంచ్ మండల సురేష్, మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, మాజీ ఎ.ఎం.సి చైర్మన్ పల్లి సంజీవరావు, సర్పంచ్ వంగమయ్య, ఎంపిటిసి కనకల పైడన్న, తమ్మినేని శ్రీనివాసరావు, పలువురు నాయకులు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇంగిలాపల్లి గ్రామంలో దాహం కేకలు



**దత్తిరాజేరు, మార్చి 28 ప్రభాతవార్త :** మండల పరిధిలో గల ఇంగిలాపల్లి గ్రామంలో తాగడానికి మంచినీళ్ళు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగు నెలల నుంచి ఇదే పరిస్థితి ఉన్న అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానిక సర్పంచ్ గర్భాపు విజయలక్ష్మి, గ్రామస్తులు స్థానిక విలేకర్లకు తెలియజేశారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికోళాయి పనులు చేపట్టారు. దాని ద్వారా నీళ్ళు మూడు రోజులకి ఒకసారి రావడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుత్తేదారు పైపులైను పనులు సరిగ్గా చేయకపోవడంతో ఒక వీధికి వెళ్తే ఇంకోక వీధికి నీళ్ల రాకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వేసవి దృష్ట్యా కావటంత నీరు లేక పశువులు అల్లాడిపోతున్నాయి. ముఖ్యంగా ఎరకల వీధిలో అసలు నీరు లేక ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఖాళీ బిందెలతో సచివాలయం ముందు నిరసనలు తెలియజేశారు. ఈ విషయాన్ని సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీరు కూడా తెలియజేశానని వైసీపీ నాయకులు గర్భాపు శ్రీనివాసరావు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా గ్రామానికి మంచినీటి సమస్య లేకుండా చేయాలని ప్రజలు విన్నవించుకుంటున్నారు.

## అధికారులు ఆకస్మాత్తుగా అంగన్వాడీ కేంద్రాలు తనిఖీ



**కురుపాం, మార్చి 28 ప్రభాతవార్త :** మండలంలో పలు గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను మండల అధికారులు ఆకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. మంగళవారం కురుపాం పంచాయతీ పరిధిలో పుతికవలస గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాన్ని తహాశీల్దార్ రమేష్ కుమార్ పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం ఎలా అందుతుందో అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు తయారు చేసిన వంటకాలను రుచిని చూసి సంతృప్తి చెందారు. పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అడిగి విద్య ప్రామాణాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ నాగేశ్వరరావు, గుమ్మ, మొండెంఖల్ గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. వాటి పనితీరు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి చెందారు.

## వృద్ధులను ఆదరించడానికి లింగ వివక్షత తగదు : ఆర్డీఓ



**బొబ్బిలి, మార్చి 28 ప్రభాతవార్త :** వృద్ధులను ఆదరించడానికి లింగబేదం తేడా ఏమిటని బొబ్బిలి రెవెన్యూ డివిజినల్ అధికారి శేషశైలజ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జిల్లా వయోవృద్దుల కమిటీ డివిజినల్ కమిటీ మెంబర్ రౌతు రామూర్తినాయుడు అద్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశం ముఖ్యఅధిగా విచ్చేసిన జిల్లా వయోవృద్దుల సంఘం అద్యక్షుడు కట్టా చంద్రశేఖర్‌రావు జిల్లా కమిటీ మెంబర్ ఊర్మిళ, జిల్లా అప్లెట్ ట్రిభ్యునల్ కమిటీ మెంబర్ చదలవాడ సత్యనారాయణ, తహాశీల్దార్ నమ్మి జోగారావు, డివిజనల్ స్థాయి వయోవృద్దులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం మంచి సంస్కృతి మన పిల్లలకు నేర్పిన నాడే అది భావితరాలకు ఉపయోగపడుతుందన్నారు. ప్రతీ ఒక్కరు వృద్ధాశ్రమం కావాలని కోరడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. సమస్యలు ఎదుర్కోడానికి వృద్దాప్యం శాపం కాదన్నారు. ప్రతీ తల్లిదండ్రులను ఆడపిల్లలు చూసేవిధంగా మగపిల్లల్లు చూసేవిధంగా మనం సమస్కరించాలన్నారు. తల్లిదండ్రులను చూడరంటే ఆ ఇంటి వాతావరణం అలాగే ఉంటుందన్నారు. వృద్యాప్యం ప్రతి ఒక్కరు ఆశలులేని జీవనం సాగిస్తారన్నారు. వృద్యాశ్రమానికి స్థలం సేకరణ చేయుటకు ఆదేశిస్తామన్నారు. చదులువాడ సత్యనారాయణ మాట్లాడుతూ వృద్దులను ప్రతీ ఒక్కరూ బాగా చూసుకోవాలన్నారు. హింసించే వ్యక్తులుపై చట్టప్రకారం చర్యలుతీసు కొవచ్చునన్నారు. జిల్లాలో ఏ సమస్య ఉన్నా తమ వద్దకు తేవాలని, ఆర్‌టిసీలో సీనియర్ సిటిజన్ల రిజర్వ్‌సీట్లు వచ్చే విధంగా సిబ్బంది చర్యలు తీసుకొవాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై అవగాహన



**సాలూరు, మార్చి 28 ప్రభాతవార్త :** సాలూరు అర్బన్ ఐసిడిఎస్ సీడీపీఓ బి.సత్యవతి ఆదేశాల మేరకు పట్టణ థర్డ్ ససెక్టార్ అంగన్వాడీ సెంటర్‌లో ఈ నెల 20 నుంచి ఏప్రిల్ 3 వరకు పక్షత్సవంలో భాగంగా పౌష్టికాహారంపై బాలింతలకు, తల్లులకు అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించారు. మంగళవారం ఉదయం 21 వార్డు గొల్లవీధిలో జరిగిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ తిరుపతమ్మ మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చిన తరువాత పౌష్టికాహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వైద్య ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. అలాగే బాలింతలు పిల్లలకు రక్తహీనత లేకుండా బలమైన ఆహారం, పండ్లు వంటి ఆహారం తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోఎ ఎల్.సరస్వతి, ఎస్.ఎస్.ఎం.నాగమణి, జక్కు సత్యవతి, పి.సత్యసూర్యకళ, కె.లక్ష్మి, దమయంతి, ఎ.శిరీషా, బంగారులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలు సంతోషంగా ఉండాలంటే

## జనసేన అధికారంలోకి రావాలి

### - జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు



**విజయనగరంటౌన్, మార్చి28 (ప్రభాత వార్త) :** ప్రజలు సంతోషంగా ఉండాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందని జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు అన్నారు. మంగళవారం గురాన అయ్యలు సమక్షంలో విజయనగరం పట్టణంలోని 1, 7, 12, 15, 18, 47 వార్డులకు చెందిన పలువురు యువకులు జనసేన పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు, దోపిడీ విధానాలపై పోరాటం చేయడానికే పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించారన్నారు. జనసేనకు యువత అండగా నిలబడడం అభినందనీయమన్నారు. కొత్తగా పార్టీలో చేరినవారు పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాటం చేయాలన్నారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పార్టీలో చేరినవారిలో వై.సురేష్, పి.వెంకటరావు, ఎస్.కె.మలానా, ఆర్.లోకేష్, ఆర్.అచ్యుత్, ఎన్.అనిల్ కుమార్, బాబు, ఎన్.వెంకటేష్, కె.హర్షవర్ధన్, హుస్సేన్, ఎన్.శేఖర్, కళ్యాణ్, జి.కిరణ్, టి.గోపి, కె.శ్రీకాంత్, సాయిదత్, జి.అరుణ్, రమేష్, జి.కుమార్, పి.సురేష్‌కుమార్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు ఎంటి రాజేష్, ఎం.పవన్‌కుమార్, అరవింద్‌కుమార్, వెంకటేష్, అయ్యప్ప, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుంతాంలో జీసీసీ డిపో మంజూరు చేయాలి

### కేసలి పంచాయతీ గిరిజన గ్రామాలు డిమాండ్



**పాచిపెంట, మార్చి 28 ప్రభాతవార్త :** కేసలి పంచాయితీ గిరిజన గ్రామాలు గిరిజనులు సౌలభ్యం కోసం నూతనంగా కుంతాములో గిరిజన కార్పొరేషన్ ద్వారా నిత్యవసరల దుకాణం ఏర్పాటు చేయాలని ఊబి గుడ్డి చేరి, గుడ్డి మెట్ట, గుడ్డి మూల వలస తదితర గిరిజన గ్రామస్తులు నిరసన కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతినిధి రాము మాట్లాడుతూ ఈ పంచాయతీలో సుమారుగా ఆరు గిరిజన గ్రామాల నుండి నిత్యవసర సరుకులు కోసం ప్రతినెలా పద్మాపురం జీసీసీ డిపోనకు సుమారుగా 20 కిలోమీటర్లు నిత్యావసర సరుకులు కోసం గిరిజనులు రావాల్సి ఉంటుందని వచ్చినప్పటికీ సరుకులు సక్రమంగా నెలలు తరబడి ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పైన ఉదహరించిన గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల నిత్యావసర సరుకుల వాహనము రావడం లేదని గిరిజనులు వాపోయారు. పద్మాపురం జీసీసీడిపో సేల్స్ మ్యాన్ సక్రమంగా సరుకులు ఇవ్వడం లేదని గిరిజనుల ప్రశ్నించగా గతంలో పనిచేసిన సేల్స్ మ్యాన్ కారణంగా ఇవ్వలేకపోతున్నామని చెబుతున్నారనే గిరిజనులు తెలిపారు. ఈ విషయమై గిరిజన శాఖ మంత్రి డిప్యూటీ సీఎం రాజన్నదొరకి తెలియజేసినట్లు సర్పంచ్ ప్రతినిధి తెలిపారు.

## భద్రగిరిలో శ్రీ సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి



**గుమ్మలక్ష్మీపురం మార్చి 28 ప్రభాతవార్త :** ఈనెల 30న శ్రీరామనవమి పర్వ దినాన్ని పురస్కరించుకొని మండలంలోని భద్రగిరి శ్రీరామ ఆలయంలో సీతారాముని కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు ను నిర్వాహ కులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఇప్పటికే ఆలయానికి రంగులు వేశారు. ఈ మూడు రోజులు జరిగే మహోత్సవానికి పచ్చని తోరణాలు కట్టే విద్యుత్ అలంకరణలతో రూపొందిం చారు. ఈ రెండు రోజుల్లో తొలిరోజు శ్రీరాముని పాదుకులను కళశలను ఊరేగింపు అనంతరం పుణ్యస్నానం అదే రోజు పుత్రకమిష్టి యాగం రాత్రికి రామునికళ్యాణం నిర్వహిస్తుండగా అనంతరం రాముని పట్టాభిషేకం మర్నాడు 31వ తేదీన అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు రామాలయ నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై రాముని కళ్యాణాన్ని తిలకించాలని కమిటీ సభ్యులు కోరారు.

## ట్రాఫిక్ ఎస్ఐ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్ట్



**విజయనగరం క్రైం, మార్చి 28 ప్రభాతవార్త :** విజయనగరం పట్టణం గంట స్తంభం వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్న ఎస్ఐ హరిబాబు నాయుడు మీద దౌర్జన్యం చేసిన వ్యక్తిని అరెస్టు చేశారు. విధులకు ఆటంకం కలిగించిన లంకాపట్నంకు చెందిన సోమ శంకరరావు అనే వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసి, రిమాండ్‌కి తరలించినట్లుగా సిఐ బి.వెంకటరావు తెలిపారు. నిందితుడి స్నేహితుడు రమేష్ మద్యం సేవించి, ఆటో నడుపుతూ, డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడగా, నిందితుడు సోము శంకరరావు విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ హరిబాబు నాయుడును అడ్డగించి, దౌర్జన్యం చేస్తూ, చంపుతానని బెదిరించినట్లుగా ఎస్ఐ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి, నిందితుడు సోము శంకరరావును అరెస్టు చేశామని సిఐ వెంకటరావు తెలిపారు.

## ఆటోబోల్తా.. ఇరువురికి గాయాలు



**గరివిడి, మార్చి 28 ప్రభాతవార్త :** మండలంలోని కుమరాం గ్రామ సమీపంలో ఆటోబోల్తా పడిన ప్రమాదంలో ఇద్దరు మహిళలు తీవ్ర గాయాలకు గురయ్యారు. ఎం.దుగ్గివలస గ్రామానికి చెందిన మన్నెపురి సావిత్రి, మన్నెపురి సరస్వతి ప్రమాదంలో క్షతగాత్రులయ్యారు. వీరిద్దరికీ కాళ్లు విరగడంతో తొలుత చీపురుపల్లి ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్సానంతరం విజయనగరం ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఎం.దుగ్గివలసకు చెందిన మన్నెపురి హరికృష్ణ, మరో ముగ్గురు మహిళలకు స్వల్పగాయాలయ్యాయి. కొత్త ఆటోకి పూజలు నిమిత్తం కుమరాం వెళుతున్న సందర్భంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

## రోడ్డు మార్జిన్ ఆశీలు వేలం పాట రూ.2.72 లక్షలు



**నెల్లిమర్ల, మార్చి 28 ప్రభాతవార్త :** నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలో రోడ్ మార్జిన్ ఆశీలు వేలం పాట 2,72,978 రూపాయిలుగా ఖరారు అయిందని నగర పంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ వెల్లడించారు. వేలం పాటను సలాది కాత్యాయిని దక్కించుకున్నట్లు వివరించారు. 2023-24 ఆర్ధిక సంవత్సరానికి సంబంధించి ఈ వేలం పాట వేసినట్లు ఆయన వివరించారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2024 మార్చి 31 వరకు ఆశీలు వసూళ్లు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన వేలం పాటలో కమీషనర్‌తో పాటు కార్యాలయ మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కోరాడ త్రినాధనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ బాలుర వసతి గృహాలు సందర్శన



**బాడంగి, మార్చి 28 ప్రభాతవార్త :** మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు సిద్ధాంతం త్రినాథరావు స్థానిక బీసీ ఎస్సీ బాలుర వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మెనూ అమలు విద్యార్థుల విద్యా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని ఉదయం తెల్లవారు జామున, రాత్రి పది వరకు చదువుకోవాలని, పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకోవాలని తెలిపారు ఈ సందర్శనలో ఎస్సీ హాస్టల్ వార్డెన్, ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
బుధవారం, 29 మార్చి 2023

## పాఠశాల భవన సముదాయం ప్రారంభం



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 28 ప్రభాతవార్త :** రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరిన్ని సంస్థలు ఆదర్శంగా తీసుకోవాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. ఈ రోజు స్థానిక అయ్యన్నపేటలో రౌండ్ టేబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన ఎంపీపీ స్కూల్ భవన సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ వ్యాపార వేత్తలంతా కలిసి రౌండ్‌టేబుల్ సంస్థ ద్వారా పలు ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. రౌండ్‌టేబుల్ సంస్థ ఆద్వర్యంలో 30 లక్షల రూపాయలతో ఈ పాఠశాల భవనాన్ని నిర్మించడమే కాకుండా విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలల స్థాయిలో బెంచీలు కూడా ఇవ్వడం ఎంతైనా ఆచరాణాత్మకమని అభిప్రాయం వ్యక్తం చేశారు. వీటితో పాటు సంస్థ గోకుల్ పార్కు అభివృద్ధి, బుంగవీధి స్కూల్ అభివృద్ధి, వంటి పలు కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. మనకు ఉన్నదాంట్లో సమాజానికి ఏదైనా చేయాలనే తపన ఉన్నప్పుడే ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉంటారాన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ఇసరపు రేవతీదేవి, కమీషనర్ శ్రీరాములునాయుడు, విజయనగరం కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు వైకాపా నాయకులు ఈశ్వర్ కౌశిక్, కార్పొరేటర్లు పిన్నింటి కళావతి, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత వ్యవసాయం వైపు అడుగులు వేయాలి

### - డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన



**విజయనగరం, మార్చి 28 ప్రభాతవార్త :** అందరి సహకరంతో డిసిఎమ్ఎస్ లాభాల బాటలో పయనిస్తోందని ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన స్పష్టం చేశారు. గత ఏడాది 19 కోట్ల టర్నోవర్ సాధిస్తే ఈ ఏడాది 21 కోట్ల టర్నోవర్ సాధించామని చెప్పారు. డిసిఎమ్ఎస్ కార్యాలయంలో మంగళవారం మహాజన సభ జరిగింది. ముందుగా సభకి విచ్చేసిన అతిథులకు, డీసీఎంఎస్ డైరెక్టర్లకు, పీఏసిఎస్ సభ్యులకు శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపి, డిసిఎంఎస్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు బొత్స సత్యనారాయణ, పీడిక రాజన్న దొర, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేల సహకరం మరువలేనిదని భావన కొనియాడారు. రైతు కళ్లల్లో ఆనందం చూడడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం జగన్ ఆశయానికి అనుగుణంగా నేడు డిసిఎంఎస్ పని చేస్తోందన్నారు. సభ్యుల సహకరంతో ఎన్నో అభివృద్ధి, సేవ, ఉపాధి ఇలా అన్ని రకాల కార్యక్రమాలు డిసిఎంఎస్ ద్వారా చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబీ చైర్మన్ వి.చినరామునాయుడు, జిల్లా వ్యవసాయ శాఖ డిప్యుటీ డైరెక్టర్ అన్నపూర్ణా దేవి, డీసిఓ అప్పలనాయుడు, మార్క్ ఫెడ్ జిల్లా అధికారి విమల, డిసిఎమ్ఎస్ డైరెక్టర్లు, పీఏసీఎస్ సభ్యులు పాల్గొన్నారు. సభలో ఆర్గానిక్ ఫార్మింగ్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రకృతి వ్యవసాయం చేసే విధానం, దాని వలన కలిగే లాభాలు గూర్చి తెలుసుకునేందుకు సభ్యులు ఆశక్తి కనబర్చారు. చిరుధాన్యాలు, వాటితో చేసిన ఆహార పదార్థాల స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## శాంతినగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం




**విజయనగరం కార్పొరేషన్, మార్చి 28 ప్రభాతవార్త :** నగరంలోని 21వ డివిజన్ శాంతినగర్ మంగళవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలను అడిగి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తెలుసుకున్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న పింఛన్, ఆసరా, అమ్మఒడి, వసతిదీవెన, విద్యాదీవెన తదితర పథకాల అమలు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, 20,21 డివిజన్ సభ్యులు కంటుభుక్త తవిటిరాజు, కనకల నాగవల్లి, వైసీపీ నాయకులు సూరిబాబు, కనకల గిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రాగిజావ త్రాగడానికి గ్లాసులు పంపిణీ



**వేపాడ, మార్చి 28 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాగిజావను విద్యార్థులు తాగడానికి అవసరమైన గ్లాసు లను చినగుడిపాల సర్పంచ్ బోజంకి రాము నాయుడు మంగళవారం ఉచితంగా అందించి, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడమే కాకుండా ఉదారతను చాటుకున్నారు. ముఖ్యంగా పిల్లలకి అవసరమైన స్టీల్ గ్లాసులను ఉచితంగా అందించిన సర్పంచ్ ఆదర్శనీయుడని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేచలపు నాయుడుబాబు, ఉప సర్పంచ్ లండ దేముడు, స్కూల్ కమిటీ చైర్మన్ లండ అప్పన్న, పెద్దలు కోట అప్పలనాయుడు, ప్రధానో పాధ్యాయులు కృష్ణారావు, ఉపాధ్యాయులు బంటుపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా సామాజిక తనఖీ నివేదిక




**గుర్ల, మార్చి 28 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉపాధిహామీ పథకం సంబంధించి మండల స్థాయి లో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం తూతూ మంత్రంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపిడి సారదాదేవి హాజరైయ్యారు. మండలం లో 42 పంచాయితీలలో జరిగిన పనులపై గ్రామస్థాయిలో జరిగిన తనిఖీ లను పరిశీలించారు. గ్రామస్థాయిలో తనిఖీలు నిర్వహించిన అధికారులు వాటి వివరాలను అధికారులకు తెలియచేసారు. గ్రామాలలో రెవెన్యూ ప్లాంటేషన్‌లో ఎక్కువగా మొక్కలు చనిపోయాయని నివేదించారు. కొంతమంది క్షేత్ర సహాయకులు 100రోజులు పని దినాలు పూర్తి అయిన వారికి పని కల్పించారని తెలిపారు. గ్రామాలలో సామాజిక తనిఖీ జరుగుతున్న సమయంలో ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ ఉండడం వలన గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించకుండా పని పూర్తి చేశారు. గతం కంటే ఈ సారి భినంగా జరిగాయని ప్రజలు అనుకొంటున్నారు. పలు గ్రామాల్లో గతంలో బినామీ మస్టర్ వలన గ్రూపులకు కులీ గిట్టుబాటు కాలేదని ఫిర్యాదులు ఉన్నపటికీ వాటిపై ఎటువంటి తనికీలో నివేదించ లేదు. సర్దుబాటు లో టెక్నికల్ అసిస్టెంట్ పాత్ర ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామ స్థాయిలో జరుగుతున్న పనులు జాబితాను గ్రామ సచివాలయం లోను, గ్రామాల్లోనూ ఏర్పాటు చేయాలి కాని అటువంటి దాఖలాలు కనిపించడం లేదు. చర్యలు తీసుకోవలిసిన అదికారులు వారికి కొమ్ము కాస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సీర అప్పల నాయుడు, పొట్నూరు సన్యాసి నాయుడు, డిఎల్ డి ఎ చైర్మన్ బెల్లన బంగారు నాయుడు, వైస్ ఎంపిపి తిరుపతి రావు, చిన్నారవు క్లస్టర్ ఎ పిడి లక్ష్మినారావు, డివిఓ రవీంద్ర, ఎంపిడిఓ కళ్యాణి, ఎపిఓ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 30న రామనారాయణంలో సీతారామ కల్యాణం



విజయనగరం, మార్చి 28 ప్రభాతవార్త : ప్రముఖ ఆద్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ఈ నెల 30వ తేదీన శ్రీరామనవమి పర్వ దినాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ఎన్.సి.ఎస్ ట్రస్టు సభ్యుడు నారాయణ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆహ్వాన పత్రులను ఆవిష్కరించి మాట్లాడుతూ 30న ఉదయం 6.30 గంటలకు సీతారాములకు పంచామృత అభిషేకాలు ఉదయం 11 గంటలకు రామ తారక మంత్ర హోమం, సాయంత్రం ఐదు గంటలకు వైఖానం ఆగమ అనుపారంగా సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. 31వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీరామ పట్టాబిషేకం, సాయంత్రం ఏడుగ గంటల 30 నిముషాలకు ఉంజల్ సేవ జరుగుతాయని పేర్కొన్నారు. భక్తులందరూ శ్రీరామనవమి ఉత్సావాల్లో పాల్గొనాలని కోరారు. శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం వైఖానన ఆగమానుపారంగా తిరుమల తిరుపతి దేవస్థానాల శ్రీ వెంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం వేదపండితులు, విద్యార్థుల నడుమ వేద పఠనంతో నిర్వహిస్తున్నామని విశాఖపట్నంలోని వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రధాన అర్చకులు గోపీ పంచాళ శేషాచార్యులు వాఖ్యానంతో అంగరంగ వైభవంగా సీతారామ కల్యాణం జగనుందని పేర్కొన్నారు. ఎన్.సి.ఎస్ మల్టీప్లెక్స్ ఎదురుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఎన్.సి.ఎస్ సినిమా థియేటర్ నుంచి ఉచిత బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.రామారావు, మెమోరియల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ పి.శ్రీనివాసస్వామి, నారాయణ సీతారామయ్య, రామనారాయణం అర్చకులు పి.వి.జె. చాణక్య తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరువు

**– మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్**



రాజాం, మార్చి 28, ప్రభాతవార్త : వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరువైందని మాజీ మంత్రి మురళీమోహన్ ధ్వజమెత్తారు. కడప పశుసంవర్ధకశాఖలో ఉప సంచాలకుడిగా పని చేసిన దళిత ఉద్యోగి డాక్టర్ అచ్చన్న తప్పిపోయి అనుమానస్పద స్థితిలో మృతి చెందాడని పోలీసులు, ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. గతంలో కూడా ఈవిధంగా దళితుడైన డాక్టర్ సుధాకర్‌పై తీవ్ర వేధింపులకు గురి చేసి, మృతి చెందిన విషయం గడవకముందే ఈ దుర్ఘటన జరిగిందని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు గుప్పించారు. అచ్చన్న మృతికి కారణమైన వారిని అతి తొందరలో గుర్తించి వాళ్ళపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయవల సిందిగా పోలీసులను కోరారు. చనిపోయిన డాక్టర్ అచ్చన్న కుటుంబానికి సీఎం సహాయ నిధి నుండి కోటి రూపాయలు ఆర్థికసాయం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, దళితులు, పాల్గొన్నారు.

## పాఠశాల పరిశీలించిన ఎంఈఓ దుర్గారావు




వంగర, మార్చి 28 ప్రభాతవార్త : మండలంలో శివ్వాం ఎంపీపీఎస్ పాఠశాలను ఎంఈఓ వై.దుర్గారావు మంగళవారం పరిశీలించారు. ఆయన ముందుగా స్కూల్ రికార్డులను పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులు హాజరు పట్టికను పరిశీలించారు. ఆయన హెచ్‌ఎంతో మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థిని విద్యార్థుల చదువుల పట్ల ఆరాతీశారు. ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## త్రైత సిద్ధాంత తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ



విజయనగరంటౌన్, మార్చి28 (ప్రభాత వార్త) : త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారిచే రచించబడిన త్రైత సిద్ధాంత కాలమాణిని మంగళవారం ఆవిష్కరించారు. పట్టణంలో జెడ్పీ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసురావు, డీసీసీబీ చైర్‌పర్సన్ వేచలపు రామునాయుడు, డిఆర్‌డిఎ పిడి కళ్యాణ్ చక్రవర్తి, జెడ్పి సీఈఓ అశోక్ కుమార్‌లు త్రైత సిద్ధాంతం వారి త్రైత శక నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు నెలలతో కూడిన ఈ క్యాలెండర్ చైత్ర మాసంతో ప్రారంభమై గొప్ప జ్ఞాన వాక్యాలను తెలిపే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రబోధసేవా సమితి, ఇందూజ్ఞాన వేదిక విజయనగరం శాఖ సభ్యులు శంకరరావు, సి.వి.ఎస్. నాయుడు, వంశీ, రాజప్పుడు, రాము, రమణ, తరుణ్, దుర్గారావు, ఉపేంద్ర పాల్గొన్నారు.

## బీజేపీ చీపురుపల్లి నియోజకవర్గ కన్వీనర్‌గా రాజు నియామకం



గరివిడి, మార్చి 28 ప్రభాతవార్త : భారతీయ జనతాపార్టీ చీపురుపల్లి నియోజకవర్గ కన్వీనర్‌గా సాగి వెంకట లక్ష్మి నరసింహరాజు నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు సోము వీర్రాజు నియామక ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని వెదుళ్ళ వలస గ్రామానికి చెందిన రాజు బీజేపీలో కొనసాగుతున్నారు. ఫేకర్ కర్మాగారంలో కాంట్రాక్టురుగా వ్యవహరిస్తూ బిజేపీ బలోపేతానికి నిర్విరామ కృషి చేస్తూ ఉన్నారు. ఎస్.వి.ఎల్.ఎన్.రాజు నియోజకవర్గ కన్వీనర్‌గా నియామకం పట్ల బీజేపీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త, సీనియర్ బీజేపీ నాయకులు డి.శంకర్‌లాల్‌శర్మ హర్షం వ్యక్తం చేసి అభినందించారు. నియోజకవర్గ బీజేపీ శ్రేణులు రాజుకి శుభాకాంక్షలు తెలిపారు.

## వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయండి



గజపతినగరం, మార్చి 28 ప్రభాతవార్త : మండలంలోని గంగచోళ్లపెంట, పట్రువాడ గ్రామాల మధ్య గల చంపావతి నదిపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య మంగళవారం పరిశీలించారు. ఈ గ్రామాల్లో ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం బ్రిడ్జి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పురోగతిపై పంచాయతీరాజ్ డిఇ .ప్రసాదు, మండల ఇంజనీరింగ్ అధికారి అప్పలనాయుడు లను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. నిర్నిత సమయంలో పనులు పూర్తిచేసి బ్రిడ్జిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జడ్పిటిసి గార తౌడు ,ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, మండల సురేష్ ,బెల్లాన త్రినాధ రావు, కరణం ఆదినారాయణ, పల్లి సంజీవరావు, మండల లక్ష్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాజాం గాయత్రి కళాశాలలో చూచి రాతలు




రాజాం, మార్చి 28, ప్రభాతవార్త : రాజాం బాబానగర్‌లో ఉన్న గాయత్రీ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షకు సంబంధించి చూచి రాతలు మొదటి నుండి జరుగుతున్నాయని పలు విద్యార్థులు నుండి గుసగుసలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ పరీక్షా కేంద్రానికి వంగర , సంతకవిటి, రేగిడి కళాశాల నుండి విద్యార్థులు పరీక్ష రాయడానికి వస్తున్నారు. వంగరకు సంబంధించిన విద్యార్థులకు మాత్రమే చూసి రాతలకు అనుమతిస్తున్నారని మిగతా విద్యార్థులు బెబుతున్నారు. కళాశాల యాజమాన్యం వేరే కళాశాలతో కుమ్మక్కయి ఈ విధంగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. తక్షణమే ఆయా పరీక్ష కేంద్రంపై ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఈవో చర్య తీసుకోవాల్సిందిగా పలు విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీస్ అవగాహన

**– రోడ్డు ప్రమాదాల్లో అధికమంది మైనర్లే – పాలకొండ డిఎస్పి జి.వి.కృష్ణారావు**



గుమ్మలక్ష్మీపురం, మార్చి 28 ప్రభాతవార్త : పాలకొండ డివిజన్ పరిధిలోని జరిగిన రోడ్డు ప్రమాదాల్లో అధికమంది మైనర్లతో పాటు మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైన వారే ఉన్నారని పాలకొండ డీఎస్పీ జి.వి కృష్ణారావు తెలిపారు. ఆయన మంగళవారం ఎల్విన్‌పేట పోలీస్‌స్టేషన్ వార్షిక తనిఖీ అలాగే వివిధ కేసుల్లో పోలీసులకు పట్టుబడ్డ ద్విచక్ర వాహనాల వేలంపాటలో పాల్గొనడానికి వచ్చిన సందర్భంగా ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో రోడ్డు భద్రతలపై ప్రజలకు అవగాహన కల్పించారు ప్రధానంగా మైనర్లు త్రిబుల్ రైడింగ్ కారణంగా ప్రమాదాల గురై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారన్నారు. అలాగే లైసెన్స్ లేని వ్యక్తులు వాహనాలు నడిపిన, ఆ వ్యక్తులపైనే కాక వాహన యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. తల్లిదండ్రులు మైనర్లయిన పిల్లలకు వాహనాలు నడిపేందుకు ఇవ్వద్దని ఆయన సూచించారు. ఎల్విన్‌పేట పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 33 మంది గిరిజన యువతకు పోలీస్ కానిస్టేబుల్ శిక్షణకు అర్హత పొందేందుకు శారీరదారుఢ్య వ్యాయామం అలాగే రాత పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ ఏడాది గత ఏడాది కన్నా నేరాల సంఖ్య సైబర్ నేరాలు సంఖ్య బాగా తగ్గుముఖం పట్టాయని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఎల్విన్ పేట సీఐ సత్యనారాయణ, ఎస్ఐ షణ్ముఖరావు, కురుపాం ఎస్ఐ సి.హెచ్.ప్రసాద్, ఎఎస్ఐ శంకరరావు, హెడ్ కానిస్టేబుల్ దొర, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ నిర్మాణాలు త్వరితగతిని చేపట్టాలి



పాచిపెంట, మార్చి 28 ప్రభాతవార్త : మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న కోలనీ నిర్మాణాలు చేపట్టాలని ఎంపీడీవో లక్ష్మి కాంత్ గృహ నిర్మాణ శాఖ అధికారులకు కోరారు. మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణశాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన గృహ నిర్మాణ శాఖ అధికారితో మాట్లాడుతూ మండలంలో మంజూరైన జగనన్న గృహా నిర్మాణాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణశాఖ డిఇ సోమేశ్వరరావు ఎంపీడీవో లక్ష్మీకాంత్‌తో మాట్లాడుతూ మండలంలో మండలంలో 1526 గృహాలు మంజూరయ్యవని వీటిలో 734 ఇల్లు నిర్మాణాలు పూర్తయ్యాయని మిగిలిన గృహాలు రూపులేవుల్లో 223 బేస్మెంట్ లెవెల్లో 347 బెల్ట్ స్లాబ్ లెవెల్లో 196 రూపాయల్లో ఉన్నాయని, త్వరలో మిగిలిన గృహ నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. ఈయన వెంట గృహ నిర్మాణశాఖ ఏఈ పి.వెంకటేష్ పాల్గొన్నారు.


## పరీక్ష రాయడానికి నిరాకరించిన యాజమాన్యం



రాజాం, మార్చి 28, ప్రభాతవార్త : రాజాంలో ఉన్న బాబానగర్ దగ్గరలో ఉన్న గాయత్రి కళాశాలకు ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం మంజూరు చేశారు. అయితే ఈ పరీక్ష కేంద్రంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ప్రమాదానికి గురై రాజాం దగ్గరలో గల జిఎంఆర్ కేర్ హాస్పిటల్‌కి వెళ్లి ప్రథమ చికిత్స చేయించు కుని పరీక్ష కేంద్రానికి 15 నిమిషాలు ఆలస్యంగా వచ్చినందుకు పరీక్ష రాయడానికి కాలేజీ యాజమాన్యం నిరాకరించడంతో విద్యార్థిని లబోదిబోమని కంటి తడి పెట్టింది. గాయపడిన విద్యార్థి ఆసుపత్రికి సంబంధించి మెడికల్ బిల్లులు చూపించిన పరీక్ష రాయడానికి నిరాకరించిన పరీక్షా కేంద్రంపై సిబ్బందిపై తగుచర్యలు తీసుకోవాల్సిందిగా విద్యార్థి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## అక్క చెల్లెమ్మలకు అండగా వుండేది సీఎం జగన్ మాత్రమే

**– ఎల్.కోట ఆసరా సంబరాల్లో ఎమ్మెల్యే కడుబండి**



లక్కవరపుకోట, మార్చి 28 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని సంతపేట జంక్షన్ శాంభవి లేఔట్‌లో వైయస్ఆర్ ఆసరా మూడోవిడత సంబరాలు మంగళవారం మండల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొని మండలంలోని 1056 స్వయం సహాయక సంఘాలకు చెందిన 115 48 లబ్ధారులకు 7.5 కోట్ల విలువ చేసే చెక్ అందజేశారు. వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు కళ్ళజోళ్ల పంపిణీ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన మహిలలు తరలిరావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని ఏ సీఎం అమలు చేయని సంక్షేమ పథకాలు వైఎస్ జగన్ మహిళలు కోసం అమలు చేస్తూ మహిళలకు ప్రత్యేక గౌరవం కల్పించారన్నారు. కరోనా మహమ్మారి వల్ల రెండు సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక పరిస్థితి అల్లకల్లోలంగా ఉన్నా కూడా ఇచ్చిన మాట ప్రకారం జగన్మోహన్ రెడ్డి ప్రతి ఏడాది కూడా చెప్పిన సమయానికి మీ ఖాతాలలో క్రమం తప్పకుండా జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అక్కా చెల్లెమ్మలందరి తరపున జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, కె.వి.సూర్యనారాయణరాజు, ఎఎంసి చైర్మన్ మూకల కస్తూరి, ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, వైఎస్ఆర్సిపి నాయకులు కూరాకుల సూర్యారావు, జె.సి.ఎస్ కన్వీనర్ యెడ్ల కిషోర్, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ,వైస్ ఎంపీపీ శ్యామల, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వాడివేడిగా వీరఘట్టం మండల సమావేశం



వీరఘట్టం, మార్చి 28 ప్రభాతవార్త : వీరఘట్టం మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం నాడు కాస్తా ఆలస్యంగా ప్రారంభమైనా వాడి వేడిగా చర్చ కొనసాగింది. ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉద్యాన వనశాఖ అధికారులు తీరుపై ముఖ్య అతిథిగా హాజరైన పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి మండిపడ్డారు. రైతులకు అండగా నిలవాల్సిన అధికారులే నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదంటూ సుతిమెత్తగా హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల వీరఘట్టం మండలంలో ఏనుగులు గుంపు సంచారంతో పెద్దఎత్తున పంటలు నష్టం వాటిల్లిందని ఈ విషయంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో నష్టం వాటిలిలన పంటల వివరాలను అంచనా వేయడంలో అధికారులు విఫలమయ్యారనీ, తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందంటూ ఏకరువు పెట్టారు. వైకాపా ప్రభుత్వంలో ఏ ఒక్క రైతుకు నష్టం వాటిల్లకూడదని, ఈ విషయంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదంటూ హెచ్చరించారు. దీనిపై ఉద్యానవన శాఖ అధికారి అమరావతి సమాధానమిస్తూ ఇటీవల జరిగిన నష్టాలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించామన్నారు. ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిల ఆధ్వర్యంలో మండల సమావేశంలో ప్రజలకు అనుకూలమైన పద్దులపై చర్చ జరింగింది. అలాగే ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు సరైన రీతిలో చొరవ తీసుకోలేదని, సరైన ప్రణాళికలు ఉండి ఉంటే ఇబ్బందులు తప్పేవని వారన్నారు. ప్రభుత్వ పథకాల అమలు, అనర్హుల జాబితాలను ఖచ్చితంగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు తెలియపర్చాలని ఈ విషయంలో అధికారులు విస్మరించరాదని ఎమ్మెల్సీ విక్రాంత్ గట్టిగా వక్కానించారు. తేడాలు వస్తే సహించేది లేదన్నారు. అర్హులు ఎవరూ తప్పిపోవడానికి వీలు లేదన్నారు. ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల ప్రజాపరిషత్ ఎఓ వై.వెంకటరమణ, జెడ్పీటిసి జంపు కన్నతల్లి, వైస్ ఎంపిపిలు వి.భార్గవ్, పత్రి విజయకుమారి, బిటివాడ పిహెచ్‌సి వైద్యాధికారి మానస, విద్యుత్ శాఖ ఎఇ బాలాజీ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీరఘట్టం 1:

## అంగన్వాడీ కేంద్రాల పరిశీలించిన ఎంపిడిఓ



జియ్యమ్మవలస, మార్చి 28 ప్రభాతవార్త : మండలంలో బి.జె.పురం గ్రామంలో గల 1, 2 అంగన్వాడీ కేంద్రాలను మంగళవారం ఎంపిడిఓ ఎస్.రమేష్ పరిశీలించారు. ప్రధానంగా రక్త హీనతతో బాధపడే పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ అవసరం అని తెలిపారు. పౌష్ఠిఔహారం అందించి వారికి చక్కగాచూసుకోవాలన్నారు. రికార్డులు పరిశీలించి,తగు సూచనలు ,సలహాలు ఇచ్చారు.మళ్లీ పరిశీలనకు వచ్చినపుడు అన్ని రికార్డులు రెడీ చేయాలన్నారు. గతంలో రెండు అంగన్వాడీ కేంద్రాలకు భవనాలు ఉపాధిపదకంలో మంజూరు అయ్యాయని,అవి పునాదులు వరకు పనులు జరిగాయని,వాటిని పూర్తిచేసేందుకు సహకరించాలని స్థానికులు కోరగా, వివరాలు తెలుసుకొని, తనవంతు సహాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఆయనవెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి: బలివాడ శ్రీనివాసరావు, అంగన్వాడీ సూపర్వైజర్ ఎస్.గౌరమ్మ, కార్యకర్తలు జి.సుభద్ర, సరస్వతి పాల్గొన్నారు.

## గుర్లలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ప్రారంభం



గుర్ల, మార్చి 28 ప్రభాతవార్త : స్థానిక మండల కేంద్రంలో గలా కేసలి స్వచ్ఛంద సంస్థ భవనంలో ఐసిడిఎస్ నూతన కార్యాలయాన్ని జడ్పిటిసి సీర అప్పలనాయుడు, ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ అధికారులు తమతమ విధులను సక్రమంగా నిర్వహించి మండలానికి మంచి గుర్తింపు తేవలన్నారు.గతంలో గుర్ల మండలం నెల్లిమర్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లో కలస ఉండేది, ప్రస్తుతం నెల్లిమర్ల మండలాన్ని విజయనగరంలో విలీనం చేశారు. గుర్ల మండలం, గరివిడి ఒక ప్రాజెక్ట్ గా చేసి గరివిడి లో ప్రాజెక్ట్ కార్యాలయం ఏర్పాటుకు అధికారులు పావులు కదిపారు. ఇక్కడ ప్రజాప్రతినిధులు మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి గుర్లలో ప్రాజెక్ట్ కార్యాలయం కు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. దీంతో వెను వెంటనే స్పందించి కార్యాలయం ప్రంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తోట తిరుపతి రావు ఎంపిడిఓ కల్యాణి, పిఓ ఆరుద్ర,సూపరవైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నలుగురు అరెస్టు

రామభద్రపురం, మార్చి 28 (ప్రభాత వార్త) : నలుగురు వ్యక్తులను హత్యా ప్రయత్నంలో భాగంగా మంగళవారం అరెస్టు చేశామని స్థానిక ఎస్సై సురేంద్ర నాయుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆరికతోట గ్రామానికి చెందిన కర్రి శంకర్రావు పల్సర్ బైకుతో వెళుతుండగాఈనెల 14వ తేదీన సాయి కృష్ణ కోల్డ్ స్టోరేజ్ వద్ద బొలెరో వాహనం ఢీకొన్నది. ఈ ప్రమాదంలో శంకర్రావుకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటనలో ఎస్సై అదే రోజునకేసు నమోదు చేశారు 13 రోజులు దర్యాప్తు అనంతరం అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు వర్రీ శివుడు, మామిడి రామన్న, వర్రీ గౌరీ శంకర్రావు, పట్టిం గోపాలు కలిసి గతంలో జరిగిన హత్యకు బదులుగా పాత కక్షలు కారణంగా శంకర్రావు ను ఎలాగైనా అంతమొందించాలని ఉద్దేశంతో ఒక బోలోరా వాహనాన్ని కొనుగోలు చేశారు. ఆ వాహనంతో నే శంకర్రావు ను ఢీకొట్టారు. సుదీర్ఘ దర్యాప్తు అనంతరం నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.

## కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ ఉదారత

**స్వంత యంత్రాలతో మురుగు నీటి కాల్వ పూడికతీత**



నెల్లిమర్ల, మార్చి 28 ప్రభాతవార్త : నెల్లిమర్ల నగర పంచాయతీ లోని 7వ వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ తన వార్డు పరిధిలోని మురుగు నీటి కాల్వల్లోని పూడికను తన స్వంత జెసిబి యంత్రాన్ని వినియోగించి తొలగించే పనులు చేపట్టి వార్డు ప్రజల నుంచి ప్రశంసలు అందుకున్నారు. మురుగు కాల్వలు పూడికతో నిండిపోవడంతో మురుగు నీరు ప్రవహించకుండా నిలిచిపోయి కాల్వలు అధ్వాన్నంగా తయారయ్యాయి. అయితే నగర పంచాయితీ అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడంతో వార్డు ప్రజలు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లడంతో ఆయన వెంనే స్పందించారు.'ఎవరో వస్తారని, ఏదో మేలుచేస్తారని..ఎదురు చూసి మోసపోకురా .. నిజం మరచి నిదురపోకురా 'తఅని సినీ గేయాన్ని గుర్తుకు తెచ్చుకుని తన స్వంత జెసిబి యంత్రాలను బరిలో దించి మురుగు నీటి కాల్వలను మంగళవారం శుభ్రం చేసే పనులు చేపట్టారు. దీంతో ప్రజలు, స్థానికులు కౌన్సిలర్ ప్రసాద్‌ను అభినందించారు.

**పదవ తరగతి విద్యార్థులకు**

## పరీక్షా సామగ్రి పంపిణీ చేసిన గొంప క్రిష్ణ



లక్కవరపుకోట, మార్చి 28 ప్రభాతవార్త : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతన్న పేద విద్యార్థులు పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలనే సదుద్దేశంతో నియోజక వర్గ టీడీపీ పార్టీ యువ నాయకులు గొంప క్రిష్ణ మంగళవారం మండలంలోని గంగుబూడి, చందులూరు, లక్కవరపుకోట, కొట్యాడ, గొల్జాం పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష రాసే ప్యాడ్‌లు, పెన్నులు, ఇతర స్టేషనరీ మెటీరియల్‌లను ప్రతి ఒక్క విద్యార్థునికి గొంప పంపిణీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో లగుడు రవికుమార్, జామి తెలుగు దేశం మండల పార్టీ అధ్యక్షులు రాయివరపు చంద్రశేఖర్ విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు మంగరాజు, ఎస్.కోట ఎక్స్ వార్డు మెంబర్ పెదిరెడ్ల శంకరావు, విశాఖ పార్లమెంటరీ బీసీ సెల్ సెక్రటరి, టీడీపీ నాయకులు ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అవనాపు విక్రమ్‌ను సత్కరించిన డీసీఎంఎస్ డైరెక్టర్లు, పిఎసిఎస్ సభ్యులు



విజయనగరం, మార్చి 28 ప్రభాతవార్త : శ్రీకాకుళం,పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వైసీపి యువజన విభాగం జోనల్ ఇన్‌ఛార్జ్‌గా నియమించిన అవనాపు విక్రమ్‌ని ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ (డిసిఎమ్ఎస్) డైరెక్టర్లు, పిఏసిఎస్ సభ్యులు సత్కరించారు. విక్రమ్ నాయకత్వంలో వైసీపి యువజన విభాగాన్ని పటిష్ట పరచాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని, సీఎం జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడుచుకుంటామని, వైసీపి యువజన విభాగం జోనల్ ఇన్‌ఛార్జ్ అవనాపు విక్రమ్ ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వి.వి.చినరామునాయుడు, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

సంతకవిటి, మార్చి 28 ప్రభాతవార్త : సంతకవిటి మండలలో ఉన్న అన్ని గ్రామాల్లో ఉదయం 9 గంటలలోపు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని టీడీపీ మండలపార్టీ అద్యక్షులు గట్టి భాను తెలిపారు. అనంతరం సంతకవిటి మండల హెడ్ క్వార్టర్‌లో ఉదయం 10 గంటలకు కోళ్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని, మండలంలో ఉన్న అన్ని గ్రామాల వివిధ హోదాలో ఉన్న నాయకులు, పెద్దలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# జగనన్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు గడప గడపకు

## విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త



జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు మీ గడప గడపకు అవినీతి రహితంగా చేర్చడమే ధ్యేయం అని డైరెక్టర్ సూక్ష్మ చిన్న మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. విశాఖ పశ్చిమ నియోజక వర్గం వారి పార్టీ కార్యాలయంలో మర్రిపాలెం వుడా లేఅవుట్‌లో 56వ వార్డు నందు ఆడారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సచివాలయం గొల్ల కంచరపాలెం ఏరియా 38 సంబంధించి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 350 గడపలను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కారం కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 56వ వార్డు అధ్యక్షులు ఆడారి శ్రీనివాసరావు సర్వసిద్ధ సొయిలత మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లా కృష్ణ గవర కార్పొరేషన్ డైరెక్టర్ కార్పొరేటర్ పల్ల ఎర్ని కుమార్, 90వ వార్డు సీనియర్ నాయకులు నమ్మి శ్రీను, ఇతర వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, అధికారులు, వాలంటీర్లు యువత, మహిళా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ నుంచి ఈ కామర్స్ ఎగుమతులను పెంచేందుకు స్టార్టప్ యాక్సిలరేటర్ సీజన్ 3వ ప్రకటించిన అమెజాన్

విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త



ఈకామర్స్ ఎగుమతుల వ్యాపారానికి ఆంధ్రప్రదేశ్ కీలక మార్కెట్ అని అమెజాన్ ఇండియా గ్లోబల్ ట్రేడ్ డైరెక్టర్ భూపేన వాకంకర్ తెలిపారు. మంగళవారం నగరంలో స్థానిక హోటల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ప్రొపెల్ స్టార్టప్ యాక్సిలరేటర్ (ప్రొపెల్ ఎస్-3) మూడో సీజన్‌ను అమెజాన్ ఇండియా ప్రారంభించనట్లు ఆయన ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులను చేరుకోవడానికి అభివృద్ధి చెందుతున్న భారతీయ బ్రాండ్లు స్టార్టప్‌ల మద్దతును అందించామని చెప్పారు. ప్రొపెల్ ఎస్ 3 అంతర్జాతీయ మార్కెట్లలో లాంచ్ అయ్యే 50కి పైగా డి2 సి స్టార్టప్‌లకు మద్దతు ఇస్తుందన్నారు. భారతదేశం నుంచి గ్లోబల్ బ్రాండ్లను సృష్టిస్తుందని అన్నారు. ఈ ప్రోగ్రాంలో పాల్గొనేవారికి ఏడబ్ల్యూఎస్ యాక్టివేట్ క్రెడిట్స్ యాడ్స్ క్రెడిట్స్, లాజిస్టిక్ అకౌంట్ మేనేజ్మెంట్ మద్దతుతో సహా 1.5 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ రివార్డులను గెలుచుకునే అవకాశాన్ని అందిస్తున్నామన్నారు. టాప్ 3 విజేతలకు ఈక్విటీ ఫ్రీ గ్రాంట్ కింద 100 వేల డాలర్లు లభిస్తాయన్నారు. ఈ కామర్స్ ఎగుమతుల వ్యాపారానికి ఏపీ కీలక మార్కెట్ అని రాష్ట్రం నుంచి కొత్త విక్రేతలు స్టార్టప్‌లు వచ్చి తమ ఎగుమతుల వ్యాపారం కోసం అమెజాన్‌ను ఎంచుకుంటున్నాయని తెలిపారు. 2025నాటికి భారత్ నుంచి 20 బిలియన్ డాలర్ల ఈ కామర్స్ ఎగుమతులకు అవకాశం కల్పించాలన్న మా నిబద్ధతలో ఈ కార్యక్రమం కీలక భాగమని చెప్పారు. ఈ సమావేశంలో ఏకో వైట్ సహా వ్యవస్థాపకులు ఉదిత్ సూద్ కూడా పాల్గొని మాట్లాడారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి : కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త



ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి వార్డులో ప్రజా ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఈమేరకు జీవీఎంసీ 54వ వార్డులో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అనంతరం సుందరమెట్ట భవాని గార్డెన్స్ దగ్గర ఉన్న ఆరోగ్య కేంద్రంను కె కె రాజు సందర్శించారు. ఆసుపత్రిలో మౌలిక వసతులపై ఆరా తీశారు. ఆసుపత్రి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం జరపాలని సిబ్బంది కె కె రాజు కోరారు. అదేవిధంగా రక్త పరీక్షల ల్యాబ్, డ్రగ్స్ స్టోర్ రూమ్‌ను ప్లాట్ ఫారం నిర్మాణం చేపట్టడంతో పాటుగా నైట్ వాచ్‌మెన్ స్వీపర్ పెట్టించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన ఉన్నతాధికారులతో చర్చించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట 54వ వార్డు కార్పొరేటర్ చల్లా రజిని ఈశ్వరరావుతో పాటుగా యుపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ ఎ ఎల్ శాంతి, డాక్టర్ పద్మశ్రీ, యువజన విభాగం నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సాంస్కృతిక రంగ రథ సారథి కొసనా

## కొసనా వర్ధంతి సభలో పలువురు నివాళి

విశాఖపట్నం, మార్చి 28 ప్రభాతవార్త



ఆరున్నర దశాబ్దాల సాంస్కృతిక రంగ రథ సారథిగా సేవ లందించిన కొసనా విరివి రచనీయులను పలువురు కొనియాడారు. ఘంటసాల స్వీట్స్ అండ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొసనా తృతీయ వర్ధంతి సభ మంగళవారం ఉదయం విశాఖ పౌరగ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ కళల్లో కళాకారులకు ప్రోత్సహించిన సాంస్కృతిక నిపుణులు కొసనా అని కీర్తించారు. కళాదేవిక ట్రస్ట్ అధ్యక్షులు డా.నండూరి రామకృష్ణ మాట్లాడుతూ సంగీతం సాహిత్యం నాటకం, చిత్రలేఖనం, నిర్వాహక తదితర అంశాల్లో నిరంతరం సేవలు అందించిన వ్యక్తి అని కొనియాడారు. కొసనా తనయుడు క్రమం తప్పకుండా తన తండ్రి కొసనా స్మారకార్థం ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నాందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు అధ్యక్షత వహించిన సభలో అధ్యాత్మిక వేత్తలు ఎస్ ఫణిస్వామి, ఎంవీ రాజశేఖర్, అధ్యక్షురాలు సుసర్ల శేషమణి, స్వరరంజిని అధ్యక్షురాలు లతారాములు, కళారంగ ప్రముఖులు మేడా మస్తాన్‌రెడ్డి, నాంచారయ్య, పి శ్యామ్‌సుందర్, మెలోడీ సత్యనారాయణ, ఎంవిఆర్ నాగేశ్వరరావు, ఎంటిఆర్ త్రినాథ్ జెంఎఆర్ నెహ్రూ లెఫ్టనెంట్ లోకేష్, బంగార్రాజు, సత్యమాధురి తదితరులు పాల్గొని కొసనా చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# గీతం నిర్మాణ్ ఉత్సవంలో సివిల్ విద్యార్థుల ప్రతిభ

రుషికొండ, మార్చి 28, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న నిర్మాణ్ ఉత్సవం యువ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల నూతన ఆవిష్కరణలకు వేదికైంది. సివిల్ ఇంజనీరింగ్ నిపుణుల ప్రతిభకు అద్దం పట్టే భారీ వంతెనలు, ఫైఓవర్లు, సరికొత్త భవన నిర్మాణ సామాగ్రి నదులు సముద్రాలపై హైడ్రాలిక్ వంతెనల నిర్మాణం వంటి నమూనాలను విద్యార్థులు మంగళవారం నిర్మాణ్ ఉత్సవంలో ప్రదర్శనగా ఉంచారు నగరంలోని వివిధ కళాశాలల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు తమ ప్రాజెక్టు నమూనాలను సహితం ఈ ప్రదర్శనలో ఉంచారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి విజయశేఖర్ ముఖ్యఅతిధిగా హాజరై సర్టిఫికేట్‌లను అందజేశారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డా. డి ముకుంద్ మాట్లాడుతూ గీతం సివిల్ ఇంజనీరింగ్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులు దేశ విదేశాలలో కీలక స్థానాలలో ఉన్నారని తెలిపారు. విభాగం ఆధ్వర్యంలో పరిశోధన ప్రాజెక్టులను పరిశ్రమలకు కన్సల్టెన్సీ సేవలు అందిస్తున్నామని తెలిపారు ప్రముఖ సివిల్ ఇంజనీరింగ్ నిపుణుడు మెలోడి మాక్‌టైల్ యూట్యూబ్ ఛానల్ వ్యవస్థాపకుడు బి రవిచందు విశిష్ట అతిధిగా హాజరై విద్యార్థులకు దిశ, నిర్దేశం చేశారు కార్యక్రమంలో ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. పి చెందనకుమార్, డా.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీనూకాంబికా అమ్మవారి పండుగ మారువారం

జగదాంబ, మార్చి 28,ప్రభాతవార్త



స్థానిక 55వ వార్డు గాంధీనగర్‌లోని శ్రీనూకాంబికా అమ్మవారి పండుగ మారువారం సందర్భంగా భారీ ఎత్తున అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు డా.ఈతలపాక సుజాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా ఆమె కుటుంబ సమేతంగా శ్రీనూకాంబికా అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆమె కృపకు పాత్రులు కావాలని కోరారు.

# గడప గడపకు విశేష స్పందన

## -54వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

## -ప్రజాసమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్న కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వ వార్డు సిద్దార్థ నగర్ సచివాలయం నలంద నగర్ సూర్య నగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 54వ వార్డు కార్పొరేటర్ చల్లా రజిని ఈశ్వరరావుతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్తుంటే ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, ఆళ్ళ శ్రీనివాస్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, డైరెక్టర్స్ రాయుడు శ్రీను, యన్ రవికుమార్, నూకరాజు సిటీ యూత్ జనరల్ సెక్రటరీ అంబటి శైలేష్ యువజన విభాగం ఇంచార్జి ఎం సునీల్ 54వ వార్డు నాయకులు కణితి చిరంజీవి కె రవణమ్మ, దిలీప్, జగదీష్, శ్రీను, నీలరావు, ప్రకాష్, శంకర్, రాంబాబు, వెల్లశ్రీను, రమేష్, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత కంటి వైద్య వ్యాధుల పరీక్షా శిబిరం ప్రారంభించిన ఆడారి

విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త



విశాఖ పశ్చిమ నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో మర్రిపాలెం వుడా లేఅవుట్‌లో ఉచిత కంటి వైద్య వ్యాధుల పరీక్ష శిబిరంను ప్రారంభించిన విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపి ఎంఎస్ ఎంఈ డిసి ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. 40వ వార్డు ఏకెసి కాలనీ హాస్పిటల్ నందు ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు సమక్షంలో ఏటిఆర్ ట్రస్ట్ (ఆడారి తులసిరావు, చారిటబుల్ ట్రస్ట్) సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య వ్యాధుల పరీక్ష శిబిరంను ప్రారంభించి ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక యుగంలో వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి కంటి వైద్య వ్యాధులకు గురవుతున్నారు. కావున ముందు జాగ్రత్త చర్యగా మన నియోజకవర్గంలో ప్రజల సేవ కొరకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున ఈ అవకాశాన్ని నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ శిబిరంలో సుమారుగా 150 మంది కళ్ళకు సంబంధిత వ్యాధులు పరీక్షలను ఉచితంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, జిల్లా వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ బద్రీనాథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లా కృష్ణ వార్డు ప్రెసిడెంట్ వరపాల మహేష్ బాలు అశోక్ బాలకృష్ణ తాతబాబు, శ్యామ్, సూర్యానారాయణ, శివగణేష్, గోవింద, మెస్ ప్రసాద్, కన్వీనర్లు ఆర్‌పిలు వాలంటీర్సు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



రాడిసన్ హోటల్ జరుగుతున్న జి-20 సదస్సులో లేపాక్షి, చేనేత, హస్తకాలరూపాలతో పాటుగా గిరిజన సహాకార సంస్థ ఉత్పత్తులు.... ఈ అవకాశం కల్పించిన సీఎం జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. (విశాఖపట్నం -ప్రభాతవార్త)



# క్షయ వ్యాధి నియంత్రణకు గీతం ఐసిఎమ్ఆర్ ప్రాజెక్టు

రుషికొండ, మార్చి 28, ప్రభాతవార్త



రానున్న రెండు సంవత్సరాలలో క్షయ వా ్యధిని పూర్తిగా తగ్గించే లక్ష్యంతో ఉన్న ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చి (ఐసిఎమ్ఆర్) ఇటీవల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) కు క్షయవ్యాధి నివారణ ప్రాజెక్టును మంజూరు చేసిందని ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్‌వెస్టిగేటర్ జిమ్సర్ సామాజిక వైద్య విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సి.రాజ్యలక్ష్మి, తెలిపారు దీనికి సంబందించి అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు, హుకుంపేట మండలాలలో టిబి పరీక్ష చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సమిత్‌కుమార్ చేతుల మీదుగా హుకుంపేటలో గీతం టిబి ప్రాజెక్టు కేంద్రాన్ని ప్రారంభించారని తెలిపారు. రెండేళ్ళ పాటు నిర్వహణలో ఉండే ఈ ప్రాజెక్టులో స్థానికులను ఫీల్డ్ సిబ్బంది ల్యాబ్ టెక్నాషియన్ రీసెర్చి అసిస్టెంట్‌గా నియమించామని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో క్షయ వ్యాధి నియంత్రణకు పనిచేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ నిర్వహించిన ధాత్రి ఫౌండేషన్

జగదాంబ, మార్చి 28,ప్రభాతవార్త



మధురవాడ రేవల్లపాలెం సమీపంలో ఉన్న అమ్మఒడి కేంద్రంలో ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలోచంద్రంపాలెం పాఠశాల 10వ తరగతి విద్యార్థులకుపర్సనాలిటీ, కెరీయర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధాత్రి ఫౌండేషన్ ఫౌండర్ సిహెచ్.విశ్వాలాక్షి అధ్యక్షతవహించగా బుల్లయ్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.దీనబంధు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పరీక్షలు ఏవిధంగా రాయాలనే అంశంపై విద్యార్థులకు పలు సూచనలు చేసారు. అధేవిధంగా విద్యార్థులు తమ జీవితంలో వ్యక్తిగత నమ్మకం ద్వారా ఏఏ మార్గాలు ఎన్నుకోవాలని దానిలోఎలా రరాణించాలనే విషయాలపై అవగాహన కల్పించారు. పదోతరగతి పూర్తయిన తర్వాత ఉన్నత విద్యకోసం అమ్మఒడి ధాత్రి ఫౌండేషన్ కెరీర్ గైడెన్స్ ద్వారా విద్యార్థుల సందేహాలక చక్కటి పరిష్కారం లభిస్తుందని తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, బాక్స్‌లు, పెన్నులు పంపిణి చేసారు.

# ఘనంగా ముగిసిన శ్రీత్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

జగదాంబ, మార్చి 28,ప్రభాతవార్త




శ్రీత్యాగరాజ ఆరాధన ఉత్సవాలను పురస్కరించకుని సీతమ్మధారలో గల శ్రీకృష్ణ కృప ప్రాగణంలో సంగీత జనకులం వ్యవస్థాపకులు దివంగత ఐవిఎల్ శాస్త్రి 97వ జన్మదినోత్సవం, శ్రీత్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు శ్రీసీతారామ కళ్యాణమహోత్సవంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీత్యాగరాజస్వామి వారి సంకీర్తనలతో కూడిన కచేరీలు, సుందరకాండ పారాయణ,హనుమాన్‌చాలీసా ఘనంగా నిర్వహించారు. గత 4రోజులుగా వేడుకగా నిర్వహించి ఈ కార్యక్రమంలో సంగీత జనకులం ప్రతినిధులు ఇంద్రగంటి ఖాళీప్రసాద్, సరస్వతి, విద్యారిథ, శారదసుబ్రమ్మణ్యం, ఐలక్ష్మి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్, కళాభిమానులు పాల్గొన్నారు.

# అనుక్షణం ప్రజల కోసమే తపిస్తున్న జగన్

## -సంక్షేమమే ముఖ్యమంత్రి ఊపిరి - వైఎస్ఆర్ ఆసరా మూడో విడత నగదు పంపిణీ : డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త

సంక్షేమ పథకాలు అంతటా ఇస్తున్న కానీ మాడుగలు ప్రజలు మాత్రం నాయకుడ్ని గుండెల్లో పెట్టుకున్నారు.




మాడుగులలో ఘనంగా వైఎస్సాఆర్ ఆసరా మూడో విడత నగదు పంపిణీ రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయితీరాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు ఆసరా పథకం ద్వారా అందింన సొమ్ముతో మహిళలు సూక్ష్మ వ్యాపారాలు చేసుకోవడం స్ఫూర్తిదాయకం అని బూడి అన్నారు. ఆసరా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పశుసంవర్ధక శాఖ రైతు భరోసా, ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం, వైఎస్ఆర్ చేయూత మహిళ మార్ట్ చిరుధాన్యాలు, గొర్రెలు, మేకలు, స్టాల్‌లను ముత్యాలనాయుడు పరిశీలించారు. మండల వ్యాప్తంగా 15182 మంది మహిళ లబ్ధిదారులకు 10,81,00,000/- కోట్ల రూపాయల నగదు పంపిణీ చేశారు. మహిళల ద్వారానే రాష్ట్ర




అభివృద్ధి సాధ్యమని నమ్మిన నేత సీఎం జగన్మోహన్‌రెడ్డి అని ఉమ్మడి కన్వీనర్ హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ప్రతి కుటుంబానికి ఎన్నడూ లేని విధంగా నేరుగా లక్షల రూపాయల నగదు లబ్ది చేకుర్చాము అమ్మఒడి ఈబిసి నేస్తం, కాపు నేస్తం, ఆసరా సున్న వడ్డీ ద్వారా మహిళల ఆర్థిక పరిపుష్టికి చేయూతఅందిస్తున్నా ప్రభుత్వం అని కొనియాడారు. రాష్ట్ర వా ్యప్తంగా మహిళల అభ్యున్నతికి దృష్టి పెట్టినది ఒక వైసీపీ ప్రభుత్వమే జిల్లా మహిళా అధ్యక్షరాలు ఈర్ల అనురాధ శ్లాఘించారు. మహిళలు అన్ని రంగాలలో ఆదుకోవాలనే ఉద్దేశంతో అత్యధిక శాతం మహిళలు కోసం వాటి వారికి కేటాయించాము, వైస్ ఎంపిపి రాజారాం, ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా మహిళా విభాగాం అధ్యక్షురాలు, ఎందపిపి పెదబాబు, పిడి లక్ష్మిపతి స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు మండలంలోని డ్వాక్రా సంఘాలు మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# కృతిమ మేథతో మానవ జీవన ప్రమాణాల పెంపు

## గీతంలో బ్రెజిల్ శాస్త్రవేత్త విజయకుమార్

రుషికొండ, మార్చి 28, ప్రభాతవార్త



పరా ్యవరణ పరిరక్షణ విద్యుత్తు తాగునీటి వినియోగం సహజ సిద్ధమైన గాలి వెలుతురు ఉపయోగించుకునే భవన నిర్మాణాలు ఆకర్షణీయ నగరాలలో అవసరమని దీనికి గాను కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఉపయోగపడుతుందని తద్వారా మానవ జీవన ప్రమాణాలు పెరుగుతాయని బ్రెజిల్ శాస్త్రవేత్త నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ స్పేస్ రీసెర్చి (బ్రెజిల్) పరిశోధకుడు ఎన్ ఎల్ విజయకుమార్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూలు ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం పట్టణాలకు వలస వచ్చే ప్రజల సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతూ వస్తోందని 2100 సంవత్సరం నాటికి ప్రపంచ జనాభాలో 80శాతం పట్టణాలోనే ఉంటారని ఆయన తెలిపారు. పట్టణాలలో పెరుగుతున్న జనాభా అవసరాలను గుర్తించడంతో పాటు ఉన్న వనరులను పొదుపుగా సమర్థంగా ఉపయోగించుకోవడంపై ఆకర్షణీయ నగరాలు దృష్టి సారించాల్సి ఉందన్నారు. ఆకర్షణీయ నగరాలలోని బహిరంగ ప్రదేశాలలో సెన్సార్ల వినియోగం ద్వారా అనునిత్యం సమాచార ఉందనా ్నరు. అకర్షణీయ నగరాలలోని బహిరంగ ప్రదేశాలలో సెన్సార్ల వినియోగం ద్వారా అనునిత్యం సమాచార సేకరణ, నీటి సరఫరాలలో వృధాలను అరికట్టడానికి కృత్రిమ మేధతో లీకేజీల గుర్తింపు విద్యుత్తును పొదుపుగా వాడడానికి స్మార్ట్ మీటర్ల వినియోగం భవన నిర్మాణ వ్యర్థాలు తగ్గించడం నిర్మాణంలో సహజమైన గాలి వెలుతురు ఉండేలా చూసుకోవడం కీలక అంశాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రజలను రక్షించడానికి ప్రమాదాలను ముందుగా గుర్తించడానికి సెన్సార్లు ఉపయోగపడతాయన్నారు. బ్రెజిల్‌తో సహా వివిధ దేశాలలోని ఆకర్షణీయ నగరాలలో అమలు జరుగుతున్న ప్రాజెక్టులను ఆయన వివరించారు. కార్యక్రమానికి సిఎస్ఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ శిరీష ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ జి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

## బ్యాంక్ ఆఫ్ బరోడా

మహారాణిపేట బ్రాంచ్, విశాఖపట్నం-530 002

### స్వాధీనతా ప్రకటన (చర/స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, మహారాణిపేట బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ పాము వేణు, (ఋణగ్రహీత) తండ్రి : తాతయ్య,** డి.నెం.17-275, గొల్ల వీధి, గోపాలపట్నం, విశాఖపట్నం - 530027. **2. శ్రీమతి పాము రూప, (సహ-ఋణగ్రహీత) భర్త : పాము వేణు,** డి.నెం.17-275, గొల్ల వీధి, గోపాలపట్నం, విశాఖపట్నం - 530027. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 9,56,456.86/-** (అక్షరాల తొమ్మిది లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల యాభై ఆరు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) + **రూ.1882.81/-** అవాస్తవిక వడ్డీ + చివరి వడ్డీ దరఖాస్తు తేదీ నుండి వర్తించని వడ్డీ + ఇతర ఛార్జీలు మొ॥నవి, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.05-01-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 9 ప్రకారము **తేది.28-03-2023న** దిగువ పేర్కొన్న ఆస్తి **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **రూ. 9,56,456.86/-** (అక్షరాల తొమ్మిది లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల యాభై ఆరు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) + **రూ.1882.81/-** అవాస్తవిక వడ్డీ + చివరి వడ్డీ దరఖాస్తు తేదీ నుండి వర్తించని వడ్డీ + ఇతర ఛార్జీలు మొ॥నవి, **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**ఆస్తి వివరములు**

విశాఖపట్నం, గోపాలపట్నం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోపాలపట్నం గ్రామం, ఎస్.నెం.98/14, చంద్రానగర్ వద్ద 148 చ॥గ॥లు లేదా 123.747 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : రైల్వే సరిహద్దు, **దక్షిణం** : ఇతరుల భూమి, **పడమర** : 15 అ॥ల రోడ్డు, **ఉత్తరం** : నమ్మి రమాదేవి గారి భూమి.

**తేది: 28-03-2023**
**ప్రదేశం: విశాఖపట్నం**

**సం/- అధీకృత అధికారి**
**బ్యాంక్ ఆఫ్ బరోడా**



వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, (P.Praneetha) M/O (Pakalapati Khagendra Hriday Bojji Varma) son born on (12-03-2010) residing at (Flat no:303, TSR NRI County-1, Srinivasa Nagar, Yendada, Visakhapatnam), have changed my minor son's name to (Pakalapati Khagendra Varma) vide affidavit dated (23-03-2010) at (Visakhapatnam)"

(Ro.No.60557)

★ I, (P.Praneetha) M/O (Pakalapati.S. R. A. P. Ikshwak Varma) son born on (27-05-2008) residing at (Flat no:303, TSR NRI County-1, Srinivasa Nagar, Visakhapatnam), have changed my minor son's name to (Pakalapati Ikshwak Varma) vide affidavit dated (23-03-2023) at (Visakhapatnam)"

(Ro.No.60553)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## విద్యాసంస్థల అభివృద్ధికి సహకరిస్తాం : కుల్లయ్య రెడ్డి, సుబ్బారెడ్డి

### బాలికోన్నత పాఠశాలకు వంట పాత్రలు పంపిణీ -యాజమాన్యాన్ని అభినందించిన తల్లిదండ్రుల కమిటీ

నక్కపల్లి, మార్చి 28, ప్రభాతవార్త

జిల్లాలోనే కాకుండా మండలంలోని ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి పూర్తిస్థాయిలో హెటిరో యాజమాన్యం సహకరిస్తుందని, ఇప్పటికే మండలంలోని కొన్ని పాఠశాలలకు రెసిడెన్షియల్ పాఠశాలకు మౌలిక వసతుల కల్పన విషయంలో ముందడుగు వేస్తూ వచ్చామని సంస్థ జీఎంలు ఎం.సుబ్బారెడ్డి, కుల్లయ్య రెడ్డిలు సంయుక్తంగా అన్నారు. మంగళ వారం నక్కపల్లి బాలికోన్నత పాఠశాలకు లక్షల విలువ చేసిన వంట పాత్రలను మధ్యాహ్న భోజన నిర్వా హకులకు చైర్మన్ రాజ్యసభ సభ్యులు డా.బండిపార్థసారధి రెడ్డి ఆదేశాల మేరకు వారి వారి ఇరువురు చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయురాలు బి.పుష్పరాగం సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పుష్పరాగం మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం విద్యార్థులకు సకాలంలో తయారు చేసేందుకు ఉపయోగపడే అన్ని వంట పాత్రలతో సహా మిక్సీలు గ్రైండర్లు గ్యాస్ పొయ్యిలు అందజేశారని వారికి విద్యార్థులు తల్లిదండ్రులు రుణపడి ఉంటారని అన్నారు. హెటిరో జిఎంలు కుల్లాయి రెడ్డి, సుబ్బారెడ్డి మాట్లాడుతూ చైర్మన్ డా.బండి పార్థసారధి రెడ్డి పేద విద్యార్థులు బాగా చదువుకోవాలని వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేటట్లు సహకరించాలని ఎప్పుడు ఆలోచించే వ్యక్తిని అటువంటి వ్యక్తి ఆలోచనతోనే ఈ విధంగా మండలంలో విద్య, వైద్య రంగాలకు ముందడుగు వేస్తూ వస్తున్నామని అన్నారు. ఇప్పటికి జిల్లాలోని పలు విద్యాసంస్థలకు సహకారం అందించడమే కాకుండా మండలంలోని సుమారు 25 పాఠశాలలకు విద్యకు ఉపయోగపడిన అన్ని వసతులను కల్పిస్తూ వస్తున్నామని అన్నారు. నక్కపల్లి బాలురు హైస్కూల్‌తో పాటు పలు ఎలిమెంటరీ పాఠశాలలకు మధ్యాహ్న భోజనం తయారు చేసేందుకు అవసరమైన వంట పాత్రలను అందజేశామని చెప్పారు. కొన్ని పాఠశాలల్లో స్వచ్ఛమైన త్రాగునీటిని విద్యార్థులకు ఉపయోగపడేటట్లు ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశామని అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను మండలంలోని ఒక ప్రణాళిక ప్రకారం ప్రజలకు ఉపయోగపడేటట్లు పలు సామాజిక కార్యక్రమాలను చైర్మన్ బండి పార్థసారధి రెడ్డి సారధ్యంలో ఏర్పాటు చేయనున్నామని అన్నారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో సంస్థ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించనున్నామని ప్రధానంగా ప్రజల్లో అవగాహన కల్పించనున్నామని అన్నారు. ఇప్పటికే పలుచోట్ల ఆ గ్రామాల ప్రజలకు ఉపయోగపడేటట్లు రహదారులు నిర్మాణాలతోపాటు పలు కార్యక్రమాలను చేపడుతూ వచ్చామని అన్నారు. పాఠశాల కమిటీ చైర్మన్ అమలకంటి దేవి మాట్లాడుతూ పాఠశాలకు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మధ్యాహ్న భోజన నిర్వహకులకు వంట తయారుచేసే సామాగ్రి అందజేసేందుకు ముందుకు రావడంతో పాటు, పాఠశాలకు టాయిలెట్లు నిర్మాణాలు చేపట్టారని, వారికి తల్లిదండ్రులు విద్యార్థినులు రుణపడి ఉంటారని అన్నారు. ప్రస్తుతం కిందిని కూర్చోకుండా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా బెంచీలను ఏర్పాటు చేశారని, వారు చేసిన సేవలు ఎన్నటికీ మర్చిపోమని ఆమె అన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో అమలకంటి అప్పారావు ఉపాధ్యాయులు శ్యామల, పద్మావతి, ప్రమీల రాణి, శ్రీదేవి, వల్లి, విజయ్ కుమారి, మదీనా, గుణావతి, సంధ్యారాణి మాధవి, సుధా, భవాని తదితరులు ఉన్నారు.

## పాఠశాల గ్రంథాలయాన్ని సందర్శించిన సమగ్రశిక్షా అధికారులు



నక్కపల్లి, మార్చి 28, ప్రభాతవార్త

నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పాఠశాల గ్రంథాలయాన్ని సమగ్రశిక్షా (విజయవాడ) రాష్ట్ర అధికారులు పి.సుజని, ఎం.అభిజిత్‌లు మంగళవారం సందర్శించారు. హెచ్.ఎం.రాణీ లలిత ఆధ్వర్యంలో గ్రంథాలయ నిర్వాహకుడు, తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులను అడిగి గ్రంథాలయానికి చెందిన స్టాక్ రిజిస్టర్, పుస్తక పరామర్శ రిజిస్టర్ తదితర రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయాన్ని ప్రతీరోజూ ఎంతమంది వినియోగిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. తెలుగుతో పాటు ఇంగ్లీషు పుస్తకాలను కూడా విద్యార్థులు చదవడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ నిర్వాహణను చూసి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.వి.రమణ, తదితరులు ఉన్నారు.

### టిడిపి నాయకులకు ఫోన్లో అందుబాటులో ఉన్న

## ఎమ్మెల్యేలను పార్టీ నుంచి బహిష్కరించాలి

### ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం డిమాండ్



నక్కపల్లి, మార్చి 28, ప్రభాతవార్త

ఈ మధ్యకాలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీకి వెన్నుపోటు పొడిచి టిడిపితో కుమ్మక్కైన ఎమ్మెల్యేలను పార్టీ బహిష్కరించడమే కాకుండా ఫోన్‌లో రహస్య మంతనాలు చేసిన ఎమ్మెల్యేలను కాల్ రికార్డు ఆధారంగా సస్పెండ్ చేయా లని వైకాపా శ్రేణులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం స్థానిక విలేకరులతో మంగళవారం మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్ రెడ్డి దయవలన ఎమ్మెల్యేలు అయ్యారని అటువంటివారు ఈరోజు పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం కలిగిస్తున్నారని, దానికి నిదర్శనం ఈ మధ్య కాలం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలేనని అన్నారు. పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా టిడిపి నాయకులతో ఫోన్లో మంతనాలు జరిపిన ఎమ్మెల్యేల కాల్ రికార్డును బట్టి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జడ్పిటిసి గోసలకాసులమ్మ, డీసీ ఎంఎస్ మాజీ ఉపాధ్యక్షులు ఐనంపూడి మనీరాజు, పార్టీ మండల శాఖ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగ ఈశ్వరరావు, సర్పంచులు, ఎంపీటీసీలు నేతల జయ రత్నకుమారి, తల్లా భార్గవ్, గంటా తిరుపతిరావు, సాది రెడ్డి శ్రీను, పార్టీ నాయకులు గొర్ల గోవిందు, మనబాల తాతారావు, అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, కాకర వెంకట్రావు, కుంచ సురేష్ ఎల్లేటి సత్యనారాయణ, కొలనాటి తాతాజీ తదితరులు ఉన్నారు.

## కళాకారులు, విద్వాంసులకు ఘన సన్మానం







నక్కపల్లి, మార్చి 28, ప్రభాతవార్త

పలు రంగాల్లో నిష్ణాతులైన కళాకారులు, విద్వాంసులను ఉపమాక మెరకవీధి రామాలయంలో ఘనంగా సన్మానిస్తున్నారు. ఈ నెల 23 నుంచి ఉపమాకలో శ్రీనివాసా భజన భక్త సమాజం ఆధ్వర్యంలో సప్తాహ కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో పాల్గొని తమ కళానైపుణ్యతను చాటుకుంటున్న అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో పలు ప్రాంతాలకు చెందిన హార్మోనిస్టులు డోలక్ విద్వాంసులు, అనేక మంది గాయకులు, భజన గురువులను ఘనంగా సత్కరిస్తున్నారు. 23 నుంచి 28 వరకూ దాదాపుగా 25 మంది కళాకారులను ఉపమాక శ్రీనివాసా భజన భక్త సమాజం తరపున సన్మానించడం తో వారంతా ఎంతో ఆనందపడుతున్నారు. ఇందులో పలు మహిళా సమాజాల గురువులను కూడా దుశ్శాలువాలతో సత్కరించి సీతారాములు, ఉపమాక వేంకటేశ్వర స్వామి, దుర్గాభవానీ పీఠం చిత్రపటాలను బహూకరిస్తున్నారు. మంగళవారం పలు గ్రామాలకు చెందిన మహిళా సమాజాలు ఆలపించిన భజన పాటలు భక్తులను ఉర్రూతలూగించాయి.

## కొప్పిశెట్టిని పరామర్శిస్తున్న పలువురు ప్రజాప్రతినిధులు



నక్కపల్లి, మార్చి 28, ప్రభాతవార్త

మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ గుండెకు సంబంధించిన ఆపరేషన్ చేయించుకుని ఆసుపత్రి నుంచి ఇంటికి చేరుకున్న ఆయన్ను పాయకరావుపేట నియోజకవర్గ సంబంధించిన ప్రజా ప్రతినిధులు పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని వెంకటేష్‌కు ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో ఎల్లెటి సత్యనారాయణ, మీగడ సత్యనారాయణ మూర్తి, అల్లాడ కొండబాబు, తాతారావు, సర్పంచ్ కురందాసు సింహాచలం, కక్కిరాల సురేష్, పెద్దిరెడ్డి చిట్టిబాబు లతోపాటు మండలానికి చెందిన పలువురు ఉన్నారు.

## ఆస్తి పన్ను బకాయిదారుల ఇళ్లకు నోటీసులు

నర్సీపట్నం, మార్చి 28, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీలో ఏళ్ల తరబడి పన్నులు చెల్లించని మొండి బకాయిదారులు ఇళ్లకు మునిసిపల్ సిబ్బంది నోటీసులు అంటిస్తున్నారు. నాలుగేళ్లకు పైగా పన్ను చెల్లించని 25 మందికి ఆస్తులు జప్తు చేస్తామంటూ ఇప్పటికే రెడ్ నోటీసులు జారీ చేశారు. ఈ నెల 31లోగా పన్ను చెల్లిస్తే వడ్డీ రాయితీ పొందవచ్చని పేర్కొంటూ నోటీసులను ఇంటి గోడలకు అతికిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలన్నారు.





మండలంలోని జగనన్న పాలనలో రాజన్న రాజ్యం అనే నినాదంతో మూడో విడత వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఎదుట రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేసిన డ్వాక్రా మహిళలు ఉన్న దృశ్యం. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగ ఈశ్వరరావు, డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షులు అయినంపూడి మనీరాజు, పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, వెలుగు ఏపీఎంలు ఉన్నారు. (నక్కపల్లి ప్రభాతవార్త)

## ఘనంగా శ్రీ నూకాలమ్మ అమ్మవారు మారువారం పండుగ



భీమునిపట్నం, మార్చి 28, ప్రభాతవార్త

భీమునిపట్నం గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారు మారువారం పండుగ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ నూకాలమ్మ అమ్మవారి సేవా సంఘం సభ్యులు ఆధ్వర్యంలో 100 కేజీలు పులిహార ప్రసాదం, 50 లీటర్ల మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు.

## సింగన్న బంధ గ్రామ సచివాలయంలో గ్రామసభ



భీమునిపట్నం, మార్చి 28, ప్రభాతవార్త

భీమిలి మండలం, సింగన్న బంధ గ్రామపంచాయితీలో సమగ్ర భూ సర్వేలో (డిజిటల్ డ్రోన్ సర్వే) భాగంగా మంగళవారం సింగన్న బంధ గ్రామ సచివాలయంలో గ్రామసభ నిర్వహించి అనంతరం అధికారులు రైతులతో కలిసి భూ సర్వే మ్యాప్స్ విడుదల చేస్తూ, గ్రామసభలో రోజుకు 20 ఎకరాలు చొప్పున సర్వే ఉంటుందని భీమునిపట్నం జడ్పిటిసి జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ గాదు వెంకటప్పుడు రైతులకు తెలిపారు. సింగనబంధ సర్పంచ్ గాదు వెంకటనారాయణ, భీమునిపట్నం తహశీల్దార్ వేణుగోపాల్, వీఆర్వో శ్రీనివాస్, సర్వే రమేష్, కేపీ సత్యానారాయణ,గుడ్డాల ఎల్లయ్య, స్థానిక రైతులు సురాల సత్యనారాయణ, కరుబుక్త ఈశ్వరరావు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను పరిరక్షించాలి



పద్మనాభం, మార్చి 28, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం బాంధేవపురం గ్రామంలో గల కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను సంబంధిత రెవెన్యూ అధికారులు పరిరక్షించాలని అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తలి గౌరి నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మనాభం మండలం భాందేవపురం రెవెన్యూ పరిధిలో సుమారు వందల ఎకరాల ప్రభుత్వ భూములను అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆక్రమణలు చేస్తూ యధేచ్ఛగా దోచుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాంధేవపురం గ్రామ రెవెన్యూ పరిధిలో సుమారు 13 ఎకరాల ప్రభుత్వ భూములను భూ కబ్జాదారులు అడ్డు అదుపు లేకుండా ఆక్రమించుకుంటున్నట్లు బాంధేవపురం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు తనకు తెలియపరచినట్లు ఆయన తెలిపారు. ఇదే విధంగా కొండ పోరంబోకుతో కలిపి సుమారు 6 ఎకరాల ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారులు ఆక్రమించుకునేందుకు పన్నాగాలు పన్నుతున్నట్లు ఆయన ఆరోపించారు. పద్మనాభం మండలంలో గల పలు గ్రామాల్లో గల ప్రభుత్వ భూములను రాజకీయ అండతో కొంతమంది వ్యక్తులు ఇష్టారాజ్యంగా ఆక్రమించుకుంటు న్నారని సోమవారం పద్మనాభం మండల కేంద్రంలో పలువురు దళితులు బహిరంగంగా నిరసన తెలపడం ఇందుకు ఉదాహరణ అని ఆయన అన్నారు. ఈ విషయమై మంగళవారం భీమిలి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు ఏఐహెచ్‌ఆర్‌ఏ జిల్లా ప్రతినిధి గౌరినాయుడు తెలిపారు. తక్షణమే సంబంధిత రెవెన్యూ అధికారులు కబ్జాకు గురైన, గురవుతున్న ప్రభుత్వ భూములలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి, పరిరక్షించాలని ఆయన కోరారు.

## విలాస్‌ఖాన్‌పాలెంలో కాలువ పూడిక తీత పనులు



పద్మనాభ, మార్చి 28, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం విలాస్కాన్ పాలెం గ్రామపంచాయితీలో మంగళవారం పద్మనాభ ఎంపీపీ కె.రాంబాబు పెద్ద కాలువ పూడికతీత పనులను మండల పరిషత్ నిధుల ద్వారా మూడు లక్షలతో చేయించారు. ఈ కాలుప పూడిక తీత పనులవల్ల మద్ది గ్రామం రైతులకు విలాస్‌ఖాన్‌పాలెం గ్రామ రైతులకు ఉన్న 300 ఎకరాలకు వ్యవసాయ పనులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఉంటుందని ఈ సందర్భంగా ఎంపీపీ చెప్పారు. ఐదు సంవత్సరముల నుండి ఇబ్బంది పడుతున్న ఈ సమస్యకు పద్మనాభ ఎంపీపీ కె.రాంబాబు పరిష్కారం చూపారని రైతుల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల రైతులు ఎంపీటీసీ బి.సన్యాసి నాయుడు స్థానిక సర్పంచ్ నల్లి సన్యాసిప్పుడు పాల్గొన్నారు.

## శ్రీఎల్లారమ్మా తల్లిని సందర్శించిన రాజకీయ వేత్త బోగి రమణ



భీమునిపట్నం, మార్చి 28, ప్రభాతవార్త

తగరపువలస, టి.నగరపాలెం గ్రామ దేవత శ్రీఎల్లారమ్మా తల్లిని సందర్శించిన సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ వేత్త బోగి రమణ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిత్యం జరుగుతున్న అన్నదానానికి రు.10వేల ధన సహాయం చేశారు. ఆలయ కమిటీ పెద్దలు రాజగిరి క్రిష్ణ రావు, తమ్మిన సూరిబాబు, మిగితా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పేదల పాలిట సంజీవిని 104 అంటున్న అవంతి



భీమునిపట్నం, మార్చి 28, ప్రభాతవార్త

తగరపువలస బంతాట మైదానంలో 104 అంబులెన్స్‌ను మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు చేతులు మీదుగా జెండా ఊపి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమాని ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి పేదల పాలిట దైవం అయిన స్వర్గీయ వైఎస్. రాజశేఖరరెడ్డి ఆలోచనలో పుట్టిన వాటిలో మొదటిది ఆరోగ్యశ్రీ అయితే రెండవది అంబులెన్స్ సేవలు అని పేదల ప్రజలు ఆరోగ్యం వైద్యం విషయంలో రాజన్న ఒక అడుగు వేస్తే ఆయన కుమారుడైన జగనన్న పది అడుగులు వేసి ప్రతీ గ్రామాలలో జీవిఎంసి వార్డులలో మౌళిక సదుపాయాలతో వైద్య పరికరాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణాలు చేపట్టడం చేశారని వాటికి అనుసంధానంగా ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో అది అనుకోకుండా జరిగే ప్రమాదం కావచ్చు అనా రోగ్య ప్రాణాపాయ పరిస్థితి కావచ్చు గర్భిణులకు ఇలా ప్రతీ ఒక్కరికీ ఉపయోగపడే ఈ అంబులెన్స్ (104) ఇలాంటివి ప్రవేశ పెట్టి ప్రతీ పేదవాడికి మెరుగైన వైద్యం అందించడంలో ముందున్నారని దీనిలో భాగంగా అందరికి ఉపయోగపడి ప్రాణదాత లాంటి ఈ 104ను ప్రారంభించడం చాలా సంతో షంగా ఉందని పేదలు కోసం పాటు పడే నిజమైన నాయకుడుని వైఎస్ జగన్ మోహన్ రెడ్డిలోనే చూశా నని అన్నారు. వైద్యశాఖ అధికారులు, భీమిలి నియోజకవర్గం వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

## తీరిన చోడవరంలో గ్రామస్తుల త్రాగునీటి కష్టాలు

### ఓలం కంపెనీ సౌజన్యంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు



ఎటపాక, మార్చి 28, ప్రభాతవార్త

మండల పరిధిలోని చోడవరం గ్రామంలో వేసవి కాలం దృష్ట్యా ప్రజల త్రాగునీటి సమస్యను తీర్చాలనే ఉద్దేశ్యంతో స్థానిక రైతు మాచినేని రాజేష్ సూచనల మేరకు ఓలం కంపెనీ ఆర్గనైజర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారుగా ఆరు లక్షలు వ్యయంతో వాటర్‌ప్లాంట్ నిర్మాణం చేశారు. ఈ వాటర్ ప్లాంట్‌ను ఓలం కంపెనీ టి.ఎస్ అండ్ ఏపీ డిప్యూటీ మేనేజర్ బి.అనిల్‌కుమార్ చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కంపెనీ నుంచి ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రధానంగా పారిశుధ్యం, టాయిలెట్స్ నిర్మాణం, వాటర్ ప్లాంట్ నిర్మాణం వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడిని తీర్చాలన్న ఒక్క ఆలోచనతో చోడవరం గ్రామ సమస్యను తన దృష్టికి గ్రామ రైతులు తీసుకురావడంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ పొడియం మణి, ఎంపీటీసీ పెనుబల్లి కృష్ణకుమారి మాట్లాడుతూ తమ గ్రామంలో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేయడం సంతోషంగా ఉందని దీంతో గ్రామస్తుల త్రాగునీటి సమస్య తీరుతుందని అన్నారు. కంపెనీ వారిని వారిరువురు అభినందించారు. వీఆర్వో ఇంద్రకుమారి, ఓలం కంపెనీ సీనియర్ అధికారి పవన్, కంపెనీ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడు బుజ్జిబాబు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమం



దేవీపట్నం, మార్చి 28 ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వంతల రాజేశ్వరి ఆదేశాల మేరకు దేవీపట్నం మండలం వి.రామన్నపాలెం పంచాయితీ వి.రామన్నపాలెం గ్రామంలో ఇదేం ఖర్మ మండల అధ్యక్షుడు మరిశెట్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఇటీ వల జరిగిన ప్రమాదంలో నేరం పాండవులు ఇల్లు అగ్నికి ఆహుతి అయిన కారణంగా నేరం పాండవులకి దేవీపట్నం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రూ.5వేలు ఆర్థిక సాయం, మండల ఉపాధ్యక్షులు కోండ్ల చిన్న కొండారెడ్డి ఆధ్వర్యంలో 100 కేజీల బియ్యం, వంట సామాగ్రి, దుప్పట్లు బట్టలు అందించారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను ఇంటింటికి కరపత్రాల ద్వారా తెలియజేస్తూ 9261292612 అనే నెంబర్‌కి మిస్డ్ కాల్ ఇస్తూ ఈ కార్యక్రమం చేశారు. మండల ప్రధాన కార్యదర్శి మట్ట మెహర్‌బాబా గౌడ్, మండల తెలుగు యువత అధ్యక్షులు లంక హరిబాబు, రాష్ట్ర తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి మాగపు బాబురావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గొల్ల చంటిబాబు, పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు నాగేశ్వరావు, మండల ఉపాధ్యక్షులు కూండ్ల కొండారెడ్డి, దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి, రాజీవ్, నాగేశ్వ రరావు, పామూగండీ పంచాయితీ మాజీ మాజీ సర్పంచ్ కోసు అచ్చిబాబు, మంగ, వార్డు మెంబర్స్, ఐటీడీపి అంజిరెడ్డి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలి..ఇదే ముఖ్యమంత్రి జగనన్న కోరిక

### అట్టహాసంగా వైఎస్సార్ ఆసరా పంపిణీ





నక్కపల్లి, మార్చి 28 ప్రభాతవార్త

ప్రతి మహిళ ఏదో చిన్న తరహాలో వ్యాపారం ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోరికని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. వైఎస్సార్ మూడో విడత ఆసరా కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం డ్వాక్రా సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ముందుగా ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో వెలుగు ఎపిఎం ఉషాదేవి సారధ్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ అదనపు, ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావులు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పేద వర్గాలకు చెందిన కుటుంబాలు ఎటువంటి ఆధారం లేక ఇబ్బందులు పడుతున్నారని దీని దృష్టిలో ఉంచుకొని వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో భాగంగా ఆర్థికంగా చేయూత ఇవ్వాలని ప్రధాన లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేసి ఆసరా ద్వారా ఇస్తున్నారని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆసరా ద్వారా వచ్చే సొమ్ముతో ఏదో వ్యాపారం ప్రారంభించి వచ్చిన లాభాలతో పిల్లలను బాగా చదివించుకోవడానికి కుటుంబం పోషించుకోవడానికి ధైర్యం ఉంటాదని అన్నారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పేరు చెప్పుకొని కాలం గడిపేయని కానీ ముఖ్యమంత్రి జగనన్న నవరత్నాల్లో భాగంగా అనేకమైన కార్యక్రమాలు పేదల కోసం ప్రవేశపెట్టి కుటుంబాలను పోషించుకోగలమని నమ్మకాన్ని కలుగజేశారని అన్నారు. 2024 ఎన్నికల్లో 175 సీట్లు సాధించాలంటే మనం అందరం కలసికట్టుగా జగనన్న పక్షాన ఉన్నాం అన్నది కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు సర్పంచులు నేతల జయ రత్నకుమారి, సాదిరెడ్డి శ్రీను, తల్లా భార్గవ్, పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు ఘంటా తిరుపతిరావు, గొర్ల గోవిందు, వైకాపా నాయకులు గొడుగులు బంగార్రాజు, అల్లాడ కొండబాబు, కాకర వెంకట్రావు, కొంచా సురేష్, ఎల్లేటి సత్యనారాయణ, కొలనాటి తాతాజీ, పైడితల్లి, మనబాల తాతారావు, పెదపూడి శంకర్రావు, రోకళ్ళ శ్రీను, వెలుగు సీసీలు బి.రాజు కే.ప్రకాష్, అప్పారావు, రమేష్, ఉమా సన్యాసిరావు, మండల మహిళా అధ్యక్షురాలు కుందూరు చిన్నతల్లి, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ విఆర్ రావు తదితరులు ఉన్నారు.

## సీతం కళాశాలలో రక్తదాన శిబిరానికి అపూర్వస్పందన



మాధవధార, మార్చి 28 ప్రభాతవార్త

విజనగరంలోని సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్.యూనిట్, విజయదుర్గా యూత్ సొసైటీ, విజయ బ్లడ్ బ్యాంక్‌తో కలిసి రక్తదాన శిబిరాన్ని మాజీ పార్లమెంట్ సభ్యురాలు, సత్య విద్యా సంస్థల సెక్రటరీ బొత్స ఝాన్సీ లక్ష్మి ప్రారంభించారు. మంగళవారం ఉదయం 10 నుండి సాయంత్రం 4గంటల వరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ శిబిరంలో సీతం కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు 50 మంది, 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణ రావు, జెఎన్టియు కాకినాడ ఉప కులపతి డా.జి.వి.ఆర్.ప్రసాద్ రాజు, ఇ.సి.ఇ. విభాగాధిపతి డా.దామోదర్‌నాయుడు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.సతీష్ కుమార్, ఎన్.సి.సి. ఆఫీసర్ మజ్జి వరలక్ష్మి, కళాశాల ఇతర సిబ్బంది, విజయ దుర్గా యువజన సంఘం అధ్యక్షురాలు కేశవ పట్నం చంద్రిక, విజయదుర్గ యువజన సంఘం సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులను అభినందించారు.

## సదస్సులో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా.విరమేష్ బాబు

### చెడు వ్యసనాలు వాటి ప్రభావం అనే అంశంపై విద్యార్థుల్లో అవగాహన సదస్సు



పాడేరు, మార్చి 28 ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టు, జిల్లా మత్తు పదార్థాల విమోచన కేంద్రం, జిల్లా విభిన్న ప్రతిభావంతుల హిజ్రాల్ వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కళాశాలలో చెడు వ్యసనాలు వాటి ప్రభావం అనే అంశంపై మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా.వి.రమేష్‌బాబు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాలంటీర్లు వ్యసన పరులను గుర్తించి వారిని జీవన స్రవంతిలోకి తీసుకురావాలని ఆయన పిలుపు నిచ్చారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఫర్ డిజిబిలిటీ జిల్లా అధికారి జే.మాధవి మాట్లాడుతూ మత్తు పదార్థాలు మద్యపానం, ధూమపానం మొదలైన చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలు జోలికి వెళ్తే వారికి పడే శిక్ష లను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు జిల్లా ఆసుపత్రి సైకో ట్రస్ట్ డాక్టర్ శివరామకృష్ణ సోషల్ వర్కర్ శాంతి కుమారి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి రమేష్ జి గౌరీ శంకర్రావు ఇవి జయలక్ష్మి అచ్యుత్ ప్రసాద్ మణికుమార్ హిమబిందు వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలి



పాడేరు,మార్చి28,ప్రభాతవార్త

2024 ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు పిలుపు నిచ్చారు. మంగళవారం పాడేరులో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త, నాయకులు బీజేపీ పార్టీ బలోపేతం కోసం కృషి చెయ్యాలని, టీడీపీ, వైసీపీ కుటుంబ అవినీతి పార్టీల వైఫల్యాలను ప్రజలకు వివరించాలని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడ కృష్ణ రావు, బీజేపీ సీనియర్ నేతలు కురుసా రాజారావు, సత్య నారాయణమ్మ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శు లు సల్ల రామకృష్ణ, కే రాఘవేంద్ర రావు, బుల్లి కొండలు దొర, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్ రావు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండబాబు, పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవి చంద్ర, పాంగి సురేష్, మూడు నియోజకవర్గాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిండంగి రామాలయంలో సీతారామ కళ్యాణ పెళ్లి పందిరిరాట



పాడేరు, మార్చి28, ప్రభాతవార్త

ఈ నెల 30న జరగనున్న శ్రీరామనవమి సందర్భంగా పాడేరు మండలం కిండంగి గ్రామంలో ఉన్న రామాలయంలో శ్రీ సీతారామ కళ్యాణ పెళ్లి పందిరి రాట వేసే మహోత్సవం కార్యక్రమం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆలయ ధర్మకర్తలు బొర్రానాగరాజు, సతీమణి విజయ రాణి, కిండంగి పంచాయితీ సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి విశ్వనాథం పాల్గొని పందిరి రాట వేశారు. ఈ కార్యక్రమంలో కిండంగి గ్రామ పెద్దలు లింగేటి నాగేశ్వరరావు, బొర్రా నూకరాజు మొస్యా అప్పారావు, శ్రీను, కాంగు అప్పారావు, తలారి కొండబాబు, పాంగి సాంబ మూర్తి, గాలు, శెట్టి దేముళ్ళు, కిల్లు రాజం నాయుడు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాంగి రేణు కుమార్, కోశాధికారి కూడా అనంతబాబు, కార్యదర్శి తలారి బాలకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోయ వాల్మీకి, బెంతు ఓరియా కులాలను ఎస్టీ జాబితాలోకి చేర్చుట అన్యాయం

### బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు ఆరోపణ



పాడేరు, మార్చి28, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు సమక్షంలోనే బోయ వాల్మీకి, బెంథోరియా కులాలని ఎస్టీ జాబితాలోకి చేర్చుటకు మేము వ్యతిరేకిస్తుమని, వారిని ఎస్టీ జాబితాలోకి కరిపితే ప్రస్తుతం మైదాన ప్రాంతాల్లో ఉన్న గిరిజనూలు తీవ్రంగా నష్ట పోతారాన్ని, ఇప్పటికి గిరిజన ప్రాంతాలైతే, గిరిజనులైతే ఏమి అభివృద్ధి చెందలేదని కలెక్టర్‌ని కలిసి వినతిపత్రాన్ని ఇచ్చారు. బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు వంతల రామచంద్ర, కాకరి చిన్నయ్య, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు నందోలి ఉమామహేష్, జిల్లా యువమోర్చా అధ్యక్షులు లకే భాస్కర్, జిల్లా పార్టీ కార్యాలయం ఇన్‌చార్జ్ త్రినాథ్, మండల అధ్యక్షులు పాంగి రవిచంద్ర, మండల యువమోర్చా అధ్యక్షులు పాంగి సురేష్, అర్జున్ పాల్గొన్నారు.

## బిజెపి పాడేరు అసెంబ్లీ కన్వీనర్‌గా కూడా కృష్ణారావు నియామకం

పాడేరు, మార్చి28, ప్రభాతవార్త

పాడేరు జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు సోము వీర్రాజు 175 అసెంబ్లీలలో అసెంబ్లీ కన్వీనర్లుగా ప్రకటన చేశారు. అందులో భాగంగా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో ఇండిపెండెంట్‌గా ఎమ్మెల్యే అభ్యర్థి పోటీ చేశారు. భారతీయ జనతా పార్టీలో చేరిన కృష్ణారావు సేవలను గుర్తించి పాడేరు అసెంబ్లీ కన్వీనర్‌గా నియమించినట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు ప్రకటించారు. రాష్ట్ర పార్టీ నా సేవలను గుర్తించి అసెంబ్లీ కన్వీనర్‌గా నియమించినందుకు 2024 గెలుపే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తానని కృష్ణారావు పేర్కొన్నారు.

29-03Pg5:Layout 1 3/29/23 12:46 AM Page 1



# నాలుగైదేళ్లలోప్రపంచంలోనే అతిపెద్ద విమానయానరంగంగా భారత్




## కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా

**బెంగళూరు, మార్చి 28:** భారత పౌర విమాన యానరంగం రానున్న నాలుగైదేళ్లలో ప్రపంచంలోనే అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా నిలుస్తుందని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. బెంగ ళూరులో జరిగిన ఆశా సదస్సులో మాట్లాడుతూ పటిష్టమైన పైరవిమానయాన నెట్‌వర్క్ ఆశా వ్యవస్థతోనే సాధ్యం అవుతుందని, అందువల్లనే భారత్ వచ్చేదశాబ్దంలోనే భారత్ అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా నిలుస్తుందన్నారు. ప్రస్తుతంప్రపంచంలో మూడో అతిపెద్ద దేశీయ మార్కెట్‌గా ఉన్నామని, 144 మిలియన్లమంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తున్నారన్నారు. దేశీయ, అంతార్జతీయ ప్రయాణీకుల రాకపోకలు రెండూ మదింపుచేస్తే ప్రపంచంలోనే ఏడో అతిపెద్ద మార్కెట్‌గా నిలిచామన్నారు. ప్రస్తుతం 20 కోట్లమంది రాకపోకలు సాగిస్తున్నట్లు తెలిపారు. భారత జనాభా 130 కోట్లు కాగా ఇప్పటికీ నాలుగునుంచి ఐదుశాతం మాత్రమే విమానయానంచేస్తున్నట్లు తేలిందని అన్నారు. ప్రస్తుతం విమానాల్లో భర్తీ శాతం 90నుంచి 95శాతంగా ఉందని, కొవిడ్‌కు ముందు కేవలం 80శాతం మాత్రమే ఉందన్నారు. అంతకుముందు మనకు విమానాలున్నా ప్రయాణీకులుండేవారు కాదని, ప్రస్తుతం మనకు ప్రయాణీకులు ఎక్కువమంది వస్తున్నారని, విమానాలు కొరతను ఎదుర్కొంటున్నామన్నారు. మనకు మరిన్ని విమానాలుకూడా అవసరం అవుతాయని, ప్రయాణీకులు ఎక్కువమంది విమానాల్లో అత్యంత త్వరగా చేరుకోగలమన్న భావన పెరగడమేనన్నారు. ప్రస్తుతం భారత్ విషేప్ రికవరీలో ఉందని మంత్రి పేర్కొన్నారు. రోజుకు 4.10 లక్షలమంది రాకపోకలు సాగిస్తున్నారని, హైసీజన్‌లో 4.55 లక్షలమంది ప్రయాణాలు చేస్తున నఆనరని అన్నారు. కొవిడ సీజన్‌కుముందు కంటే పదిశాతంపెరిగినట్లు కేంద్ర మంత్రి సింధియా వివరించారు. భారత్ గడచిన 65 ఏళ్లలో ఇప్పటివరకూ 74 ఎయిర్‌పోర్టులు నిర్మించిందని, గడచిన తొమ్మిదేళ్లలోనే 74 ఎయిర్‌పోర్టులు వచ్చాయన్నారు. వాటర్‌డ్రోమ్స్, హెలిపోర్టులు కూడా రెట్టింపు అయ్యాయని, 74 నుంచి 148కి పెరిగాయన్నారు. రానున్న నాలుగైఏళ్లలో మనం 200 నుంచి 220 ఎయిర్‌పోర్టులు, వాటర్‌డ్రోమ్‌లు, హెలిపోర్టులునిర్మించుకోగలుగుతామన్నారు. ఇంజనీరింగ్ నైపుణ్యం, మావనవనరుల సామర్థ్యంతోనే వైమానికరంగం రోజురోజుకూ పెరుగుతోందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఉడాన్ పథకంతో 11.5 మిలియన్లమంది ఇప్పటివరకూ ప్రయాణణించినట్లు తెలిపారు. ఇపుడు 11 ఎయిర్‌లైన్‌సంస్థలు ఉడాన్‌తో భాగస్వాములయ్యాయని, మరో మూడు కొత్త ప్రాంతీయ ఎయిర్‌ట్రాన్స్‌పోర్టు కంపెనీలుకూడా తోడువుతున్నట్లు తెలిపారు. 2030 నాటికి డ్రోన్లపరిశ్రమ రంగం మూడు లక్షలకోట్లకు పెరుగుతుందని ఆయన అన్నారు. అంతకుముందు డ్రోన్ల ఉత్పత్తికిగాను 72 అనుమతులు అవసరం అయ్యేవని ఇపుడు కేవలం ఐదురంగాలనుంచి అనుమతులు స్వీకరిస్తే సరిపోతుందన్నారు. ఇందుకోసం 120 కోట్ల ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలనుకూడా ప్రకటించామని ఇపుడు మూడు వేలకోట్ల టర్నోవర్‌కు ఈరంగంచ ఏరిందన్నారు. రానున్న ఐదేళ్లలో డ్రోన్ల పరిశ్రమరంగం 77వేల కోట్లకు పెరుగుతుందని ఆయన అంచనావేసారు. 2030 నాటికే మూడులక్షలకోట్ల టర్నోవర్‌కు చేరుతుందని, సుమారు మూడునుంచి నాలుగులక్షలమందికి ఉపాధి లభిస్తుందన్నారు. అలాగే భారత్‌లో హెలికాప్టర్ రవాణాను కూడా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. భారత్ లాంటి దేశంలో 280 హెలికాప్టర్లు ఉన్నాయని, బ్రెజిల్, అమెరికాల్లో అయితే నాలుగు వేలకుపైగా హెలికాప్టర్లున్నాయన్నారు. ఇప్పటికే హెలికాప్టర్ ఎమర్జెనీ సర్వీసులు ప్రారంభించామన్నారు. రోడ్డు రవాణా శాఖ సౌజన్యంతో రానున్న కాలంలో ఎక్స్‌ప్రెస్‌వేలన్నింటిౕ పైనా హెలిపాడ్లు ఉంటాయని, ఆశా వ్యవస్థకోసం రానున్న కాలంలో వెర్టిపోర్టులు కూడా నిర్మాణం అవుతాయన్నారు.

# ఆ బంగ్లాలో ఎన్నో జ్ఞాపకాలున్నాయి



## లోక్‌సభ సెక్రటేరియట్‌కు రాహుల్ సమాధానం

**న్యూఢిల్లీ, మార్చి 28:** అనర్హత వేటుకు గురైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాలంటూ లోక్‌సభ సచివాలయం నోటీసులు జారీచేసింది. ఈ నోటీసులపై రాహుల్ మంగళవారం స్పందించారు. అధికారుల ఆదేశాలను తాను తప్పకుండా పాటిస్తానని పేర్కొన్నారు. ఈ మేరకు లోక్‌సభ సచివాలయ అధికారులు ఆయన లేఖ రాశారు. ౕ12-తుగ్లక్‌లేన్‌లోని నా నివాసాన్ని రద్దు చేస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ పంపిన లేఖ అందింది. అందుకు కృతజ్ఞతలు. ప్రజల తీర్పుతో నాలుగు సార్లు లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికై నేను ఈ బంగ్లాలో ఉన్నాను. ఇక్కడ నాకు చాలా ఆనందకర జ్ఞాపకాలున్నాయి. నా హక్కులకు భంగం కలుగకుండా, లేఖలో పేర్కొన్న విధంగా వ్యవహరించడానికి నేను ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను అది నా బాధ్యత. బంగ్లాను ఖాళీ చేస్తా" అని రాహుల్ తన లేఖలో వెల్లడించారు. పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలు శిక్షపడడంతో రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ఇటీవల లోక్‌సభ సచివాలయం నోటిఫికేషన్ జారీచేసింది.

దీంతో నిబంధనల ప్రకారం, నెల రోజుల్లోపు అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే 12-తుగ్లక్‌లేక్‌లోని అధికార బంగ్లాను ఏప్రిల్ 22లోగా ఖాళీ చేయాలంటూ రాహుల్‌కు లోక్‌సభ హౌసింగ్ కమిటీ సోమవారం నోటీసులు జారీచేసింది. ఈ నోటీసులపైనే రాహుల్ స్పందించారు. మరోవైపు లోక్‌సభ సభ్యుడిగా రాహుల్‌కు ఉండే ప్రయోజనాలన్నింటినీ కూడా అధికారులు పునఃపరిశీలిస్తున్నారు.

# జపాన్‌లో భారీ భూకంపం

## రిక్టరు స్కేలుపై 6.1 తీవ్రత

**టోక్యో, మార్చి 28:** జపాన్‌లో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై తీవ్రత 6.1గా నమోదైంది. ఉత్తర జపాన్‌లోని అమోరిలో 20 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు ఆ దేశ వాతావరణ సంస్థ తెలిపింది. అయితే భూకంపం కారణంగా ఏమైనా ప్రాణ, ఆస్తినష్టం సంభవించిందా? అనే విషయాలపై మాత్రం ఇంకా ఎలాంటి సమాచారం లేదు. భూకంప తీవ్రత భారీగా నమోదైనప్పటికీ అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేయలేదు. 20 కిలోమీటర్లలోతున ఈ భూకంపం సంభవించిందని జపాన్ భూకంప అధ్యయన కేంద్రం తెలిపింది. జపాన్‌లోని ఉత్తర హోఖ్యాయిడో ద్వీపంలో నెలరోజుల్లోనే రెండోసారి భూకంపం సంభవించింది. ఈనెల 25వ తేదీ ఇదే ద్వీపంలో భూకంపంసంభవించింది. రిక్టర్‌స్కేలుపై 6.1తీవ్రత నమోదయింది. అంతకుముందు ఇదేనెలలో ఫుకుషిమాకు తూరుప్రప్రాంతంలో 7.4 తీవ్రతతో భూకంపం సంభవించింది. అదేప్రాంతంలో 11 ఏళ్లక్రితం జపాన్‌లో అతిపెద్ద భూకంపంసంభవించింది. ఈ భూకంపం వల్ల వేలాది కుటుంబాలకు నీళ్లు, విద్యుత్ లేకుండా పోయిందని అప్పట్లో జపాన్ ప్రభుత్వంప్రకటించింది. ఈ ఏడాదిజనవరి21వ తేదీ నైరుతి జపాన్‌లో భూకంపం వణికించింది. రిక్టర్‌స్కేలుపై 6.6 తీవ్రత నమోదయింది. 13 మంది తీవ్ర గాయాలు పాలయ్యారు. క్యూషు కోస్తాకు 45 మైళ్ల లోతున ఈ భూకంపం సంభవించిందని సీస్మలాజికల్ కేంద్రం అధికారులు ప్రకటించారు. జపాన్‌లో భూకంపాలు మామూలే అన్నట్లుగా మారింది. జపాన్ పసిఫిక్‌ప్రాంతంలో రింగ్ ఆఫ్‌ఫైర్‌గా ఉండటంతో ఎక్కువ భూకంపాలకు ఆస్కారం ఉంటుందని ఆగ్నేయాసియా ప్రాంత దేశాల్లో కూడా పసిఫిక్ బేసిన్‌లో ఈభూకంపాలు తరచు వస్తుంటాయని సీస్మాలాజికల్‌కేంద్రం ప్రకటించింది. ఇందుకోసం భవనాలను భూకంపాలను తట్టుకునేట్లుగా నిర్మించాలని జపాన్ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. అలాగే భూకంపాలను ఎదుర్కొనేందుకు సిద్ధంచేస్తూ దేశంలో తరచూ మాక్‌డ్రిల్స్ కూడా నిర్వహిస్తోంది.



# 18 ఔషధ కంపెనీల లైసెన్సులు సస్పెన్షన్

## 26 కంపెనీలకు ఆరోగ్యశాఖ షోకాజ్ నోటీసులు జారీ

**న్యూఢిల్లీ, మార్చి 28:** దేశంలో 18 ఫార్మాకంపెనీలు నాసి రకం మందులు ఉత్పత్తిచేస్తున్నట్లు విచారణలో రుజువుకావడంతో ఈ కంపెనీల లైసెన్సులను డిసిజిఐ రద్దుచేసింది. మొత్తం 26 కంపెనీలకు కేంద్ర ఆరోగ్యశాఖ ఇప్పటికే నోటీసులు జారీచేసింది. భారత్‌లో తయారయి విదేశీ మార్కెట్లలో విక్రయిస్తున్న మందులు ప్రమాదకరణంగాను, ప్రాణహాని కలిగిస్తున్నట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. భారత డ్రగ్ కంట్రోలర్ మొత్తం 76 కంపెనీల్లో తనిఖీలునిర్వహించారు. ఆకస్మిక తనిఖీలుకూడా కేంద్ర రాష్ట్ర బృందాలునిర్వహించాయి. అలాగే 20 రాష్ట్రాల్లో కఠిన చర్యలు కూడా తీసుకున్నాయి. ఈ కార్యాచరణ మొత్తం 15 రోజులపాటు కొనసాగింది. అనేక దేశాలనుంచి భారత్ తయారీ మందులు వాడినందువల్ల మరణాలు, తీవ్రస్థాయి అనారోగ్యం పాలయినట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. గతనెలలోనే గుజరాతక్షేంద్రంగా ఉన్న ఫార్మాకంపెనీ జైడస్ లైఫ్‌సైన్సెస్ తాము ఉత్పత్తిచేసిన 55 వేల సీసాల జెనరిక్ మందును రీకాల్‌చేసింది. ఈ ఔషధాన్ని గౌట్ వ్యాధినివారణ చికిత్సలో వాడతారు. ఈ ఔషధం అమెరికా ఎఫ్‌డిఎప్రమాణాలకు లోబడి లేదని తేల్చింది. అలాగే ఢిల్లీ సమీపంలోని నోయిడాకు చెందిన ఫార్మాకంపెనీలో ముగ్గురు సిబ్బందిని కూడా అరెస్టుచేసారు. ఉజ్బెకిస్తాన్‌లో గత ఏడాది వారు తయారుచేసిన దగ్గుమందు వినియోగించడంవల్ల 18 మంది చిన్నారులు చనిపోయారని నిర్ధారణకు వచ్చారు. ఈ ముగ్గురు కల్తీ,నాసికరం మందులు తయారీ, విక్రయాలుచేస్తున్నట్లు డిసిజిఐ నిర్ధారించింది. కేంద్రం, ఉత్తరప్రదేశ్ డ్రగ్ అధికారులు మారియన్ బయోటెక్ ఉత్పత్తుల శాంపిల్స్‌ను తనిఖీచేసారు. వాటిలో 22 ఔషధాలు నిర్దేశిత ప్రమాణాలకు అనుగునంగా లేవని, కల్తీ లేదా ప్రమాదకరంగా ఉన్నట్లు తేల్చింది. ఫిబ్రవరిలోకూడా చెన్నై కేంద్రంగా కొనసాగుతున్న ఒక ఫార్మా కంపెనీ తయారీ కంటి చుక్కలమందుపై అమెరికా ఆరోగ్యశాఖ అధికారులు ఫిర్యాదులుచేసారు.

దీనితో కంపెనీ ఉత్పత్తిని సస్పెండ్‌చేసారు. ఈచుక్కలమందులో బ్యాక్టీరియాను నివారించగలిగే లక్షణాలు లేవని, కల్తీ ఉందని అమెరికా వెల్లడించింది. దీనివల్ల కొందరికి కంటిచూపి నశించిందని, ఒకరు చనిపోయినట్లు తేల్చింది. చెన్నై కంపెనీ గ్లోబల్ ఫార్మా ఎజ్రికేర్ ఆర్టిఫిషియల్ టియర్స్ కంటిచుక్కలమందును ఉత్పత్తిచేసింది. దీన్ని వినియోగించిన అమెరికాలో కొందరు బాధితులకు స్యూడోమోనాస్ ఏరూగినోసా సంక్రించి 55 మందికి కంటిచూపుపై తీవ్ర ప్రభావంచూపించిందని అమెరికా భారత్‌కు స్పష్టంచేసింది.

# మా జోలికొస్తే అమెరికాను కూడా ధ్వంసం చేయగలం

## రష్యా హెచ్చరిక

**మాస్కో, మార్చి 28:** తమ దేశ ఉనికికి ప్రమాదమని భావిస్తే..అమెరికాసహా ఎలాంటి శక్తినైనా ధ్వంసం చేయగల అత్యాధునిక ఆయుధాలు తమ దగ్గర ఉన్నాయని రష్యా హెచ్చరించింది. యుద్ధం వస్తే..క్షణాల్లో క్షిపణులతో దాడి చేసి ప్రతిఘటించేందుకు కూడా సమయం ఇవ్వబోమన్న భ్రమల్లో అమెరికా రాజకీయ నాయకులున్నారని రష్యా ఎద్దేవా చేసింది. ౕ రష్యా ఓపిగ్గా ఉంది. సైనికశక్తితో ఇతరులను కవ్వించాలని అనుకోవడంలేదు. అయితే, ఉనికికే ముప్పు ఎదురైతే..అమెరికాసహా ఎలాంటి వ్యతిరేక శక్తులనైనా ధ్వంసం చేయగల సత్తా మాకుంది్ధ అని రష్యా భద్రతామండలి కార్యదర్శి నికొలోయ్ పత్రుషేవ్ హెచ్చరించారు. మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ(ఐఎఇఎ) అధిపతి రఫెల్ గ్రాసీ కలిశారు. జపోరిజియా అణు విద్యుత్ కేంద్రంలో నెలకొన్న ప్రమాదకర పరిస్థితిపై జెలెన్‌స్కీకి వివరించారు. ప్లాంటులో పరిస్థితి మెరుగుపడటంలేదని, ఆ ప్రాంతమంతా సైనికులతో ఉండటం వల్ల చాలా ఇబ్బందికరంగా ఉందని పేర్కొన్నారు. ఇటీవల ఆ విద్యుత్ కేంద్రానికి పలుమార్లు విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, డీజిల్ జనరేటర్లపై ఆధారపడాల్సి రావడాన్ని ప్రస్తావించారు. ఈవారంలో ప్లాంటును రఫెల్ గ్రాసీ సందర్శించనున్నారు. ప్రస్తుతం జపోరిజియా అణు విద్యుత్ కేంద్రం రష్యా సైన్యం ఆధీనంలో ఉందన్నది గమనార్హం.

# 68.34 కోట్లకుపెరిగిన వైరస్ కేసులు 68.27 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 28:** ప్రపంచదేశాలలో ౖకరోనా కేసులు ఇప్పటికీ పెరుగుతున్నాయి. వివిధ రకాల వేరియంట్లు వెలుగులోకి వస్తూ ప్రజలను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.34 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.27 లక్షలమంది చనిపోయారు. మరో 40,096మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.76 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 20.29 లక్షలమందిచనిపోయారు. మరో 6451 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.43 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.55కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.20 లక్షలమందిచనిపోయారు. మరో 7307 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 28.58 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.51 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.40 లక్షలమంది చనిపోయారు. మరో 15,555 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.97 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.82 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లమందికిపైగా కోలుకోగా మరో 5.21కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,646మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,70,083 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 26,606 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,28,243 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# అణ్వాయుధాలు పెంచుతామని కిమ్ బెదరింపు!

**ప్యాంగ్యాంగ్, మార్చి 28:** ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ మరోసారి బెదిరింపులకు తెగబడ్డాడు. ఈ మేరకు కిమ్ మరిన్ని అణ్వాయుధాల ఉత్పత్తిని పెంచాలని, శక్తిమంతమైన ఆయుధాలను తయారు చేయాలని పిలుపునిచ్చాడు. గతంలో ఆయన మరిన్ని ఆయుధాలు పెంచుతానంటూ హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు దాన్నే నిజం చేస్తూ కిమ్ ఇలా ఆణ్వాయుధ సంస్థ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే తన అణ్వాయుధాలను ఎప్పుడైనా ఎక్కడైనా ఉపయోగించడానికి రెడీగా ఉండాలని చెప్పారు. మరింత ముందుచూపుతో అణు ఆయుధాలను తయారుచేసేలా అణు పదార్థాల ఉత్పత్తిని పెంచాలని ఆదేశించారు. మనం ఆయుధాలను దోషరహితంగా ముందుచూపుతో సిద్ధం



చేస్తే శత్రువు మనకు భయపడతాడని అన్నారు. తద్వారా దేశ సార్వభౌమాధికారాన్ని, వ్యవస్థను, ప్రజలను రెచ్చగొట్టే సాహసం చేయలేదని చెప్పారు. గతేడాది ఉత్తరకొరియా తిరుగులేని శక్తిగా ప్రకటించుకుంది. ప్రస్తుతం మరిన్ని అణ్వాయుధాల ఉత్పత్తికి పిలుపునిచ్చి తన మాటను నిజం చేసుకుంది. అమెరికా, దక్షిణ కొరియా ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహించాలని షెడ్యూల్ ఖరారు చేసుకున్న నేపథ్యంలోనే ఉత్తరకొరియా నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. కాగా, ఇటీవలే ఉత్తరకొరియా తన అణ్వాయుధాలను వైవిధ్యపరిచేలా సరికొత్తగా నీటి అడుగున అణుదాడి చేసే డ్రోన్ సంబంధిత పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఇది సముద్రంలో సునామీ సృష్టించి తీర ప్రాంతాలను తుడిచిపెట్టేలా చేయడం లేదా నౌక స్థావరాలను ముంచేయడం వంటి విధ్వంసాలను సృష్టిస్తుంది.

# సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదం

## మక్కాకు వెలుతుండగా ఈ ఘోర ఘటన

## మంటల్లో 20 మంది మృతి, 30 మందికి గాయాలు

**రియాద్, మార్చి 28:** సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హజ్ యాత్రకు బయల్దేరిన భక్తుల బస్సు ఓ వంతెనను ఢీకొట్టింది. ఈ



దుర్ఘటనలో 20మంది చనిపోగా, మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో మరికొందరి పరిస్థితి కూడా విషమంగానే ఉందని అక్కడి అధికారులు తెలిపారు. హజ్ యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సు యెమెన్ సరిహద్దుల్లోని నైరుఇ ఆసిర్ ప్రావిన్స్ దగ్గర బ్రేకులు ఫెయిలవడంతో వంతెనను ఢీకొట్టింది. బస్సు వంతెనను ఢీకొట్టడంతో ఒక్కసారిగా బస్సులో మంటలు చెలరేగాయి. బస్సులోని ప్రయాణికులంతా ప్రాణభయంతో అరుపులు, కేకలు పెట్టారు. చూస్తుండగానే బస్సు పూర్తిగా మంటల్లో కాలిపోయింది. లోపలున్న ప్రయాణికులు కొంతమంది చనిపోగా, కొందరు ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయత్నించి గాయపడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందం స్పాట్‌కి చేరుకుంది. క్షతగాత్రుల్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించింది. చనిపోయిన వాళ్ల వివరాలను సేకరించి బంధువులకు అప్పగించింది. ప్రయాణికులంతా ఉమ్రా చేయడానికి మక్కాకు వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. రంజాన్ పవిత్ర మాసంలో ఇంతటి ప్రమాదం జరగడం, ప్రాణనష్టం సంభవించడంపై అధికారులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# సావర్కర్‌పై కాంగ్రెస్, శివసేన మధ్య రాజీ

## ఎన్సీపి అధినేత శరద్‌పవార్ సూచనతో..



**ముంబయి, మార్చి 28:** మహారాష్ట్రలోని మహా వికాస్ అఘాడీ(ఎంవిఎ)లో భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్ వర్గం) మధ్య హిందూ సిద్ధాంతకర్త సావర్కర్ అంశం విభేదాలకు కారణమైంది. ౕమా దేవుడైన సావర్కర్‌ను అవమానిస్తే సహించబోం్ఞ అంటూ మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్‌థాక్రే ఆగ్రహం వ్యక్తం చేశారు. సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యలపై ఉద్ధవ్ ఆ విధంగా స్పందించారు. ప్రస్తుతం ఈ వివాదం సమసిపోయినట్లేనని తెలుస్తోంది. ౕమేం రాహుల్‌గాంధీతో మాట్లాడాం. మా పోరాటం మోడీతో..సావర్కర్‌తో కాద్ఞు అని ఉద్ధవ్ వర్గం శివసేన నేత సంజయ్‌రౌత్ అన్నారు. దీనిపై ఉద్ధవ్‌కు రాహుల్ ఫోన్ చేశారని తెలిపారు. సోమవారం సాయంత్రం జరిగిన సమావేశంలో మంచి విషయాలు చర్చించుకున్నాం. మా బంధం మెరుగ్గా ఉంది అని రౌత్ అన్నారు. ఖర్గే నివాసంలో జరిగిన సమావేశం గురించి రౌత్ ప్రస్తావించారు. అంతకుముందు పార్లమెంట్‌లోని ఖర్గే చాంబర్‌లో జరిగిన ప్రతిపక్షాల సమావేశంలో ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ కాంగ్రెస్ నేతలకు సావర్కర్ విషయంలో కొన్ని సూచనలు చేశారు. మహారాష్ట్రలో సావర్కర్‌ను ప్రజలు ఆరాధిస్తారని, ఆయణ్ని విమర్శించడం వల్ల ప్రతిపక్షాల కూటమికి ప్రయోజనం ఉండదని పవార్ సూచించారు. సావర్కర్ ఆర్‌ఎస్‌ఎస్ సభ్యుడు కాదని కూడా పవార్ గుర్తు చేశారు. ప్రతిపక్షాలు పోరాడాల్సింది మోడీతో, బిజెపితోనేనని రాహుల్‌కు పవార్ సూచించినట్లు తెలుస్తోంది. ఖర్గే చాంబర్‌లో జరిగిన సమావేశానికి 17 పార్టీల సభ్యులు హాజరు కాగా, రాహుల్ వ్యాఖ్యల నేపథ్యంలో శివసేన ఉద్ధవ్ వర్గం నేతలు హాజరు కాలేదు. రాహుల్, సోనియా ఆ సమావేశంలో పాల్గొన్నారు.

# అగ్రదేశాల మధ్య అణు తూటాల రగడ

**వాషింగ్టన్, మార్చి 28:** ఉక్రెయిన్‌కు డిప్లీటెడ్ యురేనియంతో చేసిన తూటాలను సరఫరా చేస్తామన్న బ్రిటన్ ప్రకటన ప్రకంపనలు సృష్టిస్తోంది. దీనిపై రష్యా అధ్యక్షుడు పుతిన్ నిప్పులుచెరిగారు. ఉక్రెయిన్‌కు అణు పరికరాలను అందిస్తున్నారని ఆరోపించారు. బ్రిటన్ గనుక వీటిని ఉక్రెయిన్‌కు అందిస్తే



తమదైన శైలిలో స్పందిస్తానని హెచ్చరించారు. యురేనియం అని పేరున్నంత మాత్రాన అవి అణ్వస్త్రాలు కావని బ్రిటన్ స్పష్టం చేస్తోంది. అవి పూర్తిగా సంప్రదాయ ఆయుధాలేనని వాదిస్తోంది. అణుఇంధనం, ఆయుధాల తయారీకి ఉపయోగించే శుద్ధ యురేనియం తయారీలో ఉప ఉత్పత్తిగా డిప్లీటెడ్ యురేనియం వస్తుంది. ఇది శుద్ధ యురేనియం కన్నా చాలా తక్కువ శక్తిని కలిగి ఉంటుంది. అణుబాంబులో జరిగే విచ్ఛిత్తి ప్రక్రియను ఇది కలిగించలేదు. ఈ పదార్థం చాలా మందంఆ, సీసం కన్నా దృఢంగా ఉంటుంది. ఈ లక్షణాల దృష్ట్యా దీన్ని శతఘ్ని, ట్యాంకు గుళ్ల తయారీలో వాడుతున్నారు. 1970 నుంచి అమెరికా డీయూతో కవచ ఛేదక తూటాలను తయారుచేయడం మొదలుపెట్టింది. ట్యాంక్ కవచాల తయారీలోనూ వాడుతోంది. ట్యాంక్ కిల్లర్‌గా పిలిచే ఎ10 విమానాలు ఈ తూటాలనే ప్రయోగిస్తున్నాయి. డీయూ ప్రధానంగా ఆల్ఫా రేణువులను వెలువరిస్తుంది. చర్మం గుండా చొచ్చుకెళ్లే అంత శక్తి వాటికి ఉండదు. అందువల్ల డీయూ చర్మానికి తగిలినా పెద్ద ప్రమాదంగా పరిగణించాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. కాలినగాయాలు, తీవ్ర రేడియోధార్మిక ప్రభావం వంటివి చాలా అరుదని పేర్కొన్నారు. అయితే ఈ పదార్థంలో రసాయన విషతుల్యత ఎక్కువ. అందువల్ల దాని విషయంలో జాగ్రత్తలు అవసరమని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ హెచ్చరిస్తోంది. రేడియోధార్మిక ముప్పుగా కన్నా విషతుల్య రసాయనంగా దీన్ని ఎక్కువగా ఈ సంస్థ పరిగణిస్తోంది. శరీరంలోకి ప్రవేశించే డీయు రేణువలు చాలా వరకు విసర్జితాల ద్వారా బయటకు వెళ్లిపోతాయి. కొన్ని మాత్రం రక్తంలో కలిసే అవకాశం ఉంది. ఫలితంగా మూత్రపిండాలు దెబ్బతినవచ్చు. డీయూ తూటాలను గ్లౌజులు ధరించి మాత్రమే తాకాలని నిపుణులు చెబుతున్నారు. డీయూ షెల్స్‌ను 1991, 2003లో జరిగిన గల్ఫ్ యుద్ధాల్లో, కొసావోలో ఉపయోగించారు. వీటివల్ల ఆయా ప్రాంతాల్లో తీవ్ర సమస్యలు తలెత్తుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. 2003లో ఇరాక్‌పై అమెరికా సాగించిన యుద్ధంలో దాదాపు 10 వేల రౌండ్ల డీయూ తూటాలు వాడినట్లు కథనాలు వచ్చాయి. జనావాసాల వద్ద కూడా వీటిని ప్రయోగించినట్లు తెలిపాయి. ఇరాక్‌లోని 300 ప్రదేశాల్లో డీయూ తూటాల అవశేషాలను గుర్తించారు. వీటిని శుభ్రం చేయడానికి అప్పట్లోనే కనీసం 30 మిలియన్ డాలర్లు అవుతుందని అంచనా వేశారు. డీయూ ఆయుధాల్లో చాలా వరకు అవెకా ఆయుధాల్లో చాలా వరకు అమెరికా ప్రయోగించగా మిగిలినవి సంకీర్ణ సేనలు వాడినట్లు భావిస్తున్నారు. ఇరాక్ యుద్ధంలో అమెరికా 300 టన్నుల డీయూ వాడినట్లు రష్యా అధికారులు ఆరోపించారు. దీనివల్ల ఇరాక్‌లోని ఫలూజా నగరంలో హిరోషిమా, నాగసాకీని మించిన స్థాయిలో రేడియేషన్ ఉందని పేర్కొన్నారు. ఈ నగరం రెండో చెర్నోబిల్‌గా మారిందన్నారు. మరోవైపు తాము ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనేక ఆరోగ్య సమస్యలకు డీయూ ఆయుధాలే కారణమా అని అమెరికాలో పలువురు మాజీ సైనికులు సందేహాలు లేవనెత్తుతున్నారు. ఇరాక్, కొసావోలో క్యాన్సర్ కేసులు బాగా పెరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.




# పక్కా ప్రణాళిక రచించి..మ్యాపుతో వచ్చి అమెరికాలో మరోసారి కాల్పులు, ఆరుగురు మృతి

**నాష్‌విల్, మార్చి 28:** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. టెన్నిస్సే రాష్ట్రంలోని నాష్‌విల్‌లోని ఓ మిషినరీ పాఠశాలలో సోమవారం జరిగిన కాల్పుల్లో ముగ్గురు పిల్లలు సహా ఆరురుగు ప్రాణాలు కోల్పోయారు. ఆ ఘటనలో నిందితురాలు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ కాల్పులకు తెగబడేందుకు ఆ వ్యక్తి ముందుగానే సిద్ధమైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తి పేరు ఆడ్రే హాలే(28) అని పోలీసులు గుర్తించారు. ఆ వ్యక్తి లింగమార్పిడి చికిత్స చేయించుకున్నట్లు తెలుస్తోంది. దాంతో పోలీసులు హాలేని ౕఆమె' అని సంబోధిస్తుండగా, లింక్డిన్ ప్రొఫైల్ మాత్రం పురుషుడిగా సూచిస్తోంది. ఇది ఆకస్మికంగా జరిగిన షూటింగ్ కాదని పోలీసులు వెల్లడించారు. భారీస్థాయిలో కాల్పులకు ప్రణాళిక రచించినట్లు ఆ వ్యక్తి వద్ద లభించిన మెనిఫెస్టో, మ్యాప్‌ను బట్టి తెలుస్తోందన్నారు. తన ప్రణాళికలో పాఠశాల ఒకటని, ఇంకా పలు ప్రాంతాల్లో కాల్పులు జరపాలనుకున్నట్లు చెప్పారు. ఒకపక్కగా ఉన్న ప్రవేశ ద్వారం నుంచి పాఠశాలలోకి ప్రవేశించి, కాల్పులు జరుపుతూ భవనంలోకి వెళ్లినట్లు తెలిపారు.


# ఒక్కరోజులో కరోనా కేసులు 1569 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,07,525

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1569 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,07,525కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో 4,41,65,703 మంది కోలుకోగా 10,981 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# వడదెబ్బతో విద్యార్థి మృతి - రూ.115 కోట్లు పరిహారం చెల్లించిన యాజమాన్యం

**వాషింగ్టన్, మార్చి 28:** వడదెబ్బ తగిలి దాహంతో ఉన్న విద్యార్థికి గుక్కెడు నీళ్లు ఇవ్వడానికి యూనివర్సిటీ యాజమాన్యం నిరాకరించింది. దప్పిక తీర్చుకోవడం కోసం నీళ్లు అందించమని ప్రాధేయపడిని ఒక్క చుక్క కూడా అందించలేదు. దీంతో విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. తమ కుమారుడి మరణానికి యూనివర్సిటీ యాజమాన్యమే కారణమంటూ బాధిత కుటుంబం భారీ నష్టపరిహారం కోరింది. వివరాల్లోకి వెళితే అమెరికాలోని కెంటకీ యూనివర్సిటీలో 2020లో రెజ్లింగ్‌కు సంబంధించి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి బ్రేస్ అనే 20 యేళ్ల యువకుడు పాల్గొన్నాడు. రెజ్లింగ్ శిక్షణలో వడదెబ్బకు గురైన బ్రేస్ అస్వస్థతకు గురయ్యాడు. దాహం తీర్చుకోవడం కోసం నీళ్లు అడిగితే అక్కడున్న కోచ్‌లు నిరాకరించారు. ఇదంతా శిక్షణలో భాగమని, బ్రేస్‌కు మరెవ్వరూ నీళ్లి వ్వద్దంటూ కోచ్‌లు అడ్డుకున్నారు. డీహైడ్రేషన్‌కు గురైన బ్రేస్ మరణించాడు. కుమారుడి మరణానికి యూనివర్సిటీ యాజమాన్యమే కారణమని, తమ కుమారుడి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే మృతి చెందాడంటూ కుటుంబసభ్యులు కోర్టులో దావా వేశారు. దీంతో సదరు యూనివర్సిటీ 14 మిలియన్ డాలర్ల పరిహారం చెల్లించేందుకు అంగీకరించింది. అంటే భారత్ కరెన్సీలో రూ.115 కోట్లు.

# 'నటసింహం' అదిరేటి లుక్



నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ తాజాగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే..ఈ మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈచిత్రం తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లోఉంటుందని ఇప్పటికే దర్శకుడు క్లారిటీ ఇచ్చారు. ఇందులో బాలయ్య లుక్ కూడ సరికొత్తగా ఉంటోందని తెలుస్తోంది. తాజాగా ఆయనకు సంబంధించిన లుక్‌ను అభిమానుల వద్దకు తీసుకొచ్చారు. డిఫరెంట్ హెయిర్ స్టైల్‌లో వయసు మళ్లిన క్యారెక్టర్‌లో ఆయన కన్పిస్తున్నారు.. ఈచిత్రంలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. యంగ్ సెన్సేషన్ హీరోయిన్ శ్రీలీల బాలయ్య కూతురు పాత్రలోకన్పించనుంది.. బాలయ్య కెరీర్‌లో హయ్యస్ట్ బడ్జెట్ మూవీగా అక్టోబర్ లో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిసింది.

# ఆ ప్రేమ వల్లే ఇక్కడి దాకా.. బన్నీ ట్వీట్...

స్టైలిష్ స్టార్ మేకర్ అల్లు అర్జున్.. అంటే తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఎనలేనిక్రేజ్ ఉంది.. ప్రముఖ మెగా నిర్మాత అల్లు అరవింద్ కుమారుడిగా, హాస్యనటుడు పద్మశ్రీ గ్రహీత దివంగత అల్లు రామలింగయ్య మనుమడిగా సినీరంగంలోకి అడుగుపెట్టారాయన.. తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 1985లో వచ్చిన 'విజేత' సినిమాలో బాలనటుడిగా తెలుగు సినీ పరిశ్రమలోకాలు మోపి 2003లో ' గంగోత్రి'మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చారు.. మొదటి సినిమాతోనే ఆయన బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్నారు. ఆ తర్వాత ఆర్య, బన్నీ, హ్యాపీ, దేశముదురు, పరుగు, ఆర్య2 చిత్రాల్లో నటించిన తన టాలెంట్‌ను నిరూపించుకున్నారు. ఆపైన వేదం, వరుడు, బద్రీనాథ్ వంటి చిత్రాలు ఒకింత డిజాస్టర్లుగా మిగిలాయి.. అయితే ఆ తర్వాత జులాయి మూవీతో మళ్లీ హిట్ అందుకున్నారు. రేసుగుర్రం, ఎవడు, సన్నాఫ్ సత్యమూర్తి, సరైనోడు, అల వైకుంఠపురములో, పుష్ప చిత్రాలతో దేశవ్యాపఎనలేని క్రేజ్‌ను సొంతం చేసుకున్నారు. బన్నీ సినీరంగంలోకి ఎంట్రీ ఇచ్చి 20 సంవత్సరాలు పూర్తయింది.. ఇదే విషయాన్ని ఆయన ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.. ప్రేక్షకుల ఆదరాభిమానాలు, ప్రేమ వల్లే తాను ఈస్థితికి చేరుకున్నట్టు తెలిపారు.. ప్రేక్షకులతోపాటు తన అభిమానులు, ఇండస్ట్రీకిచెందిన తనవారందరికీ కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. భవిష్యత్తులోకూడ తనను ఆదరించాలని కోరారు.. బన్నీ పోస్ట్‌చేసిన ట్వీట్‌నుచూసిన అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. కంగ్రాట్స్, చాలా ఏళ్ల పాటు మీరు ఇలాగే స్టార్ హీరోగా కొనసాగు తారని కామెంట్ల రూపంలో పేర్కొంటు న్నారు. గ్లోబల్ ఐకాన్, ది పుష్ప రూల్ సినిమా కోసం వెయిటింగ్ అంటూ కామెంట్లు పెడుతు న్నారు. 'మీ హార్డ్ వర్క్ అండ్ డెడి కేషన్‌కు హ్యాట్సాఫ్' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా బన్నీ తన తాజా చిత్రం పుష్ప 2 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. పుష్ప మొదటి భాగాను మించి మరింత గ్రాండ్‌గా ఉండేలా క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ రూపొందిస్తున్నారు.. తాజాగా ఇందుకు సంబంధించి హీరో ఇంట్రడక్షన్ సాంగ్‌నుప్రత్యేక సెట్‌లోషూట్ చేసినట్టు తెలి సింది. త్వరలో రష్మిక సెట్‌లోకి జాయిన్ కానున్నారని సమాచారం.






**20 ఏళ్ల కెరీర్‌లో... విజయాల పరంపర**

# 'గార్గీ'తో అవార్డు దక్కించుకున్న భామ



సౌత్‌లో మనకున్న టాలెంటెడ్ నటీమణుల్లో సాయిపల్లవి ఒకరు.. లేడీ పవర్‌స్టార్ అంటూ అభిమానులు పేరు పెట్టుకున్నారు.. ఆ పేరుకు తగ్గట్టే ఆమె నిరూపించుకుంటోంది.. తాజాగా ముంబైలో జరిగిన క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల వేడుకలో సందడి చేసింది. గత ఏడాది'గార్గీ' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. అత్యుత్తమ నటనకు గానూ బెస్ట్ హీరోయిన్ అవార్డును అందుకుంది.. ఈ పురస్కారాన్ని స్వీకరించటానికి ఆమె రెడ్ కలర్ చీరలో మెరిసింది..దీనికి సంబంధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి.. ఇదిలా ఉండగా ఆమె తన తదుపరి చిత్రాలకు ఇంకా గ్రీన్‌సిగ్నల్ ఇవ్వక పోవటంపై అభిమానులు ఒకింత అసంతృప్తిలోఉన్నారని తెలిసింది. ఆమె త్వరలోగా ఏదో ఒక మంచి ప్రాజెక్టుతోప్రేక్షకుల ముందుకు రావాలని కోరుకుంటున్నారు.

# మహేష్ 28 తదుపరి అప్‌డేట్ అరోజే...



సూపర్‌స్టార్ మహేష్ బాబు హీరోగా, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'ఎస్ఎస్ఎంబి 28' ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. మహేష్‌ను ఇందులో ఊరమాస్ పాత్రలో చూపించబోతున్నారు. ఈ మూవీని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. పూజాహెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు.. మొదటి నుంచి అందరిలో ఆసక్తి పెంచేస్తోంది..ఈ మూవీ నుంచి తాజాగా సూపర్ స్టార్ మహేష్ బాబు ఫస్ట్‌లుక్‌ను సోషల్ మీడియాతో రిలీజ్ చేయగా, అనూహ్య స్పందన వచ్చింది. ఈమూవీని సంక్రాంతి కానుకగా తీసుకురా బోతున్నట్టు మేకర్స్ ప్రకటించారు.. ఈచిత్రం నుంచి తదుపరి అప్‌డేట్‌ను సూపర్‌స్టార్ కృష్ణ జయంతి రోజున రిలీజ్ చేస్తామని నిర్మాత నాగవంశీ తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా వెల్ల డించారు.. ఇప్పటికే రిలీజైన ఫస్ట్‌లుక్ తో ఫ్యాన్స్ ఎంజాయ్ చేస్తున్నారు.. రానున్న అప్‌డేట్ మరింత ఆసక్తి కల్గించేలా ఉంటుందని నాగవంశీ పోస్ట్‌ను ఫ్యాన్స్ వైరల్ చేస్తున్నారు.

# ఎన్టీఆర్, కొరటాల చిత్రానికి మరో హాలీవుడ్ టెక్నీషియన్...

ప్రముఖ దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ చేస్తున్నచిత్రం ఇటీవల ప్రారంభమైన సంగతి విదితమే.. ఆర్ఆర్ఆర్ వంటి సూపర్‌హిట్ మూవీ తర్వాత ఎన్టీఆర్ చేస్తున్న చిత్రమిదే .. ఈసినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి..ఈసినిమాలో బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా తెలుగులోకి ఎంట్రీ ఇవ్వబోతోంది.. అనిరుధ్ సంగీతం అందిస్తున్న ఈచిత్రంలో ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ కీలకపాత్రలోకన్పించనున్నారు. కాగా ఇటీవల ఈచిత్రంకోసం ఒక హాలీవుడ్ కొరియోగ్రాఫర్‌ను రంగంలోకి దించారు. అయితే ఇపుడు మరో హాలీవుడ్ టెక్నీషియన్‌ను తీసుకొస్తున్నారు. ఈసినిమాకు హాలీవుడ్ వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్‌ను రప్పించింది యూనిట్.. ఆక్వామాన్, జస్టిస్ లీగ్ బ్రాడ్ మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్ వంటి సినిమాలకు విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్‌గా వర్క్‌చేసిన బ్రాడ్ మినించ్ ఈచిత్రంలో కొన్ని కీలక సన్నివేశాలకు విఎఫ్ఎక్స్ సూపర్ విజన్ చేస్తారని తాజాగా యూనిట్‌అధికారంగా ప్రకటన చేసింది.. ఎన్టీఆర్30 చిత్రం ఒక కల్పిత ఐలాండ్ పోర్ట్‌సిటీలో సెట్ చేయబడిన యాక్షన్‌డ్రామాగా రూపొందిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈచిత్రం పాన్‌ఇండియాస్థాయిలో విడుదల కానుంది.. యువసుధ ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, హరికృష్ణ.కె నిర్మిస్తుండగా, నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పిస్తున్నారు..



# ఆద్యంతం థ్రిల్లింగ్, యాక్షన్ అంశాలు

మాస్ మహారాజా రవితేజ హీరోగా దక్ష నాగర్కర్, మేఘా ఆకాష్, పూజిత పొన్నాడ, ఫరియా అబ్దుల్లా, అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్లుగా తెరకెక్కిన తాజా చిత్రం రావణాసుర.. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా నిర్మిస్తున్నారు. ఈమూవీని యువ దర్శకుడు సుధీర్‌వర్మ తెరకెక్కిస్తున్నారు. అక్కినేని సుశాంత్‌కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే రిలీజైన సాంగ్స్, పోస్టర్లకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. కాగా మంగళవారం థియేట్రికల్ ట్రైలర్‌ను



గ్రాండ్‌గా విడుదల చేశారు..ముందుగా ఈట్రైలర్‌లో థ్రిల్లింగ్ యాక్షన్ అంశాలు ఎంతోబాగున్నాయి.. ఇక మాస్ మహారాజా,సుశాంత్‌తోపాటు పలువురు ఇతర నటుల లుక్స్, ఫైట్స్, బ్యాగ్రౌండ్ స్కోర్, విజువల్స్ ముఖ్యంగా డైలాగులు ఇలా అన్నీఅంశాలు ఆకట్టుకుంటున్నాయి..మొత్తంగా రావణాసుర ట్రైలర మంచియాక్షన్, థ్రిల్లింగ్ అంశాలతో ఆకట్టుకుంటోంది.. ఏప్రిల్ 7న ఈచిత్రం భారీస్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది.

# గంటలో ఏకంగా 6లక్షల లైక్స్

సౌత్‌స్టార్ భామ సమంత రూత్ ప్రభు.. ప్రస్తుతం తన తాజా చిత్రం 'శాకుంతలం' ప్రమోషన్లలో బిజీగా ఉన్నారామె.. కాగా ఇటీవల ఆమె స్వల్ప అనారోగ్యంతో మీడియాకు దూరంగా ఉన్నాం ప. అనారోగ్యంతో బాధపడ్డ ఆమె ఫేస్‌లో మార్పువచ్చిందనే కామెంట్లకు ఆమె కౌంటర్ ఇచ్చారు.



మళ్లీ తన పూర్వ రూపంలోని వచ్చి అభిమానులను సర్‌ప్రైజ్‌చేశారామె. శాకుంతలం ప్రమోషన్స్‌లో సమంత చాలా యాక్టివ్‌గా కన్పించారు.. ఆమె అందం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. సమంత తాజా ఫొటోలు ఇపుడు ఫ్యాన్స్‌ను అలరిస్తున్నాయి.. తాజాగా ఆమె తెల్లటి డ్రెస్‌లో క్యూట్ లుక్స్‌తో ఉన్న ఫొటోలను షేర్ చేశారు.. సమంత షేర్ చేసిన ఫొటోలను అభిమానులు తెగవైరల్ చేస్తున్నారు.కాగా ఇన్‌స్టాలో ఈ ఫొటోలు షేర్‌చేసిన గంటలోనే ఏకంగా 6లక్షల లైక్స్ వచ్చిపడ్డాయి.. తమ అభిమాన హీరోయిన్‌ను ఇంత క్యూట్‌గా చూసి ఎన్నాళ్లయిందో అంటూ ఫ్యాన్స్ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

# కమర్షియల్ వైపు చూపు!

ఇండస్ట్రీ ముద్దుగుమ్మ 'మహానటి' కీర్తి సురేష్ నటనా విశ్వరూపం తెలిసిందే.. ఎలాంటి పాత్రలైనా అలవోకగా చేస్తుందనే పేరుతెచ్చుకుంది. కాగా ఇటీవల ఆమె చేస్తున ఫొటోషూట్లు ఆమాంతంగా ఆసక్తికరంగా మారాయి.. సర్కారువారిపాట చిత్రంలోఓ మోస్తరు స్కిన్‌షో చేసిన ఈభామ ఒకింత మారిందనే టాక్ విన్పిస్తోంది..అంతేకాదు క్లీవేజ్ షో చేసిన ఫొటోలను షేర్ చేసిన ఈ భామ ఆ విషయాన్ని చెప్పకనే చెబుతున్నాయి.. తాజా గా దసరా చిత్రం ప్రమోషన్లలో బిజీగాఉంది.. ఈ ఈసినిమాకు సంబంధించి ప్రమోషన్లలో అందాల ఆరబోత డ్రెస్‌ల్లో దర్శన మిస్తూ అందరి దృష్టికి ఆకర్షిస్తోంది. కాగా దసరా చిత్రంలో డీగ్లామర్ రోల్ చేసిన ఈ ముద్దుగుమ్మ ఈచిత్రంపై ఎన్నో హోప్స్ పెట్టుకుందట.. ఏదెలా ఉన్నా ఈ 'మహానటి' మెల్లగా కమర్షియల్ చిత్రాల హీరోయిన్‌గా దారిపడుతోందనే కామెంట్స్ లేకపోలేదు.



# ఇంట్లో ప్రత్యేక పూజలు...



టాలీవుడ్ అందాల భామ నిధి అగర్వాల్... తాజాగా ఆమె తన ఇంట్లో పూజలు చేస్తున్న ఫొటో ఒకటి వైరల్‌అయ్యింది.. ఉపవాసం ఉండి మరీ ఈపూజలు నిర్వహించినట్టు తెలిసింది.. గులాబీ రంగు దుస్తుల్లో ఆమె కన్పించింది.. ఈసందర్భంగా ఆమె రాజశ్యామల అనే పూజల చేసినట్టు తెలిసింది.. కెరీర్ పరంగా చూస్తే 'సవ్యసాచి'సినిమాతో అమ్మడు ఎంట్రీ ఇచ్చింది.. ఆ తర్వాత మిస్టర్ మజ్ను, ఇస్మార్ట్ శంకర్ వంటి చిత్రాల్లో నటిం చింది. వీటిలో ఇస్మార్ట్ శంకర్ బ్లాక్‌బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ తాజా చిత్రం 'హరిహర వీరమల్లు' చిత్రానికి ఎంపికైంది.. ఇది ఆమెకు లక్కీఛాన్సే అంటూ కామెంట్లు విన్పిస్తున్నాయి..

# త్వరలో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా..



యంగ్ అండ్‌టాలెంటెడ్ హీరో సత్యదేవ్ హీరోగా, గోపీగణేష్ పట్టాభి దర్శకత్వంలోరూపొదిన చిత్రం గాడ్సే.. యాక్షన్‌థ్రిల్లర్‌గా తెరకెక్కింది..సికెస్క్రీన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ ఈచిత్రాన్నినిర్మించారు. ఈచిత్రంలోఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటించింది.. గత ఏడాది థియేటర్లలో విడుదలైంది.. ఇపుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకుల వద్దకు రాబో తోంది.. ఈచిత్రంలోత్వరలో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఈటీవీలో ప్రసారంకానుంది..శాండీ అద్దంకి ఈ చిత్రానికి సంగీతం అందించారు.నాగబాబు, బ్రహ్మాజీ కీలక పాత్రల్లో నటించారు.

# ఆ బాధ్యతకు నేను కట్టుబడి ఉంటా



జీవితంలో పెళ్లి అనేది ఓ బాధ్యత.. ఆ బాధ్యతకు నేను కట్టుబడి ఉంటాను అంటూ నర్మగర్భంగా చెప్పింది హాట్ బ్యూటీ హనీరోజ్.,, వీరసింహారెడ్డి సినిమాతో పాపులర్ అయిన ఈ బ్యూటీ అందానికి ఫాలోయింగ్‌అంతా ఇంతాకాదు.. ఈచిత్రం హిట్ అయిన నాటి నుంచి తెలుగులో ఈభామ మరింత పాపులర్ అయ్యింది.. ఒక్క సినిమాతోనే బోలెడంత గుర్తింపు తెచ్చుకుంది.. కాగా టాలీవుడ్‌లో చాలా ఏళ్ల క్రితమే ఈ భామ లాంచ్ అయ్యింది. ఆలయం అనే చిత్రంతో తెలుగులో తొలుత పరిచయంఅయ్యింది.. ఆపై ఈ వర్షం సాక్షిగా.. అనే సినిమాలో నటించింది.. మళ్లీ ఎనిమిదేళ్ల తర్వాత వీరసింహారెడ్డి చిత్రంతోకన్పించింది.. ఈ నేపథ్యంలో ఈ భామ తాజాగా ఓ శుభ'వార్త' చెప్పింది.. పెళ్లికి సిద్ధంగా ఉన్నానంటూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. మంచి వరుడుకోసం వెతుకుతున్నానని పేర్కొంది.. ప్రస్తుతం మాలీవుడ్‌కే పరిమితమైన ఈ వయ్యారి మళ్లీ తెలుగు సినిమాల వైపు ప్రయత్నాలు చేస్తోంది.



## బిజెపి ఎచ్చెర్ల కన్వీనర్‌గా ఎన్ఇఆర్

రణస్థలం, మార్చి 28 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ఎచ్చెర్ల కన్వీనర్‌గా నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్) నియమితులయ్యారు. నియామక జాబితానుఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు మంగళవారం విడుదల చేశారు. ఎన్ఇఆర్ బిజెపి ఎచ్చెర్ల కన్వీనర్‌గా నియమాకంకావడం పట్ల నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ నియోజకవర్గంలో బిజెపార్టీ మరింత బలమైన పార్టీగా మారతోందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు

## ఎన్ఇఆర్‌కు అభినందనలు తెలిపిన గురునాథ్‌రెడ్డి

రణస్థలం, మార్చి 28 ప్రభాతవార్త



నూతనంగా భారతీయ జనతా పార్టీ ఎచ్చెర్ల కన్వీనర్‌గా నియమితులైన నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్)ను మంగళవారం ఆపార్టీసీనియర్ నాయకులు జీరు గురునాద్‌రెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. ఎన్ఇఆర్ ఆధ్వర్యంలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో బిజెపార్టీ మరింత బలోపేతమై రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం సాధిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకుడజీరు సూరప్పన్న తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి పైపులైన్లకు మరమ్మత్తులు

రణస్థలం, మార్చి 28 ప్రభాతవార్త

వేసవి కారణంగా తాగునీటి సమస్య పరిష్కరించే దృష్ట్యా జెఆర్‌పురం సర్పంచ్ బవిరి రమణ ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వకాలనీ మెయిన్‌రోడ్డులోఉన్న రెండు చోట్ల మంచినీటి కొళాయి పైపులైన్లకు మరమ్మత్తులు చేపట్టారు. వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య ఏర్పడకుండా ముందస్తుగమరమ్మత్తులు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆదినా రాయణ, మోడల్ స్కూల్ చైర్మనటి బ్రహ్మజి, సహదేవా, తవుడు, 5వ వార్డు మెంబర్ సత్యం పాల్గొన్నారు.

## భగవద్గీత వాల్యూస్ ఒలింపియాడ్ విజేతలుగా చరిష్మా, గీతామాధురి

నరసన్నపేట, మార్చి 28 ప్రభాతవార్త




భగవద్గీత వ్యాల్యూస్ ఒలింపియాడ్ కాంపిటేషన్ ఇస్కాన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శ్రీ రాధాకృష్ణ ఆధ్యాత్మిక కేంద్రం నరసన్నపేట వారు నిర్వహించిన భగవద్గీత పోటీలలో నరసన్నపేట నియోజకవర్గం స్థాయిలో విజ్ఞాన్ విద్యానికేతన్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు అప్పర్ కేటగిరిలో మొదటి విజేతగా మూకళ్ల చరిష్మా రూ.5వేలు విలువ కలిగిన స్మార్ట్ వాచీతో పాటు ఇంటర్నేషనల్ సర్టిఫికేట్‌తో గెలుపొందడం జరిగింది. లోవర్ కేటగిరిలో మూకళ్ల గీతామాధురి మొదటి విజేతగా రూ.850 లు విలువ చేసిన పెన్‌డ్రైవ్ మరియు ఇంటర్నేషనల్ సర్టిఫికేట్ గెలుపొందడం జరిగింది. ద్వితీయ స్థానంలో ఇప్పిలి కృష్ణ వైశాలి నంద మరియు దండుపాటి నితీష్‌లు గెలుపొందారు. వారికి శ్రీకృష్ణ బుక్ మరియు ఇంటర్నేషనల్ సర్టిఫికేట్‌తో ఇస్కాన్ సంస్థ వారు ఆశీర్వదిస్తూ బహుకరించడం జరిగింది. నిరంతరం భగవద్గీతపై అవగాహన కలిగిస్తూ పిల్లల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందించే విద్యా సంస్థగా కృషి చేస్తుందని, చిన్నారులు చూపించిన ప్రతిభ చాలా ఆనందదాయకమని స్కూల్ హెచ్ఎం కొనియాడారు. విజేతలందరినీ విజ్ఞాన్ విద్యానికేతన్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆమదాలవలస బిజెపి నియోజకవర్గం కన్వీనర్‌గా పేడాడ

ఆమదాలవలస, మార్చి 28 ప్రభాతవార్త



ఆమదాలవలస నియోజకవర్గం బిజెపి కన్వీనర్‌గా పేడాడ సూరపునాయుడును నియమిస్తూ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు ఉత్తర్వులు విడుదల చేశారని సూరపునాయుడు తెలిపారు. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 36 మంది నియోజకవర్గ కన్వీనర్లును నియమిస్తూ ఉత్తర్వులు వచ్చాయని తెలిపారు. తనకు ఇచ్చిన పదవితో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తనకు పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వంతెన పూర్తయ్యేదెప్పుడో?

గార, మార్చి 28 ప్రభాతవార్త



గార, వనిత మండలం మధ్య వంశధార నదిపై నిర్మాణానికి గత తెలుగుదేశం పార్టీ హయాంలో 76 కోట్ల రూపాయలతో నిధులతో అప్పటి శాసనసభ్యులు గుండ లక్ష్మిదేవి, బగ్గు రమణమూర్తి శంకుస్థాపన చేశారు. అప్పట్లో పనులు చకచకా జరిగి ఫిల్లర్లు వేశారు. ఆ తరువాత ఎన్ని కల కోడ్ రావడంతో పనులు నిలిచాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు పనులు జరగలేదు. ఇటీవల మంత్రి ధర్మాన చొరవతో పనులు ప్రారంభమైనా ఆ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. దీనికి ప్రధాన కారణ ం బిల్లుల చెల్లింపులో జాప్యం. ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగితే గార, పోలాకి, నరసన్నపేట, సంతబొమ్మాళి మండలాలకు ఎంతో ఉపయోగం కలుగుతుంది. ఇప్పటికైనా ఈ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడు మండల సమావేశం

గార, మార్చి 28 ప్రభాతవార్త

గార మండల సర్వసభ్య సమావేశం నేడు బుధవారం జరుగనుందని ఎంపిడిఒ శిమ్మ రామ్మోహనరావు తెలిపారు. ఎంపిపి గొండు రఘురాం అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## పాలతలగాంలో గడపగడపకు దువ్వాడ

సంతబొమ్మాళి, మార్చి 28 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, పాలతలగాం పంచాయతీలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం ఒక్కొక్క ఇంటికి ఎన్నెన్ని సంక్షేమ పథకాలు అందించారో వివరించారు. అలాగే ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారు. అలాగే వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. పేద వర్గాల కోసం పాటు పడుతున్న జగన్మోహన్‌రెడ్డిని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఆర్.హెచ్.పురంలో లబ్ధిదారులకు ఇచ్చిన ట్రాక్టర్‌ను నడిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళింగ జెడ్పీటిసి దువ్వాడ వాణి, పిఏసిఎస్ అధ్యక్షులు కెల్ల గోవింద్, వైస్ ఎంపిపి ప్రతినిధి నక్క భీమారావు, మెడి భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ నక్కిట్ల అప్పన్న, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళి ఆదర్శ పాఠశాలలో వార్షికోత్సవం

సంతబొమ్మాళి, మార్చి 28 ప్రభాతవార్త



సంతబొమ్మాళి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మంగళ వారం వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నుంచి ప్రమోషన్ పొందిన ఇద్దరు ఉపాధ్యా యులు సత్యనారాయణ, కొన్న సన్యాసిలను ఘన సన్మా నం చేశారు. తదుపరి పాఠశాలలో ఒలింపియాడ్ పరీక్షల్లో ప్రతిభ పొందిన విద్యార్థులకు సర్టిఫికేట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జలుమూరు చిన్నవాడు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బరాటం కామరాజు, హెచ్ఎం డాక్టర్ రామారావు, గోవిందరాజులు, లక్ష్మిన వెంకటరమణ, సుదర్శనరావు, లింగరాజు, రోజారమణి, భవాని, రజిని, మయూరి, శ్వేత మరియు మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయండి


మందస, మార్చి 28 ప్రభాతవార్త



మండలంలో హరిపురం గ్రామంలో తెలుగుదేశంపార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతంగా చేయాలని తెలుగుదేశం పార్టీమండల అధ్యక్షులు భావన దుర్యోధన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి లక్ష్మన్న మంచి రామన్న విగ్రహాల వద్ద తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుగుతుందని దుర్యోధన తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలలో రాజకీయ చైతన్యానికి నాంది పలికిన తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరగాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎన్‌టిఆర్ అభిమానులు కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భావన దుర్యోధనతోపాటు తమ్మినేని ధనుంజయ, లబ్బ రుద్రయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుళ తరగతి బోధన బాగుంది

మందస, మార్చి 28 ప్రభాతవార్త



మండలంలో భోగాబంద, కుల్లోగాం, కొండపల్లి ప్రాథమిక పాఠశాలలను మరియు బసవసాయి గిరిజన ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యాశాఖాధికారి మరివాడ లక్ష్మణరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు హాజరు పట్టీలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏకోపాధ్యాయ పాఠశాలలైన కుల్లోగాం, భోగాబంద పాఠశాలల్లో బహుళ తరగతి బోధన ఒకటవ తరగతి నుంచి 5 తరగతి వరకు బాగుందన్నారు. ఆ దే విధంగా ప్రభుత్వం సరఫరా చేసిన శానిటరీ వస్తు వులను మరియు బ్యాటమ్ క్లీనర్స్ ఏవిధంగా ఉపయోగించాలని ప్రాక్టికల్ ద్వారా ఆయాలకు వివరించారు. మండల విద్యాశాఖాధికారి లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టి ఉపాధ్యాయులు పెట్టాలని తెలిపారు. విద్యార్థులకు మంచి నైతిక విలువలు నేర్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓతో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీనీలమణి దుర్గ ఆలయ గ్రామదేవత వార్షికోత్సవం

సారవకోట, మార్చి 28 ప్రభాతవార్త

బుడితి గ్రామం (కిమిడి పంచాయతీ)లో ఉన్న శ్రీనీలమణి దుర్గ గ్రామదేవత ఆలయం మొదటి వార్షికోత్సవం ఘనంగా గ్రామస్తులు నిర్వహించి అన్నదానం ప్రసాదించారు. రాత్రి వినోద కార్యక్రమం కళాకారులచే ప్రదర్శించబడ్డాయి. ఈ కార్యక్రమాలు బుర్ర వంశీమోహన్, సొరదుల దంపతులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

కొత్తూరు, మార్చి 28 ప్రభాతవార్త



కొత్తూరు-శ్రీకాకుళం రోడ్డు మార్గంలోని సాంఘిక సంక్షేమశాఖ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మంగళవారం పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ఆకస్మిక సందర్శన చేశారు. ఇటీవల కురిసిన కుండపోత వర్షాలకు పలుమార్లు వసతి గృహంలోకి వరదనీరు చేరి జలమయమై వసతి గృహానికి చెందిన విద్యార్థులు సిబ్బంది నానా అవస్థలు పడిన విషయం పాఠకులకు తెల్సిందే. ఈ మేరకు విషయాన్ని తెలుసుకున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కొత్తూరుకు చెందిన వైకాపా నేతలతో వచ్చి విద్యార్థులతో నేరుగా మాట్లాడి జరిగిన విషయాలను విద్యార్థుల ద్వారా తెలుసుకుని మనస్తాపం చెందినట్లు స్థానిక వైకాపా నేతలు మీడియాకు తెలియజేశారు. విద్యార్థులతో మాట్లాడిన తర్వాత వసతి గృహాన్ని పరిశీలించారు. అనంతరం వసతి గృహానికి చెందిన పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట కొత్తూరు మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, వైకాపా మండల ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు, పారాపురం ఎంపిటిసి వనుము లక్ష్మీనారాయణ, మెట్టూరు బిట్ 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, మెట్టూరు ఉపసర్పంచ్ మొజ్జాడ చక్రపాణి, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, ఎంఇఒ బోయిన శ్రీధర్, కొత్తూరు ఎస్సై మురపాక గోవింద, ఎస్సీ బాలుర వసతి గృహం వార్డెన్ పి.ఉమాశంకర్‌తో సహా విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

కొత్తూరు, మార్చి 28 ప్రభాతవార్త



ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలోకి నీరు చేరి హాస్టల్ విద్యార్థులు పడిన అవస్థలు గురించి అందరికీ తెల్సి ఇన విషయమే. ఈ మేరకు విషయాన్ని తెలుసుకున్న కొత్తూరు ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ఆదేశాల మేరకు మంగళవారం చింతాడ వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులు పడుతున్న అవస్థలు పట్ల చలించి మానవతా దృక్పధంతో హాస్టల్‌లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న 37 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో దుప్పట్లును పంపిణీ చేశారు. చింతాడ అందజేసిన దుప్పట్లును పంపిణీ చేశారు. చింతాడ అందజేసిన దుప్పట్లును తీసుకున్న ఎస్సీ హాస్టల్ విద్యార్థులు మరియు హాస్టల్ వార్డెన్ మరియు సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేశారు. వీరితోపాటు హాస్టల్ విద్యార్థుల అవ స్థలు పట్ల స్పందించిన చింతాడ తీరుకు మండలంలో సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. కార్యక్రమంలో కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, మెట్టూరు బిట్ 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, పిఎసిఎస్ డైరెక్టర్ కుంచాల నూకరాజు, హాస్టల్ వార్డెన్ పి.ఉమాశంకర్‌తో సహా 37 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బాధ్యత అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతూ....

మెళియాపుట్టి, మార్చి 28 ప్రభాతవార్త



గత కొంత కాలం నుంచి మా పెద్దపద్మాపురం గ్రామంలో గల రెండు అంగన్వాడీ కేంద్రాలలో ఫ్యాన్లు లేకపోవడం వల్ల వేసవికాలంలో పిల్లలు వేసవి తాపానికి గురై చాలా ఇబ్బందులు పడుతున్నారని అంగన్వాడీ సిబ్బంది మరియు పర్యవేక్షకురాలు పుణ్యావతి గ్రామసభల్లో ప్రస్తావించడంతో వారి అభ్యర్ధన మేరకు అంగన్వాడీ 2 సెంటర్‌కు మన గ్రామ కుటుంబ సభ్యులైన బైపోతు సత్యం ఒక ఫ్యాన్, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అలాగే అంగన్వాడీ సెంటర్ 1కు మన గ్రామ కుటుంబ సభ్యులైన దుబ్బ లోకేశ్వరరావు ఒక ఫ్యాన్‌కుస్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఊరు బాగుంటే మనం బాగుంటాం, మనం బాగుంటే మన ఊరు బాగుంటుందని సహృదయంతో ఆర్థికసహాయం అందించారు. ఇటువంటి మహత్తరమైన కార్యక్రమానికి సహాయం అందించి గ్రామం పట్ల మమకారాన్ని చాటుకున్న వీరిరువురిని మా గ్రామ ప్రజలు తరపున అంగన్వాడీ సిబ్బంది తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## మండల పరిషత్ నిధులతో పంచాయతీ అభివృద్ధి పనులు

పాతపట్నం, మార్చి 28 ప్రభాతవార్త



పాతపట్నం మేజర్ పంచాయతీలోని రామ మందిరం వీధిలో సిసిరోడ్డు నిర్మాణం కోసం సుమారు 5లక్షల మండల పరిషత్ నిధులతో మంగళవారం ఎం పీటీసీ 2 కొండల ఎరకయ్య పనులు ప్రారంభించగా స్థానిక సర్పంచ్ శిర్ల వేణుకుమారి, ప్రతినిధి జోగారావు, వైసీపీ నాయకులు శిర్ల ప్రభాకరరావు, పం చాయతీ ఈఓ కూర్మారావు దగ్గరుండి పనులు ప్రారంభించారు. దీని పట్ల ఆ వీధి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే జగనన్న లక్ష్యం

పాతపట్నం, మార్చి 28 ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రతి మహిళలను మహారాణిగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో మహిళా సమస్య వారి ఆధ్వర్యంలో సోమవారం వైఎస్సార్ ఆసరా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 78.94లక్షల మంది లబ్ధిదారులకు 6419.89 కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందించి పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు బాసటగా నిలిచారని అన్నారు. పాతపట్నం నియోజకవర్గం పరిధిలో మొత్తం 47,431 మంది లబ్ధిదారులకు 25.40 కోట్ల రూపాయల ఆర్థిక సాయం చేకూరిందని తెలిపారు. నియోజకవర్గస్థాయిలో జరిగిన ఈ కార్యక్రమానికి ముందుగా ఆమె ఐసిడిఎస్ వారుఏర్పాటు చేసిన ప్రకృతి అందించిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలన కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మహిళలకు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది మహిళలు, ఐదు మండలాల నుంచి వెలుగు సిబ్బందితో పాటు ఎంపీపీలు, జెడ్పీటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎఎంసి చైర్మన్లు, పిఎసిఎస్ అధ్యక్షులు, సుర్పంచ్‌లు, వైస్ సర్పంచ్‌లు, ఐసిడిఎస్ పిఓలు, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, వైసిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

పాతపట్నం, మార్చి 28 ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సమన్వయ అధికారి జి.గ్రేస్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థిని యొక్క స్టడీని పరిశీలించారు. అనంతరం రాత్రిపూట విద్యార్థులతో కలిసి నిద్రపోయారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.అర్చన, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

ఆమదాలవలస, మార్చి 28 ప్రభాతవార్త



విద్యార్థి దశ నుంచే విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొని మంచి పేరు తెచ్చుకోవాలని చిట్టివలస సర్పంచ గుజ్జల జగదీశ్వరి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ జలుమూరు రవిబాబు ఆధ్వర్యంలో చిట్టివలస గ్రామంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చిట్టివలస సర్పంచ్ గుజ్జల జగదీశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎస్‌విఎల్ నారాయణరావు, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ జె.వెంకటేశ్వరరావు, ఎస్.నరసింగరావు, చంద్రశేఖర్, పెంటయ్య అధ్యాపకులతో పాటు వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. సర్పంచ్ ప్రసంగిస్తూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు సేవ కార్యక్రమాల్లో పాల్గొని మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. గుజ్జల లక్ష్మణరావు ప్రసంగిస్తూ మా గ్రామంలో ఈ జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరం ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని గ్రామంలో విద్యార్థిని, విద్యార్థులు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం వలంటీర్లు స్వచ్ఛభారత్ నిర్వహించారు.

## సభాపతి, మంత్రి, ఎమ్మెల్యే పదవులకేనా... ప్రజా సమస్యల కోసం కాదా..?

ఆమదాలవలస, మార్చి 28 ప్రభాతవార్త

ఆమదాలవలస టు శ్రీకాకుళం రోడ్ల కొరకు మానవహారం చేస్తూ నిరసన తెలిపిన ఆమదాలవలస నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు. రహదారిపై రోజుకు కొన్ని వేల మంది ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు అయినా ఒక పక్క ఆమదాలవలస నియోజకవర్గంలో (సభాపతి) తమ్మినేని సీతారాం, మరోవైపు శ్రీకాకుళంలో (కేబినేట్ రెవెన్యూ మంత్రి) ధర్మాన ప్రసాదరావు ప్రజల సమస్యలు పట్టించుకోకపోవడం దీనికి కారణం కూడా గుత్తేదారులు దగ్గర కమిషన్ ఆశిస్తున్నారని సమాచారం. ఇవి అన్ని పక్క పెట్టి మీరు వెంటనే వారం రోజుల్లో రోడ్డు పనులు మొదలు పెట్టకపోతే ప్రజలందరి తరపున జనసేన పార్టీ నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేయడానికి వెనుకాడనని అన్నారు. రోజు 10నుంచి 15 ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే గర్భిణీ స్త్రీలు, ఉద్యోగులు, విద్యార్థులు కూడా ఇబ్బంది పడుతున్నారని తొందరగా పనులు మొదలుపెట్టాలని జనసేన పార్టీ నుంచి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు పైడి మురళిమోహన్, గణేష్, కోటేష్, ధనుంజయరావు, బాలకృష్ణ, యశ్వంత్, తవిటినాయుడు, రాధాకృష్ణ, శ్రీధర్, నాయుడు పాల్గొన్నారు.

## సిట్రోయెన్ నుంచి కొత్త ఈ-సి3 ఆల్-ఎలక్ట్రికిక్ కార్

సరుబుజ్జిలి, మార్చి 28 ప్రభాతవార్త

సిట్రోయెన్ ఇండియా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న కొత్త సిట్రోయెస్ ఈ-సి 3 ఆల్-ఎలక్రిక్‌ను ప్రత్యేక పరిచయ ధరతో విడుదల చేసింది. ఈ పూర్తి బీఈవి బి-హాచ్ సి-క్యూబ్డ్ ఫ్యామిలీ వాహనాలకు చెందినది. తమిళనాడులోని తిరువళ్లూరులోని దాని తయారీ కేంద్రంలో తయారు చేయబడింది. కొత్త సిట్రోయెన్ ఈ-సి3 ఆల్-ఎలక్ట్రికల్ డెలివరీలు బి2బి, బి2సి విభాగానికి మార్చి నుంచి దేశవ్యాప్తంగా లా మైసన్ సిట్రోయెన్ ఫిజిటల్ షోరూంల ద్వారా అమ్మకాలు ప్రారంభమవుతాయి. సిట్రోయెన్ ఇండయా బ్రాండ్ హెడ్ సౌరభ్ వత్స మాట్లాడుతూ తెలివైన కంఫర్ట్ మరియు కూల్‌ఉత్పత్తి ప్రతిపాదనలను ఆస్వాదించే యువ, ప్రగతిశీల కస్టమర్ల కోసం మేము కొత్త సిట్రోయెన్ ఈ-సి3 ఆల్-ఎలక్ట్రిక్‌ని విడుదల చేశామన్నారు. భారతీయ వాహన వినియోగదారుల కొరకు వారి ప్రత్యేక అవసరాలు ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని వాహనం అభివృద్ధి చేయబడిందని, ప్రఖ్యాత సిట్రోయెన్ అడ్వాన్స్‌డ్ కంఫర్ట్‌తో సమర్ధవంతమైన ఇ-పవర్ ట్రెయిన్‌తో కలిపి, కొత్త సిట్రోయెన్ ఈ-సి3 ఆల్ ఎలక్ట్రిక్ ప్రైవేట్ కస్టమర్‌లు ఫ్లీట్ ఆపరేటర్‌ల అంచనాలను అందుకోగలదని చెప్పార

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

కోటబొమ్మాళి, మార్చి 28 ప్రభాతవార్త



తన సుదూర పాదయాత్రలో డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిలబెట్టుకున్నారని జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు అన్నారు. మంగళవారం తన స్వగ్రామం కొత్తపల్లిలో డ్వాక్రా మహిళల ఆసరా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ఆసరా పథకం వలన మహిళా సాధికారితమరింత మెరుగుపడి గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల యొక్క ఆర్థిక పురోగతికి దోహదపడుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు రుణ విముక్తుల్ని చేసేందుకు వైఎస్సార్ ఆసరా పథకాన్ని శ్రీకారం చుట్టారన్నారు. 42 సంఘాల్లోని 453 మంది డ్వాక్రా మహిళలకు ఆర్థిక లబ్ధి చేకూరే చెక్కును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మాళి ఇందు, ఎంపీటిసి ప్రతినిధి పంకు రాము, సిసిలు, పిఎఫ్‌లు, సచివాలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నవారిలోఉన్నారు.



## బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా నిర్మలారెడ్డి

ఇచ్ఛాపురం, మార్చి 28 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్‌గా బుద్దాల నిర్మలారెడ్డిని నియమించారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యురాలుగా ఉన్న నిర్మలారెడ్డి పార్టీకి చేసిన సేవలు గుర్తిస్తూ కన్వీనర్‌గా నియమించడం పట్ల పార్టీ జాతీయ అధ్యక్షులు జెపినడ్డా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా, రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, జిల్లా అధ్యక్షులు భిర్లంగి ఉమామహేశ్వరరావు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు పార్టీ ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని, నియోజకవర్గంలో బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు.

## ఆసరాతో మహిళలకు బాసట

ఇచ్ఛాపురం, మార్చి 28 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందజేసిన ఆసరా పథకంతో మహిళలకు బాసటగా నిలిచిందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలం పరిధిలో వైఎస్సార్ ఆసరా కింద మూడో విడత నిధులు విడుదల కావడంతో తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో భారీ విజయోత్సవ సభ నిర్వహివంచారు. గత ప్రభుత్వం పసుపుకుంకుమ పేరుతో రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మూడు విడతలుగా రుణమాఫీ చేస్తున్నారని అన్నారు. అనంతరం చెక్కును అందజేశారు. సిఎం చిత్రపటానికి పాలాభిషేకంచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపిపి బోరపుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, వైస్ ఎంపిపి దువ్వు వివేకానందరెడ్డి, ఎఎంసి వైస్‌చైర్మన్ యలమంచిలి నీలయ్య, పిట్ట మామయ్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోండి

ఇచ్ఛాపురం, మార్చి 28 ప్రభాతవార్త



ప్రస్తుత వేసవి సీజన్‌లో గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలు నిర్వహిస్తున్న దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలకరాజ్యలక్ష్మి అన్నారు. చైర్‌పర్సన్ చాంబర్‌లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంచినీటి సరఫరా, వీధిదీపాలు, శానిటేషన్, ఇంజనీరింగ్ అంశాలపై కమిషనర్ ఎన్.రమేష్, ఇన్‌చార్జ్ ఎఇలు పృధ్వీ, కామేష్, ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రతో చర్చించారు. బోరు మోటార్లు మరమ్మతులు చేయాలని అదనంగా అందుబాటులో ఉంచుకోవాలని, క్లోరినేషన్ చేయాలని చెప్పారు. వీధిలైట్లుపై నిత్యం పర్యవేక్షణ నిర్వహించాలని అన్నారు. వీధిలైట్లు అదనంగా కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలని అన్నారు. డంపింగ్‌యార్డులో 15వ ఆర్థిక సంఘం నిధులతో బోర్‌వెల్‌వేసినట్లు చెప్పారు. మిగిలిన పనులకు టెండర్లు పిలిచినట్లు అంచనాలు తయారు చేసినట్లు తెలిపారు. కాలువలపై కవర్‌స్లాబ్‌లు వేయాలని సూచించారు.

## ఏళ్ల నాటి కల నెరవేరింది

కోటబొమ్మాళి, మార్చి 28 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఏళ్ల నాటి కల నెరవేరిందని మండలంలోని దంత పంచాయతీ సర్పంచ్ గొండు చాందిని మురళి మసాహెబ్‌పేట పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మరియు రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజులు అన్నారు. దంత పంచాయతీ పరిధి దాసరిపేట గ్రామం నుంచి కమలనాభపురం గ్రామానికి వెళ్లే నూతన రహదారి పనులను మంగళవారం చేపట్టారు. ఎన్నో ఏళ్లుగా ఎన్నో ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా ఈ రెండు పంచాయతీల మధ్య అతి కొద్ది రహదారిని నిర్మించలేకపోవడం విచారకరమన్నారు. రహదారి పూర్తయితే మండల కేంద్రం కోటబొమ్మాళి వెళ్లేందుకు ప్రయాణదూరం తగ్గుతుందని అన్ని గ్రామాలకు రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ రహదారి నిర్మాణం జరిగితే దంత ఎంపిటిసి పరిధిలోని పలు గ్రామాలకు రవాణా సౌకర్యం సులభతరమవుతుందన్నారు. ఈ రహదారి మంజూరికి సహకరించిన నరసన్నపేట నియోజకవర్గం సీనియర్ శాసనసభ్యులు, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసు వ్యక్తిగత సహాయకులు గొండు మురళికి వీరంతా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దండుపాటి తిరుపతిరావు, దంత మాజీ ఎంపిటిసి ప్రతినిధి చల్ల తిరుపతిరావు, వెలమల కుమార్, తదితరులు ఉన్నారు.

## స్మశాన వాటికలకు స్థలాలు పరిశీలన

కోటబొమ్మాళి, మార్చి 28 ప్రభాతవార్త



మండంలోని పలు గ్రామాల్లో ఎస్టీల స్మశాన వాటికల కోసం స్థలాలను టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఇటీవల తమ కులస్తులకు స్మశాన వాటికలు లేక దహన సంస్కారాలకు ఇబ్బందులు పడుతున్నామని ఆ కులస్తులు ఇటీవల సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో ఆయన తహశీల్దార్ ఈశ్వరమ్మతో కలిసి నారాయణవలస, దుప్పిలపాడు, శ్రీజగన్నాధపురం, జియ్యన్నపేట గ్రామాల్లో స్థలాలను పరిశీలించారు. ఈ పరిశీలనలో ఈయనతో పాటు ఆర్ఐ శివ, కార్యదర్శి రమేష్, రెవెన్యూ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

## హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలంటూ వినతిపత్రం

కొత్తూరు, మార్చి 28 ప్రభాతవార్త



కొత్తూరు మండల కేంద్రం కొత్తూరులోని సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సిర్ల ప్రసాద్ స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతిని కోరారు. మంగళవారం పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కొత్తూరు ఎస్సీ బాలుర విద్యార్థుల హాస్టల్‌ను సందర్శించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సిర్ల ప్రసాద్ హాస్టల్ వద్దకు చేరుకుని జరిగిన సంఘటనను ఎమ్మెల్యేకు వివరించి ఇప్పటికైనా విద్యార్థులు పడుతున్న అవస్థలను తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతికి హాస్టల్ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఇదే విషయమై ఎమ్మెల్యే రెడ్డి శాంతి సానుకూలంగా స్పందించి భరోసా ఇచ్చినట్లు తెలిసింది. కార్యక్రమంలో పలువురు వైకాపా నేతలు, హాస్టల్ వార్డెన్, విదా ్యర్థులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో మెనూ తప్పనిసరి : తహశీల్దార్

మెళియాపుట్టి, మార్చి 28 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలంలో తహశీల్దార్ సరోజిని మంగళవారం విస్తృత పర్యటన చేశారు. మండలంలోని పెద్దలక్ష్మీపురం ఎస్టీ, బీసీ వసతి గృహాలను పరిశీలించారు. అక్కడ మౌలిక సదుపాయాలు కల్పన ఇతరత్రా వాటిని పరిశీలించి విద్యార్థులకు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పెద్దమడి బాలికల ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో పరిశీలించి వంటల నాణ్యతను చూశారు. వంటగది పరిసరాలు, మరుగుదొడ్లు పరిశీలించి బాలికలకు అందిస్తున్న సౌకర్యాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎవరికి ఎటువంటి సమస్యలున్నా కార్యాలయానికి వచ్చి తెలియజేయాలని బాలికలతో అన్నారు. ఆమెతో పాటు ఆర్ఐ వైకుంఠరావు, విఆర్వోలు అన్నాజీరావు, కాళిదాసు పాల్గొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.